ఈనాడు కడప

ఆదివారం 31 డిసెంబరు 2017 | 16 పేజీలు



సీనియర్స్ విజేత : బాలాజీ జట్టు



జూనియర్స్ విజేత : గీతాంజలి జట్టు

ఈసీసీ-2017 క్రికెట్ కప్ కైవసం

విజేతలు గీతాంజలి.. బాలాజీ



నారాయణ విద్యాసంస్థలు - ఈనాడు సహకారంతో జరుగుతున్న స్ప్రైట్ ఈసీసీ కప్-2017 టోర్నమెంట్ జిల్లా స్థాయి తుదిసమరం ముగిసింది. మెగా ఫైనల్‌లో అత్యుత్తమ ప్రదర్శనతో జూనియర్ విభాగంలో గీతాంజలి.. సీనియర్ విభాగంలో బాలాజీ విజేతలుగా నిలిచారు. కడప శివారులోని కేఎస్‌ఆర్‌ఎం, కేవోఆర్‌ఎం క్రికెట్ మైదానాలలో జరిగిన తుది పోరు ఉత్కంఠగా సాగింది. ప్రాంతీయ పోటీలకు అర్హత సాధించిన విజేత జట్లకు జిల్లా ఎస్పీ బాబూజీ అట్టాడ బహుమతులు అందజేశారు. కార్యక్రమంలో కందుల విద్యాసంస్థల అధినేత కందుల శివానంద రెడ్డి, ఆంధ్రా క్రికెట్ సంఘం ఉపాధ్యక్షుడు, కడప జిల్లా క్రికెట్ సంఘం అధ్యక్షుడు ఎం.వెంకట శివారెడ్డి, ఈనాడు కడప యూనిట్ బాధ్యులు బి.చంద్రశేఖర్ తదితరులు పాల్గొన్నారు. - వివరాలు 11లో

జిల్లా ప్రగతికి ఆశలపల్లకి

కొత్త సంవత్సరం ఎప్పుడూ కొత్తగానే ఉంటుంది.. నూతన సంవత్సరపు ఉషోదయ కిరణాలు తమ జీవితాల్లోని చీకటిని పారద్రోలాలని ఏటా ఆహ్వాన గీతం ఆలపిస్తారు. జిల్లాలోని ముప్పై లక్షల మంది ప్రజలు జిల్లా అభివృద్ధి ఆశలకు రెక్కలు తొడిగిన 2017కు కృతజ్ఞతలు తెలుపుతూ కీలకమైన 2018కి స్వాగతం పలుకుతున్నారు. ఈ కొత్త సంవత్సరం జిల్లా అభివృద్ధిలో కీలకమైంది. పాలకులు కరుణిస్తే ప్రగతి చరితలో మిగిలిపోతుంది. జిల్లా వాసుల ఆకాంక్షలు ఎన్నెన్నో.

అభివృద్ధిపై ఆశలు పెంచిన 2017

నేనున్నానంటూ కొత్తగా పలకరిస్తున్న 2018

ఉక్కు సంకల్పం : కడప ఉక్కు రాయలసీమ ప్రజల హక్కు అని గత కొన్ని నెలలుగా వివిధ రూపాల్లో జరుగుతున్న పోరాటానికి 2017 సలాం చేసింది. కడపలో ఉక్కు పరిశ్రమ నష్టదాయకం అని దస్త్రాలు పక్కనబెట్టిన కేంద్రం కడప ఉక్కు కోసం ప్రత్యేక కార్యదళాన్ని నియమించింది. నాయకులు హస్తినలో తమ వాణిని వినిపించారు. త్వరలో ఓ ప్రైవేటు సంస్థ కడప జిల్లాలో ఉక్కు పరిశ్రమ ఏర్పాటుపై - మిగతా 7లో



450 మందికి ఐటీ తాఖీదులు

పెద్దనోట్ల రద్దు సమయంలో భారీ డిపాజిట్లపై కన్ను

రెండో దశలో మరికొందరికి జారీ చేసేందుకు కసరత్తు

రామేశ్వరం (ప్రొద్దుటూరు గ్రామీణ), న్యూస్‌టుడే : గత ఏడాదిలో పెద్దనోట్లు రద్దు సమయంలో బ్యాంకులు, తపాలా ఖాతాల్లో భారీగా నగదు జమ, మార్పిడి చేసిన వ్యక్తుల్లో 450 మందికి ఆదాయం పన్ను శాఖాధికారులు ఇటీవలే తాఖీదులు జారీ చేశారు. ఆ మొత్తం ఎలా వచ్చిందో చెప్పాలని కోరారు. 2018 జనవరి ఆఖరులోగా రిటర్న్స్ సమర్పించేందుకు గడువు విధించారు. రూ.500, రూ.1000 పాత నోట్లు రద్దుపరిచి 2016 నవంబరు 9 నుంచి ఆ ఏడాది డిసెంబరు చివరి వరకు వాటిని బ్యాంకులు, తపాలా ఖాతాల్లో జమ, మార్పిడి చేసుకునేందుకు కేంద్ర ప్రభుత్వం అవకాశం కల్పించింది. తర్వాత కొద్ది రోజులు గడువు పొడిగించారు. దేశవ్యాప్తంగా నల్లధనం నియంత్రణ కోసం ఈ విధంగా చర్యలు తీసుకుంటున్నట్లు ప్రభుత్వం ప్రకటించింది. దీంతో బడావ్యక్తులు, సంపన్నవర్గాలు తమ వద్ద లెక్కలు చూపని పాతనోట్లు చెలామణి కోసం - మిగతా 7లో

EENADU THE EC WAY CLASSIFIEDS

6వ పేజీలో

విద్యుదాఘాతంతో రైతు మృతి

ఖాజీపేట, న్యూస్‌టుడే : మండలంలోని పరిధిలోని సంజీవనగరం గ్రామానికి చెందిన రైతు నూర్‌బాషా(41) శనివారం విద్యుదాఘాతానికి గురై మృతి చెందాడు. గ్రామస్థులు, కుటుంబ సభ్యులు తెలిపిన వివరాల మేరకు.. నూర్‌బాషా చెముళ్ల పల్లె సమీపంలో మొక్కజొన్న పంట సాగుచేశారు. తెల్లవారుజామున పంటకు నీరందించడానికి మోటారు వేయడానికి స్టార్టర్ ఆన్ చేస్తుండగా విద్యుదాఘాతానికి గురై అక్కడికక్కడే మృతి చెందాడు. సమీప పొలంలో పనులు చేస్తున్న రైతులు గుర్తించి కుటుంబ సభ్యులకు సమాచారం అందించారు. నూర్‌బాషాకు ఇద్దరు కుమార్తెలు, కుమారుడు ఉన్నారు. విషయం తెలుసుకున్న తెదేపా రాష్ట్రకార్యనిర్వాహక కార్యదర్శి రెడ్యం వెంటకసుబ్బారెడ్డి, మండలశాఖ అధ్యక్షుడు రెడ్యం చంద్రశేఖర్‌రెడ్డి, సర్పంచి అరుణ బాధిత కుటుంబ సభ్యులను పరామర్శించి ఓదార్చారు. ప్రభుత్వం నుంచి పరిహారం అందేలా చూస్తామని హామీ ఇచ్చారు. పోలీసులు కేసు చేసి దర్యాప్తు చేస్తున్నారు.



మృతిచెందిన రైతు నూర్‌బాషా

రహదారి ప్రమాదంలో వ్యక్తి దుర్మరణం

వనిపెంట(మైదుకూరు), న్యూస్‌టుడే : మైదుకూరు మండలం వనిపెంట సమీపంలో శనివారం జరిగిన రహదారి ప్రమాదంలో శెట్టివారిపల్లె గ్రామానికి చెందిన కసిరెడ్డి గంగయ్యగారి జయరామిరెడ్డి (55) మృతి చెందాడు. గ్రామం నుంచి వనిపెంట వైపు ద్విచక్ర వాహనంలో వెళ్తుండగా ఎదురుగా వస్తున్న టాటాఏస్ వాహనం ఢీకొంది. తీవ్రంగా గాయపడిన జయరామిరెడ్డిని ఆసుపత్రికి తరలించేలోపే మృతి చెందాడు. సమాచారం అందుకున్న భార్య వెంకటలక్షుమ్మ, బంధువులు ఘటనా స్థలానికి చేరుకుని రోదించారు. పట్టణ సీఐ వై.వెంకటేశ్వర్లు, ఎస్.ఐ.రామకృష్ణ ప్రమాద ప్రాంతాన్ని పరిశీలించారు. వివరాలు నమోదు చేసుకున్నారు. ప్రమాదానికి కారణమైన వాహనాన్ని పోలీస్‌స్టేషన్‌కు తరలించారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.



మృతిచెందిన జయరామిరెడ్డి

పిచ్చికుక్క స్వైరవిహారం

మైదుకూరు, న్యూస్‌టుడే : మైదుకూరులో శనివారం పిచ్చికుక్క స్వైరవిహారం చేసింది. 30మందిని గాయపరిచింది. అందులో 17 మంది స్థానిక సామాజిక ఆసుపత్రిలో చికిత్స పొందారు. మిగిలిన వారు ప్రైవేట్ ఆసుపత్రుల్లో వైద్యం చేయించుకున్నారు. ప్రొద్దుటూరు రోడ్డుకు చెందిన బాలిక ఎం.భువనేశ్వరి చెంప మీద, మూలబాటలో సిద్దూ అనే బాలుడి ఎదపై కాటు వేసింది. స్థానికులు అప్రమత్తమయ్యేలోపే ఎక్కువ మందిని గాయపరిచింది. స్థానికులు పుర అధికారులకు సమాచారం ఇచ్చారు. పిచ్చికుక్కను కట్టడి చేయాలని కోరుతున్నారు.






గాయపడిన సిద్దు.. భువనేశ్వరి

టిప్పరు ఢీకొని వ్యక్తి మృతి

కలమల్ల(ఎర్రగుంట్ల), న్యూస్‌టుడే: ఆర్టీపీపీ విద్యుదుత్పత్తి కేంద్రం బొగ్గుప్లాంటులో జరుగుతున్న నిర్మాణ పనుల వద్ద శుక్రవారం అర్ధరాత్రి హరికృష్ణారెడ్డి(21) టిప్పరు ఢీకొనడంతో దుర్మరణం చెందినట్లు కలమల్ల ఎస్సై రవికుమార్ పేర్కొన్నారు. ఎస్సై తెలిపిన వివరాల మేరకు.. బొగ్గుప్లాంటులో జరుగుతున్న నిర్మాణ పనులకు సంబంధించి ఓ గుత్తేదారు వద్ద పర్యవేక్షకుడుగా పనిచేస్తున్నాడని చెప్పారు. బొగ్గుప్లాంటులోని కన్వేయరు పనులను పరిశీలిస్తూ రాత్రి షిఫ్టులో అలసిపోయి అక్కడే నిద్రించాడని తెలిపారు. మట్టిని తీసుకొచ్చిన టిప్పరును, డ్రైవరు రివర్స్‌లో తీసుకెళుతుండగా హరికృష్ణారెడ్డిపై దూసుకెళ్లడంతో అక్కడికక్కడే మృతి చెందాడన్నారు. టిప్పరును స్వాధీనం చేసుకున్నామని, డ్రైవరు పరారీలో ఉన్నాడని తెలిపారు. మృతుడు ఆర్టీపీపీ సమీపంలోని ఇండ్లసిద్ధాయపల్లె గ్రామానికి చెందినవాడన్నారు. ప్రమాదంపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై చెప్పారు.



మృతి చెందిన హరికృష్ణారెడ్డి

వివాహిత ఆత్మహత్య



ఆత్మహత్యకు పాల్పడిన తేజవతి

లింగాల, న్యూస్‌టుడే: ఓ వివాహిత ఆత్మహత్యకు పాల్పడింది. ముద్దనూరు మండలం రాజగురాయపల్లెకు చెందిన బి.తేజవతి(30)కి 9 సంవత్సరాల క్రితం ఇప్పట్లకు చెందిన రవితేజరెడ్డితో వివాహమయింది. ఇదిలా ఉండగా, శనివారం సాయంత్రం ఉరి వేసుకున్నట్లు బంధువులు గుర్తించి చికిత్స నిమిత్తం పులివెందుల తరలిస్తుండగా, మార్గమధ్యంలోనే మృతి చెందిందన్నారు. దీంతో మృతదేహాన్ని ఇప్పట్లకు తీసుకెళ్లారు. ఆత్మహత్యకు గల కారణాలు తెలియరాలేదు. మృతురాలికి 4, 6 సంవత్సరాల వయస్సు గల కుమార్తెలు ఉన్నారు. కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై మల్లికార్జునరెడ్డి తెలిపారు.

గుర్తుతెలియని మహిళ మృతి

పోరుమామిళ్ల, న్యూస్‌టుడే: పోరుమామిళ్ల వైద్యవిధాన పరిషత్తు ఆసుపత్రిలో గుర్తుతెలియని మహిళ చికిత్స పొందుతూ మృతి చెందారని ఎస్సై పెద్దఓబన్న తెలిపారు. శనివారం ఉదయం ఆర్టీసీ బస్టాండు సమీపంలో స్పృహతప్పిపడిపోయిన ఈమెను 108 వాహనంలో పోరుమామిళ్ల ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. ఈమ నాలుగు రోజుల క్రితం అనంతపురం నుంచి వచ్చినట్లు వైద్య సిబ్బంది చెప్పారని ఎస్సై తెలిపారు. ఈమె వయస్సు 45 సంవత్సరాలు ఉంటుందని తెలిపారు. బి.మఠం ప్రాంతంలో రెండు రోజులున్నట్లు చెప్పారు. రెండు చేతులకు పచ్చబొట్టు ఉందని చెప్పారు. ఒక చేతికి ఆమె పేరుపై పచ్చబొట్టు ఉందని తెలిపారు. అయినా పేరు సరిగా కనిపించడంలేదని తెలిపారు. ఆకుపచ్చని గాజులు వేసుకున్నారని, ఇంకు రంగు చీరను ధరించారని వివరించారు. ఈమె వివరాలు తెలిస్తే పోరుమామిళ్ల పోలీస్‌స్టేషన్‌లో సంప్రదించాలని చెప్పారు. మృతదేహాన్ని పోరుమామిళ్ల ఆసుపత్రిలోనే ఉంచారు.



మృతి చెందిన గుర్తుతెలియని మహిళ

'శివ'కుమారా.. ఎంత కష్టమొచ్చెరా..!



అనాథలా మారిన శివ కుమారుడు

ముద్దులొలికే మోము.. అమాయకమైన చూపులతో ముచ్చటగొలుపుతున్న ఈ చిన్నారికి కొండంత కష్టమొచ్చింది. తల్లి చేసిన నేరం బిడ్డ పాలిట శాపమైంది. ఈ బుజ్జాయి అల్లరి చూడటానికి.. అడిగింది కొనిచ్చేందుకు నాన్న లేడు. చేయని నేరానికి బలై తిరిగిరాని లోకాలకెళ్లిపోయాడు. లాలిపాటలు పాడుతూ.. గోరుముద్దలు తినిపిస్తూ మురిపెంగా పెంచాల్సిన అమ్మ చేసిన నేరానికి కటకటాల పాలైంది. అల్లారుముద్దుగా పెంచుకోవాల్సిన కొడుకును అనాథను చేసింది. రాజంపేట పట్టణం మన్నూరు పోలీసుస్టేషన్‌లో పోలీసుల మధ్య బిత్తర చూపులు చూస్తున్న ఈ బాలుడు స్థానిక ఎన్టీఆర్‌నగర్‌కు చెందిన శివ, అరుణ దంపతుల కుమారడు. తన వివాహేతర సంబంధానికి భర్త అడ్డుగా ఉన్నాడన్న అక్కసుతో ప్రియుడితో కలిసి అరుణ శివను హత్య చేశారు. నేరం రుజువు కావడంతో ఆమె పోలీసులకు చిక్కి జైలు పాలైంది. ప్రస్తుతం ఆమెను రిమాండ్‌కు పంపారు. ఈ చిన్నారి ఆలనాపాలనా చూసుకోవడానికి ఎవరూ ముందుకు రాకపోవడం వల్ల.. ఏ నేరం చేయని ఈ బాలుడు తల్లితో పాటు జైలుకెళ్లాల్సిన పరిస్థితి తలెత్తింది.

- రాజంపేట నేరవార్తలు, న్యూస్‌టుడే

హత్య కేసులో నిందితుల అరెస్టు

రాజంపేట నేరవార్తలు, న్యూస్‌టుడే : వివాహేతర సంబంధానికి అడ్డొస్తున్నారన్న కారణంతో ఇటీవల శివను హత్య చేసిన కేసులో నిందితులను మన్నూరు పోలీసులు శనివారం అరెస్టు చేసి రిమాండ్‌కు తరలించారు. మన్నూరు సీఐ కార్యాలయంలో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో సీఐ మురళి ఇందుకు సంబంధించిన వివరాలు వెల్లడించారు. పట్టణ శివార్లలోని ఎన్టీఆర్ నగర్‌లో శివ, అరుణ దంపతులు నివాసం ఉండేవారు. వీరికి ఓ కుమారుడు ఉన్నాడు. శివ డోజర్ చోదకుడిగా జీవనం సాగించేవాడు. కొంతకాలం నుంచి అరుణ స్థానికుడైన సాయిసుభాష్‌తో వివాహేతర సంబంధం ఏర్పరచుకుంది. విషయం తెలుసుకొన్న శివ భార్యను మందలించాడు. అయినా ఆమె ప్రవర్తనలో మార్పు రాలేదు. దీంతో ఇటీవల ఈ దంపతులు చుండువారిపల్లెలోని శ్రీరాములు షెడ్డులోకి నివాసం మార్చారు. అక్కడికొచ్చాక కూడా ఆమె తన వివాహేతర సబంధాన్ని కొనసాగించింది. ఈ క్రమంలో భర్త తనను వేధిస్తున్నాడని ప్రియుడితో చెప్పింది. హత్య చేసి అతని అడ్డుతొలగించుకుందామని అతడు చెప్పాడు. ఈమేరకు ఇద్దరూ పథకం పన్నారు. ఈనెల 21న ఇంటికి వచ్చిన శివకు భార్య అరుణ మత్తు మాత్రలు కలిపిన నీళ్లు ఇవ్వడంతో అతను మగతగా నిద్రపోయాడు. ఆ సమయంలో సాయిసుభాష్ తన స్నేహితులైన వెంకటరమణ, రెడ్డిశేఖర్, మరో బాలుడు, అరుణతో కలిసి నిద్రలో ఉన్న శివపై కత్తితో విచక్షణా రహితంగా పొడిచారు. దీంతో అతను ఘటనా స్థలంలోనే మృతి చెందాడు. అనంతరం ప్రధాన నిందితుడైన సుభాష్ తన స్నేహితులతో కలిసి మృతదేహాన్ని తీసుకెళ్లి పుల్లంపేట మండలం అనంతసముద్రం అటవీ ప్రాంతంలో పారవేశాడు. శివ కనిపించకపోవడంతో అనుమానించిన మృతుని బంధువులు, స్థానికులు పోలీసులకు సమాచారం ఇవ్వడంతో మన్నూరు పోలీసులు దర్యాప్తు ప్రారంభించారు. పోలీసుల విచారణలో అరుణ, సుభ్రాష్ వివాహేతర సంబంధం వెలుగు చూడడంతో వారిని అదుపులోకి తీసుకొని విచారించడంతో హత్య చేసిన విషయం వెలుగుచూసింది. దీంతో మృతదేహాన్ని గుర్తించి పంచనామా అనంతరం కుటుంబీకులకు అప్పగించారు. మృతుని తండ్రి చెంచయ్య ఫిర్యాదు మేరకు నిందితులను అరెస్టు చేసి రిమాండ్‌కు పంపారు. మొత్తం అయిదుగురు నిందితులుండగా నలుగురిని మాత్రం పోలీసులు అరెస్టు చేశారు. మరో నిందితుడు మైనర్. అతను పరారైనటు సీఐ వివరించారు. త్వరలో అతన్ని కూడా పట్టుకొంటామని తెలిపారు. కార్యక్రమంలో మన్నూరు, పెనగలూరు ఎస్సైలు మహేష్, శివప్రసాద్, స్టేషన్ సిబ్బంది పాల్గొన్నారు.



నిందితులను చూపుతున్న సీఐ మురళి

అధికారుల తప్పిదంతో అన్నదాతకు నష్టం

కలెక్టర్‌కు ఫిర్యాదు చేసిన ఎంపీ

కడప సంక్షేమం న్యూస్‌టుడే : అధికారులు చేసిన తప్పులకు జిల్లాలోని దాదాపు 4 వేల మంది రైతులు నష్టాలపాలవుతున్నారని వారికి న్యాయం చేయాలని కడప పార్లమెంటు సభ్యుడు వైఎస్.అవినాష్‌రెడ్డి శనివారం జిల్లా కలెక్టర్ బాబూరావు నాయుడిని కోరారు. 2016-17లో ప్రధానమంత్రి ఫసల్ బీమా యోజన పథకం కింద జిల్లాలో 55,128 మంది రైతులు ప్రీమియం చెల్లించారన్నారు. వీరిలో వివరాలు సక్రమంగా లేవని 16,803 దరఖాస్తులను, ప్రీమియం మొత్తాన్ని బీమా సంస్థ వెనక్కు పంపిందని చెప్పారు. వెలుగు, వ్యవసాయశాఖాధికారులు ఆ దరఖాస్తుల్లోని లోపాలను సవరించి తిరిగి బీమా సంస్థకు పంపారని తెలిపారు. కానీ బీమా సంస్థ ఇవి కాకుండా మరో 2,395 దరఖాస్తులను తిరస్కరించిందని చెప్పారు. తిరస్కరించిన 2395 దరఖాస్తులను ప్రీమియంను తిప్పి పంపలేదన్నారు. జమ్మలమడుగు నియోజకవర్గం పెద్దముడియం మండలంలో 1195 మంది రైతులు కూడా ఇదే పరిస్థితి ఎదుర్కొన్నట్లు ఈనాడులో కథనం వచ్చిందన్నారు. తిరస్కరణకు గురైన దరఖాస్తులను, ప్రీమియం మొత్తాలను తిప్పి పంపకపోవటం వల్ల రైతులు బీమా పరిహారాన్ని పొందే అవకాశాన్ని కోల్పోతున్నారన్నారు. అధికారులు చేసిన తప్పులకు రైతులు నష్టాలపాలవతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. బీమా మంజూరైన రైతుల వివరాలు జిల్లా అధికారుల వద్ద గానీ, రైతుల వద్ద గానీ లేవని ఆ వివరాలను అందుబాటులో ఉంచాలని కలెక్టరును కోరారు. ప్రీమియం కట్టిన రైతులందరికీ నష్ట పరిహారం అందేలా చర్యలు తీసుకోవాలని ఆయన తెలిపారు.



జిల్లా పాలనాధికారితో సమావేశమైన లోక్‌సభ సభ్యుడు అవినాష్‌రెడ్డి

వైఎస్ వల్లే కడపకు కృష్ణా జలాలు

కడప సంక్షేమం, న్యూస్‌టుడే: వైఎస్.రాజశేఖర్‌రెడ్డి చేపట్టిన జలయజ్ఞం ఫలితంగానే కడప జిల్లాకు కృష్ణా జలాలు వచ్చాయని వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ రైతు కమిటీ జిల్లా అధ్యక్షుడు సంబటూరు ప్రసాదరెడ్డి శనివారం ఆ పార్టీ జిల్లా కార్యాలయంలో జరిగిన విలేకరుల సమావేశంలో పేర్కొన్నారు. చంద్రబాబు ముఖ్యమంత్రిగా ఉన్న సమయంలో గానసుగ్ర ఏర్పాటుకు గల సాధ్యాసాధ్యల పరిశీలనకు కృష్ణస్వామి కమిషన్‌ను నియమించారన్నారు. ఆ కమిటీ గాలేరు నగరి సాధ్యం కాదని చంద్రబాబుకు నివేదిక ఇచ్చిందన్నారు. ఉమ్మడి రాష్ట్రంలోని నీటి పారుదల శాఖా మంత్రి కడియం శ్రీహరి కడప జిల్లాకు కృష్ణా జలాల పంపిణీపై అవహేళనగా మాట్లాడారన్నారు. జిల్లాకు చెందిన తెదేపా నాయకులు ఎవ్వరూ అప్పుడు మాట్లాడలేదని చెప్పారు. వైఎస్ ముఖ్యమంత్రి అయిన తర్వాత జలయజ్ఞంలో భాగంగా జీఎన్ఎస్ఎస్ పనులను వేగవంతం చేశారని చెప్పారు. ప్రధానంగా ఇందులో పోతిరెడ్డిపాడు హెడ్‌రెగ్యులేటర్ సామర్థ్యాన్ని 11 వేల క్యూసెక్కుల నుంచి 44 వేల క్యూసెక్కుల సామర్థ్యానికి పెంచారన్నారు. దీని వల్లనే నేడు గండికోటకు దానిలోని అంతర్భాగమైన వామికొండ, సర్వరాయసాగర్, పైడిపాళెం, చిత్రావతి, మైలవరం జలాశయాలకు కృష్ణా జలాలు వస్తున్నాయని చెప్పారు. ఈ జలాశయాలకు సంబంధించిన పనులు 90 శాతం జలయజ్ఞంలో భాగంగా వైఎస్ పూర్తి చేయగా 5 శాతం కాంగ్రెస్ చేసిందన్నారు. 4 సంవత్సరాల్లో 5 శాతం పనులు చేసిన తెదేపా ప్రభుత్వం కడప జిల్లాకు తామే జలాలలను తీసుకువచ్చామని చెప్పుకోవటం విడ్డూరంగా ఉందన్నారు. చంద్రబాబు ముఖ్యమంత్రిగా ఉన్నపుడు చూపిన నిర్లక్ష్యం కారణంగా 2000కు ముందు వివిధ ప్రాజెక్టు నిర్మాణం పూర్తి కాలేదన్నారు. దీని వల్ల బచావత్ ట్రిబ్యునల్ ఇచ్చిన ఆదేశాల ప్రకారం కడప జిల్లా నీటి వాటాను కోల్పోయిందన్నారు. తెదేపా నాయకులు వాస్తవాలు తెలుసుకుని విమర్శలు చేయాలని సూచించారు. కార్యక్రమంలో ఆ పార్టీ నాయకులు శివకుమార్‌రెడ్డి, చీర్ల సురేష్‌కుమార్‌యాదవ్, రాజశేకర్‌రెడ్డి, రవి, ప్రభాకర్‌రెడ్డి పాల్గొన్నారు.



విలేకరుల సమావేశంలో పాల్గొన్న వైకాపా నాయకులు

విద్యార్థులు భవిష్యత్తు శాస్త్రవేత్తలుగా ఎదగాలి




హాజరైన విద్యార్థులు.. మాట్లాడుతున్న రాష్ట్ర పౌరసరఫరాల సంస్థ ఛైర్మన్ మల్లెల లింగారెడ్డి

కడప విద్య, న్యూస్‌టుడే: విద్యార్థులందరూ సైన్స్‌పై ఆసక్తి పెంచుకుని భవిషత్తు శాస్త్రవేత్తలుగా ఎదగాలని రాష్ట్ర పౌర సరఫరాలసంస్థ ఛైర్మన్ మల్లెల లింగారెడ్డి ఆకాంక్షించారు. జిల్లావ్యాప్తంగా 160 మంది విద్యార్థులు, గైడ్ ఉపాధ్యాయులు తమ ఆలోచనలను ఒకచోట ఆవిష్కరించడం మంచి విషయమన్నారు. సమాజ అభివృద్ధికి దోహదపడే, నైతిక విలువలకు భంగం కలిగించని పరిశోధనలు ఎక్కువగా జరగాలని, ప్రతి ఒక్కరూ టెక్నాలజీ వంటి ఆధునిక సదుపాయలను మంచికే ఉపయోగించుకోవాలని వివరించారు. శనివారం స్థానిక గాంధీనగర్ నగరపాలక ఉన్నత పాఠశాలలో వైజ్ఞానిక ప్రదర్శన ముగింపు కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా ముఖ్యఅతిథిగా విచ్చేసిన మల్లెల లింగారెడ్డి మాట్లాడుతూ.. తమ చుట్టూ ఉన్న పరిసరాలను గమనిస్తే కొత్త కొత్త ఆలోచనలు తమ ముందుకు వస్తాయన్నారు. ప్రస్తుత సమాజంలో విద్య లేకుండా ముందుకువెళ్లడం కష్టతరమన్నారు. ప్రతి ఒక్కరూ విద్య పై శ్రద్ధ చూపి చుట్టుపక్కల ఉన్న పరిసరాలను గమనించి కొత్త వాటిని సృష్టించే నైపుణ్యతను సంపాదించుకోవాలన్నారు. సాంకేతికంగా అభివృద్ధి చెందుతున్న విజ్ఞానాన్ని పెంపొందించుకునే దిశగా యువత ముందుకు వెళ్లాలనీ చెడుదారి వెళ్లకుండా సమాజంలో మంచి పేరు ప్రతిష్టలు తెచ్చుకోవాలన్నారు. నైతిక విలువలను పెంచుకునేలా విద్య, సాంకేతిక అభివృద్ధి ఉపయోగపడాలన్నారు. ఎమ్మెల్సీ కత్తి నరసింహారెడ్డి మాట్లాడుతూ.. నేటి విద్యార్థులే రేపటి గొప్ప శాస్త్రవేత్తలు కావాలన్నారు. అందుకు ప్రతి ఒక్కరూ తమలోని నైపుణ్యతను గుర్తించి ప్రతిభను సమాజానికి చూపాలని తెలిపారు. ఆ దిశగా పాఠశాల స్థాయి నుంచే విద్యార్థులలో అన్వేషణ భావం రావాలన్నారు. సైన్స్, టెక్నాలజీ పెరగాలంటే ఆయా పాఠశాలల్లో మంచి సైన్స్ ఉపాధ్యాయులు, ల్యాబ్, అందుకు సంబంధించిన పరికరాలు అందుబాటులో ఉంటే విద్యార్శులు పరిశోధనలు చేసే అవకాశం ఉంటుందన్నారు. చిన్న చిన్న పరిశీలనల వల్లనే పెద్ద పెద్ద వస్తువులను కనుగొనే సామర్థ్యం కలుగుతుందన్నారు. ఉన్నత స్థాయిలో ఉన్న వారంతా కిందిస్థాయి నుంచీ తమ ఆలోచనా విధానాలను ఉన్నతంగా ఆలోచించి ఎదిగారన్నారు. అనంతరం విజేతలకు అతిథులు ప్రశంసా పత్రాలు జ్ఞాపికలను అందజేశారు. కార్యక్రమంలో జిల్లా సైన్స్ అధికారి డాక్టర్ రవికిరణ్, కడప ఉప విద్యాధికారి జిలానీబాషా, జిల్లాపరిషత్ ఉప విద్యాధికారి హేమలత, ఓపెన్ స్కూల్ జిల్లా కోఆర్డినేటర్ సుబ్బన్న, గాంధీనగర్ నగరపాలక ఉన్నత పాఠశాల సత్యసుజాతమ్మ తదితరులు పాల్గొన్నారు.

విజేతలు వీరే..

జిల్లాకేంద్రం కడప నగరంలోని గాంధీనగర్ ఉన్నత పాఠశాలలో రెండురోజుల 45వ జవహర్‌లాల్‌నెహ్రూ విజ్ఞానశాస్త్ర, గణితశాస్త్ర పరిసరాల ప్రదర్శన, జిల్లాస్థాయి విద్యా వైజ్ఞానిక ప్రదర్శన శనివారం ముగిసింది. 160 ప్రాజెక్టులను విద్యార్థులు, గైడ్ ఉపాధ్యాయులు ప్రదర్శించగా వాటిల్లో న్యాయనిర్ణేతలు 12 ప్రాజెక్టులను రాష్ట్ర స్థాయికి ఎంపిక చేశారు. ఆరుగురు ఉపాధ్యాయులనూ ఎంపిక చేశారు. వారందరూ రాష్ట్ర స్థాయి లో నిర్ణీత తేదీలలో ప్రాజెక్టలను ప్రదర్శించాల్సి ఉంది. మాసాపేట జడ్పీహెచ్‌ఎస్ విద్యార్థి మహమ్మద్ రఫి, గైడ్ ఉపాధ్యాయుడు ఆంజనేయులు, పోట్లదుర్తి జడ్పీహెచ్‌ఎస్ విద్యార్థులు గంగాభవాని, హరిత, గైడ్ ఉపాధ్యాయుడు గంగిరెడ్డి, ఎస్‌బీపీఎస్‌ఎస్ హైస్కూల్ విద్యార్థి శివయ్య, గైడ్ ఉపాధ్యాయుడు వర్ధరెడ్డి, తాళ్లపాక జడ్పీహెచ్‌ఎస్ విద్యార్థులు వెంకటేశ్వరరాజు, బాలకృష్ణ, గైడ్ ఉపాధ్యాయుడు రమణయ్య, చింతకొమ్మదిన్నె జడ్పీహెచ్‌ఎస్ విద్యార్థి వనజ, గైడ్ ఉపాధ్యాయుడు వెంకటసుబ్బయ్య, పుష్పగిరి రెసిడెన్షియల్ పబ్లిక్ స్కూల్ విద్యార్థులు జావిద్, ఖాసీం, గైడ్ ఉపాధ్యాయుడు నాగరాజు, సంబేపల్లి కేజీబీవీ విద్యార్థి రెడ్డిమణి, గైడ్‌ఉపాధ్యాయురాలు నాగేశ్వరి, వెల్లటూరు జడ్పీహెచ్‌ఎస్ విద్యార్థులు రెడ్డిదేవి, భార్గవి, గైడ్‌ఉపాధ్యాయుడు నిత్యానందరెడ్డి, లక్కిరెడ్డిపల్లె కేజీబీవీ విద్యార్థి అశ్విని, గైడ్ ఉపాధ్యాయురాలు చెన్నబుజ్జమ్మ, గాలివీడు కేజీబీవీ విద్యార్థులు శృతి, చంద్రకళ, గైడ్ ఉపాధ్యాయురాలు ఉమాదేవి, మైదుకూరు కేజీబీవీ విద్యార్థిని దీపికలక్ష్మి, గైడ్ ఉపాధ్యాయురాలు విశాలాక్షి, ఖాజీపేట రెయిన్‌బో ఇంగ్లీష్‌మీడియం హైస్కూల్ విద్యార్థులు నాగహర్ష, అనూష, గైడ్ ఉపాధ్యాయుడు డాక్టర్ సుధాకర్‌రెడ్డిలను ఎంపిక చేశారు. ఉపాధ్యాయుల కేటగిరీలో లేబాక జడ్పీహెచ్‌ఎస్ ఉపాధ్యాయుడు విజయప్రసాద్, ఉప్పలూరు జడ్పీహెచ్‌ఎస్ ఉపాధ్యాయుడు వెంకటజనార్ధన్‌రెడ్డి, చిట్వేలి జడ్పీహెచ్‌ఎస్ ఉపాధ్యాయుడు శిబువితుల్లా, రామాపురం కేజీబీవీ ఉపాధ్యాయురాలు అరుణ, పుల్లంపేట కేజీబీవీ ఉపాధ్యాయురాలు సుభాషిణి, లక్ష్మిపేట జడ్పీహెచ్‌ఎస్ ఉపాధ్యాయుడు శ్రీనివాసులు లను ఎంపిక చేశారు.

ప్రభుత్వ విద్య పరిరక్షణకు సమరశీల పోరాటాలు

బిల్టప్, (కడప) న్యూస్‌టుడే: ప్రభుత్వ విద్య పరిరక్షణకు సమరశీల పోరాటాలు నిర్వహిస్తామని భారత విద్యార్థి ఫెడరేషన్(భావిస) జిల్లా కార్యదర్శి నరసింహ అన్నారు. శనివారం భావిస ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకుని వివిధ కళాశాల్లో భావిస జెండాలను ఎగురవేశారు. 47 సంవత్సరాల అలుపెరగని పోరాటాలతో ఎన్నో విద్యారంగ సమస్యలను పరిష్కరించడం జరిగిందన్నారు. పేద విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించడం ప్రభుత్వం అవలంభిస్తున్న మొండివైఖరికి వ్యతిరేకంగా అనేక పోరాటాలు చేశామన్నారు. భవిష్యత్తులో ప్రతి ఒక్కరి ప్రభుత్వ విద్యను అందించేలా, ఉచిత విద్య అందేలా సమరశీల పోరాటాలను నిర్వహిస్తామని పేర్కొన్నారు. కార్యక్రమంలో సురేష్, పవన్ కళ్యాణ్, అకాష్, గౌతమ్ తదితరులు పాల్గొన్నారు.



ప్రభుత్వ జూనియర్ కళాశాలలో జెండా ఎగురవేస్తున్న నాయకులు

కాలమానిని ఆవిష్కరణ

కడప ఏడురోడ్లు, న్యూస్‌టుడే: రాయలసీమ విద్యార్థి సంఘం (రావిసం) నూతన సంవత్సర కాలమానిని-2018ను స్థానిక ఆర్‌జెడీ కార్యాలయంలో శనివారం ఆర్‌జెడీ ప్రతాప్‌రెడ్డి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. 2018లో విద్యార్థులకు మంచి జరగాలని.. అలాగే పదో తరగతి పరీక్షల్లో రాష్ట్రంలోనే రాయలసీమ జిల్లాలు అగ్రస్థానాల్లో నిలవాలని ఆయన ఆకాంక్షించారు. రావిసం రాష్ట్ర అధ్యక్షుడు రవిశంకర్‌రెడ్డి మాట్లాడుతూ కడప జిల్లాలో ఉక్కు పరిశ్రమ స్థాపన కోసం రావిసం అనేక ఉద్యమాలను చేసిందన్నారు. విభజన హామీలను నెరవేర్చాలని దిల్లీలో రావిసం ఆధ్వర్యంలో విద్యార్థి సంఘాలు ధర్నా చేపట్టాయన్నారు. అలాగే విద్యారంగ సమస్యల పరిష్కారం కోసం రావిసం అనేక ఉద్యమాలను చేసిందన్నారు. భవిష్యత్తులో కూడా విద్యార్థుల సమస్యలను పరిష్కరించేందుకు ముందుంటామన్నారు. ఈ కార్యక్రమంలో రావిసం జిల్లా అధ్యక్షుడు సుబ్బారెడ్డి, మల్లేష్, గణేష్ పాల్గొన్నారు.



నూతన సంవత్సర కాలమానిని ఆవిష్కరిస్తున్న ఆర్జేడీ ప్రతాప్‌రెడ్డి, రావిసం నాయకులు

సీపీఎస్ రద్దు చేయాలని వినతి

కడప విద్య, న్యూస్‌టుడే: ఉద్యోగ, ఉపాధ్యాయుల జీవన భద్రతకు గుదిబండంగా మారిన సీపీఎస్ విధానాన్ని రద్దు చేయాలని కోరుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడును కలిసి కోరినట్లు పశ్చిమ రాయలసీమ ఉపాధ్యాయ ఎమ్మెల్సీ కత్తి నరసింహారెడ్డి పేర్కొన్నారు. శనివారం నగరంలోని ఎస్టీయూ భవన్‌లో ఆయన విలేకరులతో మాట్లాడుతూ.. సీపీఎస్ విధానంతో ఉద్యోగ, ఉపాధ్యాయులు పడుతున్న ఇబ్బందులను సీఎంకు 15 పేజీల తన నివేదిక ద్వారా తెలియజేసినట్లు పేర్కొన్నారు. కలసపాడు ఆదర్శ ప్రాథమిక పాఠశాల గ్రామస్తుల, ఉపాధ్యాయుల సహకారంతో అభివృద్ధి చేసిన తీరును వివరించినట్లు చెప్పారు. పదోపీఆర్సీ వేతన బకాయిలు, పదకొండో వేతన సవరణ సంఘాన్ని నియమించాలని కోరినట్లు తెలిపారు. రెండుసార్లు షెడ్యూల్ విడుదల చేసి పురపాలక ఉపాధ్యాయుల పదోన్నతులను వాయిదా వేశారనీ వెంటనే చేపట్టాలని పురపాలక ప్రధాన కార్యదర్శి కరికాలవలవన్‌ను కోరగా జనవరి మొదటివారంలో చేపట్టనున్నట్లు ఆయన హామీఇచ్చారన్నారు.



ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడుకు సమస్య వివరిస్తున్న ఎమ్మెల్సీ కత్తి నరసింహారెడ్డి

ముగిసిన 'యువ మహోత్సవ్'



మాట్లాడుతున్న స్టెప్ సీఈవో మమత

కడప ఏడురోడ్లు, న్యూస్‌టుడే : స్వామి వివేకానంద జన్మదిన వేడుకలను పురస్కరించుకుని జిల్లా యువజన సర్వీసుల శాఖ ఆధ్వర్యంలో ఈ నెల 26 నుంచి 30వ తేదీ వరకు చేపట్టిన యువ మహోత్సవ్ కార్యక్రమం శనివారంతో ముగిసింది. యువ మహోత్సవ్‌లో భాగంగా డిబెట్, సెమినార్, ఫ్యాన్సీడ్రస్, సైకింగ్, ఖోఖో, రెజ్లింగ్, వెయిట్‌లిఫ్టింగ్, జిమ్నాస్టిక్స్ తదితర క్రీడలను నిర్వహించారు. అందులో మొదటి మూడు స్థానాల్లో నిలిచిన వారికి బహుమతులను శనివారం స్థానిక భారత్ ఇంజినీరింగ్ కళాశాలలో జరిగిన యువ మహోత్సవ్ ముగింపు కార్యక్రమంలో అందజేశారు. ఈ సందర్భంగా స్టెప్ సీఈవో మమత మాట్లాడుతూ.. రాష్ట్ర యువజన సర్వీసుల శాఖ ఆదేశాల మేరకు యువ మహోత్సవ్‌ను అయిదు రోజుల పాటు నిర్వహించడం జరిగిందన్నారు. క్రీడలతో పాటు పలు అంశాలపై ప్రతిభ కనబరచిన వారిని ప్రోత్సహించేందుకు బహుమతులు అందజేశామన్నారు. కార్యక్రమంలో భారత్ ఇంజినీరింగ్ కళాశాల కరస్పాండెంట్ ఫరూక్ అహ్మద్, కెఎస్ఆర్ఎం కళాశాల అసిస్టెంట్ ప్రొఫెసర్లు శ్రీవాణి, రాధ, స్టెప్ మేనేజరు వి.వి.సుబ్బరాయుడు, సిబ్బంది పాల్గొన్నారు.

బహుమతులు సాధించింది వీరే..!

డిబేట్ : అంజునన్విత, కేశవ సంతోష్, ప్రణయ్
సెమినార్ : ప్రశాంత్, యశస్విని
ఫ్యాన్సీడ్రస్ : జ్యోత్స్న గ్రూపు, గౌస్‌బాష గ్రూపు, మధులిక గ్రూపు
స్లైకింగ్-బాలురు : అన్వర్‌అలి, సాయివంశీ, ఖాదర్‌బాషా
స్లైకింగ్-బాలికలు : షహనాజ్, గీతిక, శకుంతల
ఖోఖో : అఫ్జల్‌ఖాన్ గ్రూపు, **రెజ్లింగ్-బాలురు :** సురేష్
రెజ్లింగ్-బాలికలు : హిందూజ, సులోచన
వెయిట్‌లిఫ్టింగ్ : గౌస్‌అహ్మద్, **జిమ్నాస్టిక్స్-బాలురు :** హర్షద్‌ఖాన్
జిమ్నాస్టిక్స్-బాలికలు : కల్యాణి
* యూత్‌క్లబ్స్ : సుబ్బారెడ్డి (ఎస్ఐఆర్‌డి సొసైటీ), రాజశేఖర్ (రాణిశ్రీ ఎడ్యుకేషనల్ సొసైటీ), ఓబులేసు (నిఖిల్ రూరల్ డెవలప్‌మెంట్ సొసైటీ), నాగరాజు (ప్రీతి ఫౌండేషన్), సుబ్బారెడ్డి, (గ్రామీణ వికాస సేవా సంఘం)

అభావిస రాష్ట్ర సహాయ కార్యదర్శిగా గంగా సురేష్



గంగా సురేష్, అభావిస రాష్ట్ర సహాయ కార్యదర్శి

బిల్టప్, (కడప) న్యూస్‌టుడే: అఖిల భారత విద్యార్థి సమాఖ్య (అభావిస) రాష్ట్ర సహాయ కార్యదర్శిగా గంగా సురేష్‌ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు నాయకులు తెలిపారు. గంగా సురేష్ ప్రస్తుతం అభావిస జిల్లా కార్యదర్శిగా ఉన్నారు. గుంటూరులో జరిగిన రాష్ట్ర మహాసభలలో గంగా సురేష్‌ను రాష్ట్ర సహాయ కార్యదర్శిగా ఎంపిక చేశారు. ఈ సందర్భంగా సురేష్ మాట్లాడుతూ.. విద్యారంగ సమస్యల పరిష్కారానికి జిల్లా వ్యాప్తంగా అనేక పోరాటాలు, ఉద్యమాలు నిర్వహించామని అన్నారు. ఈ సేవలను రాష్ట్ర వ్యాప్తంగా నిర్వహించేందుకు గాను సహాయ కార్యదర్శిగా ఎంపిక చేశారని తెలిపారు. రాష్ట్ర నాయకత్వానికి కృతజ్ఞతలు తెలుపుతున్నట్లు చెప్పారు. గంగా సురేష్‌కు రాష్ట్ర కార్యవర్గంలో స్థానం లభించడంతో జిల్లా సమితి, భాకపా నాయకులు హర్షం వ్యక్తం చేశారు.

177వ రోజుకు చేరుకున్న ఉక్కు దీక్షలు

బిల్టప్, (కడప) న్యూస్‌టుడే: కడపలో ఉక్కు పరిశ్రమ నిర్మించాలని కోటిరెడ్డి కూడలిలో రాకపా ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఉక్కు దీక్షలు శనివారంతో 177వ రోజుకు చేరుకున్నాయి. ఈ దీక్షలను ఉలేమా-అలేమా మత గురువు మహమద్ ఆలీ ప్రారంభించారు. కడప జిల్లా ప్రజల ఆకాంక్ష అయిన ఉక్కు పరిశ్రమ ఏర్పాటు అంశంపై రాష్ట్ర ప్రభుత్వం కేంద్ర ప్రభుత్వంపై ఒత్తిడి తీసుకురావాలని కోరారు. జిల్లా ప్రజలు ప్రభుత్వానికి మద్దతుగా నిలుస్తారని, మళ్లీ అందలమెక్కిస్తారని అన్నారు. ప్రైవేటు రంగంలో కాకుండా ప్రభుత్వ రంగంలోనే ఉక్కు పరిశ్రమను నిర్మించాలని డిమాండ్ చేశారు. ఇక్కడి యువత చెడుమార్గం పట్టకుండా ఉండాలన్నా, రాయలసీమ ప్రాంతం కరవుతో బయటపడాలన్నా.. ఉక్కు పరిశ్రమ ఎంతో అవసరమని అన్నారు. ఉక్కు సాధించే వరకు ఉద్యమాలను కొనసాగించాలని పిలుపునిచ్చారు. ఈ దీక్షలల్లో అంకాలమ్మ, రుక్మినమ్మ, సుబ్బయ్య, గులాబ్‌జాన్, గంగయ్య, రమణ, వీరయ్య, సుబ్బారావు, చరిత, సుబ్బరాయుడులు కూర్చున్నారు.



దీక్షా శిబిరంలో మాట్లాడుతున్న ఉలేమా- అలేమా గురువు మహమ్మద్ ఆలీ

రైల్వేకోడూరు

జనవరి 2 నుంచి జన్మభూమి-మా ఊరు

చిట్వేలి, న్యూస్‌టుడే: జనవరి 2 నుంచి జన్మభూమి- మా ఊరు కార్యక్రమం ప్రారంభం కానున్నట్లు మండల అభివృద్ధి అధికారి ఎస్‌.మస్తాన్‌వల్లీ శనివారం విడుదల చేశారు. ప్రతిరోజు మండల తహసీల్దారు అధ్యక్షతన ఒక టీం, ఎంపీడీవో అధ్యక్షతన మరో టీం జన్మభూమి కార్యక్రమంలో పాల్గొంటారన్నారు. అధికారులందరూ తమకు కేటాయించిన గ్రామాల్లో జరిగే సమావేశాల్లో తప్పక పాల్గొనాలని సూచించారు. జనవరి 2న రాజుకుంట, తిమ్మాయపాళెం, 3న సీఎం రాచపల్లె, కేవీఆర్‌ఆర్‌పురం, 4న పోళ్ళుపల్లె, దేవమాచుపల్లె, 5న నక్కలపల్లె, మాలేమార్పురం, 6న సీ.కందులవారిపల్లె, మైలపల్లె, 7న కేఎస్‌ అగ్రహారం, నేతివారిపల్లె, 8న తిమ్మాయగారిపల్లె, నగిరిపాడు, 9న మార్గోపల్లె, తుమ్మకొండ, 10న కంపసముద్రం, నాగవరం, 11న చిట్వేలి, మహారాజపురం పంచాయతీల్లో జన్మభూమి సమావేశాలు జరుగుతాయని తెలిపారు.

ఘనంగా ఎస్‌ఎఫ్‌ఐ ఆవిర్భావ దినోత్సవం



మాట్లాడుతున్న విద్యార్థి నాయకులు

రైల్వేకోడూరు, న్యూస్‌టుడే: పట్టణంలోని శ్రీసాయిబాలాజీ ఉన్నత పాఠశాలలో శనివారం ఎస్‌ఎఫ్‌ఐ 48వ ఆవిర్భావ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఆ సంస్థ జిల్లాకమిటీ సభ్యుడు సందీప్‌కుమార్‌ ఆధ్వర్యంలో విద్యార్థులు జెండావందన కార్యక్రమాన్ని చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 1970 డిసెంబరు 30న కేరళ రాష్ట్రంలో ఎస్‌ఎఫ్‌ఐ ఆవిర్భవించినట్లు చెప్పారు. ప్రస్తుతం ఎస్‌ఎఫ్‌ఐ పోరాటాల ఫలితంగానే ప్రభుత్వం టెట్‌ పరీక్షల సమయాన్ని కూడా పొడిగించినట్లు చెప్పారు. కార్యక్రమంలో సంస్థ మండల అధ్యక్షుడు శివ, పాఠశాల కరస్పాండెంట్‌ పోకల బాబు, డైరెక్టర్‌ శ్రీనివాస రాజు, ప్రధానోపాధ్యాయుడు రహమతుల్లా పాల్గొన్నారు.


కాంట్రిబ్యూటరీ పింఛను విధానాన్ని రద్దు చేయాలి



మాట్లాడుతున్న కేవీ.శివారెడ్డి


రైల్వేకోడూరు: పింఛను ఉద్యోగులకు భిక్ష కాదని అది వారి హక్కని జిల్లా పింఛను సాధన సమితి అధ్యక్షుడు కేవీ. శివారెడ్డి పేర్కొన్నారు. పట్టణంలోని ఎన్జీవో కార్యాలయంలో శనివారం ఆ సమితి కన్వీనరు పొలిచెర్ల ఓబులేశు ఆధ్వర్యంలో ఎన్జీవోల సమావేశాన్ని నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన ఆయన మాట్లాడుతూ ఉద్యోగులందరు ఏకతాటిపై నిలబడి ప్రభుత్వ విధానాన్ని వ్యతిరేకించాలన్నారు. వెంటనే కొత్త పింఛను విధానాన్ని రద్దు చేసి పాతపింఛను విధానాలనే అమలు చేసేలా ఒత్తిడి తీసుకురావాలని సూచించారు. కార్యక్రమంలో సమితి కార్యదర్శి బి.శ్రీనివాసులు, సీఐటీయూ జిల్లా కార్యదర్శి సీహెచ్‌.చంద్రశేఖర్‌, ఎన్జీవో సంఘం కార్యదర్శి చంద్రమౌళిరాజు, ఉపాధ్యక్షుడు ఉదయ్‌శంకర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

రైల్వేకోడూరులో మార్కెట్‌ ధరలు (నిన్నటివి)



రకాలు	కిలో (రూ॥)
బెండకాయలు	30
మటిక్కాయలు	30
వంకాయలు	20
బీట్‌రూట్‌	40
బంగాళదుంప	25
కాకర	30
టమోటాలు	10
పచ్చిమిరప	30
క్యాలీఫ్లవర్‌	30
అల్లం	60
చిక్కుడు	40
క్యారెట్‌	80
ఎర్రగడ్డలు	50
క్యాబేజీ	40
మునక్కాయలు	140
బీన్స్‌	60
దొండ	40
ముల్లంగి	30

మాంసం ధరలు



	కిలో (రూ)
మటన్‌	480
చికెన్‌	140
చికెన్‌ (స్కిన్‌లెస్‌)	180
100 గుడ్లు	565
డజను గుడ్లు	62
చేపలు	130

తెరపై ఈనాడు

శ్రీ లక్ష్మీ ప్యారడైజ్‌ : హలో
శ్రీ కృష్ణా :2 కంట్రీస్‌
లవ : ఇఈ **సిద్ధేశ్వర :** ఎంసీఏ **ఎంఎస్‌ఆర్‌ :** ఒక్కక్షణం

పింఛన్ల కోసం అర్హుల ఎదురుచూపులు..!

ఈసారైనా పూర్తిస్థాయిలో అందేనా...



పింఛన్‌ దరఖాస్తు తీసుకుంటున్న ఎంపీడీవో

పెనగలూరు, న్యూస్‌టుడే: రాష్ట్ర ప్రభుత్వం వృద్ధులు, వితంతువులు, వికలాంగులకు పింఛన్లు పంపిణీ చేస్తుంది. వృద్ధులు, వితంతువులకు రూ.1000... వికలాంగులకు రూ.1500 చొప్పున ప్రతినెలా క్రమం తప్పకుండా అందజేస్తున్నారు. ఇది తోడూనీడ లేని ఎంతోమంది అభాగ్యులకు వరంగా మారింది. దీంతో లబ్ధిదారులు సంతోషం వ్యక్తం చేస్తున్నారు. కానీ, ఇంకా ఎంతోమంది అర్హులు పింఛన్ల కోసం ఎదురుచూస్తున్నారు. గతేడాది నియోజకవర్గంలోని దాదాపు 200 మంది అర్హత ఉండి కూడా పింఛన్‌లకు నోచుకోవడం లేదు. ఎన్నిసార్లు దరఖాస్తు చేసుకున్నా ఫలితం లేదని వాపోతున్నారు. గత జన్మభూమిలో కూడా దరఖాస్తు చేసుకున్నా మంజూరు కాలేదంటున్నారు. ఒక వితంతువుకు జనవరిలో పింఛన్‌కు అర్హత సాధిస్తే... ఆమె పింఛన్‌ కోసం దాదాపు 14 నెలలపాటు వేచి చూడాల్సిన పరిస్థితి. దీని వల్ల నిజమైన లబ్ధిదారులు నష్టపోతున్నారు. అర్హత సాధించిన వారు ఎంపీడీవో కార్యాలయంలో దరఖాస్తు చేసుకుంటే, తక్కువ సమయంలోనే మంజూరు అయ్యేలా చర్యలు తీసుకుంటే బాగుంటుందని కోరుతున్నారు. అధికారులు స్పందించి ఈసారి జరిగే జన్మభూమి కార్యక్రమంలోనైనా పింఛన్‌లు మంజూరు చేయాలని అర్హులు కోరుతున్నారు.

పింఛన్‌తో జీవితానికి భరోసా



ప్రభుత్వం ప్రతినెలా రూ.1000 ఇచ్చే పింఛన్‌తో జీవనానికి భరోసా ఉంటుంది. నాకు గతంలో వితంతు పింఛన్‌ వచ్చేది. కొంతకాలం తర్వాత నాకు తెలియకుండానే నిలిపివేశారు. దాదాపు రెండేళ్ల నుంచి పింఛన్‌ రావడం లేదు. ప్రభుత్వ సమావేశాలు జరిగినప్పుడు దరఖాస్తులు ఇస్తూనే ఉన్నాను. కానీ, ఫలితం లేదు. ఈసారైనా పింఛన్‌ మంజూరు చేయాలి. **-చిన్నక్క, పెనగలూరు అరుంధతివాడ**

దరఖాస్తులన్నీ అంతర్జాలం



అర్హత ఉండి పింఛన్‌ కావాలని అర్జీ పెట్టుకున్న ప్రతి దరఖాస్తును అంతర్జాలం చేశాం. అర్హత ఉన్న వారు దరఖాస్తు చేసుకోవాలని గ్రామసభలు, గ్రామాలకు వెళ్లినప్పుడు చెబుతూనే ఉన్నాం. ప్రభుత్వం పూర్తిస్థాయిలో మంజూరు చేస్తుందని ఆశిస్తున్నాం. **-ప్రతాప్‌, ఎంపీడీవో పెనగలూరు.**

డిసెంబర్‌ 30 నాటికి నియోజకవర్గంలో అంతర్జాలం అయిన పింఛనర్ల వివరాలు

మండలం	అంతర్జాలం అయిన దరఖాస్తులు
పెనగలూరు	367
ఓబులవారిపల్లి	380
చిట్వేలి	350
పుల్లంపేట	250
కోడూరు	823
మొత్తం	2,170

మధురమైన జీవితాన్ని విషాదాలతో నింపవద్దు



మాట్లాడుతున్న సీఐ సాయినాథ్‌

రైల్వేకోడూరు, న్యూస్‌టుడే: కళాశాల జీవితం ఎన్నో మధురానుభూతులను మిగులుస్తుందని... అలాంటి జీవితంలో అతిగా ప్రవర్తించి విషాదాలను నింపుకోవడం సరికాదని సీఐ సాయినాథ్‌ పేర్కొన్నారు. పట్టణంలోని శ్రీ సాయిడిగ్రీ కళాశాలలో శనివారం ఆయన ఎస్సై వెంకటేశ్వర్లుతో కలసి విద్యార్థులకు రోడ్డుప్రమాదాలపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ రోడ్డుభద్రతపై ప్రతి ఒక్కరు అవగాహన కలిగి ఉండాలన్నారు. వాహనాల రద్దీ సమయంలో ఓవర్‌టేక్‌ చేయడం, మద్యం సేవించి వాహనాలు నడపడం, చరవాణి మాట్లాడుతూ నడపడం, రోడ్లపై ఆటలాడడం వంటి చేష్టలు చేయరాదన్నారు. అంతవరకు సరదాగానే ఉన్నా ఏదైనా అనుకోని ప్రమాదం జరిగితే కన్నవారికి గర్భశోకం మిగిల్చినవారమవుతామని ఆయన అన్నారు. ఇలాంటి విషయాల పట్ల తల్లిదండ్రులు కూడా అప్రమత్తంగా ఉండాలని సూచించారు. అనంతరం రోడ్డుప్రమాదాలు, ప్రేమ వ్యవహారాలు, సైబర్‌ నేరాలు, బ్యాంకు, ఏటీఎంలలో జరిగే మోసాలు, డ్రగ్స్‌ వినియోగం వంటి అంశాలపై విద్యార్థులకు ప్రొజెక్టరు ద్వారా వివరించారు. కళాశాల ప్రిన్సిపల్‌ ముత్యాల పెంచలయ్య, పాల్గొన్నారు.

ఓబులవారిపల్లె: నిబంధనలు పాటించకపోతే చర్యలు తీసుకుంటామని ఓబులవారిపల్లె ఎస్సై సత్యనారాయణ పేర్కొన్నారు. స్థానిక పోలీసుస్టేషన్‌లో శనివారం వాహన చోదకులు, ప్రజలకు అవగాహన కల్పించారు.

పుల్లంపేట: మద్యం సేవించి వాహనాలు నడిపితే జప్తు చేస్తామని ఎస్‌ఐ చెన్నకేశవ తెలిపారు. శనివారం పుల్లంపేట బైపాస్‌లో ఈ ఏడాది జరిగిన ప్రమాదాలను సూచించే బోర్డును ఏర్పాటు చేశారు. ఆయన మాట్లాడుతూ డిసెంబర్‌ 31 రాత్రి 8 నుంచి జనవరి ఒకటి ఉదయం ఆరుగంటల వరకు పోలీసు బృందాలు తనిఖీలు చేపడతాయన్నారు.

పాఠశాలకు నీటిశుద్ధియంత్రం వితరణ

రామసముద్రం(పుల్లంపేట), న్యూస్‌టుడే: మండల పరిధిలోని రామసముద్రం పంచాయతీ యువీ అగ్రహారం ప్రాథమిక పాఠశాలకు సర్పంచి సుబ్బరాయుడు నీటిశుద్ధియంత్రాన్ని వితరణగా అందించినట్లు ప్రధానోపాధ్యాయుడు శ్రీనివాసులు పేర్కొన్నారు. శనివారం స్థానిక పాఠశాలలో నీటి శుద్ధియంత్రాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దాతల సహకారంతోనే ప్రభుత్వ పాఠశాలలు అభివృద్ధి చెందుతున్నాయన్నారు. విద్యార్థులు చదువుతోపాటు క్రీడల్లో కూడా రాణిస్తున్నారని తెలిపారు. కార్యక్రమంలో యువీ అగ్రహారం యువత పాల్గొన్నారు.

మౌజన్‌ హత్య అమానుషం

పుల్లంపేట:, న్యూస్‌టుడే: రాజమహేంద్రవరంలో మౌజన్‌ హత్య అమానుషమని మండల మైనార్టీ నాయకులు ముఖరంచాన్‌ పేర్కొన్నారు. శనివారం ఆయన మాట్లాడుతూ తూర్పుగోదావరి జిల్లా రాజమహేంద్రవరం నగరం లాలాచెరువు ప్రాంతంలోని ఓ ప్రార్థనా మందిరంలో మౌజన్‌గా సేవలందిస్తున్న వ్యక్తిని దుండగులు గురువారం దారుణంగా హత్య చేశారన్నారు. నిందితులను వెంటనే పట్టుకుని శిక్షించాలన్నారు.

ఏపీఎండీసీ ఉద్యోగులకు కానుక

రైల్వేకోడూరు: ఏపీఎండీసీ పరిధిలోని మంగంపేట ముగ్గురాయి గనుల్లో పని చేస్తున్న అన్ని రకాల ఉద్యోగులు, కార్మికులకు కొత్త సంవత్సర కానుకగా పదిశాతం బోనస్‌ను ప్రకటించినట్లు సీఐటీయూ జిల్లాకార్యదర్శి సీహెచ్‌.చంద్రశేఖర్‌ ఒక ప్రకటనలో తెలిపారు. దీని వల్ల మొత్తం 1210 మందికి లబ్ధి చేకూరుతుందన్నారు.

భాజపాను బలోపేతం చేయాలి



సమావేశమైన భాజపా నాయకులు

రైల్వేకోడూరు, న్యూస్‌టుడే: భాజపాను క్షేత్రస్థాయిలో బలోపేతం చేయడానికి కార్యకర్తలు, నాయకులు కృషి చేయాలని ఆ పార్టీ విస్తారక్‌ త్రినాథ్‌ పేర్కొన్నారు. పట్టణంలోని పార్టీ కార్యాలయంలో శనివారం ఆయన అసెంబ్లీ కన్వీనరు గల్లా శ్రీనివాసులు, కిసాన్‌మోర్చా రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు తోట శ్రీనివాసులుతో సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ పార్టీ ఆదేశాల మేరకు భాజపా శక్తికేంద్రాలను ఏర్పాటు చేస్తున్నట్లు చెప్పారు. ఐదు పోలింగ్‌ కేంద్రాలను ఒక శక్తి కేంద్రంగా పరిగణిస్తామన్నారు. పార్టీ పటిష్టతకు ఈ కేంద్రాలే ఆలంబనగా చెప్పారు. కార్యక్రమంలో పార్టీ నాయకులు చలపతి, సుబ్బారావు, లక్ష్మీనారాయణ, సుబ్రమణ్యం, మహేష్‌ తదితరులు పాల్గొన్నారు.

తాగి నడిపినందుకు జైలు, జరిమానా



జైలుశిక్ష పడిన నిందితులతో పోలీస్‌ అధికారులు

రైల్వేకోడూరు, ఓబులవారిపల్లె, **న్యూస్‌టుడే:** మద్యం సేవించి వాహనాలను నడిపిన కేసుకు సంబంధించి ఆరుగురికి మూడు రోజుల జైలుశిక్షతోపాటు రూ.4,000, 4,500, 5,700 చొప్పున జరిమానాలు కూడా విధిస్తూ రైల్వేకోడూరు సివిల్‌ కోర్టు తీర్పునిచ్చినట్లు శనివారం సీఐ సాయినాథ్‌ పేర్కొన్నారు. న్యాయస్థానంలో నిర్వహించిన లోక్‌అదాలత్‌ కార్యక్రమంలో రైల్వేకోడూరుకు సంబందించి 23, ఓబులవారిపల్లెకు చెందిన 15 కేసులను ప్రవేశపెట్టినట్లు ఆయన చెప్పారు. ఇందులో ఈ రెండు మండలాలకు చెందిన ఒంకిరాజు ఈశ్వర్‌రాజు, తోట బాలసుబ్రమణ్యం, గురవయ్యగారి రమేష్‌, కత్తి సంటెయ్య, సిరిగిరిరాజు మణిరాజు, కొర్రపోతుల వెంకటసుబ్బయ్య అనే వారికి జరిమానాతోపాటు జైలుశిక్ష కూడా విధించినట్లు ఆయన చెప్పారు. వారిని రాజంపేట సబ్‌జైలుకు తరలించామన్నారు. కాబట్టి వాహనదారులు అప్రమత్తంగా ఉండాలని... మద్యం తాగి నడిపితే చర్యలు తప్పవని ఆయన హెచ్చరించారు.

కాలమానిని విడుదల



ఎస్టీయూ కాలమానిని ఆవిష్కరిస్తున్న ఎమ్మెల్సీ, ఎంఈవో, ఉపాధ్యాయులు

కొర్లకుంట(ఓబులవారిపల్లె),న్యూస్‌టుడే: మండల పరిధిలోని కొర్లకుంటలో శనివారం ఉపాధ్యాయుల ఎమ్మెల్సీ కత్తి నరసింహారెడ్డి ఎస్టీయూ కాలమానినిని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఉపాధ్యాయులకు మద్దతుగా వివిధ సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామన్నారు. పీఆర్సీ బకాయిలు వెంటనే విడుదల చేయాలన్నారు. సీపీఎస్‌ను రద్దు కొరకు ప్రభుత్వం చొరవ తీసుకోవాలన్నారు. కార్యక్రమంలో రాజంపేట ఎంఈవో చెంగల్‌రెడ్డి, మండల ఎస్టీయూ అధ్యక్షులు ఆదినారాయణరెడ్డి, ఉపాధ్యాయులు మురళి మనోహార్‌, టి.వి.రమణ తదితరులు పాల్గొన్నారు.

రైల్వేకోడూరు

ప్రశ్నిస్తే రౌడీషీటర్లగా గుర్తిస్తామనడం తగదు

పుల్లంపేట: ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా నిర్వహిస్తున్న జన్మభూమి- మీ ఊరు కార్యక్రమంలో ప్రశ్నిస్తే రౌడీషీటర్లగా నమోదు చేస్తామని జిల్లా అధికారి అనడం సమంజసం కాదని మాలమహానాడు నాయకులు శిద్ధయ్య, శ్రీను, రాకేష్, గణేష్ తదితరులు పేర్కొన్నారు. శనివారం వీరు మాట్లాడుతూ నాలుగు జన్మభూమి కార్యక్రమాల్లో ఎస్సీ, ఎస్టీలకు ఒరిగిందేమి లేదన్నారు.

ఉపాధి నిధులతో నిర్మించిన ఆస్తులన్నీ ప్రభుత్వానివే

టి.కమ్మపల్లె క్షేత్ర సహాయకునికి తాఖీదుల జారీ

పుల్లంపేట, న్యూస్‌టుడే: జాతీయ ఉపాధిహామీ పథకం నిధులతో ఏర్పాటు చేస్తున్న ఆస్తులన్నీ భారత ప్రభుత్వానికి చెందినవేనని అడిషనల్ ప్రాజెక్టు డైరక్టర్ మొగలిచెండు సురేష్ పేర్కొన్నారు. శనివారం స్థానిక ఎంపీడీవో ప్రాంగణంలో 12వ సామాజిక తనిఖీ ప్రజావేదికను ఈవోపీఆర్డీ నాగార్జునరావు ఆధ్వర్యంలో నిర్వహించారు. ఫిబ్రవరి నుంచి సెప్టెంబర్ మాసాల్లో జరిగిన ఉపాధి పనులపై సామాజిక తనిఖీ బృందం సోదాలు చేసింది. దాదాపు 1.94 కోట్ల రూపాయలతో జరిగిన వివిధ పనులపై తనఖీ చేశారు. ఈ తనిఖీల్లో దాదాపు రూ.7514లు అవినీతి జరిగినట్లు తేల్చారని ఏపీవో చంద్రకళ తెలిపారు. ఈ సామాజిక తనిఖీ బృందానికి అయిన ఖర్చు రూ.1.1 లక్షలు అయినట్లు తెలిపారు. దీంతో కొండను తవ్వి ఎలుకను పట్టినట్లుగా ఉందని పలువురు అభిప్రాయపడుతున్నారు. మండల కేంద్రమైన పుల్లంపేటకు చెందిన ఉపాధి కూలి జనవరిలో మృతి చెందాడు... అయితే ఈ వ్యక్తి పేరు మీద ఏప్రిల్‌లో బిల్లులు చెల్లించారు. వానపాముల పెంపకానికి సంబంధించి బిల్లులు అందించకపోవడంతో ఏపీఎం వెంకటరమణపై అడిషనల్ పీడీ ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రజావేదికకు హాజరు కాని టి.కమ్మపల్లె క్షేత్రసహాయకునికి తాఖీదులు జారీ చేయాలని ఆదేశించారు. ఈ సందర్భంగా పీడీ మాట్లాడుతూ గ్రామసభలో తీర్మానించిన పనులే చేపట్టాలన్నారు. పంట సంజీవని కుంటలను రైతులకు అనుకూలంగా ఉండే ప్రాంతాల్లోనే ఏర్పాటు చేయాలన్నారు. చెరువులు, కుంటల్లో ఏర్పాటు చేయరాదన్నారు. కార్యక్రమంలో ఏపీడీ వరప్రసాద్, రాష్ట్ర పరిశీలకురాలు మునికుమారి, క్వాలిటీ కంట్రోలర్ ప్రసాద్, వేణుగోపాల్, డీఆర్పీ ధనుంజయ, తహసీల్దారు గౌరీశంకరరావు, ఏపీవో చంద్రకళ, ఏపీఎం వెంకటరమణ, కార్యదర్శులు, సర్పంచి మణి, ఎస్ఆర్పీలు బుజ్జి, ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న అడిషనల్ ప్రాజెక్టు డైరెక్టర్ మొగలిచెండు సురేష్

కోడి వ్యర్థాలు... వరాహాలకు ఆహారం.!



కోడి వ్యర్థ పదార్థాలను వాహనంలో నింపుతున్న వైనం

పుల్లంపేట, న్యూస్‌టుడే: మాంసాహారుల సంఖ్య పెరగడంతో కోళ్ల పెంపకం కూడా పెరిగింది. అయితే కోళ్ల నుంచి వచ్చే వ్యర్థాల పరిమాణం కూడా పెరిగింది. దీంతో ఆ వ్యర్థాలను రోడ్ల పక్కగా ఎక్కడపడితే అక్కడ వేసేవారు. దీంతో అటువైపు వెళ్లే ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు పడేవారు. పలుమార్లు వ్యర్థాలను పారవేయకూడదని మాంసదుకాణదారులకు హెచ్చరికలు జారీ చేసినా ఫలితం లేదు. ఈ నేపథ్యంలో నెల్లూరు జిల్లాకు చెందిన కొందరు దుకాణదారులను సంప్రదించారు. మీ దుకాణాల్లోని కోడి వ్యర్థాలను పూర్తిగా తీసుకెళ్తామని కోరారు. ఎలా తొలగించుకోవాలనే ఆలోచనలో పడ్డ కోడిమాంస దుకాణదారులకు... ఇది శుభవార్తగా మారింది. దీంతో వ్యర్థాలను తొలగించేందుకు అయ్యే ఖర్చు మిగిలిపోవడమే కాకుండా పూర్తిస్థాయిలో శుభ్రం చేస్తున్నారు. ఇలా పోగు చేసిన వ్యర్థాలను నెల్లూరు జిల్లాలో పందుల పెంపకానికి, క్యాట్‌ఫిష్‌లకు ఆహారంగా తరలిస్తున్నట్లు వారు తెలిపారు.

ఉత్తమ పనితీరుతోనే గుర్తింపు

పెనగలూరు, న్యూస్‌టుడే: విద్యావ్యవస్థలో సమూల మార్పులు రావాలని ఉపాధ్యాయ ఎమ్మెల్సీ కత్తి నరసింహారెడ్డి తెలిపారు. శనివారం పెనగలూరు ఎంఈవో ఎం.శ్రీనివాసుల వీడ్కోలు సమావేశానికి ఆయన ఎమ్మెల్యే కొరముట్ల శ్రీనివాసులతో కలసి హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎంఈవోగా శ్రీనివాసులు తక్కువ సమయంలోనే ఉత్తమ సేవలు అందించారని పేర్కొన్నారు. కార్యక్రమంలో ఎంపీపీ ఇర్షాద్ బేగం, సర్పంచి సురేంద్ర, ఎంపీటీసీ కొత్త బాలకృష్ణ, సింగిల్‌విండో అధ్యక్షుడు కొండూరు అజయ్‌రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.



ఎంఈవో దంపతులను సన్మానిస్తున్న ఎమ్మెల్సీకత్తి, ఎమ్మెల్యే కొరముట్ల

భక్తిశ్రద్ధలతో చండీయాగం



పూజలు అందుకొంటున్న సాయినాథుడు

పుల్లంపేట: మండల కేంద్రమైన పుల్లంపేట బజారు వీధిలో వెలసిన షిర్డి సాయిబాబా మందిరంలో 37వ వార్షికోత్సవాల భాగంగా చండీయాగాన్ని ఘనంగా నిర్వహించారు. శనివారం సాయంత్రం స్వామి వారికి పంచామృతాభిషేకాలు, ప్రత్యేక పూజలు నిర్వహించారు. కార్యక్రమంలో అధిక సంఖ్యలో భక్తులు పాల్గొని తీర్థప్రసాదాలను స్వీకరించారు. సాయంత్రం అప్పయ్యరాజుపేట గ్రామానికి చెందిన శ్రీకృష్ణనాట్యమండలి కళాకారులు ప్రదర్శించి శాస్త్రీయ సంగీత నృత్యాలు అందరిని ఆకట్టుకొన్నాయి.

ప్రమాదంలో ఇద్దరికి గాయాలు

శెట్టిగుంట(రైల్వేకోడూరు గ్రామీణ): మండలంలోని శెట్టిగుంట ప్రధాన రహదారికి పక్కనే ఉన్న చెట్టును శనివారం రాత్రి ద్విచక్రవాహనం ఢీకొన్న సంఘటనలో ఇద్దరికి గాయాలయ్యాయి. స్థానికుల వివరాల మేరకు కోడూరు నుంచి రేణిగుంటకు ద్విచక్రవాహనంపై కిషోర్, రాజశేఖర్ అనే యువకులు శెట్టిగుంట వద్దకు రాగానే రహదారికి పక్కనే ఉన్న చెట్టును ఢీకొట్టినట్లు తెలిపారు. బాధితులను కోడూరు ఆసుపత్రికి తరలించినట్లు తెలిపారు.

పరిశుభ్రతకు ప్రాధాన్యం ఇవ్వాలి

అనంతరాజుపేట(రైల్వేకోడూరు గ్రామీణ), న్యూస్‌టుడే: ప్రతి ఒక్కరూ పరిశుభ్రతకు ప్రాధాన్యం ఇవ్వాలని ఉద్యాన కళాశాల అసోసియేట్ డీన్ డాక్టర్ రామకృష్ణ తెలిపారు. శనివారం మండలంలోని అనంతరాజుపేట ఉద్యాన కళాశాలలో స్వచ్ఛాంధ్రలో భాగంగా పరిసరాల పరిశుభ్రతపై ప్రత్యేక అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మన ఇంటితోపాటు పరిసరాలు కూడా పరిశుభ్రంగా ఉంచుకోవాలన్నారు. అనంతరం ఎన్ఎస్ఎస్ ఆధ్వర్యంలో కళాశాల ఆవరణలో ఉన్న పిచ్చి మొక్కలను తొలగించారు. కార్యక్రమంలో డాక్టర్ తనుజాప్రియ, డాక్టర్ రుణోదయం, డాక్టర్ దీప్తికిరణ్, విద్యార్థులు పాల్గొన్నారు.



కళాశాల ఆవరణలో పిచ్చిమొక్కలను తొలగిస్తున్న విద్యార్థులు

ఉపకారవేతనాలను సద్వినియోగం చేసుకోవాలి

పుల్లంపేట, న్యూస్‌టుడే: స్వయం సహాయక సంఘాల సభ్యుల పిల్లల కోసం అందిస్తున్న ఉపకార వేతనాలను సద్వినియోగం చేసుకోవాలని బీమా డీఆర్పీ ధనుంజయ పేర్కొన్నారు. శనివారం స్థానిక ఎంపీడీవో ప్రాంగణంలో అంతర్జాలంలో జరిగిన తప్పిదాలతో అందని ఉపకారవేతనాలను ఆయన పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అర్హత కల్గిన సభ్యులు తమ పిల్లల కోసం ఉపకార వేతనాలకు ధరఖాస్తులు చేసుకోవాలన్నారు. కార్యక్రమంలో ఏపీఎం వెంకటరమణ, వెలుగు సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.



స్వయం సహాయక సంఘాల సభ్యులకు ఉపకారవేతాలను అందిస్తున్న డీఆర్పీ ధనుంజయ

వారధిలా పని చేయాలి

పెనగలూరు, న్యూస్‌టుడే: సాధికార మిత్రలు ప్రభుత్వానికి ప్రజలకు మధ్య వారధిలా పని చేయాలని ఏపీఎం రామ్మోహన్ తెలిపారు. శనివారం మండల సమాఖ్య అధ్యక్షురాలు భాగ్యలక్ష్మీ అధ్యక్షతన సాధికార మిత్రలకు పథకాలపై అవగాహన కల్పించారు. సాధికార మిత్ర పేరుతో ప్రభుత్వం రూపొందించిన పుస్తకాలను ప్రతి ఒక్కరికి అందించారు. గత నాలుగు రోజులుగా సాధికార మిత్రలకు ప్రజలతో ఎలా మెలగాలి... ప్రభుత్వ పథకాల అమలు తీరుపై శిక్షణ ఇచ్చినట్లు చెప్పారు.

ఆదర్శప్రాయుడు వివేకానందుడు

పుల్లారెడ్డిపల్లె(పుల్లంపేట), న్యూస్‌టుడే: స్వామి వివేకానందుడు నేటి యువతకు ఆదర్శప్రాయుడని పుత్తనవారిపల్లె ప్రాథమికోన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయుడు రంగనాథ్‌కుమార్ పేర్కొన్నారు. శనివారం మండలంలోని పుల్లారెడ్డి, పుత్తనవారిపల్లె, యుబీ అగ్రహారం, క్రిష్ణంపల్లె తదితర పాఠశాలలో ముందుస్తుగా వివేకానందుని జయంతిని ఘనంగా నిర్వహించారు. ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు ఆయా పాఠశాలల్లో వివేకానందుని చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ యువతే దేశసంపదన్నారు. కార్యక్రమంలో చంద్రారెడ్డి, సుబ్బారావు, శంకరయ్య, సుజాత, శ్రీనివాసులు, రమణమూర్తి తదితరులు పాల్గొన్నారు.



వివేకానందుని చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పిస్తున్న విద్యార్థులు, ఉపాధ్యాయులు

EENADU THE Ee WAY CLASSIFIEDS

AUTOMOTIVE

VEHICLES FOR SALE

2017 NEW ASHOK Leyland 51 Seaters 15,25,000/-. 2011 Leyland 210 Wheel Base 51 Seater 7,95,000/-. 2012 Swaraj Mazda 32 Seaters 6,95,000/-. Finance 75% available. ✆ 95333 31111.

BUSINESS SERVICES

WANTED DEALERS/AGENTS

జిల్లా వారిగా డోర్ టు డోర్ డెలివరి చేయుటకు డిస్ట్రిబ్యూటర్స్ కావలెను. తక్కువ పెట్టుబడి అధిక రాబడి సంప్ర: S.M.S టెలిషాపింగ్ ✆ 9985124526 7019874223

TV11 న్యూస్ ఛానల్ డెవలప్‌మెంట్ కొరకు సీమాంధ్రలో ఫైనాన్షియల్ పార్టనర్ కావలెను. ఆసక్తి ఉన్నవారు మాత్రమే ✆ 9390888606/ 8142322214

BUSINESS OFFER

అతితక్కువ పెట్టుబడితో ప్లాస్టిక్ వస్తువులు తయారుచేయు మిషన్‌లు కలవు. ముడిసరుకు ఇస్తాం, తయారైనవి మేమే కొంటాం. కుమార్ ఎంటర్‌ప్రైజెస్, Rjy, ✆ 93933 32227, (నో ఛార్జెస్).

జిల్లా వ్యాప్తంగా GST సువిధ కేంద్రాలు ఏర్పాటు చేసి GST రిటన్స్ దాఖలు చేయుటకు దరఖాస్తులు / ఫ్రాంఛైజ్‌లు కోరుచున్నాము. ✆ 94941 23514.

LED Lights తయారుచేస్తూ రోజూ అధిక ఆదాయం సంపాదించండి. రా మెటీరియల్ ఫ్రీ. బైబ్యాక్ అగ్రి 2yrs. No Processing Fee ✆ 7840075254/ 7210864919

శ్రీవారి క్యాండిల్స్: మైనపు వత్తులు తయారుచేసి రోజుకు 1,000/- దాకా సంపాదించుకోవచ్చు. అచ్చు, మైనము మేమే ఇచ్చెదము. క్యాండిల్స్ మేమే కొంటాము. TPT. ✆ 83743 75503, 97005 78299.

EDUCATION

DISTANCE EDUCATION

BNYS, BPT, B.Sc, MLT, DMLT, all Para Medical Cources and all Degrees & P.G 100% pass ✆ 89773 59598.

PEOPLE CARE

OLD AGE HOME

సత్యనారాయణ ఓల్డేజ్ హోం & హోంకేర్ సర్వీస్. వృద్ధులు, మంచాన ఉన్నవారికి 24 గం॥ సేవచేయుటకు ఆయా/అటెండర్లను మీ ఇంటికి పంపగలము. ✆ 96035 47766, 96035 87766.

విజయ ఓల్డేజ్ హోం & హోంకేర్ సర్వీస్. వృద్ధులు, మంచాన ఉన్నవారికి 24 గం॥ సేవలు చేయుటకు ఆయా/ అటెండర్లను మీ ఇంటికి పంపగలము. ✆ 99121 73322, 99124 53322.

భవాని ఓల్డేజ్ హోం & హోంకేర్ సర్వీస్. వృద్ధులు, మంచాన ఉన్నవారికి 24 గం॥ సేవలు చేయుటకు ఆయా/అటెండర్లను మీ ఇంటికి పంపగలము. ✆ 99120 68855, 99121 08855.

అమరావతి ఓల్డేజ్ హోం & హోంకేర్ సర్వీస్. వృద్ధులు, మంచాన ఉన్నవారికి 24 గం॥ సేవలు చేయుటకు ఆయా/అటెండర్లను మీ ఇంటికి పంపగలము. ✆ 97057 89955, 97058 69955.

REAL ESTATE

హైదరాబాద్‌లో తుర్కాన్‌పేట్, గ్రీన్‌సిటీ, హయత్‌నగర్, కుంట్లూరు, పెద్దఅంబర్‌పేట్, కొహెడ, తుర్కయాంజాల్, మంగలపల్లిలలో ప్లాట్లు కొనబడును. ✆ 98496 88626

FLAT FOR SALE

నవ్యాంధ్ర రాజధాని అమరావతి నందు గేటెడ్ కమ్యూనిటీలో 1BHK 10 లక్షలు, 2BHK 14 లక్షలు, 15 లక్షలు, 18 లక్షలు ఎమినిటీస్ + ✆ 81010 10169, 81010 10168.

LAND FOR SALE

134 ఎకరాల పండ్లతోట నెల్లూరు జిల్లా ఒజిల్ మండలం ఆర్మేనుపాడు గ్రామం NH 15 కు దగ్గర్లో సూర్యవనం అమ్మకం. 94401 83778, 94917 79999.

PLOT FOR SALE

శంషాబాద్, షాద్‌నగర్, కొత్తూర్, ఫైనాన్షియల్ డిస్ట్రిక్ట్, జడ్చర్ల, మహబూబ్‌నగర్ ప్రాంతాల్లో Open Lands, Plots అమ్మబడును/ కొనబడును. ✆ 98485 89182/ 9392303122

హైదరాబాద్ పెద్దఅంబర్‌పేట్, హయత్‌నగర్, కొహెడ, జనచైతన్య, శ్రీమిత్ర, అ॥మెట్, బాటసింగారం, తుర్కయాంజాల్, శంషాబాద్‌లో ప్లాట్లు కొనబడును. ★ రవి 93474 54990/ 98494 54990

కడపలో సెంటు రు. 80000/- DTCP అప్రూవల్ లేఔట్ పెన్నానగరియందు సులభవాయిదాలలో ప్లాట్స్ (0.03.5 సెంట్లు) (33x48) అమ్మకానికి కలవు. ✆ 9703727786, 9502813080.

JOBS

Andromeda Sales & Distribution Pvt. Ltd. Largest Loan Distributor in India Associated with HDFC, AXIS, ICICI, Bajaj, Personal Business & Home Loans Required Sr Executives We Prefer SriRam & Insurance Ex-Employees. Sal+Ins. Franchises also Reqd. Ph: 87123 44888.

వృద్ధాశ్రమంలో మంచానవున్న వృద్ధులకు సేవ చేయుటకు ఆయాలు, స్త్రీ/పురుషులు కావలెను. ఉచిత వసతి+భోజనం. జీతం: 8 to 10 వేలు. ✆94936 36855, 89779 27555.

బెంగుళూరు వృద్ధాశ్రమంలో పనిచేయుటకు ఆయాలు, వార్డ్‌బాయ్స్ కావలెను. భోజనం, వసతి ఉచితం. సంప్ర: 8123437666.

PVT LTD కం॥లో పనిచేయుటకు ITI, Diploma చదివిన పురుషులు, ప్యాకర్స్, హెల్పర్స్, సూపర్‌వైజర్స్, ఆఫీసు బాయిస్ 10th to డిగ్రీ చదివిన M/F కావలెను. రూం + భోజనం ఫ్రీ. 81860 47312.

APలోని అన్ని పట్టణాలలో సుమధుర ఫుడ్ ప్రొడక్ట్స్ మార్కెటింగ్ చేయుటకు రిప్రజెంటేటివ్స్ కావలెను. sumadhurafoods@yahoo.com ✆ 90596 80822.

ఖాదీ గ్రామోద్యోగ్ (KVIC, Govt. of India) ఆధ్వర్యంలో పని చేయుటకు సేల్స్ ఆఫీసర్స్ మరియు ఏజెన్సీ నిర్వహించు నైపుణ్యం కలిగిన వ్యక్తులు కావలెను. ✆ 95335 55588

ప్రముఖ హోర్డింగ్ సంస్థకు ఆయా జిల్లాలలో వర్క్ సూపర్‌వైజర్లు కావలెను. (ఇంటర్ / ITI Civil). అనుభవముబట్టి జీతము. ✆ 99634 71011. మెయిల్: kalyaniads resumes.1986@gmail.com

కడప పట్టణంలో గల మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్‌లో పనిచేయుటకు O.P హెల్పర్స్ (10th పాస్ అయిన వారు)(F) వార్డు బాయిస్, OT బాయిస్, ఫిజియోథెరపిస్ట్ (M), డయాలసిస్ టెక్నీషియన్స్, నర్సింగ్‌స్టాఫ్, క్వాలిఫైడ్ నర్సింగ్‌స్టాఫ్ B.Sc, GNM లు కావలెను. ✆ 9100745905.

అమెరికా వెళ్ళుటకు విజిటింగ్ వీసా కలిగిన మహిళ, ఇంట్లోపని, ఇద్దరు పిల్లలను చూసుకొనుటకు కావలెను. ఫోన్ : 8096183999. " గమనిక: విజిటింగ్ వీసా లేనిచో దయచేసి కాల్‌చేయవద్దు."

హైదరాబాద్‌లోని ఒక చిన్న కుటుంబానికి ఇంటిలో ఉండి పసిబిడ్డను చూసుకోవటానికి మరియు వంట చేయటానికి ఇద్దరు మహిళలు కావలెను. వయసు 30 సం॥లు, అనుభవం 2-3 సం॥లు, జీతము: 10,000 - 12,000, 9848069663కు కాల్ చేయండి.

MARKETING / SALES

సేల్స్ ఏజెంట్స్ కావలెను. ఆధునికంగా మన సంస్కృతిని కాపాడుకుందాం అన్ని శుభకార్యాలకు వేద ఆశీర్వచనాన్ని మీ సందేశంతో పాటు వీడియో ద్వారా పంపించండి. FB/ వాట్సాప్‌లో షేర్ చేసుకోండి. Ph: 9701763388

FACULTY / TEACHERS

Annoor Foundation School, Rayachoty Wanted Lady Teachers for primary classes. B.Ed & T.T.C experienced & freshers. ✆ 7207506400, 9505032986.

MEDICAL

Wanted M.S. Ortho Surgeon and B.Sc GNM or ANM Nurses for 50 Bed Multi Speciality Hospital Accommodation with Attractive Salary. Cont: 91820 95551.

SECURITY GUARDS

వివిధ సంస్థల యందు పనిచేయుటకు సెక్యూరిటీ గార్డ్స్, ఆయాలు, హెల్పర్స్ (F) కావలెను. R.S.రోడ్, ప్రకాష్‌నగర్, కడప. ✆ 08562-257551, 79932 60449.

HEALTH CARE — A Special Feature on ఆరోగ్యమే మహాభాగ్యం

GENERAL

శ్రీ రమాదేవి హాస్పిటల్ తిరుపతి

రైల్వే ఉద్యోగులకు నగదు రహిత వైద్యం

APSRTC ఉద్యోగులు, విశ్రాంతి ఉద్యోగులు వారి కుటుంబ సభ్యులకు, ఆర్మీ ESI,ECHS ఉద్యోగులకు నగదు రహిత వైద్యం

హెల్త్ ఇన్సూరెన్స్ కలిగిన వారందరికీ నగదు రహిత వైద్య చికిత్సలు

EHS పథకం ద్వారా వైద్య సేవలు...

98496 77970

ENT

డా॥ కలికిరి అశోక్‌రెడ్డి, M.S. (ENT): చెవి, ముక్కు, గొంతు వైద్యనిపుణులు. శ్రీ సురక్ష హాస్పిటల్, 490 'ఎ', రెడ్డి & రెడ్డి కాలనీ, తిరుపతి. ✆ 91602 38669.

EYE

సప్తగిరి ఐ కేర్ సెంటర్, 746-F, తిరుమల బైపాస్ రోడ్, తిరుపతి. డా॥ పి.ఎ.ఎస్.చలపతిరెడ్డి, M.S. (Opth), కంటి వైద్య నిపుణులచే కంటిపరీక్షల ఆపరేషన్లు మరియు జర్మన్ టెక్నాలజీతో పవర్ అద్దాలు వాడుచున్నవారికి లాసిక్ లేజర్ చికిత్స చేయబడును. వీరు Madurai, Banglore, Chennai, ఎల్.వి.ప్రసాద్ కంటి ఆసుపత్రి, హైదరాబాద్‌లలో ప్రత్యేక శిక్షణ పొందినారు. గవర్నమెంటు ఉద్యోగస్తులకు రీఎంబర్స్‌మెంట్ సౌకర్యం కలదు. సం॥ ✆ 98490 12366, 0877-2280488. సం॥ వేళలు: సా॥ 3 to 9 P.M.

SKIN

హెచ్.ఐ.వి./ ఎయిడ్స్, చర్మ, సుఖ నిపుణులు. Dr. M.శ్రీనివాసరావు, శ్రీసాయి హాస్పిటల్, ఎస్.వి.నగర్, వెస్ట్ చర్చి దగ్గర, Opp. వెస్ట్ రైల్వేస్టేషన్, తిరుపతి. ✆ 0877- 2243016, 6451389.

GYNOCOLOGY

డా॥ ఐ.ఇందిర, M.D., D.G.O. స్త్రీల వైద్య నిపుణులు: సాధారణ కాన్పులు, గర్భిణీ స్త్రీల సమస్యలు, పిల్లలు లేనివారికి ప్రత్యేక చికిత్స. శ్రీ సన్‌షైన్ హాస్పిటల్, #18-1-50, రిలయన్స్ ఫుట్‌ప్రింట్ ప్రక్కన, K.T.రోడ్డు, తిరుపతి. ✆ 0877 2223070, 93936 23070.

CARDIOLOGY

డా॥ సి.వెంకటరమణ, M.D., D.M. (కార్డియాలజి), ప్రముఖ గుండె వైద్యనిపుణులు. సంపూర్ణ గుండె చికిత్స, 2D ఇకో, చిన్నపిల్లల గుండె స్కానింగ్, అంజియోగ్రామ్, అంజియోప్లాస్టి, వెంటిలేటర్ సదుపాయం, 24 గం॥ ఇంటెన్సివ్ కేర్ సదుపాయం, APSPDCL, గవర్నమెంటు ఉద్యోగస్తులకు రీఇంబర్స్‌మెంట్ సౌకర్యం కలదు. గుండెకు సంబంధించిన ఏ సమస్యకైనా సంప్ర॥ వెంకటరమణ హార్ట్ & మెటర్నిటీ హాస్పిటల్, 10-3-206/A3/A, రెడ్డి & రెడ్డి కాలని, తిరుపతి. ✆ 94901 09100, 0877-2258183.

CHEST PHYSICIAN

డా॥ ఎస్.సూర్యప్రకాష్ DNB, DTCD, FCCP

ఊపిరితిత్తులు, ఆస్తమా, దమ్ము స్పెషలిస్ట్

రాష్ట్రప్రభుత్వ ఉద్యోగులకు వీజా రీ ఎంబర్స్‌మెంట్ సౌకర్యం కలదు.

సూర్య మల్టీస్పెషాలిటీ & ఎమర్జెన్సీ హాస్పిటల్

10-13-516, రెడ్డి & రెడ్డి కాలని, తిరుపతి. ✆ 0877-2280567

డా॥ గండికోట గురుప్రసాద్, M.D. (చెస్ట్), ఊపిరితిత్తుల వ్యాధుల ప్రత్యేక నిపుణులు. శ్రీ సన్‌షైన్ హాస్పిటల్, #18-1-50, (రిలయన్స్ ఫుట్‌ప్రింట్ ప్రక్కన), K.T.రోడ్డు, తిరుపతి. ✆ 0877 2223070, 80999 37397.

డా॥ ఎస్.సుబ్బారావు, M.D. (చెస్ట్) శ్వాసకోశవ్యాధుల నిపుణులు, వీడియోబ్రాంకోస్కోపి, Sleep Study (గురకవ్యాధి), RICU 24 గంటలు అత్యవసర కేసులు చూడబడును. రీయింబర్స్‌మెంట్ సౌకర్యం కలదు. S.V. కంప్యూటరైజ్డ్ అలర్జీ & చెస్ట్ హాస్పిటల్, రెడ్డి & రెడ్డి కాలని, తిరుపతి. ✆ 0877-2254208, Cell: 94414 86168.

NUERO

Dr. T.M.NAGESH, M.D. D.M. (Neuro) 24 Hrs. స్ట్రోక్ కేర్ సెంటర్, న్యూరో ఎమర్జెన్సీ, ఐ.సి.యు., పక్షవాతం, మూర్ఛ, తలనొప్పి, వెన్నునొప్పి వంటి సమస్యలకై APSPDCL, గవర్నమెంట్ ఉద్యోగస్తులకు రీఎంబర్స్‌మెంట్ సౌకర్యం కలదు. సం॥ పద్మావతి మల్టీ స్పెషాలిటీ క్లినిక్, పాత మెటర్నిటీ హాస్పిటల్ రోడ్, తిరుపతి. ✆ 0877 2230331, 2231599.

సుధాకర్ న్యూరో క్యూర్

M.D.(Gold Medalist), DM-Neurology Ex- Assistant Professor, SVIMS,TPT

పాలిక ఉద్యోగుల సంఘం నియామకం



మాట్లాడుతున్న పాలిక ఉద్యోగుల సంఘం నాయకులు

మారుతీనగర్ (కడప), న్యూస్‌టుడే: నగరపాలికలో పనిచేస్తున్న ప్రభుత్వ ఉద్యోగుల హక్కులను కాపాడేందుకే నగరపాలిక ఉద్యోగుల సంఘం ఆవిర్భవించినట్లు యూనియన్ గౌరవాధ్యక్షులు రవిశంకర్‌రెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. పాలిక ఉద్యోగులు శుక్రవారం నగరంలోని స్థానిక ఐఎంఐ హాలులో సమావేశం నిర్వహించి యూనియన్లు ఏర్పాటు చేయాలనే నిర్ణయం తీసుకుని కమిటీని ఎన్నుకోవడం జరిగింది. ఈ కమిటీలో మొత్తం 29 మంది సభ్యులుగా ఎన్నుకోవడం జరిగిందన్నారు. వారిలో కమిటీ గౌరవాధ్యక్షులుగా రాకపా రాష్ట్ర అధ్యక్షులు రవిశంకర్ రెడ్డి, గౌరవ సభ్యులుగా డీఈ కరీముల్లా, అధ్యక్షులుగా గౌస్ పీర్, ఉపాధ్యక్షులుగా భాస్కర్‌గౌడ్, వెంకట్రామిరెడ్డి, సంయుక్త కార్యదర్శులుగా విశ్వనాథరెడ్డి, రవిబాబు, జాయింట్ సెక్రటరీలుగా షకీల్‌అహ్మద్, రాజశేఖర్, ట్రెజరర్‌గా శివకుమార్, అదనపు కోశాధికారిగా లూకరాజు, ఎగ్జిక్యూటివ్ సభ్యులు 9 మంది, సభ్యులు 9 మందిని కమిటీగా ఎన్నుకున్నారు. నగరపాలక రెవెన్యూ కార్యాలయ విభాగంలో శనివారం కమిటీ సభ్యుల సమావేశం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. నాలుగు లక్షల మంది నగర ప్రజలకు నిత్యం నగరపాలక ఉద్యోగులు సేవలు అందిస్తున్నారు. నగరపాలక అభివృద్ధికి యూనియన్ అన్ని విధాలా కృషి చేస్తుందని అయితే ఉద్యోగుల హక్కులకు భంగం కల్గించేందుకు ఎవరు ప్రయత్నించినా ఉపేక్షించేది లేదని యూనియన్ నాయకులు తెలిపారు. చట్టాలకు అతీతంగా ఉద్యోగులు పనిచేస్తారని చట్ట వ్యతిరేకంగా, రాజకీయ నాయకుల ఆదేశాలు పాటించి పనులు చేయాలని ఉద్యోగులపై ఒత్తిడి తెస్తే పోరాటాలకు సిద్ధంగా ఉన్నామన్నారు. జనవరి ఒకటో తేదీన కూడా నగరపాలక ఉద్యోగులందరూ విధులు నిర్వర్తిస్తారని తెలిపారు.

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో ఈ వార్తా పత్రికకు ఏవిధమైన సంబంధం లేదు. ప్రకటనదారులు సరుకుల అమ్మకం లేదా అందించిన సేవల విషయంలో తప్ప, ప్రకటనల ద్వారా ప్రజల నుండి ఎట్టి డబ్బును వసూలు చేయరాదు. డబ్బును వసూలు చేసే ప్రకటనకర్తను బ్లాక్- లిస్టులో ఉంచే మరియు/ లేదా అతనిపై చట్టపరమైన చర్య తీసుకునే హక్కు యాజమాన్యానికి కలదు.

మొక్కలతో శుభాకాంక్షలు తెలపండి

కడప విద్య, న్యూస్‌టుడే: 'శుభాకాంక్షలు తెలిపేందుకు ఖరీదైన బొకేలు, గ్రీటింగ్ లు వద్దు. ప్రాణం ఉన్న మొక్కలు వద్దు. చెట్టుతో చెలిమిని చేద్దాం. దేశ సుస్థిరాభివృద్ధిలో భాగస్వాములవుదాం' నినాదంతో గ్రీన్ సోల్జర్స్ 'పచ్చదనంతో పలకరింపు' కార్యక్రమాన్ని చేపట్టారు. అందులో శనివారం గాంధీనగర్ నగరపాలక ఉన్నత పాఠశాలలో రాష్ట్ర పౌరసరఫరాల సంస్థ ఛైర్మన్ మల్లెల లింగారెడ్డి, ఎమ్మెల్సీ కత్తి నరసింహారెడ్డిలకు చిన్నారులు చేతుల మీదుగా మొక్కలను అందజేశారు. ఈ సందర్భంగా గ్రీన్ సోల్జర్స్ నాయకులు మాట్లాడుతూ.. ఖరీదైన ప్రాణం లేని బొకేలు, గ్రీటింగ్ కార్డులకు బదులుగా ప్రాణవాయువును పంచే పచ్చని మొక్కలను ఇస్తూ నాటుతూ శుభాకాంక్షలు తెలపడం ఎంతో మేలు అన్నారు. కార్యక్రమంలో గ్రీన్ సోల్జర్స్ సనావుల్లా, ఇలియాస్‌బాషా, గంగాధర్, సుబ్రమణ్యంరాజు తదితరులు పాల్గొన్నారు.



లింగారెడ్డి, ఎమ్మెల్సీ కత్తికి మొక్కలు అందజేస్తున్న చిన్నారులు. చిత్రంలో గ్రీన్ సోల్జర్స్ సభ్యులు

కడపలో దర్గా ఉరుసు

ఎర్రముక్కపల్లె (కడప), న్యూస్‌టుడే: నగరంలోని ఐటీఐ కూడలిలోని ఖాదర్‌పేటలో వెలసిన హజరత్ ఖ్వాజా ధుఃఖనవాజ్‌కాటికే మస్తాన్ రహ్మతుల్లా హి అలైహిదర్గా ఉరుసు ఉత్సవాలు ఘనంగా జరిగాయి. దర్గా పీఠాధిపతి హజరత్ షేక్ సయ్యద్ అబ్దుల్ గఫార్‌షావుల్ ఖాద్రీ దర్గాలో పూల చాదర్లు సమర్పించి ఫాతేహ నిర్వహించారు. అనంతరం భక్తులకు తీర్థ ప్రసాదాలందించారు. కార్యక్రమంలో తెదేపా మైనార్టీ సెల్ అధ్యక్షుడు అమీర్‌బాబు, డాక్టర్ మహ్మద్ అన్సరి, గఫూర్, డాక్టర్ మహ్మద్ అషహరిగఫూర్, సభ్యులు మహ్మద్ అలీ మొద్దీన్, యూసుఫ్, సలీం, నాసర్‌అలీ తదితరులు పాల్గొన్నారు.

పోలీసులకు క్రీడలు చాలా అవసరం

ముగిసిన స్పోర్ట్స్ మీట్




పోటీల్లో గెలుపొందిన శిక్షణ కానిస్టేబుళ్లకు బహుమతి అందచేస్తున్న ఎస్పీ, పక్కన పోలీసులు

చిన్నచౌకు (కడప), న్యూస్‌టుడే: పోలీసులకు క్రీడలు చాలా అవసరమని జిల్లా పోలీసు అధికారి బాబూజీ అన్నారు. కడప శివారులోని పోలీసు శిక్షణ కేంద్రంలో శనివారం శిక్షణ కానిస్టేబుళ్లకు స్పోర్ట్స్ మీట్ ముగింపు కార్యక్రమాన్ని నిర్వహించారు. ముగింపు సందర్భంగా పలు పోటీలను నిర్వహించారు. పోటీల్లో గెలుపొందిన వారికి ఎస్పీ బహుమతులను అందచేశారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ.. నిజమైన క్రీడాకారుడు గెలుపు-ఓటములను సమానంగా భావిస్తాడని చెప్పారు. ఓటమి గెలుపుకు నాంది అన్నారు. పోలీసు శిక్షణలో ఉన్న అభ్యర్థులు ఇంత మంచిగా క్రీడలు ఆడటం చాలా సంతోషంగా ఉందన్నారు. ప్రస్తుత రోజుల్లో క్రీడలకు మంచి ప్రాముఖ్యత ఉందని చెప్పారు. కార్యక్రమంలో అదనపు ఎస్పీ(పరిపాలన) శ్రీనివాసులురెడ్డి, ఉప ప్రిన్సిపల్ వెంకటేశ్వరనాయక్, ఏఆర్ డీఎస్పీ మురళీధర్, ఆర్ఐ శ్రీశైలంరెడ్డి, సాయిబాబాతో పాటు పలువురు సిబ్బంది ఉన్నారు.

జిల్లా ప్రగతికి ఆశలపల్లకి

(మొదటిపేజీ తరువాయి) పరిశీలనకు రానుంది. రాష్ట్ర విభజనచట్టం ప్రకారం కడపలో ఉక్కు పరిశ్రమ ఖాయం అన్న సంకేతాలను ఇస్తూ 2017 వెళ్లిపోయింది. 2018లో పునాదిరాయి పడేలా చూడాల్సి ఉంది. కడప నగర శివార్లలోని కొప్పర్తి పారిశ్రామిక వాడ పరిశ్రమల కోసం ఎదురుచూస్తోంది. ఓ పెద్ద పరిశ్రమ వస్తే దాని వెంట చిన్న చిన్న పరిశ్రమలు పరుగులుపెడుతూ వస్తాయని జిల్లా ఆశ.

గలగల కృష్ణమ్మ పరుగులు



కరవు జిల్లా కన్నీళ్లను తుడవటానికి 2017లో కృష్ణమ్మ జిల్లాకు పరుగుపరుగున వచ్చింది. గండికోట జలాశయానికి కొత్త కళ తెచ్చింది. రైతుల కళ్లలో కాంతిని నింపింది. గండికోట జలాశయంలో పూర్తిస్థాయిలో నీటిని నిల్వ చేయటానికి అవసరమైన పనులన్నింటినీ 2018లో పూర్తి చేస్తే జిల్లా సస్యశ్యామలం అవుతుంది. సర్వరాయసాగర్ పనులు మొత్తం పూర్తయితే పెండ్లిమర్రి, చింతకొమ్మదిన్నె, వీరపునాయునిపల్లి మండలాల్లో తాగు సాగునీటి సమస్య తీరినట్లే. గాలేరు నగరి సుజల స్రవంతి, తెలుగుగంగ పెండింగ్ పనులను పూర్తి చేస్తే 2018 జిల్లా చరిత్రలో మరపురాని మైలురాయి అవుతుంది.

రహదారులు మెరుగవ్వాలి

అనుసంధానించటానికి రాయలసీమ ఎక్స్‌ప్రెస్ వంటి ఆధునిక రహదారి ఏర్పాటుకు 2017లో అడుగులు ముందుకుపడ్డాయి. అనంతపురం నుంచి అమరావతి వరకు దాదాపు 600 కిమీ మేర నిర్మించ తలపెట్టిన ఎక్స్‌ప్రెస్‌వే కడప జిల్లాను అమరావతికి మరింత దగ్గర చేయనుంది. 2018లో తొలి అడుగులు పడితే జిల్లా చరిత్రలో ఇదో కీలకఘట్టమవుతుంది. కడప - తిరుపతి రహదారి ప్రమాదాలతో కలవరపెడుతోంది. ఈ దారి కొత్త ఏడాదిలో మెరుగుపడాలని జిల్లా వాసులు కోరుకుంటున్నారు.

అందాలి అత్యాధునిక వైద్యం



రూ.200 కోట్లకు పైగా వ్యయం చేసి నిర్మించిన కడప రాజీవ్‌గాంధీ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్‌మెడికల్ సైన్స్ (రిమ్స్)ను 2017 ఏడాది సూపర్ స్పెషాలిటీ వైద్యశాల స్థాయికి తీసుకుపోయింది. కోట్ల రూపాయల అత్యాధునిక వైద్య పరికరాలను ప్రభుత్వం రిమ్స్‌కు అందించింది. యంత్రాంగం చిత్తశుద్ధితో పనిచేస్తే 2018లో జిల్లాలోని రోగులకు ధర్మాసుపత్రిలో కార్పొరేట్ వైద్యం అందుతుంది. జిల్లాలోని కడప, ప్రొద్దుటూరు ప్రాంతాల్లోని పట్టణ ఆరోగ్య కేంద్రాలను ముఖ్యమంత్రి ఆరోగ్య కేంద్రాలుగా మార్చి పట్టణవాసులకు ఉచిత వైద్యాన్ని 2017 అందుబాటులోకి తీసుకువచ్చింది. జిల్లాలోని మిగిలిన పట్టణాల్లో కూడా ముఖ్యమంత్రి వైద్య ఆరోగ్యకేంద్రాలను ఏర్పాటు చేస్తే 2018 పట్టణ వైద్యసేవల రంగంలో సమూల మార్పులు తీసుకువచ్చినట్లవుతుంది. జిల్లాలో రోడ్డు ప్రమాదాల్లో ఏడాదికి 550 నుంచి 600 మంది ప్రాణాలు వదులుతున్నారు. దీనికి నాలుగురెట్ల మంది వైకల్యం వల్ల జీవచ్ఛావాలుగా మారుతున్నారు. వీరు బలికాకుండా చూడటానికి రిమ్స్‌లో ట్రామాకేర్ కేంద్రాని స్థాపిస్తామని 2017లోనూ సర్కారు చెప్పింది. 2018లో ట్రామాకేర్ సేవలను ప్రారంభించాలని ప్రజలు కోరుతున్నారు.

ఆ రైళ్లను ఆపితే ఆనందమే

దేశంలోని అత్యాధునిక ప్రీమియం రైలైన హమ్‌సఫర్ తిరుపతి నుంచి జమ్ముతావికి పరుగులు తీసింది 2017లోనే. కడప నుంచి కశ్మీర్ వరకు నేరుగా రైలులో వెళ్లచ్చని ఆశపడ్డ జిల్లా పర్యాటకప్రియుల ఆశలు నెరవేరలేదు. కడపలో స్టాపింగ్ ఇవ్వలేదు. 2018లో హమ్‌సఫర్‌ను కడపలో నిలిపితే జిల్లా రైల్వే వ్యవస్థలో కొత్త అధ్యాయం మొదలైనట్లే. జిల్లావాసుల చిరకాల కోరిక కడప-బెంగళూర్ రైలు మార్గం. కడప నుంచి పెండ్లిమర్రి వరకూ అన్ని పనులనూ పూర్తి చేసి కడప నుంచి పెండ్లిమర్రి వరకు రైలు సర్వీసును ప్రారంభించింది 2017లో.. 2018లో ఈ రైలు మార్గంలో మరో అడుగు ముందుకు పడితే రైలు చరిత్రలో కొత్త మైలురాయిని దాటినట్లవుతుంది. కడప నుంచి నేరుగా విజయవాడ వెళ్లాలనుకున్న రైలు ప్రయాణికుల ఆశలు నెరవేరుతాయి.

విమానాలు ఎగురుతున్నాయి

కడప విమానాశ్రయం నుంచి చెన్నపట్నానికి, భాగ్యనగరానికి విమానాలు ఎగురుతున్నాయి. ఉడాన్ పథకం కడప వంటి పట్టణాల నుంచి మహానగరాలకు విమానాలను నడపటానికి 2017 ఊతమిచ్చింది. ప్రారంభించిన విమాన సర్వీసులను రద్దు చేయకుండా కొత్త సంవత్సరంలో విజయవాడ, బెంగళూరు వంటి నగరాలకు విమాన సౌకర్యాన్ని కల్పిస్తే 2018ని జిల్లా వాసులు చెప్పుకొంటూ ఉంటారు.

స్వచ్ఛభారత్ సరే.. పాఠశాలల్లో పరిస్థితి ఏమిటి?:

స్వచ్ఛభారత్‌లో భాగంగా బహిరంగ ప్రదేశాల్లో మలమూత్ర విసర్జనను నిర్మూలించటానికి తీసుకున్న చర్యలు 2017లో ఊపందుకున్నాయి. ఈ దిశగా ఇదో మధురజ్ఞాపకమే. పాఠశాలల్లో ఒకటీ రెండుకు పిల్లలు పడుతున్న పాట్లు 2018కి సవాలు విసిరాయి. జిల్లాలో 2590 ప్రాథమిక, 295 ప్రాథమికోన్నత, 400 ఉన్నత పాఠశాలలున్నాయి. వీటిలో 643 పాఠశాలల్లో ఇప్పటికీ మరుగుదొడ్ల సౌకర్యం లేదు. 292 పాఠశాలల్లో మరుగుదొడ్లున్నా నీటిసౌకర్యం లేదు. 2018లోనైనా ఈ అవస్థలు తొలగించాల్సి ఉంది.

2018కి ఎందుకీ ప్రత్యేకత అనుకుంటున్నారా?

నవ్యాంధ్రప్రదేశ్ ఏర్పడిన మూడున్నర సంవత్సరాలు గడచిపోయాయి. ఏం చేయాలన్నా ప్రభుత్వానికి ఇక మిగిలింది గట్టిగా ఏడాది సమయం మాత్రమే. అనేక అభివృద్ధి కార్యక్రమాలకు బీజం పడే అవకాశం ఉంది. ఈ అవకాశాన్ని జిల్లా నాయకులు అందిపుచ్చుకుని అభివృద్ధి సాధిస్తే 2018 ఆ నాయకులకు మరపురానిది అవుతుంది.

-న్యూస్‌టుడే - కడప సంక్షేమం, విద్య

నియోజకవర్గాల పునర్విభజనపై సానుకూలత : కళా వెంకట్రావు

ఈనాడు, అమరావతి : నియోజకవర్గాల పునర్విభజనపై కేంద్రం నుంచి సానుకూల సంకేతాలు అందుతున్నాయని తెదేపా రాష్ట్ర అధ్యక్షుడు, మంత్రి కళా వెంకట్రావు వెల్లడించారు. సీఎం చంద్రబాబు నాయుడు సమక్షంలో శనివారం శ్రీకాకుళం, కడప జిల్లా వైకాపా నేతలు పలువురు తెదేపాలో చేరారు. ఈ సందర్భంగా మంత్రి కళా వెంకట్రావు మాట్లాడుతూ "నియోజకవర్గాల పునర్విభజన జరుగుతుందా? లేదా? అన్న దానిపై కొందరికి అనుమానాలు ఉన్నాయి. నూటికి నూరు శాతం జరిగే అవకాశాలు కనిపిస్తున్నాయి. దీనివల్ల 50 నియోజకవర్గాలు పెరిగే అవకాశం ఉంది. పార్టీలోకి వచ్చే వారిని కుటుంబ సభ్యులుగా భావిస్తున్నామని పేర్కొన్నారు.

ప్రతిభావంతులైన విద్యార్థులకు అన్యాయం

కడప విద్య, న్యూస్‌టుడే: కడప గాంధీనగర్ నగరపాలక ఉన్నత పాఠశాలలో జరిగిన జిల్లాస్థాయి విద్యావైజ్ఞానిక ప్రదర్శనలో కొంతమంది ప్రతిభావంతులైన విద్యార్థులకు అన్యాయం జరిగిందని తెలుగునాడు ఉపాధ్యాయ సంఘం రాష్ట్ర కార్యదర్శి నారాయణరెడ్డి ప్రకటనలో ఆరోపించారు. విద్యార్థులు ప్రదర్శించిన సైన్స్, గణితం, పరిసరాలు అనే అంశాల కింద ఆరు సబ్‌థీమ్‌లలో ఎగ్జిబిట్లకు సరైన న్యాయం జరగలేదని పేర్కొన్నారు. జిల్లా అధికారుల అడుగులకు మడుగులొత్తే ఉపాధ్యాయులు, వారు సూచించినవారి అనుచరులకు బహుమతులు, ఉపాధ్యాయ కేటగిరీ కింద అనుచరులకే బహుమతులు, కన్సొలేషన్ బహమతులు ఇచ్చారని ఆరోపించారు. తాళ్లపాక, లక్కిరెడ్డిపేట, చింతకొమ్మదిన్నె, ఉప్పలూరు, పోట్లదుర్తి, చిట్వేలి, మాసాపేట పాఠశాలలే ఈ అంశంలో ఎప్పుడూ ముందుంటాయన్నారు. ఈ పద్ధతి వలన ఇప్పటికే మూడు డివిజన్లలోని అనేక మంది ఉపాధ్యాయులు ఇలాంటి కార్యక్రమాలకు తక్కువగా హాజరవుతున్నారనీ ఇదే పరిస్థితి కొనసాగితే చివరకు హాజరయ్యే ఒక్క ఉపాధ్యాయుడూ ఉండడని పేర్కొన్నారు. జిల్లా విద్యాధికారులు గమనించి నిజమైన ప్రతిభావంతులైన విద్యార్థులకు బహమతులు ఇవ్వాలని తెలిపారు.

విద్యుదాఘాతంతో యువకుడి మృతి

ఒంటిమిట్ట, న్యూస్‌టుడే : మండలంలోని పెన్నపేరూరు ఎస్సీకాలనీలో శనివారం రాత్రి విద్యుదాఘాతంతో కదిరి సంటెయ్య (30) మృతి చెందాడు. సంటెయ్య ఇంట్లో స్విచ్ వేసేందుకు యత్నించగా ఒక్కసారిగా కరెంటు షాక్ తగిలింది. దీంతో అక్కడికక్కడే కుప్పకూలిపోయాడు. వెంటనే కుటుంబ సభ్యులు, బంధువులు స్పందించారు. అపస్మారకస్థితిలో ఉన్న యువకుడిని మెరుగైన చికిత్స కోసం కడప రిమ్స్‌కు తరలిస్తుండగా మార్గమధ్యంలో మృతి చెందాడు. సంటెయ్యకు భార్య, అయిదేళ్లలోపు ఇద్దరు కుమార్తెలు ఉన్నారు. సంటెయ్య మృతితో కుటుంబ సభ్యులు కన్నీరుమున్నీరుగా విలపించారు. పెన్నపేరూరు గ్రామంలో విషాదం అలుముకుంది. మరికొన్ని ఇళ్లలో కూడా వస్తువులను తాకితే షాక్ తగిలినట్లు గ్రామస్థులు తెలిపారు.

450 మందికి ఐటీ తాఖీదులు

(మొదటిపేజీ తరువాయి) అడ్డదారుల్లో, మోసగించే ప్రయత్నాల్లో భాగంగా బినామీ వ్యక్తులు, సామాన్యుల పేరిట ఖాతాలు తెరిచి వాటిల్లో నగదు డిపాజిట్లు చేయించారు. తర్వాత ఆయా ఖాతాల నుంచి డబ్బు బదాలాయింపు చేసుకున్నారు. లెక్కచూపని నగదు నిల్వలు, మార్పిడి చేసుకున్న ఖాతాదారులను గుర్తించేందుకు ఆధార్, పాన్‌కార్డుల సాయంతో ఆదాయంపన్ను యంత్రాంగం అత్యున్నత సాంకేతిక పరిజ్ఞానం వినియోగించింది. దీనిపై బ్యాంకులు, తపాలా శాఖల నుంచి భారీ మొత్తంలో పాతనోట్ల స్థానంలో డబ్బు చెలామణి చేసుకున్న వారిపై మూడోకంటితో దృష్టి సారించారు. దీంతో అప్పట్లో రూ.25 లక్షలుపైగా పాతనోట్లు జమ, మార్పిడి చేసుకున్న జాబితాలోని వ్యక్తుల ఖాతాలను గుర్తించారు. అందులో లెక్కలు చూపకుండా ఆదాయంపన్ను ఎగవేతకు పాల్పడుతున్న వారిపై కొరఢా ఝుళిపించేందుకు వేగవంతంగా చర్యలు చేపడుతున్నారు. తొలిసారిగా జిల్లా వ్యాప్తంగా 450 మందికిపైగా నోటీసులను పది రోజులు కిందట జారీ చేశారు. ప్రొద్దుటూరు ఆదాయంపన్ను- 1, 2 పరిధిలో 70 మంది వరకు శ్రీముఖాలు అందుకున్నట్లు సిబ్బంది చెబుతున్నారు. ఖాతాదారులను గుర్తించి అంతర్జాలం, రిజిష్టర్డ్ తపాలా, సిబ్బందితో స్వయంగా వారి చిరునామాలకు నోటీసులు అందచేశారు. రానున్నరోజుల్లో రూ.25 లక్షలు కన్నా తక్కువ మొత్తాల్లో జమైన ఖాతాలు ఉన్న వ్యక్తులకు ఇదేతరహాలో శ్రీముఖాలు జారీ అవుతాయని ఆదాయం పన్ను శాఖవర్గాలు చెబుతున్నాయి.



'ఈనాడు ఆధ్వర్యంలో జరుగుతున్న ఈనాడు ఛాంపియన్ క్రికెట్ (ఈసీసీ) కప్ - 2017 టోర్నమెంట్లో జిల్లాలోని వివిధ కళాశాలలకు చెందిన 42 జట్లు పోటీపడ్డాయి. కడప నగరంలోని స్థానిక కేఎస్ఆర్ఎం, కేవోఆర్ఎం క్రికెట్ మైదానాలలో పదమూడు రోజులుగా జరుగుతున్న ఈ పోటీల్లో జూనియర్ విభాగంలో గీతాంజలి జట్టు అత్యుత్తమ ప్రతిభతో ముందడుగు వేసింది. అటు బౌలింగ్, ఇటు బ్యాటింగ్‌లో అదరగొడుతూ జిల్లా విజేతగా నిలిచింది. ప్రాంతీయ పోటీలకు సన్నద్ధమవుతోంది.'

- న్యూస్‌టుడే, కడప క్రీడలు

చదువులో సై ఆటల్లో జై

దుమ్ములేపిన ఇంటర్ కుర్రాళ్లు

ఈసీసీ-2017 విజేత గీతాంజలి

గీతాంజలి రికార్డు

ఇంటర్ అంటే విద్యార్థులకు చదువు తప్ప మరో ధ్యాస ఉండదు.. ఇటు తల్లిదండ్రులు అటు కళాశాల యాజమాన్యం చదవండి.. చదవండి అంటూ ఒత్తిడి తీసుకురావడం సర్వసాధారణం. . కానీ వారు మాత్రం చదువుతో పాటు క్రీడలు కూడా ముఖ్యమని తమకు ప్రాణప్రదంగా ఉన్న క్రికెట్‌ను నెత్తికెత్తున్నారు. అంతే జిల్లావ్యాప్తంగా వివిధ కళాశాలల నుంచి వచ్చిన జట్లను మట్టి కరిపించి జూనియర్ విభాగంలో విజేతలుగా నిలిచారు. దొరికిన ప్రతి అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని చితక్కొట్టారు. కడప గీతాంజలి జూనియర్ కళాశాల విద్యార్థుల ఉదంతం ఇది. ఈనాడు ఛాంపియన్ క్రికెట్ టోర్నీ జూనియర్ విజేతలుగా నిలిచిన ఆ గెలుపుగుర్రాలు ఏమంటున్నారో వారి మాటల్లోనే..

జాతీయ జట్టులో స్థానమే లక్ష్యం




నా పేరు కె.సాయిసుధీర్‌కుమార్‌రెడ్డి.. ఇంటర్మీడియట్ రెండో సంవత్సరం చదువుతున్నాను. మాది ప్రొద్దుటూరు మండలం కొత్తపేట గ్రామం. తలిదండ్రులు పద్మజ, రామకృష్ణారెడ్డి. నాన్న చిరుద్యోగి. ఆంధ్రా క్రికెట్ సంఘం తరపున అండర్-14 విభాగంలో జిల్లా, రాష్ట్ర జట్లకు ఆడాను. అలాగే అండర్-16 విభాగంలో జిల్లా, రాష్ట్ర జట్లకు ఆడాను. అండర్-19 జిల్లా తరపున మూడుసార్లు ఆడాను. మంగళగిరి అకాడమిలో మూడు సార్లు శిక్షణ తీసుకున్నాను. ఇంటర్ స్థాయిలో ఇంత పెద్ద టోర్నీలో ఆడడం చెప్పలేని అనుభూతినిచ్చింది. 13 రోజుల పాటు జరిగిన క్రీడా పోటీలను ఎంతగానో ఆస్వాదించాం. ఈనాడు ఛాంపియన్ టోర్నీలో విజేతగా నిలవడం ఆనందంగా ఉంది. ఈనాడు పత్రికగానే కాకుండా యువతకు అండగా నిలిచి క్రీడాభివృద్ధికి తోడ్పాటునివ్వడం అభినందనీయం. యువతలో క్రీడా నైపుణ్యాలను వెలికి తీయడానికి ఈనాడు చేస్తున్న కృషి మరువలేనిది. తరువాత జరుగనున్న ప్రాంతీయ పోటీల్లో సత్తా చాటుతాం.

మెగా టోర్నీలో ఆడడం ఆనందంగా ఉంది.



నా పేరు మారుతి శంకరాచారి.. ఇంటర్మీడియట్ రెండో సంవత్సరం చదువుతున్నాను. మాది నందలూరు. తలిదండ్రులు మార్తమ్మ, సర్వేసరచారి. నాన్న రైల్వే ఉద్యోగి. జట్టులో నేను వికెట్ కీపర్. ఆంధ్రా క్రికెట్ సంఘం తరపున అండర్-14, 16, 19 విభాగంలో జిల్లా తరపున, సీనియర్ విభాగంలో అండర్-23, 25 వయసు విభాగంలో టీ-20 మ్యాచ్ ఆడాను. స్కూల్ గేమ్స్ తరపున అండర్-19 జాతీయ స్థాయిలో ఆడాను. ఇలాంటి మెగా టోర్నీలో క్రికెట్ ఆడడం చెప్పలేనంత ఆనందంగా ఉంది. ఇంతటి చక్కటి క్రికెట్ క్రీడా మైదానాలు మరెక్కడ ఉండవేమో.. ఈనాడు పోటీల వల్ల జిల్లావ్యాప్తంగా క్రీడాకారులంతా అంతర్జాతీయ స్థాయి మైదానంలో ఆడే భాగ్యం కలిగింది. ఈ టోర్నీ కోసం మేము ప్రత్యేకంగా సాధన చేసి ఆడాం. అన్ని ఏర్పాట్లు బాగున్నాయి కాబట్టి మా దృష్టి అంతా ఆట మీదే పెట్టాం. విజయాల పరంపర కొనసాగిస్తూ విజేతలుగా నిలిచి ప్రాంతీయ పోటీల పోరు కోసం సాధన చేస్తాం.

సమష్టి కృషితో ఆడాం



నా పేరు ఎస్.వెంకటేశ్. ఇంటర్మీడియట్ రెండో సంవత్సరం. మాది ప్రొద్దుటూరు పట్టణం. ఆంధ్రా క్రికెట్ సంఘం తరపున అండర్-14, 16 విభాగంలో జిల్లా తరపున అలాగే అండర్-19 జిల్లా తరపున రాష్ట్ర సౌత్‌జోన్‌కు ఆడాం. వయసు విభాగంలో టీ-20 మ్యాచ్ ఆడాను. స్కూల్ గేమ్స్ తరపున అండర్-19 జాతీయ స్థాయిలో ఆడాను. తల్లిదండ్రులు రత్నమ్మ, వెంకటేశ్. ఈనాడు ఛాంపియన్ క్రికెట్ కప్‌లో ఎన్నో మెలకువలు నేర్చుకున్నాం. ఈ టోర్నీలో మొదటి మ్యాచ్‌లో 25 పరుగులు, రెండో మ్యాచ్‌లో 38 పరుగులు, మూడో మ్యాచ్‌లో 31 పరుగులు చేశాను. ఇతర జట్ల క్రీడాకారులు చేసే తప్పులను గుర్తించి వారి బలహీనతలపై దెబ్బకొట్టాం. బలమైన జట్టుగా నిలిచాం. టోర్నీలో నేర్చుకున్న మెలకువలు నిత్య జీవితంలో ఉపయోగపడతాయి. ప్రాంతీయ రాష్ట్ర స్థాయిలో కూడా సత్తా చాటి మాకిచ్చిన అవకాశాలను సద్వినియోగం చేసుకుంటాం. ఈనాడు నిర్వహించిన క్రికెట్ కప్‌లో పాల్గొని ఆడడం విజేతగా నిలవడం ఎప్పటికి మరిచిపోలేని తీపిగుర్తుగా నిలిచిపోతుంది. మా జట్టు సమిష్టి కృషితో జూనియర్ విభాగంలో విజేతగా నిలిచాం.



బలమైన జట్లను ఢీకొని విజయం



నా పేరు ధన్‌రాజ్.. నేను ఇంటర్ రెండో సంవత్సరం చదువుతున్నాను. తల్లిదండ్రులు నాగమ్మ, నారప్ప వ్యవసాయం చేసుకుంటూ జీవనం సాగిస్తున్నారు. ఈనాడు టోర్నీలో మొదటి మ్యాచ్‌లో 25 పరుగులు, రెండో మ్యాచ్‌లో 25 పరుగులు, మూడో మ్యాచ్‌లో 49 పరుగులు చేశాను. మేము పోటీపడ్డ జట్లన్నీ బలమైనవే. జూనియర్ విభాగంలో ఫైనల్లో ఢీకొన్న ఐఐఐటీ జట్టు విజయాల పరంపర కొనసాగిస్తూ వస్తుంది. విజేతలుగా నిలవాలంటే చక్కటి ప్రణాళికతో బరిలోకి దిగాలని ముందుగానే మాట్లాడుకున్నాం. ఆటలంటేనే ప్రాణాలతో చెలగాటం. ఆటలు లేనిదే జీవితం లేదు. ఆరోగ్యం లేదు. కానీ క్రికెట్ పోటీలు నిర్వహించేటప్పుడు నిత్యం క్రీడాకారులకు అందుబాటులో వైద్యులు ఉండి.. వైద్య సేవలు అందించడం ఇన్ని జాగ్రత్తలు తీసుకోవడం అంతర్జాతీయ స్థాయి మ్యాచ్‌లకే సాధ్యం.

ప్రాంతీయ స్థాయిలో గెలుస్తాం



నా పేరు పవన్‌కుమార్.. నేను ఇంటర్ రెండో సంవత్సరం చదువుతున్నాను. తల్లిదండ్రులు రాజా, మౌలాబీ. ఈనాడు టోర్నీలో మొదటి మ్యాచ్‌లో మూడు వికెట్లు, రెండో మ్యాచ్‌లో మూడు వికెట్లు, మూడవ మ్యాచ్‌లో రెండు వికెట్లు, నాలుగో మ్యాచ్‌లో ఒక వికెట్ తీశాను. ఆంధ్రాక్రికెట్ సంఘం తరపున అండర్-14 జిల్లాకు ఆడాను. అండర్-16 విభాగంలో జాతీయ ప్రాబబుల్స్ ఎంపికయ్యాను. స్కూల్ గేమ్స్ తరపున అండర్-16, 19 జాతీయ స్థాయిలో ఆడాను. ఈనాడు ఛాంపియన్ క్రికెట్ కప్‌లో ఎన్నో మెలకువలు నేర్చుకున్నాం.

జాతీయ జట్టుకు ఆడతా



నా పేరు కిషన్ ఆచారి.. ఇంటర్మీడియట్ మొదటి సంవత్సరం చదువుతున్నాను. తల్లిదండ్రులు కల్పాటి ఆచారి, శాంతిలత.. ఈనాడు ఛాంపియన్ క్రికెట్ మాలాంటి వారికి ఎన్నో విషయాలు నేర్పింది. ఈ టోర్నీలో మొదటి మ్యాచ్‌లో 38 పరుగులు, రెండో మ్యాచ్‌లో 48 పరుగులు, మూడో మ్యాచ్‌లో 29 పరుగులు చేసి కీలకంగా వ్యవహరించాను. ఏసీఏ అండర్-19 తరపున ప్రాబబుల్స్‌కు ఎంపికకయ్యా. ఈనాడు నిర్వహించే ప్రాంతీయ, రాష్ట్ర టోర్నీలో సత్తా చాటి కడప జిల్లాను రాష్ట్రస్థాయిలో నిలబెదతాం.

అద్భుతమైన పోటీ.. ఆటలో మేటి



ఎన్నో మ్యాచ్‌లు, ఎన్నో ఘట్టాలు చివరికి విజయం వరించడం ఎంతో అద్భుతంగా సాగింది. ప్రతి మ్యాచ్ కూడా రసవత్తరంగా సాగింది. అందరూ కలిసి కట్టుగా చక్కగా ఆడారు. ఇలాంటి క్రికెట్ పోటీలను జీవితంతో ఎప్పటికీ మరువలేం. ఇక్కడి క్రీడాకారులు చూపించిన ప్రతిభకు సాధన తోడైతే రాష్ట్ర, అంతర్జాతీయ స్థాయిలో రాణించడానికి యువతరం ముందుందనడంలో ఎలాంటి సందేహం లేదు. మాకు సహకరించిన కళాశాల యాజమాన్యం, కడప క్రికెట్ సంఘానికి. ఈనాడు సంస్థకు ధన్యవాదాలు. నిష్పక్ష పాతంగా క్రికెట్ పోటీలు జరిగాయి. తరువాత స్థాయిలో మా కళాశాల జట్టును గెలిపించి కడప సత్తా చాటుతాం.

- శిక్షకుడు శ్రీనివాసులు, ప్రిన్సిపల్ పి.వెంకటరామిరెడ్డి





ప్రత్యేకంగా రూపొందించిన కళ్లద్దాలు పెట్టుకుంటే తెల్లవారుఝామున చోదకులు కళ్లు మూస్తే వాహనం ఆగిపోవాల్సిందే.. మద్యం తాగి వాహనం నడిపితే పోలీసులు చలానా రాస్తామంటున్నారు అదే మద్యం వాసన పసిగట్టి అసలు వాహనమే కదలకపోతే.. వివిధ రూపాల్లో రసాయనాల వాడకంతో దోమల నియంత్రణకు చర్యలు తీసుకోవడంలో తలబొప్పి కట్టిన మీ ముందు సాధారణ పద్ధతులలో తయారుచేసిన మిశ్రమం చేతికందితే.. సిరంజిలతో నీటి వాడకంతో జేసీబీ వాడకాన్ని వివరిస్తూ డీజిల్ వాడకాన్ని తగ్గించుకోవడానికి సూచనలు చేస్తే.. ఏంటివన్నీ అనుకుంటున్నారా..? బాల మేథస్సుల మెదడులో గైడ్ ఉపాధ్యాయుల పర్యవేక్షణలో ఉన్నత పాఠశాలల విద్యార్థులకు కలిగిన ఆలోచనలు ఇవన్నీ.. తమకున్న ఆలోచనలు, పరిధుల మేరకు పలు అంశాలపై అద్భుత ఆవిష్కరణలను తయారు చేసి ప్రాజెక్టుల రూపంలో ప్రదర్శించేందుకు ముందుకు వచ్చిన విద్యార్థుల సృజనాత్మకత తీరిది. జిల్లా విద్యాశాఖ ఆధ్వర్యంలో కడప నగరంలోని గాంధీనగర్ ఉన్నత పాఠశాలలో నిర్వహిస్తున్న 45వ జవహర్‌లాల్ నెహ్రూ విజ్ఞాన శాస్త్ర, గణిత శాస్త్ర పరిసరాల ప్రదర్శన, జిల్లాస్థాయి విద్యావైజ్ఞానిక ప్రదర్శన-2017లో జిల్లా నలుమూలల నుంచి విద్యార్థులు తమ ఆవిష్కరణలను ప్రదర్శిస్తున్నారు. శుక్రవారం జిల్లా జాయింట్ కలెక్టర్-2 శివారెడ్డి కార్యక్రమాన్ని ప్రారంభించారు. మొత్తంగా 160 ప్రాజెక్టులు ప్రదర్శనలో ఉన్నాయి. వాటిల్లో కొన్ని ప్రాజెక్టుల వివరాలు ఇలా ఉన్నాయి. - కడప విద్య, న్యూస్‌టుడే

బాల కలామ్‌లు.. భవిష్యత్తు రామన్‌లు

అద్భుత ఆవిష్కరణలు.. విజ్ఞాన హారాలు

అబ్బుర పరుస్తున్న వైజ్ఞానిక ప్రదర్శన

ఘంటారావం.. నిద్రమత్తుకు రాంరాం



ప్రాజెక్టును ప్రదర్శిస్తున్న పెండ్లిమర్రి మండలం వెల్లటూరు జిల్లాపరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులు

పాఠశాల పేరు: పెండ్లిమర్రి మండలం వెల్లటూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల

విద్యార్థుల పేర్లు : రెడ్డిదేవి, భార్గవి, 9వ తరగతి

గైడ్ ఉపాధ్యాయుడు : నిత్యానందరెడ్డి

ప్రాజెక్ట్ పేరు : నిద్రమత్తు నుంచి డ్రైవర్‌ను అప్రమత్తం చేసి ప్రమాదాలను నివారించడం

ఉద్దేశం

మద్యం తాగి వాహనాన్ని నడపడం, వాహనాన్ని నడుపుతున్న ప్పుడు ఇతర కార్యక్రమాలపై మనసు మళ్లించడం, అతివేగం, చోదకుడు నిద్ర మత్తులో ఉండి వాహనాన్ని నడపడం వంటి వివిధ రకాల కారణాలతో సంవత్సరం పొడవునా రోడ్డు ప్రమాదాలు జరుగుతున్నాయి. చోదకుడు నిద్రమత్తులో ఉండి వాహనాన్ని అదుపు చేయలేక పోవడం వల్లనే 30 శాతం కంటే ఎక్కువగా ప్రమాదాలు సంభవిస్తున్నాయని ఒక సర్వేలో తేలింది. ప్రమాదా లను పూర్తిస్థాయిలో తగ్గించ డానికి పరారుణ కిరణాలను ఉపయోగించుకుని పనిచేసే ఐబ్లింక్ సెన్సార్‌లను ఉపయోగించవచ్చు.

పనిచేయు విధానం : కళ్లు మూయడం, తెరవడం అనే ప్రక్రియను పరారుణ కిరణాల ట్రాన్స్‌మీటర్ రిసీవర్‌లను ఉపయోగించి ట్రాన్స్‌మీట్ చేయడం వల్ల తెలుసుకోవచ్చు. ఈ సూత్రం ఆధారంగా అధిక ఔట్‌పుట్ ఐఆర్ రిసీవర్‌లో నమోదైతే అది కళ్లు మూసుకున్నట్లుగానూ, తక్కువ ఔట్‌పుట్ రిసీవర్‌లో నమోదైతే అది కళ్లుతెరిచి అంటే మెలకువలో ఉన్న దానికి సంకేతంగా చెప్పవచ్చు. ఈ సూత్రాన్ని ఉపయోగించి మైక్రోకంట్రోలర్, లాజిక్ సర్క్యూట్‌ను ఏర్పాటు చేసుకుంటే అది ఒక అలారం లాగా పనిచేస్తుంది. ఈ అలారం (ఐబ్లింక్ సెన్సార్)ను వాహనానికి అను సంధానించడం వల్ల వాహన చోదకుడిని అప్రమత్తం చేయవచ్చు. దాని వల్ల ప్రమాదాలను నివారించవచ్చు. సురక్షితమైన, వివేకవంతమైన రవాణా సౌకర్యం కల్పించడం, కలత నిద్ర వల్ల కలిగే ప్రమాదాల నివారణ, వాహనానికి ఎలాంటి నష్టం కలగకుండా పార్కు చేయడం ఈ విధానం వలన లాభాలు.

దోమల పాలిట యమరాజు



ప్రాజెక్టును ప్రదర్శిస్తున్న చిన్నమాచుపల్లె జడ్పీహెచ్ఎస్ విద్యార్థులు

పాఠశాల పేరు: చిన్నమాచుపల్లె జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల

విద్యార్థుల పేర్లు : చరణ్‌కుమార్, నాగమునీశ్వర్ , 8వ తరగతి

గైడ్ ఉపాధ్యాయుడు : గంగాధర్

ప్రాజెక్ట్ అంశం : సహజ పద్ధతుల్లో దోమల నివారణకు మార్గాలు

ఉద్దేశం : చిన్నకాటుతోనే పెద్దచేటు చేసే దోమలు మనకు మలేరియా, డెంగీ, చికన్‌గన్యా, బోధకాలు, మెదడువాపు వంటి వ్యాధులు కలుగజేస్తున్నాయి. దోమల నివారణకు పొగ వచ్చే మస్కిటో కాయిల్స్ , జెట్ బిల్లలు, బాడీలోషన్స్ మొదలైనవి వాడవచ్చు. అయితే వీటిలో ఆరోగ్యానికి హానిచేసే వాయువులు, రసాయనాలు ఉంటాయి. వీటి వాడకం వల్ల శ్వాసకోశ సంబంధ వ్యాధులు, చర్మవ్యాధులు, అలర్జీలు వచ్చే అవకాశాలు ఉన్నాయి. సహజ పద్ధతులలో దోమలను నివారించుకుంటే అలాంటివి తప్పుతాయి.

దోమల బోను తయారీ

ఇంటిలో వృథాగా ఉన్న ప్లాస్టిక్ సీసా తల భాగాన్ని కత్తిరించి అందులో బెల్లం, నీరు, ఈస్ట్ కలిపి వేడిచేసిన ద్రవాన్ని పోసి, తలభాగాన్ని తల క్రిందులుగా అతికించాలి. దీని చుట్టూ నల్లని కాగితాన్ని అంటించాలి. దోమల బోను తయారవ్వు తుంది. దోమలకు చీకటి అన్నా ఈస్ట్ నుంచి వెలువడే కార్బన్‌డయాక్సైడ్ వాయువులన్నా చాలా ఇష్టం. ఈస్ట్ నుంచి వెలువడే కార్బన్‌డయాక్సైడ్ దోమలను ఆకర్షి స్తుంది. బెల్లం, నీరు లోపలికి వచ్చిన దోమలను అతుక్కునే చేస్తాయి. అందువలన దోమలు మరణిస్తాయి.

మూలకణం.. జవం.. జీవం



పాజెక్టును ప్రదర్శిస్తున్న లక్ష్మిపేట జిల్లాపరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థిని

పాఠశాల పేరు: చాపాడు మండలం లక్ష్మిపేట జిల్లాపరిషత్ ఉన్నత పాఠశాల

విద్యార్థుల పేర్లు : తులసి, 7వ తరగతి

గైడ్ ఉపాధ్యాయుడు : శ్రీనివాసులురెడ్డి

ప్రాజెక్ట్ అంశం : బిడ్డకు బొడ్డుతాడుతో బంగారు జీవితం

ఉద్దేశం: తల్లి నుంచి బిడ్డకు ఆహారం అందించేదే బొడ్డుతాడు. ఆ బొడ్డుతాడులోని కణాలను మూల కణాలంటారు. ప్రసవ సమయంలోనే బొడ్డుతాడును భద్రపరిస్తే భవిష్యత్తులో బిడ్డ శరీరానికి చెందిన ఏ అవయవాన్ని అయినా పునరుత్పత్తి చేయవచ్చు. ఒక్క మూలకణాల నుంచి కండర కణాలుగా, రక్త కణాలుగా, నాడీ కణాలుగా రూపొందించవచ్చు. అవయవాల విడిభాగాల రూపకల్పనతో బొడ్డుతాడు ఉపయోగాలను వివరించడం.

ఉపయోగాలు : ప్రస్తుతం పలురకాల క్యాన్సర్లు (ల్యుకేమియా) చికిత్సకు ఈ మూలకణాలు ఉపయోగపడుతున్నాయి. వాటితో పాటూ భవిష్యత్తులో గుండెకణజాల రిపేర్లకు వెన్నుపూసకు అయ్యే గాయాలకు పార్కిన్‌సన్ వ్యాధి చికిత్సకు ఇవి ఉపయోగపడతాయి. మల్టిపుల్ మైలోనూ, డయాబెటీస్, బీటా తలసేమియా, మేజర్ అస్టియోపోరోసిస్ అనేక రకాల జన్యుసంబంధమైన వ్యాధుల చికిత్సకు ఇవి ఉపయోగపడతాయి. హెచ్ఐవీ చికిత్సకు సైతం ఉపయోగపడతాయి. దాంతోపాటూ మనలో ఏదైనా అవయవం దెబ్బతింటే వాటిని పూర్తిగా మునుపటిలా చేసే ప్రక్రియలో సహాయపడగల శక్తి ఈ మూలకణాలకే ఉందని తెలిసింది.

ఇంధనం ఆదా.. మంచిదే కదా



గాంధీనగర్ నగరపాలక ఉన్నత పాఠశాల విద్యార్థులు ప్రదర్శించిన ప్రాజెక్ట్

పాఠశాల పేరు: కడప గాంధీనగర్ నగరపాలక ఉన్నత పాఠశాల

విద్యార్థుల పేర్లు : రఘు, ఈశ్వర్‌సాయి, 9 వ తరగతి

గైడ్ ఉపాధ్యాయురాలు : సుభాషిణి

ప్రాజెక్ట్ అంశం : డీజల్ ఎలక్ట్రిక్ పవర్ సేవ్ దిస్ జేసీబీ

ఉద్దేశం : డీజల్ వాడకం లేకుండా ఇందన వనరులను విరివిగా వినయోగించకుండా తక్కువ ఖర్చుతో జేసీబీ నిర్మాణం చేపట్టడం. యంత్ర తయారీ, నిర్వహణలో ఖర్చులు తగ్గించడం ఈ విధానం ప్రధాన ఉద్దేశం. దీన్ని వస్తువులను తీసుకు వెళ్లేందుకు, ట్రాక్టర్, లారీలలోకి మట్టిని తవ్వి వేయడానికి ఉపయోగిస్తారు. కాలువలు, పైపులైన్ల తవ్వకాలకు ఇతరత్రా పనుల్లో వినియోగించవచ్చు. పెట్రోలు, డీజల్ ఆదా చేయవచ్చు. విద్యుత్తు అవసరం లేదు. దీంతో వాతావరణం కలుషితం కాదు.

రైతునేస్తం.. పంటకు రక్షణ హస్తం



రైల్వేకోడూరు ప్రభుత్వ ఉన్నత పాఠశాల విద్యార్థులు ప్రదర్శించిన ప్రాజెక్ట్

పాఠశాల పేరు: రైల్వేకోడూరు ప్రభుత్వ ఉన్నత పాఠశాల

విద్యార్థుల పేర్లు : దిలీప్, ప్రదీప్, 9వ తగరతి

గైడ్ ఉపాధ్యాయుడు : ఎబెనెజర్

ప్రాజెక్ట్ అంశం : రైతు నేస్తం

ఉద్దేశం: మార్కెట్ యార్డులలో అకాల వర్షం కారణంగా రైతుల ఉత్పత్తులు తడవకుండా జాగ్రత్తలు తీసుకుంటే మేలు జరుగుతుంది. సాధారణంగా రైతులు కష్టపడి, చెమటోడ్చి పండించిన పంటలను మార్కెట్ యార్డులకు తరలించి కష్టానికి ఫలితాన్ని పొందాలనుకుంటారు. మార్కెట్‌యార్డులో బహిరంగ ప్రదేశంలో ఉంచిన పంట సహాయం అంతా అనుకోని వర్షం వల్ల తడిసి పాడై కనీస ధరను కూడా పొందలేకపోతున్నారు. యార్డ్ ప్రొటెక్టర్‌ను హుమిడిటి సెన్సార్ సహాయంతో నిర్మించారు. దానికి అనుగుణంగా బల్బు, ఫ్యాన్లు అమర్చడంతో తడిసిన ధాన్యం చిటికెలో ఆరిపోతుంది.

తాగి బండెక్కితే కదలదంతే!

పాఠశాల పేరు: సంబేపల్లి కస్తూర్బా గాంధీ బాలికా విద్యాలయం **విద్యార్థుల పేర్లు :**రెడ్డిమణి, 9వ తరగతి

గైడ్ ఉపాధ్యాయురాలు : నాగేశ్వరి

ప్రాజెక్ట్ పేరు : డ్రైవర్ అల్కాహాల్ డిటెక్షన్ అలర్ట్ సిస్టం



ఉద్దేశం : డ్రైవర్ మద్యం తాగి డ్రైవ్ చేసేటప్పుడు తన శ్వాస నుంచి మీథేన్ కంటెంట్ విడుదలవడం ద్వారా డ్రైవర్ మందు తాగినట్లు వాహనం గుర్తిస్తుంది. ఆల్కహాల్ సెన్సార్ ఇటు ప్రమాదాలు నివారించడానికి అటు ఈ డ్రైవర్ మద్యం తీసుకున్నట్లుగా ప్రజలు గుర్తించడానికి ఉపయోగపడుతుంది. డ్రైవర్ వచ్చి సీటులో కూర్చున్న వెంటనే వాహనానికి అమర్చిన బజర్ ప్రేరేపించబడుతుంది. దీంతో వాహనం ప్రారంభ దశలోనే ఆపడానికి అవకాశం ఉంటుంది.

ఉపయోగాలు : మద్యం తాగిన వ్యక్తిని ముందుగానే గుర్తించి రోడ్డు ప్రమాదాలను అరికట్టవచ్చు.

చరితకు సాక్ష్యాలు





అమీన్‌పీర్ దర్గా

నేక్‌నామ్ కళాక్షేత్రం : కడప ప్రాంతానికి గోల్కొండ నవాబు అబ్దుల్లా కుతుబ్ షా తన ఫర్మానాలోని జనరల్ మీర్ నయిద్‌ను (నేక్‌నామ్ ఖాన్) గండికోట ప్రాంతానికి అధిపతిగా నియమిస్తారు. విశాల హృదయుడు.. కమలాపురం నియోజక వర్గం తప్పెట్లలో ఒక చెరువును తవ్వించాడు. నేక్‌నామ్ ఖాన్ కడపలో స్థలాన్ని ఇవ్వగా హజరత్ దర్వేష్ మహ్మద్ అత్తార్ జామియా మసీదును కట్టించారు. కడప బుగ్గవంకకు తూర్పున ఒక నగరాన్ని స్థాపించారు. దానికి నేక్‌నామ్ బాద్‌గా పేరు పెట్టారు. ఆ ప్రాంతంలోనే నేడు మినార్లతో కూడిన కళాక్షేత్రం ఉంది. దీని చరిత దృష్ట్యానే కడప కళాక్షేత్రానికి నేక్‌నామ్‌ఖాన్ కళాక్షేత్రం అని పేరు పెట్టారు. అది నేటికి వాడుకలో ఉంది.

కొప్పోలి : వల్లూరు మండలంలో మండల కేంద్రానికి 2 కి.మీ. దూరంలో ఈ గ్రామం ఉంది. ఈ గ్రామానికి ఒక విశిష్టమైన చరిత ఉంది. వల్లూరును వల్లభాపురం పేరిట కాకతీయుల కాలంలో నాయంకరులు పాలించేవారు. నాడు ఈ గ్రామంలో అంతఃపుర స్త్రీలకు అలంకరణ చేసే మహిళలు ఉండేవారు. ముఖ్యంగా వీరు కేశాలంకరణలో బహునైపుణ్యం కలవారు. రకరకాల కొప్పులను అల్లడంలో వీరు దిట్టలు. కొప్పుల అలంకరణలో నైపుణ్యం కలవారైన మహిళలు నివసించిన గ్రామం కనుక ఈ గ్రామానికి కొప్పోలి అనే పేరు వచ్చింది

కడప సాంస్కృతికం,న్యూస్‌టుడే:

పర్యాటక గిరులు.. పెన్నా హొయలు



జిల్లా పర్యాటకానికి గండికోట పట్టుకొమ్మయితే పెన్నానది హొయలు దానికి సిరిగా మారాయి.. గండికోట జుమ్మా మసీదు ఎదురుగా ఉన్న రామబాణపు బురుజు నుంచి పెన్నానదిని పరిశీలిస్తే కనులవిందు కలిగిస్తుంది. రామబాణపు బురుజు దగ్గరగా వెళ్లి తలెత్తి చూస్తే తలకు చుట్టుకున్న తలపాగా కిందపడుతుందని చెబుతారు. యుద్ధ సమయాల్లో ఫిరంగులను పేల్చేందుకు సైనికులు ఈ బురుజును వినియోగించేవారట. కనువిందు చేసే ఆ అందాలు మీరూ చూడండి. - న్యూస్‌టుడే, జమ్మలమడుగు.

హాయ్... నేస్తాలూ... బాగున్నారా... ప్చ్... 2017 ఇట్టే గడిచిపోయింది. హాయిగా ఆడుతూ పాడుతూ ఆనందంగా గడిపేశాం. సంవత్సరమంతా బోలెడు సంఘటనలు జరిగాయి. అందులో కొన్ని మనల్ని సంతోషపెడితే.. కొన్ని ఏడిపించేశాయి... మరికొన్ని మన ముఖాల్లో నవ్వులు పూయించి అలరించాయి. ఆశ్చర్యపరిచి... ఆటాడించి, మాయ చేసి... ఊరించి ఊరడించాయి ఇంకొన్ని. సరదాగా వీటికి అవార్డులు ప్రకటించేద్దామా... కొత్త ఏడాదిలో అడుగుపెట్టే ముందు... ఒక్కసారి మరొక్కసారి... ఆ ముచ్చట్లు గుర్తుకు చేసుకుందామా!

ఎన్నెన్నో గుర్తులు!



హాలీవుడ్ హీరో...

మెరిశాడు!

ఆడుతూ పాడుతూ ఆడుకునే వయసులోనే మన నేస్తం హాలీవుడ్‌లో హీరో అయిపోయాడు. ఈ ఏడాది మెరిసిన చిన్నారిగా నిలిచాడు. ఎందుకంటే తను ఇంగ్లిష్ సినిమాలో పెద్ద పాత్రనే దక్కించుకున్నాడు. అవునూ! ఈ అబ్బాయి పేరు రోనీ ఆకురాతి. వీళ్ల సొంతూరు పశ్చిమ గోదావరి జిల్లాలోని తాడేపల్లిగూడెం. అయితే వీళ్ల అమ్మా నాన్నాలతో కలిసి అమెరికాలోని ఇల్లినాయిస్‌లో ఉంటాడు. నటన మీద తనకున్న ఆసక్తిని గ్రహించిన వాళ్ల అమ్మ రోనీని యాక్టింగ్ స్కూల్లో చేర్చారు. అక్కడే తను నటన పాఠాలు నేర్చుకున్నాడు. చివరికి 'గ్రోయింగ్ అప్ స్మిత్' సినిమాలో హీరోగా నటించే అవకాశాన్ని దక్కించుకున్నాడు. అదీ అంత తేలికగా ఏం రాలేదు. ఆ పాత్ర కోసం వెయ్యి మందికి పైగా పిల్లలు పోటీపడ్డారు. అందరికంటే రోనీ హావభావాలు దర్శకుడికి బాగా నచ్చడంతో చిత్రంలో నటించే అవకాశం వచ్చింది.

జీవి కొంచెం... ఆయువు ఘనం!



ఆశ్చర్యపరిచింది!

శాస్త్రవేత్తలు ఎప్పుడూ పరిశోధనలు చేసి కొత్త కొత్త సంగతులు బయటపెడుతుంటారుగా. అలా ఈ ఏడాది ఓ ఆసక్తికరమైన విషయం తెలుసుకున్నారు. అదేంటంటే... సముద్రపు లోతుల్లో ఉండే ట్యూబ్ వార్మ్ అనే జీవుల్లో ఒకటైన 'ఎస్కర్పియా లామినటా' గురించి. దేహమంతా గొట్టాల్లా ఉండే ఈ జీవి ఏకంగా 300 ఏళ్ల కన్నా ఎక్కువే జీవిస్తుందట. అందుకే ఇప్పుడున్న జీవ రాశులన్నింటిలో అత్యధికంగా బతికే ప్రాణి ఇదే కావచ్చని అనుకుంటున్నారు పరిశోధకులు. ఎక్కువగా గల్ఫ్ ఆఫ్ మెక్సికో సముద్రం లోపల ఉండే ఈ జీవి ఆకారం చిన్నది, దానికి తోడు లోతుల్లో ఉండటం వల్ల ఇప్పటి వరకు దీని గురించి తెలియలేదట. ఏది ఏమైనా భలే జీవి కదూ!



కొత్త కొత్త చాక్లెట్!



ఊరించింది!

చాక్లెట్... ఈ పేరు వింటేనే నోరూరిపోతుంది. అయితే ఇప్పటి వరకు వీటిల్లో డార్క్, మిల్క్, వైట్ చాక్లెట్లే మనకు తెలుసు. కానీ ఈ ఏడాదిలో కొత్త రంగు కొత్త రుచితో ఓ చాక్లెట్ వచ్చి వాటి పక్కన చేరిపోయింది. పేరు రూబీ చాక్లెట్. ఎరుపు గులాబీ రంగులు కల గలిపి ఉంటుంది. ఇప్పటికే తినే ఉంటారుగా. 'అదేంటీ? చిన్న చిన్న చాక్లెట్ బిళ్లలు చాలా రంగుల్లోనే ఉంటాయే మరి దీని ప్రత్యేకత ఏంటో' అనే సందేహం వచ్చిందా? అసలు విషయం ఏమంటే.. వాటన్నింటిలో కృత్రిమ రంగులు కలుపుతారు. కానీ డార్క్, మిల్క్, వైట్, రూబీ చాక్లెట్ రంగులు మాత్రం సహజసిద్ధమైనవి. ఎలాంటి రంగులు కలపకుండా తయారుచేసినవన్నమాట. రూబీ కోకో బీన్స్‌తో తయారు చేశారీ రూబీ చాక్లెట్‌ని. తెలుపు రంగు చాక్లెట్ బార్ మార్కెట్లోకి వచ్చాక అంటే దాదాపు 80 సంవత్సరాల తర్వాత మొదటిసారిగా చాక్లెట్లలో కొత్తరంగు వచ్చింది ఈ ఏడాదిలోనే.



ఆటాడించింది!

గిరగిరా తిప్పేసింది!

ఈ ఏడాదిలో పిల్లల దగ్గర్నించి పెద్దల వరకు ఎవరి చేతిలో చూసినా ఆ వస్తువే ఎక్కువగా కనిపించింది. అందరితో తెగ ఆడేసుకుంది.. ఆటాడించింది. అదేనండి... ఫిడ్జెట్ స్పిన్నర్. మీరూ కొనే ఉంటారుగా! 2017 మార్కెట్లోకి వచ్చిన బొమ్మలన్నింటిలో మొదటిస్థానం దీనిదే. ఆన్‌లైన్ వెబ్‌సైట్లలోనూ ఎక్కువగా కొనుగోలైందీ ఇదే. ఈ బొమ్మతో ఎలా ఆడాలో చూపిస్తూ చేసిన వీడియోలను కోట్ల మంది వీక్షించారు. చేతిలో పట్టేంత పరిమాణంలో మూడు రెక్కలతో ఉండే ఈ చిన్న బొమ్మ పరికరం బేరింగుల సాయంతో బొంగరంలా తిరిగేస్తుంది. ఆట విడుపుకే కాకుండా ఈ బొమ్మ ఒత్తిడిని దూరం చేస్తుందని పేరు తెచ్చుకుంది. ఈ ఏడాదిలో ఆకట్టుకున్న ఈ స్పిన్నర్‌ని ఎప్పుడో 1993లోనే కనిపెట్టారు.



అలరించింది!

ఆకు కాదిది జీవి..

మాయ చేసింది!

ఈ ఏడాది శాస్త్రవేత్తలు గుర్తించిన ఓ రకం కీటకం అందరినీ మాయ చేసింది. ఎందుకంటే అదిఅచ్చం ఆకులాగే ఉంటుంది. ఈ జీవి కాట్యాడిడ్ పురుగుల జాతిలో కొత్తది. దాని శరీరం, కాళ్లు.. శరీరభాగాలన్నీ చిగురుటాకుల్లాగే ఉంటాయి. కనుమాయ చేసేలా ఉన్న ఇది శాస్త్రవేత్తల కళ్ల నుంచీ ఇప్పటి వరకూ తప్పించుకుంది. చివరికి ఈ ఏడాదిలో మాత్రం దొరికిపోయింది. మలేసియాలో బోర్నియోలో ఈ వింత పురుగును గుర్తించారు. ఆకులు అలముల మధ్యలో ఉన్న దీన్ని పరిశీలనగా చూస్తే తప్ప ఇది జీవన్న విషయం ఎవ్వరికీ తెలియదు. వీటిల్లో ఆడకీటకాలు ఇలా గులాబిరంగులో నిగనిగలాడుతూ ఉంటాయి. మగవి ఆకుపచ్చ రంగులో ఆకులాగే ఉంటాయి.



పే...ద్ద ఫెర్రిస్ వీల్!



కిక్కిచ్చింది!

మనకు రైడ్లంటే భలే సరదా. వాటిల్లో ఎక్కాలన్నా... వాటి కబుర్లు వినాలన్నా మనకెంతో ఇష్టం మరి. అందుకే ప్రపంచంలో వింతైన భారీ రైడ్లు ఏర్పాటు చేస్తే ఆ సంగతులు వెంటనే చెప్పేసుకుంటాం. అలా ఈ ఏడాదిలో కొత్తగా వచ్చింది ఓ ఫెర్రిస్ వీల్. చైనాలోని వీఫాంగ్ నగరంలో ఏర్పాటు చేశారు దీన్ని. పెద్ద చక్రంలా ఉండి గుండ్రంగా రయ్యి రయ్యిమని తిప్పేసే ఫెర్రిస్ వీల్ తెలుసుగా. వాటిల్లోనే భిన్నమైందిది. ఆ ప్రత్యేకత ఏమిటంటే... చక్రం మధ్యలో చువ్వలు లేని ఏకైక ఫెర్రిస్ వీల్. పైగా ప్రపంచంలోని ఎత్తయిన వీల్స్‌లో ఒకటైన 'లండన్ ఐ' కన్నా ఇదే పెద్దది. 1,771 అడుగుల ఎత్తులో ఉన్న బైలాంగ్ రివర్ బ్రిడ్జ్‌పై కట్టిన ఈ జెయింట్ వీల్ ఎత్తు ఏకంగా 476 అడుగులు. మొత్తం 36 గదులతో భారీ ఉంగరంలా అందర్నీ ఆకర్షించింది. గిరగిరా తిరిగేస్తూ ఎక్కిన వారికి గుండె జారిపోయినట్టు గమ్మత్తయిన అనుభూతినిస్తోంది. తెగ ఆకట్టుకుంది.

ఎంత పనిచేసింది!



భయపెట్టింది!

ఈ ఏడాది కంప్యూటర్లు, ఫోన్లలో పిల్లల్ని భయభ్రాంతులకు గురిచేసిన గేమ్ బ్లూవేల్. బ్లూవేల్ ఛాలెంజ్ పేరుతో ఇది ఆటగాళ్లను ఆత్మహత్య చేసుకునేటట్లు ప్రేరేపించి వారి జీవితాల్ని బలితీసుకుంటుంది. నిజానికి ఈ బ్లూవేల్ డౌన్‌లోడ్ చేసుకుని ఆడే ఆట కాదు. సాఫ్ట్‌వేర్ కూడా కానే కాదు. ఇంటర్నెట్‌కు ఆకర్షితులైన పిల్లలకు ప్రత్యేక స్నేహితులుగా పరిచయం చేసుకుని రహస్యంగా ఆన్‌లైన్ ఛాలెంజ్‌లు ఇస్తుంది. బ్లేడుతో చేతిపై చిత్రాలు గీసుకోవడం లాంటి హింసతో కూడిన టాస్క్‌లతో ప్రాణాలు తీసేస్తుంది. ఈ ఏడాదే వచ్చిన ఈ ఆట కొంత మంది ప్రాణం తీసి వారి ఇంట్లో వారికి తీరని వేదనను మిగిల్చింది. తల్లిదండ్రుల్ని ఎక్కువ కలవర పెట్టిన ఈ గేమ్ ఈ ఏడాది మనల్ని చాలానే భయపెట్టేసింది. ఈ ఆటను నిషేధించే స్థాయికి తీసుకెళ్లింది.

ఎమోజీల సందడి..

ఈ ఏడాది వచ్చిన, పిల్లలకు ఎక్కువగా నచ్చిన.. యానిమేషన్ సినిమా 'ది ఎమోజీ'. ఫోను, మేసేజింగ్ యాప్‌ల్లో మనం ఎక్కువగా ఎమోజీల్ని వాడేస్తుంటాం. వాటికే నోరుంటే అవి మాట్లేడేస్తే ఎలాగుంటుంది? అదే ఈ సినిమాలో చూడొచ్చు. దీనిలో హీరో ఎమోజీ జీన్. తోటి ఎమోజీలన్నీ ఒక్కొక్క హావ భావాన్నే పలికిస్తే తాను మాత్రం చాలా రకాల హావ భావాల్ని పలికిస్తుంది. అయితే అదే తన గొప్పదనం అని గుర్తించకుండా పక్కవాటిలా మారాలనుకుంటుంది. అందుకు కోడ్ కనిపెట్టడం, చివరికి తనలా ఉండటమే ప్రత్యేకత అని తెలుసుకోవడం కథ. అయితే ఎమోజీ బొమ్మలు మాట్లాడుకోవడం, వాటి హావభావాలు, వేషధారణ... చూస్తుంటే అన్నీ భలే గమ్మత్తుగా అనిపిస్తాయి. అందుకే ప్రపంచ దేశాలన్నీ ఈ సినిమాని ఆసక్తిగా చూశాయి. సోనీ పిక్చర్స్ తీసిన ఈ సినిమాలో వేషధారణలు తమాషాగా ఉన్నాయి. అలాంటివి ధరించి కొంత మంది వీధుల్లో ఒక్కచోట చేరారు. గిన్నిస్ రికార్డు కొట్టారు.

క్రీడలతో జీవితాలు మార్పు

ఉత్కంఠగా సాగిన ఈసీసీ - 2017 పోరు

రికార్డు తిరగరాసిన యువ కిషోరాలు

'నారాయణ విద్యాసంస్థలు - ఈనాడు సహకారంతో జరుగుతున్న స్ప్రైట్ ఈసీసీ కప్-2017 టోర్నమెంట్ చివరి రోజు ఫైనల్ పోటీలు ఉత్కంఠ భరితంగా సాగాయి. నగరంలోని స్థానిక కేఎస్ఆర్ఎం, కేవోఆర్ఎం క్రికెట్ మైదానాలలో జరుగుతున్న క్రికెట్ పోటీల్లో జిల్లాలోని వివిధ కళాశాలలకు చెందిన యువకులు ఉత్సాహంగా పాల్గొని పోటీపడిన విషయం తెలిసిందే. శనివారం జరిగిన జూనియర్, సీనియర్ మెగా ఫైనల్స్ మహా సంగ్రామంలో జూనియర్ విభాగంలో గీతాంజలి జట్టు, సీనియర్ విభాగంలో బాలాజీ జట్టు ఘన విజయం సాధించి ప్రాంతీయ స్థాయి పోటీలకు అర్హత సాధించాయి'

- న్యూస్‌టుడే, కడప క్రీడలు







ఈసీసీ-2017 క్రికెట్‌టోర్నీ ముగింపులో ఎస్పీ

సీనియర్స్ విభాగంలో రన్నర్‌గా నిలిచిన శ్రీహరి జట్టు (కడప).. జూనియర్స్ విభాగంలో రన్నర్‌గా నిలిచిన ఐఐఐటీ జట్టు (ఇడుపులపాయ).. క్రికెట్ జ్ఞాపికలు



బ్యాటింగ్ చేస్తున్న ఎస్పీ

మరిన్ని చిత్రాలు www.eenadu.netలో చూడండి

కడప క్రీడలు, న్యూస్‌టుడే: 'క్రీడలు అంటే చాలా మంది మరిచి పోయారు.. తల్లిదండ్రులు విద్యార్థులు ఎన్ని గంటలు చదువుతున్నావు.. అని అడుగుతున్నారు కానీ క్రీడలు.. వ్యాయామానికి వారు దూరమవుతున్నారన్నది గుర్తించడం లేదు. క్రీడలు ఒక వ్యక్తి జీవితాన్ని మారుస్తాయి. వ్యక్తిత్వాన్ని పెంపొందిస్తాయి.. మొత్తంగా ప్రతి ఒక్కరిని ధీశాలిగా మారుస్తాయి.. నాలుగు గోడల మధ్య నేర్చుకున్న పాఠాల కన్నా.. ఆటల్లో నేర్చుకున్నా పాఠాలే తతను ప్రపంచ మైక్రోసాఫ్ట్ కంపెనీకి సత్యనాదెళ్లను అధిపతిని చేశాయి' అని జిల్లా ఎస్పీ అట్టాడ బాబూజీ పేర్కొన్నారు. కడప కేఎస్ఆర్ఎం క్రికెట్ మైదానంలో శనివారం 'ఈసీసీ-2017' ముగింపు సందర్భంగా బహుమతి ప్రదానోత్సవంలో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొని ప్రసంగించారు. బాబూజీ మాట్లాడుతూ.. విద్యార్థులు ఆటలు ఆడడం ద్వారా మరే ఆలోచనలు రావని అప్పుడు ధ్యాసంతా చదువు, లక్ష్యం మీద ఉంటుందన్నారు. ఈనాడు సంస్థ కొన్నేళ్లుగా గ్రామీణ యువ క్రీడాకారులను వెలుగులోకి తేవడం క్రీడాకారులు అదృష్టమన్నారు. ఈ అవకాశాన్ని సద్వినియోగం పరుచుకొని ఉన్నతమైన క్రికెట్ ఆడాలి. క్రికెటర్లు జిల్లా, రంజీ, ఐపీఎల్ మ్యాచ్‌లకే పరిమితం కాకుండా భారత జట్టుకు ఎంపిక కావడమే అతిమలక్ష్యంగా నిర్దేశించుకోవాలన్నారు. కందుల విద్యా సంస్థల అధినేత కందుల శివానందరెడ్డి మాట్లాడుతూ.. తమ కళాశాలలో చక్కటి క్రికెట్ మైదానాలను తీర్చిదిద్దిన ఆంధ్రా, కడప క్రికెట్ సంఘాలను అభినందించారు. ఇంత పెద్ద టోర్నీని నిర్వహించడం ఈనాడుకే చెందిందన్నారు. ఈనాడు అందించిన అవకాశాలను యువకులు సద్వినియోగం చేసుకుని జిల్లా, రంజీ జట్లకు ఎంపికై దేశానికి ప్రాదినిధ్య వహించాలన్నారు. ఆంధ్రా క్రికెట్ సంఘం ఉపాధ్యక్షులు, కడప జిల్లా క్రికెట్ సంఘం అధ్యక్షుడు ఎం.వెంకటశివారెడ్డి మాట్లాడుతూ.. ఈసీసీ కప్-2017 ఫైనల్లో గీతాంజలి, ఐఐఐటీ జట్లు చేసిన ప్రదర్శన అద్భుతమన్నారు. కొన్నేళ్లుగా ఐఐఐటీ జట్టు అద్భుత ప్రతిభ కనబరుస్తున్నారని.. జూనియర్స్, సీనియర్స్ విభాగాల్లో ఓడిన జట్లు బాధపడాల్సిన అవసరం లేదన్నారు. జూనియర్స్, సీనియర్స్ విభాగాల్లో ఛాంపియన్లుగా నిలిచిన గీతాంజలి జూనియర్ కళాశాల, బాలాజీ ఇన్‌స్టిట్యూట్ జట్లకు ఆయన ప్రత్యేకంగా అభినందించారు. ప్రాంతీయ, రాష్ట్ర స్థాయి క్రికెట్ పోటీల్లో కూడా సత్తాచాటి రాష్ట్ర ఛాంపియన్లుగా కడప జట్టు అవతరించాలన్నారు. ఈనాడు యూనిట్ ఇన్‌ఛార్జి చంద్రశేఖర్ మాట్లాడుతూ.. అందరి సహకారంతో ఈసీసీ 2017ను దిగ్విజయంగా పూర్తిచేసామన్నారు. క్రికెట్ పోటీల నిర్వహణకు కడప జిల్లా క్రికెట్ సంఘం, కందుల విద్యాసంస్థల యాజయాన్యం అందించిన సహకారం మరువలేనిదన్నారు. కేఎస్ఆర్ఎం విద్యాసంస్థల డైరెక్టర్ మోహన్ మాట్లాడుతూ.. జిల్లాలో జూనియర్స్, సీనియర్స్ విభాగాల్లో 84 జట్లు పోటీపడినప్పటికీ ఎలాంటి ఇబ్బందులు లేకుండా పోటీలను చక్కగా నిర్వహించారని అభినందించారు. టర్ఫ్ వికెట్లలో క్రికెట్ ఆడడం గ్రామీణ క్రికెటర్లకు గొప్ప అవకాశమని చెప్పారు. కార్యక్రమంలో కేడీసీఏ కోశాధికారి వై.శివప్రసాద్ పాల్గొన్నారు.

రికార్డు తిరగరాసిన బాలాజీ ఇన్‌స్టిట్యూట్

బాలాజీ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ఐటీ అండ్ మేనేజ్‌మెంట్ జట్టు చరిత్ర తిరగరాసింది. కొన్నేళ్లుగా విజయపరంపర కొనసాగిస్తున్న శ్రీహరి డిగ్రీ కళాశాల జట్టును మట్టికరిపించి జిల్లా విజేతగా నిలిచింది. శనివారం జరిగిన ఫైనల్లో సీనియర్స్ భాగంలో బాలాజీ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ఐటీ అండ్ మేనేజ్‌మెంట్ (కడప) శ్రీహరి డిగ్రీ కళాశాల (కడప) మధ్య మ్యాచ్ హోరాహోరీగా సాగింది. అంతకు ముందు టాస్ గెలిచి బ్యాటింగ్ తీసుకున్న బాలాజీ ఇన్‌స్టిట్యూట్ మొదటి ఓవర్ నుంచే ఫోర్లు, సిక్సులతో విరుచుపడింది. ఆరంభంలో వికెట్ పడకుండా ఓపెనర్లు అదిరిపోయే ఇన్నింగ్స్ ఆడారు. ఓపెనర్లు మోహిత్ 40 పరుగులు (20 బంతుల్లో, 5 ఫోర్లు, సిక్స్), మధు 30 పరుగులు (18 బంతుల్లో, ఫోర్, 2 సిక్సులు)లతో అద్భుతంగా రాణించడంతో బాలాజీ జట్టు భారీగా పరుగులు పిండుకుంది. దీనికి తోడు శ్రీహరి కళాశాల ఫీల్డింగ్ తప్పిదాలు ప్రత్యర్థికి బాగా కలిసొచ్చాయి. చివరికి బాలాజీ జట్టు నిర్ణీత 20 ఓవర్లో 8 వికెట్ల నష్టానికి 159 పరుగుల భారీ స్కోరు సాధించింది. బౌలింగ్‌లో దిలీప్ 3 వికెట్లు, అబ్బాస్ 2 వికెట్లు తీశాడు. అనంతరం 160 పరుగుల భారీ విజయ లక్ష్యంతో ఇన్నింగ్స్ ప్రారంభించిన శ్రీహరి జట్టు ప్రారంభంలోనే వికెట్లు కోల్పోయి కష్టాల్లో పడింది. ఓపెనర్ అబ్బాస్ 36 పరుగుల (5 ఫోర్లు, 1సిక్స్) వద్ద అవుటవడంతో శ్రీహరి జట్టు ఓటమి ఖరారైంది. చివరికి శ్రీహరి జట్టు నిర్ణీత 20 ఓవర్లో 8 వికెట్ల నష్టానికి 121 పరుగులు చేసి ఆలౌట్ అయింది. కాశి ఒక ఫోర్‌తో 18 పరుగు చేశాడు. మోయిత్ అద్భుత ఆల్‌రౌండ్ ప్రదర్శనతో 40 పరుగులతో పాటు 3 వికెట్లు తీయడంతో బాలాజీ జట్టు 38 పరుగుల భారీ తేడాతో గెలిచి తరువాత జరిగే ప్రాంతోయ పోరుకు సై అంటుంది.



ఎదురులేని గీతాంజలి : జూనియర్స్ విభాగంలో తనకు ఎదురులేదని గీతాంజలి జట్టు మరోసారి నిరూపించింది. గీతాంజలి జట్టు నాలుగో సంవత్సరం రికార్డు విజయం సాధించి ప్రాంతీయ పోటీలకు దూసుకెళ్లింది. శనివారం జరిగిన జూనియర్స్ ఫైనల్లో గీతాంజలి కళాశాల (కడప), ఐఐఐటీ కళాశాల (ఇడుపులపాయ) ఢీకొన్నాయి. టాస్ గెలిచి ప్రత్యర్థికి బ్యాటింగ్ అప్పగించిన బలమైన ఐఐఐటీ జట్టు అనుకున్నట్టుగానే గీతాంజలి జట్టును తక్కువ స్కోరుకే ఆలౌట్ చేసింది. బ్యాటింగ్‌లో సాయి సుధీర్ 16 పరుగులు మాత్రమే చేశాడు. ఐఐఐటీ జట్టు బౌలర్ కార్తీక్ పదునైన బౌలింగ్‌తో గీతాంజలి జట్టును తక్కువ స్కోరుకు చేయడానికి కారకుడయ్యాడు. చివరి వరకు అద్భుత బౌలింగ్‌తో ప్రత్యర్థిని తక్కువ చేయడంలో ఐఐఐటీ జట్టు విజయం సాధించింది. చివరికి గీతాంజలి జట్టు నిర్ణీత 15 ఓవర్లలో 14.2 ఓవర్లలో 80 పరుగులకు ఆలౌట్ అయింది. అనంతరం 81 పరుగుల భారీ విజయ లక్ష్యంతో బరిలోకి దిగిన ఐఐఐటీ కళాశాల మొదటి మూడు ఓవర్లో ఎడాపెడా బాదిన ఐఐఐటీ జట్టు.. ఆదే ఊపులో ఎడాపెడా 3 వికెట్లు పారేసుకొని కష్టాలు తెచ్చుకుంది. అంతే గీతాంజలి జట్టు పైచేయి సాధించింది. బౌలర్స్ మదన్, కిరణ్ అద్భుతమైన బౌలింగ్‌తో ప్రత్యర్థిని పరుగులు చేయనీకుండా అడ్డుకున్నారు. దీంతో ఐఐఐటీ ఒత్తిడి పెరిగిపోయి సాధించాల్సిన రన్‌రేట్ పెరగడంతో వికెట్లు టపాటపా నేలకూలాయి. అయినా చివరి వరుస బ్యాట్స్‌మెన్ పోరాడటంతో పోరు ఉత్కంఠ బరితంగా సాగింది. చివరి ఓవర్‌లో 14 పరుగులు చేయాల్సి ఉండగా రెండు వికెట్లు కోల్పోయి ఏడు పరుగులు మాత్రమే చేయడంతో ఐఐఐటీ జట్టు ఓటమి పాలైంది. చివరికి జట్టు నిర్ణీత 15 ఓవర్లో 9 వికెట్లు కోల్పోయి 73 పరుగులు మాత్రమే చేయడంతో ఐఐఐటీ జట్టు ఇంటిదారి పట్టగా.. గీతాంజలి జట్టు ప్రాంతీయ పోరుకు తరువాత జరగునున్న సిద్దమైంది.



సమావేశంలో జిల్లా ఎస్పీ ప్రసంగం

భద్రత మెరుకు.. ఫ్యాక్షన్ కనుమరుగు

* ఎర్రచందనం కట్టడిలో సత్తా చాటాం
* సాంకేతిక పరిజ్ఞానంతో నయా పోలిసింగ్
* 2017 నేరాల నమోదుపై ఎస్పీ బాబూజీ

కడప నేరవార్తలు, న్యూస్‌టుడే: 'జిల్లాలో 2017 ఏడాదిలో నేరాల సంఖ్య తగ్గించాం.. ఫ్యాక్షన్ పూర్తిగా కనుమరుగు కాగా.. శాంతిభద్రతలు మెరుగయ్యాయి.. అత్యాధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని అందిపుచ్చుకుని చోరీలు.. నేరాలను కట్టడి చేస్తున్నాం. 2018లో మరింత సమర్థంగా జిల్లా పోలీసులు పనిచేసేలా చూస్తాం' అని జిల్లా పోలీసు అధికారి బాబూజీ అన్నారు. శనివారం 2017లో జరిగిన నేరాలు.. పోలీసుల పాత్ర.. 2018లో తమ ప్రాధమ్యాలపై ఎస్పీ మీడియాతో మాట్లాడారు. ఈ సందర్భంగా ఆయన వెల్లడించిన వివరాలివి..

❍ జిల్లాలో మద్యం తాగి వాహనాలు నడిపిన వారిలో 5512 మందిపై కేసులు నమోదు చేశాం.. 2017లో ఫ్యాక్షన్ కనుమరుగైంది. ఫ్యాక్షన్ గ్రామాల్లో పర్యటిస్తూ కళాజాత బృందాల ద్వారా ప్రజల్లో అవగాహన కల్పించాం. మహిళలకు రక్షణలో భాగంగా 1500 మంది మహిళా పోలీసు వాలంటీర్లను ఎంపిక చేశాం. గల్ఫ్ దేశాల్లో నరకయాతన అనుభవిస్తున్న 33 మందిని బంధం ద్వారా విముక్తి కల్పించాం. రోడ్డు ప్రమాదాలను తగ్గించి, ప్రమాదాలు జరిగే ప్రాంతాల్లో రక్షణ చర్యలు తీసుకున్నాం. ఎల్‌హెచ్ఎంఎస్ విధానాన్ని స్వయాన రాష్ట్రపతి అభినందించారు.

ఎర్రచందనం : 2017లో ఎర్రచందనంపై ఉక్కుపాదం మోపాం. కొల్లం గంగిరెడ్డితో సహా 22 మంది అంతర్జాతీయ, అంతర్ రాష్ట్ర ఎర్రచందనం స్మగ్లర్లపై పీడీ యాక్టు నమోదు చేశాం. జిల్లాలో 116 ఎర్రచందనం అక్రమ రవాణా కేసులు నమోదు చేసి 1510 మంది స్మగ్లర్లను అరెస్టు చేశాం. 23 టన్నుల దుంగలు, 74 వాహనాలను స్వాధీనపరచుకున్నాం.

❍ రోడ్డు ప్రమాదాల నివారణ కోసం ఇటీవల ప్రవేశపెట్టిన ఈ-చలాన్ వల్ల కొద్ది మేరకు ప్రజల్లో మార్పు వచ్చింది. గస్తీ నిర్వహిస్తున్నాం. 2016లో 1701 మద్యం కేసులు నమోదు చేసి 182 మందికి జైలు శిక్ష విధించగా, 2017లో 5515 కేసులు నమోదు చేసి 362 మందికి జైలుకు వెళ్లారు. జిల్లాలో 2016లో 1349 ప్రమాదాల్లో 2030 మంది గాయపడ్డారు, 529 మంది చనిపోయారు. 2017లో 1252 ప్రమాదాలు జరిగాయి, 1667 మంది గాయపడ్డారు, 523 మంది చనిపోయారు.

❍ లోక్ అదాలత్ ద్వారా 2016లో 715 కేసులు పరిష్కరించగా, 2017లో 4042 కేసులను పరిష్కరించాం.

❍ జిల్లాలో 2017లో ఒక్క ఫ్యాక్షన్ సంఘటన కూడా జరగలేదు. 71 గ్రామాల్లో మేలుకొలుపు పేరిట పోలీసు కళాజాగృతి బృందంతో 90 కార్యక్రమాలు నిర్వహించామన్నారు.

❍ మట్కా-పరివర్తన: మట్కా ఆడే వారిలో పరివర్తనం తీసుకొచ్చేందుకు 744 అవగాహన కార్యక్రమాలను చేపట్టామన్నారు. జిల్లాలో 2016లో 239 మట్కా కేసులు నమోదు కాగా, 2017లో 111 కేసులు నమోదయ్యాయి.



వివరాలను వెల్లడిస్తున్న ఎస్పీ బాబూజీ, వేదికపై అదనపు ఎస్పీ(పరిపాలన) శ్రీనివాసులురెడ్డి, పక్కన పలువురు డీఎస్పీలు

❍ జిల్లాలో 2016లో అసాంఘిక కార్యకలాపాల్లో రూ.1.72 కోట్లు స్వాధీనపరచుకోగా, 2017లో రూ.3.50 కోట్లు స్వాధీనపరచుకున్నాం. జిల్లాలో క్రికెట్ బెట్టింగ్ నిర్వహిస్తున్న వారిపై 2016లో 110 మందిని అరెస్టు చేయగా, 2017లో 175 మందిని అరెస్టు చేశాం.

❍ గల్ఫ్ దేశాలకు వెళ్లి అక్కడ చిత్రహింసలకు గురవుతున్న 33 మంది బాధితులకు విముక్తి తీసుకొచ్చాం. జిల్లాలో 10,078 కుటుంబాలు బంధం యాప్‌లో నమోదు చేసుకున్నారు.

ఎల్‌హెచ్ఎంఎస్ : చోరీలను కట్టడి చేసేందుకు లాక్‌డ్ హౌస్ మానిటరింగ్ పరికరాలు (ఎల్‌హెచ్ఎంఎస్)లను ఏర్పాటు చేశాం. జిల్లాలో 64 వేల మంది రిజిస్ట్రేషన్ చేయించుకున్నారు. రాష్ట్రపతి అమరావతిని సందర్శించినప్పుడు కడపలో జరిగిన ఈ చోరీని రాష్ట్రపతి ఎదుట ప్రదర్శించగా ఆయన అభినందించారు.

❍ కడప పట్టణంలో 24 గంటల పాటు పోలీసు నిఘా ఉండేందుకు బ్లూకోల్ట్స్ విధానాన్ని ప్రారంభించామన్నారు.

❍ నగరంలో 24 గంటల పాటు ప్రజలకు రక్షణ కల్పించేందుకు వివిధ ప్రాంతాల్లో గస్తీ తిరిగేందుకు నాలుగు రక్షక్ వాహనాలు (నాలుగు చక్రాల వాహనాలు) ఏర్పాటు చేశాం.

❍ మహిళలకు రక్షణ కల్పించేందుకు జిల్లాలో మొదటిసారిగా 1500 మందిని మహిళా పోలీసు వాలంటీర్లను ఎంపిక చేశాం. ఏటీఎం మోసాలు, ఆన్‌లైన్ మోసాలు, అధికమయ్యాయి. బాధితులు ఎక్కువవుతున్నారు. వైట్ కాలర్ నేరాలపై ప్రజలను అప్రమత్తం చేస్తున్నాం.

❍ సమీక్ష కార్యక్రమంలో అదనపు ఎస్పీ (పరిపాలన) శ్రీనివాసులురెడ్డి, డీఎస్పీలు మాసుంబాషా, రాజగోపాల్‌రెడ్డి, శ్రీనివాసులు, వాసుదేవన్, సుధాకర్‌తో పాటు పలువురు సిబ్బంది ఉన్నారు.

ఎఫ్‌ఆర్‌డీఐతో దేశానికి ఎంతో ప్రమాదకరం

బిల్టప్, (కడప) న్యూస్‌టుడే: ఫైనాన్షియల్ రెజల్యూషన్ అండ్ డిపాజిట్ ఇన్సరెన్స్ (ఎఫ్‌ఆర్డీఐ)తో భారత దేశానికి ఎంతో ప్రమాధకరమని, తక్షణమే ఎఫ్‌ఆర్డీఐని కేంద్ర ప్రభుత్వం ఉపసంహరించుకోవాలని రాయలసీమ కమ్యూనిస్టు పార్టీ రాష్ట్ర కార్యదర్శి రవిశంకర్‌రెడ్డి డిమాండ్ చేశారు. శనివారం కడపలోని పార్టీ కార్యాలయంలో విలేకర్ల సమావేశం నిర్వహించారు. ఇప్పటికే ఈ ఏడాది దేశ ప్రజలను నోట్ల రద్దుతో, జీఎస్టీతో తీవ్ర ఇబ్బందులకు గురిచేసి, దేశ ఆర్థిక వ్యవస్థను చిన్నాభిన్నం చేశారని విమర్శించారు. మళ్లీ ఇప్పుడు ఎఫ్‌ఆర్డీఐతో సామాన్య, మధ్యతరగతి ప్రజలను అనేక ఇబ్బందులకు గురిచేయదలిచారని ఆరోపించారు. బ్యాంకుల్లో, వివిధ ఆర్థిక లావాదేవీలు నిర్వహించే సంస్థల్లో దాచుకున్న డిపాజిట్ సొమ్ములను ఖాతాదారుల ప్రమేయం లేకుండా ఆయా సంస్థల క్యాపిటల్‌లోకి కలపడం జరుగుతుందని, తద్వారా ప్రజల సొమ్ముపై పూర్తి హక్కులు ప్రైవేటు, కార్పొరేట్ చేతుల్లోకి వెలతాయని తెలిపారు. కమిషన్‌లో 13మంది సభ్యులు ఉంటే అందులో మెజారిటీ సభ్యులు ప్రైవేటు సంస్థల వారు ఉంటారని, అలాంటప్పుడు ప్రభుత్వ నిర్ణయాలు ఎలా అమలు అవుతాయని కేంద్రాన్ని ప్రశ్నించారు. కేంద్ర ప్రభుత్వం దేశాన్ని పూర్తిగా కార్పొరేట్, ప్రైవేటు శక్తుల చేతుల్లో పెట్టబోతోందని, ఇది దేశానికి ప్రమాధకరమని ఆందోళన వ్యక్తం చేశారు. బ్యాంకింగ్ రంగంలో ఉద్యోగ భద్రత ఉండదని, 25శాతం ఉద్యోగాలు కోల్పోతారని, ఆర్థిక సంస్థలు దివాలా తీసే అవకాశాలు పుష్కలంగా ఉన్నాయని చెప్పారు. కావున కేంద్ర ప్రభుత్వం ఎఫ్‌ఆర్డీఐని ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు. లేకపోతే దేశ ప్రజాగ్రహాన్ని చవిచూస్తారని హెచ్చరించారు. సమావేశంలో పార్టీ సీనియర్ నాయకులు లింగమూర్తి, జిల్లా కార్యదర్శి శేఖర్‌లు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న రాకపా రాష్ట్ర కార్యదర్శి రవిశంకర్‌రెడ్డి

ఈటీవీలో ఈనాడు

ఉదయం

05-45 ఆరాధన, 06-30: అన్నదాత, 07-00: ఈటీవీ న్యూస్, 07-30: శుభమస్తు: 2018 సంవత్సరం జయప్రదం కావాలంటే..., లక్ష్మీదేవి అనుగ్రహం కోసం సంప్రదాయరీత్యా 2018ని ఎలా స్వాగతించాలి?, 08-30: టాలీవుడ్ టైమ్, 09-00: పాడుతా తీయగా (రిపీట్), 10-00: శ్రీ భాగవతం (భక్తి రసాత్మక దృశ్యకావ్యం) 11-00: జబర్దస్త్ (కామెడీ షో రిపీట్).

మధ్యాహ్నం

12-00: జబర్దస్త్ జల్సా టైం (రిపీట్) 12-30: ఢీ-10 (సుప్రీం డాన్స్ షో) (రిపీట్), 2-00: సండే సూపర్‌హిట్ సినిమా: సామాన్యుడు (జగపతిబాబు).

సాయంత్రం

04-30: పుష్పకవిమానం (ప్రఖ్యాత దర్శకుడు సింగీతం శ్రీనివాసరావు సినీ ప్రయాణం...) కమల్‌హాసన్, రేవతి, ఊర్వశి నటించిన 'ఆడవాళ్ళకు మాత్రమే' - చిత్ర విశేషాలు, 05-30: ఎక్స్‌ట్రా జబర్దస్త్ (రిపీట్), 6-30: ఎక్స్‌ట్రా జబర్దస్త్ జల్సా టైం (రిపీట్), 07-00: స్వరాభిషేకం: సుమధుర స్వరకర్తలు అందించిన అపురూప గీతాలతో...

రాత్రి

09-00: ఈటీవీ న్యూస్, 9-30: ఇట్స్ టైమ్ టు పార్టీ 2018 (గ్రాండ్ ఈవెంట్) న్యూఇయర్ స్పెషల్ నవ్వుల నజరానా...

ఈటీవీ ప్లస్

మధ్యాహ్నం

11:00	పోవే..పోరా రిపీట్
12:00	ఎక్స్‌ప్రెస్ రాజా బ్యాండ్ బాజా
01:00	ఎక్స్‌ట్రా జబర్దస్త్ రిమిక్స్ రిపీట్
02:00	పటాస్ పంచెస్ రిపీట్
03:00	క్రిరాక్ కిడ్స్ రిపీట్

సాయంత్రం

04:00	పటాస్ రిపీట్
05:00	సండే కామెడీ మూవీ.. 'శ్రీ కనక మహలక్ష్మి రికార్డింగ్ డాన్స్ ట్రూప్'

రాత్రి

07:30	పటాస్ పంచెస్ రిపీట్
08:30	ఎక్స్‌ట్రా జబర్దస్త్ రిమిక్స్
09:30	నా షో నా ఇష్టం రిపీట్
10:30	సినిమా చూపిస్త మావ రిపీట్
11:30	పటాస్ రిపీట్

ఈటీవీ లైఫ్

- ★ సద్గురు సన్నిధిలో (ఉ. 6:00)
- ★ మానస (ఉ. 6:30, 7:00, 10:00, 10:30, 11:00)
- ★ సైజ్ జీరో (ఉ. 7:30)
- ★ అమృతం (ఉ. 8:00, మ. 12:00, 1:00, సా. 6:00, రా. 8:00)
- ★ హెల్దీ & టేస్టీ (ఉ. 8:30, మ. 12:30, 1:30, సా. 6:30, రా. 08:30)
- ★ ఆరోగ్యమస్తు (ఉ. 9:00, మ. 2:00, రా. 7:00, 9:00, 10:00)
- ★ డా.ఈటీవి (ఉ. 9:30, మ. 2:30, 3:30, రా. 7:30, 9:30, 10:30)
- ★ అందరికి ఆరోగ్యం (మ. 3:00)
- ★ అమృతం చిరుధాన్యాలు స్పెషల్ (రా. 11:30)

ఈటీవీ సినిమా

ఉదయం: 6-00: మధురిమలు, 7-00: సన్‌రైజ్ సినిమా: మధురానగరిలో (శ్రీకాంత్, నిరోషా) 10-00: మార్నింగ్ షో: బ్రహ్మచారి (ఏఎన్నార్) మధ్యాహ్నం: 1-00: మాటీ్న: మగ మహారాజు (చిరంజీవి) సాయంత్రం: 4-00: ఈవినింగ్ షో: రాజ్‌కుమార్ (శోభన్‌బాబు) రాత్రి: 7-00: ఫస్ట్ షో: నర్తనశాల (ఎన్టీఆర్, సావిత్రి) 10-00: సూపర్‌మస్తీ: వండర్‌ఫుల్ ఈవెంట్.

ఈటీవీ అభిరుచి

ఉ.6.00: బ్రేక్ ఫాస్ట్ షో - ఆకుకూర చిరుధాన్యాల పూరీ & బుల్గుర గోధుమ బెర్రీ క్రేప్స్, ఉ.8:30 వావ్ ఏమి రుచి - బొహెమియన్ సాస్ & ఆనియన్ రింగ్స్, ఉ.9.30: గోరు ముద్దలు - సూజీ & బ్రెడ్ పిజ్జా, ఉ.9.45: మమ్మీస్ కిచెన్ - కోకోనట్ కాజు మైసూర్ పాక్, ఉ.11.00: బాబాయ్ హోటల్ - తెలగపిండి ఎండు రొయ్యలు కూర & రొయ్యల కారం, ఉ.11.30: షాహీ దక్కని - తుటక్ & తల్వా ముర్గ్, మ.12.00, రా.8.30: సూపర్ భీమ్ - గేమ్ షో, మ.1.00, సా.5.30: అతిథి - మీ ఇంటింటి నేస్తం (న్యూ ఇయర్ స్పెషల్స్), మ.1.30, రా.10.30: ఆహారవీధిలో - ప్రముఖ రెస్టారెంట్‌లో, మ.2.00: చోటా షెఫ్ - పొటాటో వీల్స్, మ.2.15: పిండివంటలు, ప్రసాదాలు - పుట్నాలపిండి పాపిడి & స్వీట్ ఊతప్పం, మ.2.45: పదండి విందుకు - ప్రముఖ రెస్టారెంట్‌లో, మ.3.15: టేస్ట్ ఆఫ్ ఇండియా (పంజాబీ క్యూసైన్) - మఖనీ ఔర్ పన్నీర్ మఖ్‌మలీ, సా.3.30: కారాలు, పొడులు - మెంతి గసాల కారం పొడి & మెంతి రోటి పొడి, సా.4.30: షాహీ దక్కని - తుటక్ & తల్వా ముర్గ్, రా.7.30: చట్‌పట్ (అత్తమ్మ రుచుల స్పెషల్) - ఖీమ సమోసా, రా.7.45: డైట్ మెనూ - మష్రూమ్ ఆమ్లెట్, రా.8.00: బ్రేక్ ఫాస్ట్ షో - కోడిగుడ్డు శెనగల ఛాట్ & గోధుమగడ్డి బాదం పాన్‌కేక్.

ఈటీవీ ఆంధ్రప్రదేశ్ కార్యక్రమాలు

ఉదయం: 05-30 తమసోమా జ్యోతిర్గమయ, 06-00 ఘంటారావం, 06-30 ప్రార్థనా సమయం, 07-00 అంతర్యామి, 07-30 ఈటీవీ 360 °, 08-30 యువ (రి), 09-00 ఘంటారావం, 09-30 కమర్షియల్ స్లాట్, 10-00 ఘంటారావం, 10-30 లక్ష్యం, 11-00 ఘంటారావం, 11-30 తెలుగు వెలుగు, **మధ్యాహ్నం:** 12-00 ఘంటారావం, 12-30: నారీ భేరి: కొత్త ఏడాది సరికొత్తగా..., 01-00 ఈటీవీ 360 °, 02-00 సఖి, 02-30 ఘంటారావం, 02-35 సఖి, 03-00 ఘంటారావం, 03-30 సుఖీభవ: వైద్యరంగం@2017, **సాయంత్రం:** 04-00 ఘంటారావం, 04-30: తీర్థయాత్ర: శ్రీ మహాగణపతి దేవస్థానం, కల్పతి అగ్రహారం, పాలక్కడ్, కేరళ, 05-00 ఘంటారావం, 05-30 ఔరా!, 06-00 ఘంటారావం, 06-30 శ్రీనిలయం, **రాత్రి:** 07-00 ఘంటారావం, 07-30 ఇదీ సంగతి!, 08-00 ఈటీవీ 360°, 09-00: మార్గదర్శి: హేమమాలిని, 09-30 యువ, 10-00 ఘంటారావం, 10-30 ఈటీవీ టాకీస్, 11-00 ఘంటారావం,11-30 ఇదీ సంగతి!.

ఈటీవీ తెలంగాణ కార్యక్రమాలు

ఉదయం: 05-30 తమసోమా జ్యోతిర్గమయ, 06-00 ఘంటారావం, 06-30 యువ (రిపీట్), 07-00 అంతర్యామి, 07-30 ఈటీవీ 360°, 08-30 యువ (రి), 09 -00 ఘంటారావం, 09-30 కమర్షియల్ స్లాట్, 10-00 ఘంటారావం, 10-30 లక్ష్యం, 11-00 ఘంటారావం, 11-30 తెలుగు వెలుగు, **మధ్యాహ్నం:** 12-00 ఘంటారావం, 12-30: నారీ భేరి: కొత్త ఏడాది సరికొత్తగా..., 01-00 ఈటీవీ 360°, 02-00 సఖి, 02-30 ఘంటారావం, 02-35 సఖి, 03-00 ఘంటారావం, 03-30: తీర్థయాత్ర, శ్రీ నందీశ్వరస్వామి దేవస్థానం, రాయచూర్, కర్ణాటక, **సాయంత్రం:** 04-00 ఘంటారావం, 04-30 సుఖీభవ: వైద్యరంగం@2017, 05-00 ఘంటారావం, 05-30 ఔరా!, 06-00 ఘంటారావం, 06-30 శ్రీనిలయం, **రాత్రి:** 07-00 ఘంటారావం, 07-30 ఇదీ సంగతి!, 08-00 ఈటీవీ 360°, 09-00: మార్గదర్శి: హేమమాలిని, 09-30 యువ, 10-00 ఘంటారావం, 10-30 ఈటీవీ టాకీస్, 11-00 ఘంటారావం, 11-30 ఇదీ సంగతి!.

ఏ ఛానల్లో ఏముంది.. 31-12-2017

SVBC: **ఉదయం:** 06-30 శుభోదయం + నిత్యపూజలివిగో, 07-00 విష్ణుసహస్ర నామస్తోత్రం, 07-30 శ్రీవారి సేవలు సమాహారం, 08-00 శతమానంభవతి, 08-30 పూజకు వేళాయె - సూర్యభగవాన్, 09-00 ఆధ్యాత్మిక విశేషాలు, 09-30 భక్తిగీతమాలిక, 10-00 ఆధ్యాత్మిక విశేషగలు కన్నడ, 10-30 భగవద్గీత - బాలవికాసం, 11-00 వేదసూక్తం, 11-30 స్పెషల్ న్యూస్ - ఆముక్తమాల్యద, **మధ్యాహ్నం:** 12-00 నరసింహ దివ్యక్షేత్రాలు, 01-00 ఆధ్యాత్మిక విశేషాలు, 01-30 విష్ణుసహస్రనామామృతం, 02-00 సినిమా, **సాయంత్రం:** 04-30 విలువలు - విజ్ఞానం, 05-00 లైవ్ ఎస్.డి సేవ + స్పెషల్ న్యూస్ + లక్ష్మీగద్యం, 06-00 లైవ్ నాదనీరాజనం - తిరుమల, **రాత్రి:** 07-30 లైవ్ ఘంటానాదం + శ్రీనివాసగద్యం + భవయామి రఘురామం, 08-00 అన్నమయ్య పాటకు పట్టాభిషేకం, 09-30 అద్భుత ఆలయాలు - మురుడేశ్వర్ ఆలయం, 10-00 ఆధ్యాత్మిక విశేషాలు, 10-30 లైవ్ నామసంకీర్తనం.

భక్తి TV: **ఉదయం:** 06-00 శ్రీగణేశ సహస్రం, 6-30 శ్రీ లక్ష్మీసహస్రం, 7-00 అర్చన, 7-30 శ్రీ కనకధారస్తోత్రం, 8-00 పుణ్యక్షేత్రం, 9-00 వారఫలం, 10-00 వైకుంఠవైభవం, 11-00 ధర్మసందేహాలు, 11-30 వేదం.. జీవననాదం, 04-30 పుణ్యక్షేత్రం, 5-00 శ్రీకనక ధారస్తోత్రం, 5-30 శ్రీగణేశసహస్రం, 06-00 శ్రీ లక్ష్మీసహస్రం, 7-00 భక్తివిశేషాలు 7-30 అదృష్టం-2018, 8-30 వైకుంఠవైభవం, 9-00 వారఫలం, 10-00 ధర్మసందేహాలు, 10-30 భక్తి విశేషాలు 11-00 స్వాగతం-2018 (లైవ్).

జీ తెలుగు: **ఉదయం:** 06-30 టెలీషాపింగ్, 07-00 జీటియమ్- టెలీషాపింగ్, 07-30 ఓం కారం, 08-00 డా. సుభాష్ చంద్ర షో, 10-00 సినిమా: సుప్రీమ్, 9-00 జీ గోల్డెన్ అవార్డ్స్ 2017, **మధ్యాహ్నం:** 01-00 సినిమా: రారండోయ్ వేడుక చూద్దాం, 04-00 జీ గోల్డెన్ అవార్డ్స్ 2017 , **సాయంత్రం:** 06-00 సినిమా: శ్రీమంతుడు, **రాత్రి:** 09-00 కొంచెం టచ్‌లో ఉంటే చెప్తా, 10-00 గోల్డ్‌రష్ (రిపీట్), 11-00 పోలీస్ డైరీ.

మా: **ఉదయం:** 06-30 మ్యూజిక్ బాక్స్, 07-00 ఫిల్మ్ బేస్డ్, 07-30 విహారి, 08-00 రాశి ఫలాలు - దిన ఫలం, 09-00 సినిమా: సింగం-3, **మధ్యాహ్నం:** 12-30 సినిమా: జనతా గ్యారేజ్, 04-00 సినిమా: మన్యం పులి, **సాయంత్రం:** 07-00 సినిమా: ఫిదా, 10-00 సాహో రే 2018.

జెమిని: **ఉదయం:** 06-30 టెలీషాపింగ్, 07-00 సకలసిద్ధి, 07-30 స్పెషల్ ప్రోగ్రామ్, 08-30 సినిమా: కిట్టు ఉన్నాడు జాగ్రత్త, **మధ్యాహ్నం:** 11-20 సినిమా: అల్లుడు శీను, 02-25 సినిమా: టెంపర్, **సాయంత్రం:** 05-30 సినిమా: పైసా వసూల్, **రాత్రి:** 08-30 ఫిదా: మీ ఫేవరేట్ స్టార్‌తో..., 09-30 బ్లాక్ బాస్టర్, 10-30 హ్యాపీ హ్యాపీ 2018.

HBO: ఉదయం: 06-14 స్టార్ ట్రెక్, 08-19 బీతోవెన్, 09-57 ది డిక్టేటర్, 11-23 ఐరన్‌మ్యాన్, మధ్యాహ్నం: 01-36 ది హ్యాంగ్ ఓవర్ పార్ట్ 2, 03-19 మడ్‌గాస్కర్: ఎస్కేప్ 2 ఆఫ్రికా, సాయంత్రం: 04-58 ది డార్క్‌నైట్ రైజెస్, రాత్రి: 08-00 ట్రాన్స్‌ఫార్మర్స్ : రివెంజ్ ఆఫ్ ది ఫాలెన్, 10-43 జి.ఐ.జో :రిటాలియేషన్.

Star Movies: **ఉదయం:** 06-16 పెర్సీ జాక్సన్: సీ ఆఫ్ మాన్‌స్టర్స్, 08-23 ది అడ్వెంచర్స్ ఆఫ్ టిన్‌టిన్, 10-30 జుమాంజి, **మధ్యాహ్నం:** 12-40 జూటోపియా, 02-46 ట్రోల్స్, **సాయంత్రం:** 04-34 ఇండిపెండెన్స్‌డే :రిసర్జెన్స్, రాత్రి: 07-06 కుంగ్ ఫూ పాండా 3, 09-00 రోగ్ వన్: ఎ స్టార్ వార్స్ స్టోరీ, 11-48 ఛాపి.

Sony PIX: ఉదయం: 06-00 ది గార్డియన్, 07-50 2012, 11-15 ది షాలోస్, మధ్యాహ్నం: 01-00 ది మమ్మీ రిటర్న్స్, 03-51 బిగ్ హీరో 6, సాయంత్రం: 06-03 ది కరాటే కిడ్, రాత్రి: 09-14 లూసి, 11-00 హిట్స్.

StarGOLD: ఉదయం: 05-30 లిటిల్ కృష్ణా 3: ది వండరస్ ఫీట్స్, 07-30 సింగం రిటర్న్స్, 10-35 సర్దార్‌జీ 2, మధ్యాహ్నం: 01-35 హౌజ్‌ఫుల్ 2, సాయంత్రం: 05-00 సన్ ఆఫ్ సర్దార్, రాత్రి: 07-55 సింగం, 11-00 బజరంగీ బాయ్‌జాన్.



వ్యవసాయ పరిజ్ఞానం - క్విజ్

1. కింది పోషక ధాతువుల్లో పంట మొక్కలు, పండ్ల వృక్షాలకు తప్పనిసరిగా వాడాల్సిన అవసరం లేని సూక్ష్మపోషకం?
   ఎ) మాంగనీసు బి) బోరాన్
   సి) సోడియం డి) సున్నం
2. ఖనిజాలు అనేవి ముఖ్యంగా?
   ఎ) పంటల సాగుకు అవసరమైనవి
   బి) పునరుత్పత్తి చేయలేనివి
   సి) పరిశ్రమాభివృద్ధికి డి) ఏదీకాదు
3. భారతదేశంలో అత్యల్ప వర్షపాతం ఉన్న ప్రాంతం?
   ఎ) దక్కను పీఠభూమి బి) జైసల్మేర్
   సి) అనంతపురం డి) జోధ్‌పూర్
4) పొగమల్లె బెడద లేకుండా చేసేందుకు శాశ్వత నివారణ చర్య ఏది?
   ఎ) వేసవి లోతు దుక్కులు చేసి రెండు, మూడు సంవత్సరాలు పంటమార్పిడి చేయాలి బి) లోతుదుక్కులు చేసి వంగ టొమాటోతో పంటమార్పిడి చేయాలి
   సి) లోతు దుక్కులు చేయాలి డి) పంట విరామం పాటించాలి
5. సూక్ష్మజీవులను ఉపయోగించి కాలుష్య కారకాలను నిర్మూలించే విధానాన్ని ఏమంటారు?
   ఎ) బయో అక్క్యుమలేషన్ బి) బయోలాజికల్ కంట్రోల్ సి) బయోరెమిటేషన్
   డి) బయోమ్యాగ్నిఫికేషన్
6. తెలంగాణ ప్రాంతంలో ఎక్సాలి పంటగా చెరకు నాటేందుకు అనువైన సమయం ఏది?
   ఎ) ఆగస్టు నుండి సెప్టెంబరు
   బి) డిసెంబరు నుండి జనవరి
   సి) జనవరి నుండి మార్చి డి) జూన్ మొదటి వారం నుండి జులై ఆఖరు
7. నువ్వు పంటకు అనువైన సమయం ఏది?
   ఎ) వర్షాకాలం బి) మాఘీ పంట కాలం
   సి) చలి కాలం డి) వేసవి కాలము
8. కర్బూజ సాగుకు నేల ఉదజని సూచిక ఎంతుండాలి?
   ఎ) 5.5 కంటే తక్కువ బి) 6.0 నుండి 7.0 వరకు మిక్కిలి అనుకూలం సి) 8.5 కంటే ఎక్కువ డి) 4.0 నుండి 5.0 వరకు మిక్కిలి అనుకూలం
9. అగాకర జాతి మొక్కల వ్యాప్తి ప్రత్యుత్పత్తి ఎలా చేస్తారు?
   ఎ) విత్తనం ద్వారా బి) 5 కణుపులున్న కొమ్మల ద్వారా సి) దుంపల ద్వారా
   డి) వీలును బట్టి అన్ని విధానాలలో
10. వేసవి పొద్దుతిరుగుడు పంటలో ముదురు ఆకులు లేత ఆకుపచ్చరంగులోఉండి- మచ్చలుఏర్పడితే సూక్ష్మ పోషక ధాతువు లోపాన్ని సూచిస్తుంది?
   ఎ) యశదం బి) మాలిబ్డినం
   సి) బోరాన్ డి) సున్నం
11. ఆపిల్ బేర్ ప్రవర్ధనం ఎలా చేస్తారు?
   ఎ) మొగ్గంట్ల ద్వారా బి) ఛేదనములు (కట్టింగ్స్) సి) విత్తనముల ద్వారా
   డి) వేర్లద్వారా

సమాధానాలు:
1) సి 2) బి 3) బి 4) ఎ 5) సి 6) బి 7) డి 8) బి 9) డి 10) బి 11) ఎ

– కూర్పు: **గొంటుముక్కల రామయ్య,** కర్నూలు

రబీ మొక్కజొన్న సాగులో మెలకువలు

జిల్లాలోని మెట్ట మండలాల్లో ఈ రబీలో దాదాపు 50 వేల హెక్టార్లలో మొక్కజొన్నను సాగు చేస్తున్నారు. అక్టోబరు నుంచి జనవరి రెండో వారం వరకు విత్తుతారని పశ్చిమగోదావరి జిల్లా చింతలపూడి వ్యవసాయశాఖ సబ్‌డివిజన్ సహాయ సంచాలకులు డాక్టర్ పిజి.బుజ్జిబాబు తెలిపారు. మొక్కజొన్న విత్తే సమయంలో, పంటదశలో పాటించాల్సిన మెలకువలను వివరించారు.

సాధారణ రకానికి 7 కిలోలు, పాప్‌కార్న్ మాధురి రకాలకు 4 కిలోల విత్తనాలు విత్తనశుద్ధి చేసి ఎకరాలో విత్తాలి. 48 కిలోలు నత్రజని, 24 కిలోలు భాస్వరం, 20 కిలోలు పొటాష్‌ను ఎకరా పైరుకు వెయ్యాలి. పంట 45 రోజులప్పుడు కల్టివేటర్‌తో అంతరకృషి చేసి ఆ తర్వాత బోదె నాగలితో సాలు చేసుకోవాలి. రబీలో చీడపీడలు ఎక్కువగా ఆశిస్తాయి.

★ **గులాబీరంగు పురుగు:** ఇది పత్రహరితాన్ని తినేస్తుంది. దీని నివారణకు కార్బొఫ్యూరాన్ గుళికలు ఎకరాకు మూడు కిలోలు వాడాలి.

★ **రసంపీల్చే పురుగులు:** 30 రోజులు పైబడిన పైరులో నల్లి, పేనుబంక పురుగు ఆశిస్తాయి. పంట ఎదిగే భాగం నుంచి ఇవి రసాన్ని పీల్చేస్తాయి. వీటి నివారణకు డైమిథోయేట్ లేదా మోనోక్రోటోఫాస్ 2 మి.లీ., నీటికి చొప్పున కలిపి పైరుపై పిచికారి చెయ్యాలి.



★ **ఆకుమాడు తెగులు:** ఇది ఆశించిన ఆకులపై మచ్చలు కనిపిస్తాయి. నివారణకు 2.5 గ్రా. మాంకోజెబ్ లీటరు నీటికి కలిపి పిచికారి చెయ్యాలి.

★ **మసికుళ్లు:** నివారణకు.. పుష్పించే దశ నుంచి పంటకు నీటిఎద్దడి రాకుండా చూడాలి. పూతదశలో ముందుగా పొడతెడులు ఆశిస్తుంది. దీని నివారణకు.. ఒక గ్రాము కార్బెండిజమ్, లీటరు నీటికి చొప్పున కలిపి పిచికారి చెయ్యాలి.

★ కండెపైగల పొరలు విడిపోయి గింజ మొదట్లో నల్లటి చారికలకు ఏర్పడటం పంట పరిపక్వతకు సూచన. ఈ దశలో కండెలను మొక్కల నుంచి వేరు చేసి 3, 4 రోజులు ఎండలో ఆరబెట్టాలి. తర్వాత విత్తనాలను యంత్రం సహాయంతో ఒలుచుకుంటే మేలు.

– **న్యూస్‌టుడే, చింతలపూడి (ప.గో.జిల్లా)**

రక్తం రుచి మరిగిన రహదారులు

● బయటికి వెళ్లిన వారు వచ్చేంత వరకు భయమే ● ప్రజల్లో మార్పు ముఖ్యం

● ఈ ఏడాది పెరిగిన రోడ్డు ప్రమాదాలు ● చర్యలు తీసుకున్నప్పటికీ తగ్గని ప్రమాదాలు



లగేజీ ఆటోలో ప్రయాణిస్తున్న ప్రజలు

కడప నేరవార్తలు, న్యూస్‌టుడే: 'పని మీద బయటికి వెళ్లిన వ్యక్తి తిరిగి వచ్చేంత వరకు ఎదురు చూడాల్సి వస్తుంది. మనం జాగ్రత్తగా వెళ్తున్నప్పటికీ మన ఎదురుగా వస్తున్న వాహనదారులు కూడా జాగ్రత్తగా రావాలి. ఏ ఒక్కరు గతి తప్పినా ప్రాణాలు గాల్లో కలిసిపోతున్నాయి'

'ప్రపంచ వ్యాప్తంగా ఏడాదిలో 4.5 లక్షల మంది రోడ్డు ప్రమాదాల్లో చనిపోతున్నారు.. దేశవ్యాప్తంగా ఈ సంఖ్య 1.48 లక్షల మంది చనిపోతున్నారు. కడప జిల్లాలో 500 నుంచి 600 మంది వరకు చనిపోతున్నారు. రెండో ప్రపంచ యుద్ధంలో కూడా ఇంత మంది చనిపోలేదు. ఈ సంఖ్య చూస్తేంటే భయం పుట్టుకొస్తోంది'

సుప్రీంకోర్టు మార్గదర్శకాలను అమలు చేయాలి

రోజు రోజుకు పెరుగుతున్న రహదారి ప్రమాదాల తీవ్రతను దృష్ట్యా సుప్రీంకోర్టు రోడ్డు ప్రమాదాల నివారణకు ఇటీవల కొన్ని మార్గదర్శకాలను విడుదల చేశారు. అవన్నీ సక్రమంగా అమలు జరిగితే రోడ్డు ప్రమాదాలను తగ్గించేందుకు వీలు ఉంటుంది. ప్రతి జిల్లాకు ఒక రహదారి కమిటీని ఏర్పాటు చేయాలి. రహదారి భద్రతకు తీసుకోవాల్సిన జాగ్రత్తలు గురించి 2018 నాటికి పాఠ్యాంశలో పొందుపరచాలి. రహదారి భద్రత పరికరాలను అంతట ఏర్పాటు చేయాలి. మద్యం విక్రయాల విషయంలో సుప్రీంకోర్టు తీర్పును తప్పసరిగా అమలు పరచాలి. ప్రతి జిల్లా కేంద్రానికి ఒక ట్రామా కేర్ కేంద్రం ఏర్పాటు చేయాలి. 108 గురించి ప్రచారం చేయాలి.

పాటించాల్సిన జాగ్రత్తలు

★ జాతీయ, రాష్ట్ర రహదారులపై తనిఖీలు పెరగాలి. ముఖ్యంగా మద్యం తాగి వాహనాలు నడుపుతున్న వారిపై నిఘా పెంచాలి. వేగాన్ని కట్టడి చేసేందుకు వేగ నియంత్రణ పరికరాలతో తనిఖీలను ముమ్మరం చేయాలి.

★ ప్రమాదాలు జరుగుతున్న ప్రాంతాల్లో ప్రత్యేకమైన ప్రమాద హెచ్చరిక బోర్డులు ఏర్పాటు చేయాలి. ఏఏ ప్రాంతాల్లో ఎంతెంత వేగంగా వెళ్లాలో సూచిక బోర్డులపై రాయాలి. పోలీసు, రవాణా, ఆర్‌అండ్‌బీ, పంచాయతీరాజ్, విద్యుత్తు శాఖల అధికారుల సమన్వయంతో ప్రమాదాల నివారణకు చర్యలు తీసుకోవాలి.

ఏడాది	మృతులు	గాయపడిన
2014	413	1975
2015	448	1918
2016	486	2030
2017	515	1801

(డిసెంబరు 24 వరకు)



ప్రమాదకర ప్రాంతాల్లో ఏర్పాటు చేసిన సూచిక బోర్డు

కడప నుంచి కుక్కలదొడ్డి వరకు..

కడప నుంచి తిరుపతికి వెళ్లే జాతీయ రాదారిపై జరుగుతున్న రోడ్డు ప్రమాదాలను కట్టడి చేసేందుకు జిల్లా అధికారులు సుమారు రూ.35 లక్షల నిధులతో రాదారి వెంబడి ప్రమాద హెచ్చరిక బోర్డులను ఏర్పాటు చేశారు. రోడ్డుకిరు వైపుల ఉన్న ముళ్ల పొదలను తొలగించారు. రోడ్డు మరమ్మతులు చేశారు. రోడ్లపై జీబ్రా గుర్తులు వేశారు. దీని వల్ల ఆ మార్గంలో రోడ్డు ప్రమాదాలు తగ్గాయని సర్వే ద్వారా తెలుస్తోంది. కాకపోతే మైదుకూరు నుంచి జిల్లా సరిహద్దు దాటే వరకు ప్రమాదాల సంఖ్య పెరిగాయి.

★ గత ఏడాది జిల్లా వ్యాప్తంగా 486 మంది చనిపోయారు. ఈ ఏడాది ఈ సంఖ్య 515కు చేరింది. గతేడాదితో పోల్చుకుంటే ఈ ఏడాది రోడ్డు ప్రమాదాలు పెరిగాయి. కడప నుంచి కుక్కలదొడ్డి వరకు 2016లో జరిగిన రోడ్డు ప్రమాదాల్లో 76 మంది చనిపోగా, 2017 నవంబరు వరకు 63 మంది చనిపోయారు. ప్రమాద నివారణ చర్యలు తీసుకోవడం వల్ల ప్రమాదాల సంఖ్య తగ్గింది.

అత్యధికంగా ద్విచక్రవాహనాల ప్రమాదాలే..

జిల్లాలో 2017 జనవరి.. డిసెంబరు 24 వరకు జరిగిన రోడ్డు ప్రమాదాల్లో ఎక్కువ మంది ద్విచక్ర వాహనాల ప్రమాదాల్లోనే మృతి చెందినట్లు గణాంకాలు చెపుతున్నాయి. 515 రోడ్డు ప్రమాదాల్లో మృతి చెందగా వారిలో 257 మంది ద్విచక్ర వాహనాల ప్రమాదాల్లోనే మృతి చెందడం కలవర పెడుతోంది. అందులోనూ 80 శాతం మంది శిరస్త్రాణం లేకపోవడం వల్లనే చనిపోయారు. వీరిలో ఎక్కువ శాతం 20 నుంచి 35 సంవత్సరాల లోపు ఉన్న వారే మృతి చెందారు. నిర్లక్ష్యం డ్రైవింగ్, కొంత మంది మైనర్ బాలురు కూడా చనిపోయారు.



రోడ్డు ప్రమాదంలో దెబ్బతిన్న కారు, మృతి చెందిన వాహనదారులు

ఇటీవల జరిగిన దుర్ఘటనలు

★ 2017 మార్చి 31న దువ్వూరు వద్ద ట్రాక్టరును ఢీకొన్న కారు అక్కడిక్కడే ఐదుగురు మృతి, ఏడుగురికి గాయాలు

★ జూలై 15న సిద్దవటం వద్ద ద్విచక్ర వాహనం బోల్తా భార్యాభర్తలు మృతి

★ ఆగస్టు 17న కమలాపురం వద్ద రెండు ద్విచక్రవాహనాలు ఢీకొని ముగ్గురు మృతి

★ నవంబరు 13న పుల్లంపేట వద్ద కారు-కంటైనర్ ఢీ ముగ్గురు మృతి

అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నాం



రోడ్డు ప్రమాదంలో ఒకరు చనిపోతే ఎంతో బాధవేస్తోంది. ఒక వేళ ఇంటి పెద్ద దిక్కు చనిపోతే ఆ కుటుంబ పరిస్థితి దారుణంగా ఉంటుంది. రోడ్డు ప్రమాదాల నివారణ కోసం అన్ని శాఖల సమన్వయంతో ముందుకు వెళ్తున్నాం. ప్రతి నెలా క్రమం తప్పకుండా కలెక్టరు ఆధ్వర్యంలో రోడ్డు ప్రమాదాల కమిటీ సమావేశాన్ని నిర్వహిస్తున్నాం. తనిఖీలు చేయిస్తున్నాం. మద్యం తాగి వాహనాలు నడిపే వారికి జైలు శిక్ష విధిస్తున్నాం. **- బాబూజీ, జిల్లా పోలీసు అధికారి, కడప**

దాడులు ముమ్మరం చేస్తాం



రవాణాశాఖ ఆధ్వర్యంలో ముమ్మరంగా దాడులు నిర్వహిస్తున్నాం. కడప నుంచి కుక్కలదొడ్డి వరకు రోడ్డుకిరువైపులా ప్రమాద హెచ్చరిక బోర్డులను ఏర్పాటు చేశాం. ప్రతి వారానికొకసారి వెళ్లి ఇంకా ఎలాంటి చర్యలు తీసుకోవాలో తెలుసుకుంటున్నాం. ఈ ఏడాది కాస్త ప్రమాదాలు పెరిగాయి. కొత్త ఏడాదిలో ప్రమాదాలు జరగకుండా మరింత కఠిన చర్యలు తీసుకుంటాం. **- బసిరెడ్డి, జిల్లా రవాణాశాఖాధికారి, కడప**

1900 మంది డ్రైవర్లకు శిక్షణ



ఆర్టీసీని రోడ్డు ప్రమాదాలు చాలా కలవరపెడుతున్నాయి. ఈ ఏడాదిలో ఆర్టీసీ ప్రమాదాల సంఖ్య పెరిగాయి. దీని వల్ల సంస్థకు చెడ్డపేరుతో పాటు అమాయక ప్రజల ప్రాణాలు కోల్పోతున్నారు. తగ్గించేందుకు జిల్లా వ్యాప్తంగా ఉన్న ఆర్టీసీ, అద్దె బస్సు డ్రైవర్లకు సుమారు 1900 మందికి అక్టోబరు నుంచి శిక్షణ కల్పిస్తున్నాం. **- చెంగల్‌రెడ్డి, ఆర్టీసీ ఆర్‌ఎం, కడప**

నిర్వహణ లోపాలు.. ఎంపికలపై విమర్శలు

రాష్ట్ర పౌరసరఫరాలసంస్థ మల్లెల లింగారెడ్డి, ఎమ్మెల్సీ కత్తి నరసింహారెడ్డి అతిథులుగా హాజరవగా జరుగుతున్న జిల్లా విద్యా వైజ్ఞానిక ప్రదర్శన ముగింపు సభ.. జిల్లా విద్యాశాఖాధికారి గైర్హాజరు.. అతిథుల ప్రసంగాలు ముగిసి విజేతలను ప్రకటించే సమయానికి పూర్తి కాని ప్రశంసాపత్రాల అమరిక.. వాటిపై వేదికపైనే సంతకాలు చేస్తూ కనిపించిన ఉప విద్యాధికారి.. బహుమతుల ప్రదానానికి సమయం తీసుకుంటుండటంతో 'ఏమ్మా ఏ ప్రాజెక్ట్ చేశావ్ కొద్దిసేపు దాని గురించి చెప్పమ్మా..' అంటూ కాలక్షేపానికి విద్యార్థులతో మాట్లాడించిన పరిస్థితి.. ఎంపికలలో అస్మదీయుల చేతివాటం ఎక్కువైందని ఆరోపిస్తూ విజ్ఞాపనలు.. ఇవీ గాంధీనగర్ నగరపాలక ఉన్నత పాఠశాలలో జరిగిన జిల్లాస్థాయి విద్యా వైజ్ఞానిక ప్రదర్శన ముగింపు సందర్భంగా చోటు చేసుకున్న ఘటనలు. 160 మంది విద్యార్థులు తమ ప్రాజెక్టులను ప్రదర్శనకు ఉంచగా తరగతి గదులలో వెలుతురు లేక చీకటి సమస్యతో విద్యార్థులు రెండో రోజూ ఇబ్బందులు ఎదుర్కొన్నారు. వీలైనంతమంది ఎక్కువ సంఖ్యలో విద్యార్థులు, పాఠశాలలకు అవగాహన కల్పించేలా, సృజనాత్మకతకు దారితీసేలా స్ఫూర్తిదాయకంగా నిర్వహించాల్సిన కార్యక్రమం తూతూ మంత్రంగా సాగిందన్న వాదనలు కొనసాగాయి. శాఖ ఉన్నతాధికారుల పర్యవేక్షణ, పరిశీలన మచ్చుకైనా కానరాలేదని పలువురు ఉపాధ్యాయులు ఆవేదన వ్యక్తం చేశారు. ఇక ప్రాజెక్టుల రాష్ట్రస్థాయి ఎంపికలలోనూ కొంతమంది అధికారులు తమ అస్మదీయులు, అనుయాయులకు సంబంధించిన వారికే పెద్దపీట వేశారనీ, ప్రతిభ చూపిన విద్యార్థులు, ఉపాధ్యాయులకు అన్యాయం చేశారని పలువురు ఉపాధ్యాయ సంఘాల నాయకులు ఆరోపిస్తున్నారు. ఓ సంఘం ప్రతినిధులు రాష్ట్ర పౌరసరఫరాల సంస్థ ఛైర్మన్ మల్లెల లింగారెడ్డి దృష్టికి సైతం పలువురు ఉపాధ్యాయ సంఘాల నాయకులు ఈ విషయాన్ని తీసుకువెళ్లారు. మొత్తంగా తమలో దాగి ఉన్న నూతన ఆవిష్కరణలను తమ గైడ్ ఉపాధ్యాయుల సహకారంతో ప్రదర్శించిన విద్యార్థులకు మరింత ఉత్సాహాన్ని పెంపొందించుకుని స్ఫూర్తిదాయకంగా నిలవాల్సిన జిల్లా స్థాయి విద్యావైజ్ఞానిక ప్రదర్శన నిర్వహణ లోపాలతో, ఆరోపణలతో కొనసాగడం పై శాఖావర్గాలు, ఉపాధ్యాయవర్గంలో చర్చ సాగుతోంది. మంది ఎక్కువైతే మజ్జిగ పలుచన అన్న చందంగా వివిధ రూపాల్లో ప్రదర్శనలు అంటూ తరచుగా కార్యక్రమాలు నిర్వహిస్తుండటం, నిర్వహణలో పలు ప్రైవేట్ యాజమాన్యాల సహకారం లోగుట్టుగా అందుకుంటుండటం, కొంతమంది అనుయాయులకు, తమకు విధుల్లో ఉపయోగపడుతున్నారనుకునే వారికే ప్రాజెక్టుల ఎంపికలలో ప్రాధాన్యత కల్పిస్తున్నారన్న ఆరోపణలు ఎక్కువవుతుండడం ఇలాంటి కార్యక్రమాల తీరును, జవాబుదారీతనాన్ని ప్రశ్నించే స్థాయికి చేరుకుంటున్నాయి. ఇప్పటికైనా ఉన్నతాధికారులు స్పందించి పరిస్థితిని చక్కదిద్దాల్సిన ఆవశ్యకతను గుర్తించాల్సి ఉంది. వాస్తవిక కోణంలో ఇలాంటి ప్రదర్శనల నిర్వహణ లపై విస్తృత చర్చలు సాగించాల్సి ఉంది.

- న్యూస్‌టుడే, కడప విద్య



లింగారెడ్డి, ఎమ్మెల్సీ కత్తినరసింహారెడ్డిలు విజేతలకు ప్రశంసాపత్రాలు, జ్ఞాపికలు అందజేస్తుండగా మిగతా ప్రశంసాపత్రాలను పరిశీలిస్తున్న ఉద్యోగులు



సమావేశంలో పాల్గొన్న ఐకాస నాయకులు

ఉక్కు పరిశ్రమపై విద్యార్థి సంఘాల భేటీ

యోవేవి (కడప), న్యూస్‌టుడే: జిల్లాలో ఉక్కు పరిశ్రమ ఏర్పాటుపై కేంద్ర మంత్రుల ప్రకటనను స్వాగతిస్తున్నామని శనివారం యోగి వేమన విశ్వవిద్యాలయంలో వివిధ విద్యార్థి సంఘాలు ఉక్కు పరిశ్రమ ఏర్పాటుపై నిర్వహించిన సమావేశంలో విద్యార్థి నాయకులు అన్నారు. కార్యక్రమంలో ఐకాస కన్వీనర్ శ్రీనివాసులు మాట్లాడుతూ.. కడపలో రాయలసీమ ప్రజలందరూ కడప ఉక్కు పరిశ్రమపైనే ఆశలు పెట్టుకున్నారన్నారు. ఈ పరిశ్రమ వల్ల వేల మందికి ఉపాధి అవకాశం వస్తుందని తెలిపారు. రాష్ట్ర విభజన సమయంలో కేంద్ర ప్రభుత్వం పార్లమెంటు సాక్షిగా కడపలో ఉక్కు పరిశ్రమ ఇస్తామని నాయకులు, అధికారులు తెలిపారు. కానీ ఆనాటి నుంచి ఇప్పటి వరకు ఎలాంటి కార్యాచరణ చేయలేదన్నారు. దీనికి తోడు మన రాష్ట్ర మంత్రులు, ప్రభుత్వాలు, ప్రతిపక్షాలు ఏమీ పట్టనట్లు ఉన్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఉక్కు పరిశ్రమ కోసం ఎంతో మంది ఉద్యమాలు చేస్తూనే ఉన్నారని తెలిపారు. విద్యార్థుల, ప్రజా సంఘాల, ప్రజలు చేసిన ఉద్యమాల వల్లనే కడపలో ఉక్కు పరిశ్రమ ఆవశ్యకతను కేంద్ర ప్రభుత్వం తెలుసుకొని రాష్ట్ర విభజన చట్టం ఆర్టికల్ 13లో పొందుపరిచిన విధంగా కడపలో ఉక్కు పరిశ్రమ నెలకొల్పడానికి సిద్ధమైందన్నారు. ఉక్కు పరిశ్రమపై కేంద్ర ప్రభుత్వం ప్రకటనలకే పరిమితం కాకుండా పూర్తి వివరాలతో అధికారికంగా ప్రకటన ఇవ్వాలని కోరారు. ఐకాస నాయకులు, పరిశోధక విద్యార్థులు అంకాలయ్య, రమేష్ పిచాయ్, మస్తాన్, నాగేంద్ర, భరత్, బాబు పాల్గొన్నారు.

బానిసలుగా మార్చే విధానాలకు స్వస్తి పలకాలి

వైఎంఆర్ కాలనీ (ప్రొద్దుటూరు), న్యూస్‌టుడే: అంగన్వాడీ కార్యకర్తలను కట్టుబానిసలుగా మార్చే విధానాలకు ప్రభుత్వం స్వస్తి పలకాలని ఏఐటీయూసీ అనుబంధ ఏపీ అంగన్వాడీ అసోషియేషన్ జిల్లా ప్రధాన కార్యదర్శి మంజుల పేర్కొన్నారు. శనివారం ప్రొద్దుటూరులో ఏఐటీయూసీ కార్యాలయంలో రమాదేవి అధ్యక్షతన సమావేశం జరిగింది. ఈ కార్యక్రమంలో మంజుల ముఖ్య అతిథిగా మాట్లాడారు. రాష్ట్ర ప్రభుత్వం అంగన్వాడీ కార్యకర్తలను పనిదొంగలుగా భావిస్తూ బయోమెట్రిక్ విధానాన్ని అమలు చేయాలనుకోవటం మంచిది కాదని చెప్పారు. ముందుగా అధికారులకు కేంద్రాల్లో బయోమెట్రిక్ విధానాన్ని అమలు చేయాలన్నారు. జిల్లాలోని అంగన్వాడీ సిబ్బందికి సకాలంలో బిల్లులు విడుదల చేయకపోవటంతో కార్యకర్తలు అప్పుల ఊబిలో కూరుకుపోతున్నారని వాపోయారు. అనంతరం ఏఐటీయూసీ జిల్లా అధ్యక్షుడు సుబ్బరాయుడు మాట్లాడారు. సమస్యల పరిష్కారం కోసం దీర్ఘకాలిక పోరాటాలకు అంగన్వాడీలు సన్నద్ధం కావాలని పిలుపునిచ్చారు. పట్టణాధ్యక్షులు రమాదేవి, శ్యామల, వాణి, విజయ, పాల్గొన్నారు.



మాట్లాడుతున్న జిల్లా ప్రధాన కార్యదర్శి మంజుల

అవివాహితులకు సువర్ణావకాశం



ఈనాడు పెళ్లిపందిరి.నెట్ ఆధ్వర్యంలో అన్ని కులాల అవివాహితులైన యువతీ/యువకుల కోసం ఉచితంగా రిజిస్ట్రేషన్ చేసుకునే అవకాశం కల్పించడం జరిగింది. దీని ద్వారా వివాహ సంబంధాలు చూసుకోవటం మరింత సులభతరం అవుతుంది. ఆసక్తి గల యువతీ/యువకుల తల్లితండ్రులు వధూవరుల వివరాలను ఉచితంగా రిజిస్ట్రేషన్ చేసుకోవడంతో పాటు సందేహాలను నివృత్తి చేసుకోవటం కోసం ఈ నెల 31.12.2017వ తేదీ ఉదయం 9 గంటల నుంచి సాయంత్రం 5 గంటల వరకు ఈ దిగువ చిరునామాలో సంప్రదించవచ్చు.

★ **చిరునామా :** కడప ఈనాడు ప్రాంతీయ కార్యాలయం, ఇంటి నంబరు : 1/2226,29ఎ, హౌసింగ్ బోర్డ్ కాలనీ, నారాయణ స్కూల్ వెనుక, చరవాణి: 8008551141.

★ వరుడు లేదా వధువు కార్డు సైజు ఫొటో తప్పక వెంట తీసుకురావాలి. నిరంతరం ప్రత్యక్ష సేవలు మరియు సమాచారం కోరే వారికి నిర్ణీత రుసుములో ప్యాకేజీలు కూడా లభ్యమవుతాయి.

★ **గమనిక :** ఆధార్‌కార్డు, పాస్‌పోర్టు, ఓటరుకార్డు, డ్రైవింగ్ లైసెన్సు ఏదైనా వెంట తీసుకురావలెను.

ప్రతిభ

2017 క్రీడలు

జనవరి

8: చెన్నై ఓపెన్ టెన్నిస్ టోర్నీ సింగిల్స్ టైటిల్‌ను రాబర్టో బౌటిస్టా అగట్ (స్పెయిన్) గెలుచుకున్నాడు.

22: భారత స్టార్ షట్లర్ సైనా నెహ్వాల్ మలేసియా మాస్టర్స్ గ్రాండ్ ప్రి గోల్డ్ టైటిల్ నెగ్గింది. ఫైనల్లో చోచువాంగ్ (థాయ్‌లాండ్)ను ఓడించింది.

28: ఆస్ట్రేలియన్ ఓపెన్ - 2017 మహిళల సింగిల్స్ విజేతగా సెరెనా విలియమ్స్ (అమెరికా) నిలిచింది. ఫైనల్లో అక్క వీనస్ విలియమ్స్‌పై నెగ్గింది.

✪ పురుషుల సింగిల్స్ టైటిల్‌ను రోజర్ ఫెదరర్ (స్విట్జర్లాండ్) నెగ్గాడు. ఫైనల్లో రఫెల్ నాదల్ (స్పెయిన్)ను ఓడించాడు.

ఫిబ్రవరి

7: జాతీయ బ్యాడ్మింటన్ ఛాంపియన్‌షిప్ పురుషుల సింగిల్స్ టైటిల్‌ను సౌరభ్‌వర్మ నెగ్గాడు. మహిళల సింగిల్స్ టైటిల్‌ను రితూపర్ణ దాస్ చేజిక్కించుకుంది.

12: భారత అంధుల క్రికెట్ జట్టు టీ20 ప్రపంచకప్ విజేతగా నిలిచింది. బెంగళూరులో జరిగిన ఫైనల్‌లో పాకిస్థాన్‌పై నెగ్గింది.

మార్చి

7: మొబైల్ తయారీ సంస్థ ఒప్పో అయిదేళ్ల కాలానికి రూ. 1079 కోట్లు చెల్లించి టీమిండియా స్పాన్సర్‌షిప్ సొంతం చేసుకుంది.

ఏప్రిల్

2: ఇండియా ఓపెన్ సూపర్ బ్యాడ్మింటన్ టోర్నీ మహిళల సింగిల్స్ విజేతగా పీవీ సింధు నిలిచింది. రన్నరప్ కరోలినా మరిన్ (స్పెయిన్).


23: మాంటెకార్లో మాస్టర్స్ సిరీస్ టోర్నమెంట్ పురుషుల సింగిల్స్ టైటిల్‌ను రఫెల్ నాదల్ (స్పెయిన్) నెగ్గాడు. ఈ టోర్నీ విజేతగా నిలవడం నాదల్‌కు ఇది పదోసారి కావడం విశేషం. దీంతో క్లే కోర్టులపై అత్యధికంగా 50 సింగిల్స్ టైటిల్స్ నెగ్గిన క్రీడాకారుడిగా గుర్తింపు పొందాడు.

30: భారత స్క్వాష్ క్రీడాకారిణి జోష్న చిన్నప్ప ఆసియా స్క్వాష్ టైటిల్ గెలిచిన తొలి భారత ప్లేయర్‌గా నిలిచింది. చెన్నైలో జరిగిన ఫైనల్లో భారత్‌కే చెందిన దీపిక పల్లికల్‌పై నెగ్గింది.

మే

6: అజ్లాన్‌షా హాకీ టోర్నీ విజేతగా బ్రిటన్ నిలిచింది. మలేసియాలోని ఇఫోలో జరిగిన టోర్నీలో ఆస్ట్రేలియా రన్నరప్‌గా, భారత్ మూడో స్థానంలో నిలిచాయి.

15 జులై



వింబుల్డన్ మహిళల సింగిల్స్ విజేతగా గార్బైన్ ముగురుజ (స్పెయిన్) నిలిచింది. రన్నరప్ వీనస్ విలియమ్స్ (అమెరికా).

29 అక్టోబరు



ఫ్రెంచ్ ఓపెన్ సూపర్ సిరీస్ బ్యాడ్మింటన్ టైటిల్‌ను ఆంధ్రప్రదేశ్ క్రీడాకారుడు కిదాంబి శ్రీకాంత్ నెగ్గాడు. తద్వారా ఒక ఏడాదిలో 4 సూపర్ సిరీస్ టైటిళ్లు సాధించిన ఏకైక భారత షట్లర్‌గా శ్రీకాంత్ రికార్డు సృష్టించాడు.

పాలీ ఉమ్రిగర్ అవార్డు విజేత...?

21: ఐపీఎల్ -2017 (సీజన్ 10) విజేతగా ముంబయి ఇండియన్స్ నిలిచింది. హైదరాబాద్‌లో జరిగిన ఫైనల్లో రైజింగ్ పుణె సూపర్ జెయింట్స్‌పై విజయం సాధించింది. మూడు ఐపీఎల్ టైటిళ్లు గెలిచిన తొలి జట్టుగా ముంబయి నిలిచింది.

28: దక్షిణ కొరియా జట్టు సుదిర్మన్ కప్ బ్యాడ్మింటన్ టోర్నీ విజేతగా నిలిచింది. ఫైనల్లో చైనాపై నెగ్గింది.

జూన్

4: తెలుగు తేజం భమిడిపాటి సాయి ప్రణీత్ థాయ్‌లాండ్ ఓపెన్ గ్రాండ్ ప్రి గోల్డ్ బ్యాడ్మింటన్ టైటిల్ నెగ్గాడు. సాయి కెరియర్‌లో ఇదే తొలి ప్రి గోల్డ్ టైటిల్.

10: ఫ్రెంచ్ ఓపెన్ మహిళల సింగిల్స్ టైటిల్ విజేతగా జెలెనా వోస్టాపెంకో (లాత్వియా) నిలిచింది. రన్నరప్ సిమోనా హలెప్ (రొమేనియా).

✪ పురుషుల సింగిల్స్ విజేతగా రఫెల్ నాదల్ (స్పెయిన్) నిలిచాడు. రన్నరప్‌గా వావ్రింకా (స్విట్జర్లాండ్) నిలిచాడు.

18: ఇండోనేషియా ఓపెన్ సూపర్‌సిరీస్ ప్రీమియర్ బ్యాడ్మింటన్ టోర్నీ విజేతగా తెలుగు తేజం కిదాంబి శ్రీకాంత్ నిలిచాడు. రన్నరప్ కజుమస సకాయ్ (జపాన్).

10 ఫిబ్రవరి



హైదరాబాద్‌లో బంగ్లాదేశ్‌తో జరిగిన టెస్ట్ మ్యాచ్‌లో టీమిండియా కెప్టెన్ విరాట్ కోహ్లి ద్విశతకం (204) నమోదు చేశాడు. తద్వారా వరుసగా 4 టెస్ట్ సిరీస్‌ల్లో డబుల్ సెంచరీలు సాధించిన ఏకైక బ్యాట్స్‌మన్‌గా రికార్డు సృష్టించాడు.

1 మార్చి

2015-16 సీజన్‌కు బీసీసీఐ వార్షిక అవార్డులను ప్రకటించింది. పాలీ ఉమ్రిగర్ అవార్డును విరాట్ కోహ్లికి ప్రకటించారు. 2011-12, 2014-15 లో కూడా ఈ అవార్డు గెలుచుకున్న కోహ్లి, మూడుసార్లు దీనికి ఎంపికైన తొలి భారత క్రికెటర్‌గా నిలిచాడు.

జులై

9: భువనేశ్వర్‌లో జరిగిన ఆసియా అథ్లెటిక్స్ ఛాంపియన్‌షిప్‌లో భారత్ 29 (12 + 5 + 12) పతకాలతో అగ్రస్థానంలో నిలిచింది.

15: వింబుల్డన్ పురుషుల సింగిల్స్ విజేతగా రోజర్ ఫెదరర్ (స్విట్జర్లాండ్) నిలిచాడు. లండన్‌లో జరిగిన ఫైనల్లో మారిన్ సిలిచ్ (క్రొయేషియా)పై నెగ్గాడు.

23: మహిళల క్రికెట్ ప్రపంచకప్ విజేతగా ఇంగ్లండ్ నిలిచింది. లండన్‌లోని లార్డ్స్‌లో జరిగిన ఫైనల్లో 9 పరుగుల తేడాతో భారత్‌పై నెగ్గింది. భారత్ జట్టు కెప్టెన్‌గా మిథాలీ రాజ్ వ్యవహరించారు.

24: యూఎస్ ఓపెన్ గ్రాండ్ ప్రి గోల్డ్ టోర్నీ పురుషుల సింగిల్స్ టైటిల్ విజేతగా భారత్ షట్లర్ హెచ్‌ఎస్ ప్రణయ్ నిలిచాడు. రన్నరప్ - భారత క్రీడాకారుడు పారుపల్లి కశ్యప్.

ఆగస్టు

6: లండన్‌లో జరిగిన ప్రపంచ అథ్లెటిక్ ఛాంపియన్‌షిప్‌లో 100 మీటర్ల పరుగులో అమెరికా అథ్లెట్ జస్టిన్ గాట్లిన్ స్వర్ణం నెగ్గాడు. ఉసేన్ బోల్ట్ (జమైకా) తన చివరి రేసులో కాంస్యానికే పరిమితమయ్యాడు.

17: బల్గేరియా ఓపెన్ టెన్నిస్ టోర్నీ పురుషుల సింగిల్స్ టైటిల్‌ను భారత్‌కు చెందిన లక్ష్యసేన్ నెగ్గాడు.

27: ప్రపంచ బ్యాడ్మింటన్ ఛాంపియన్‌షిప్ మహిళల సింగిల్స్ టైటిల్‌ను ఒకుహర (జపాన్) నెగ్గింది. రన్నరప్‌గా పీవీ సింధు నిలిచింది. పురుషుల సింగిల్స్ టైటిల్‌ను విక్టర్ అక్సెల్‌సన్ (డెన్మార్క్) నెగ్గాడు.

సెప్టెంబరు

5: వరల్డ్ రెజ్లింగ్ ఎంటర్‌టైన్‌మెంట్‌లో పాల్గొన్న తొలి భారతీయురాలిగా హరియాణాకు చెందిన కవితాదేవి చరిత్ర సృష్టించింది.

7: కామన్వెల్త్ వెయిట్ లిఫ్టింగ్ ఛాంపియన్‌షిప్‌లో రాగాల వెంకట రాహుల్, రాగాల వరుణ్ స్వర్ణాలు నెగ్గారు.

10: యూఎస్ ఓపెన్ మహిళల సింగిల్స్ టైటిల్‌ను స్లోన్‌స్టీవెన్స్ (అమెరికా) గెలిచింది. ఫైనల్లో మాడిసన్ కీస్‌పై నెగ్గింది.

✪ పురుషుల సింగిల్స్ టైటిల్‌ను రఫెల్ నాదల్ (స్పెయిన్) నెగ్గాడు. రన్నరప్ - కెవిన్ ఆండర్సన్ (దక్షిణాఫ్రికా).

17: కొరియా ఓపెన్ సూపర్ సిరీస్ విజేతగా పీవీ సింధు నిలిచింది. సియోల్‌లో జరిగిన ఫైనల్లో ఒకుహర (జపాన్)పై నెగ్గింది.

అక్టోబరు

22: ఆసియాకప్ హాకీ టోర్నీ విజేతగా భారత్ నిలిచింది. ఢాకాలో జరిగిన ఫైనల్లో 2-1 తో మలేసియాపై నెగ్గింది.

✪ డెన్మార్క్ ఓపెన్ సూపర్ సిరీస్ విజేతగా కిదాంబి శ్రీకాంత్ నిలిచాడు. రన్నరప్ లీ హ్యున్ (దక్షిణ కొరియా).

28: భారత్ తొలిసారిగా ఆతిథ్యమిచ్చిన ఫిఫా అండర్ -17 ప్రపంచకప్ విజేతగా ఇంగ్లండ్ నిలిచింది. కోల్‌కతాలో జరిగిన ఫైనల్లో 5-2 గోల్స్‌తో స్పెయిన్‌ను ఓడించింది.

30: బ్రిటన్ రేసర్ లూయిస్ హామిల్టన్ ఫార్ములావన్ ప్రపంచ ఛాంపియన్ షిప్ టైటిల్ విజేతగా నిలిచాడు.

నవంబరు

5: మహిళల ఆసియాకప్ హాకీ టోర్నీ విజేతగా భారత్ నిలిచింది. జపాన్‌లోని కకామిగహరలో జరిగిన ఫైనల్లో చైనాపై నెగ్గింది.

8: జాతీయ బ్యాడ్మింటన్ ఛాంపియన్‌షిప్‌లో పురుషులు, మహిళల విభాగాల్లో హెచ్‌ఎస్ ప్రణయ్, సైనా నెహ్వాల్ విజేతలుగా నిలిచారు.

27: భారత స్టార్ పంకజ్ అడ్వాణీ ఐబీఎస్ఎఫ్ ప్రపంచ స్నూకర్ టైటిల్ విజేతగా నిలిచాడు. పంకజ్ కెరియర్‌లో ఇది 18 వ ప్రపంచ టైటిల్.

డిసెంబరు

8: ప్రతిష్ఠాత్మక గోల్డెన్ బాల్ అవార్డును పోర్చుగల్ ఫుట్‌బాల్ దిగ్గజం క్రిస్టియానో రోనాల్డోకు పారిస్‌లో ప్రదానం చేశారు. రొనాల్డో ఈ అవార్డు గెలుచుకోవడం ఇది అయిదోసారి.

27: దక్షిణాఫ్రికాలోని పోర్ట్ ఎలిజబెత్‌లో ఐసీసీ ప్రయోగాత్మకంగా నిర్వహించిన మొట్టమొదటి నాలుగు రోజుల టెస్టు మ్యాచ్‌లో ఆతిథ్య దక్షిణాఫ్రికా ఇన్నింగ్స్ 120 పరుగుల తేడాతో జింబాబ్వేను ఓడించింది.

28: సౌదీ అరేబియాలోని రియాద్‌లో జరిగిన ప్రపంచ ర్యాపిడ్ చెస్ ఛాంపియన్‌షిప్ టైటిల్‌ను విశ్వనాథన్ ఆనంద్ గెలుచుకున్నాడు.

2017 పర్యటనలు

జనవరి

7: ఏడు రోజుల పర్యటన నిమిత్తం పోర్చుగల్ ప్రధానమంత్రి ఆంటోనియో కోస్టా దిల్లీ చేరుకున్నారు. ప్రధాని మోదీతో సమావేశమయ్యారు.

11: భారత పర్యటనలో భాగంగా కెన్యా అధ్యక్షుడు ఉహురు కెన్యాట్టా రాష్ట్రపతి ప్రణబ్ ముఖర్జీ, ప్రధాని మోదీలతో దిల్లీలో సమావేశమయ్యారు.

ఫిబ్రవరి

21: అమెరికా నుంచి వచ్చిన 26 మంది శాసనకర్తల బృందం ప్రధాని మోదీతో దిల్లీలో సమావేశమైంది. అమెరికాలో ప్రభుత్వం మారిన నేపథ్యంలో ఈ బృందం రావడం ప్రాధాన్యం సంతరించుకుంది.

✪ భారత పర్యటనలో భాగంగా మైక్రోసాఫ్ట్ సీఈవో సత్య నాదెళ్ల ప్రధాని మోదీతో దిల్లీలో సమావేశమయ్యారు.

మార్చి

6: ఉపరాష్ట్రపతి మహ్మద్ హామీద్ అన్సారీ రెండు రోజుల పాటు జకార్తాలో పర్యటించారు. మొట్టమొదటి ఐఓఆర్ఏ (ఇండియన్ ఓషన్ రిమ్ అసోసియేషన్) నాయకత్వ సదస్సులో పాల్గొన్నారు.

7: ఉగాండా ప్రధానమంత్రి రుహాకనా రుగుండా అయిదు రోజులపాటు భారత్‌లో పర్యటించారు.

ఏప్రిల్

8: బంగ్లాదేశ్ ప్రధాని షేక్ హసీనా భారత పర్యటనలో భాగంగా ప్రధాని మోదీతో దిల్లీలో సమావేశమయ్యారు.

10: భారత్‌లో పర్యటిస్తున్న ఆస్ట్రేలియా ప్రధాని మాల్కమ్ టర్న్‌బుల్ మోదీతో సమావేశమయ్యారు.

28: సైప్రస్ అధ్యక్షుడు నికోస్ అనస్తాషియెస్ భారత పర్యటనలో భాగంగా ప్రధాని మోదీతో దిల్లీలో సమావేశమయ్యారు.

మే

11: ప్రధాని మోదీ రెండు రోజులపాటు శ్రీలంకలో పర్యటించారు. కొలంబోలో నిర్వహించిన అంతర్జాతీయ వేసక్ దినోత్సవానికి ముఖ్యఅతిథిగా హాజరయ్యారు.

31: ప్రధాని మోదీ స్పెయిన్ పర్యటనలో భాగంగా అధ్యక్షుడు మారియానో రజోయ్‌తో సమావేశమయ్యారు. ఏడు ఒప్పందాలపై సంతకాలు చేశారు.

జూన్

1: మోదీ రష్యా పర్యటనలో భాగంగా రష్యా అధ్యక్షుడు వ్లాదిమిర్ పుతిన్‌తో సెయింట్ పీటర్స్‌బర్గ్‌లో సమావేశమయ్యారు. నాగ్‌పుర్-సికింద్రాబాద్ మధ్య అత్యంత వేగవంతమైన రైలు సర్వీసు ఏర్పాటుకు ఈ సందర్భంగా ఒప్పందం కుదిరింది.

3: ఫ్రాన్స్ పర్యటనలో భాగంగా ప్రధాని మోదీ అధ్యక్షుడు ఇమ్మాన్యుయేల్ మెక్రాన్‌తో పారిస్‌లోని అధ్యక్ష భవనం ఎల్సీ ప్యాలెస్‌లో సమావేశమయ్యారు.

9: కజకిస్థాన్ రాజధాని ఆస్తానాలో జరిగిన షాంఘై సహకార సంస్థ వార్షిక సదస్సుకు ప్రధాని మోదీ హాజరయ్యారు.

24: ప్రధాని మోదీ పోర్చుగల్ పర్యటనలో భాగంగా పోర్చుగల్ ప్రధాని ఆంటోనియా కోస్తాతో సమావేశమయ్యారు.

27: మూడు రోజుల అమెరికా పర్యటనలో భాగంగా ప్రధాని మోదీ వాషింగ్టన్‌లోని శ్వేతసౌధంలో అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్‌తో సమావేశమయ్యారు. సీమాంతర ఉగ్రవాదంపై ఇరువురు నేతలు ప్రధానంగా చర్చించారు.

✪ అమెరికా పర్యటన తర్వాత మోదీ నెదర్లాండ్స్ చేరుకుని, ప్రధాని మార్క్ రూత్‌తో సమావేశమయ్యారు.

జులై

5: ప్రధాని మోదీ మూడురోజుల ఇజ్రాయెల్ పర్యటనలో భాగంగా ప్రధాని బెంజమిన్ నెతన్యాహుతో జెరూసలేంలో చర్చలు జరిపారు. అధ్యక్షుడు రూవెన్ రివ్లిన్‌తోనూ సమావేశమయ్యారు. ఇజ్రాయెల్ సందర్శించిన తొలి భారత ప్రధానిగా మోదీ చరిత్ర సృష్టించారు.

7: జర్మనీలోని హాంబర్గ్‌లో జరిగిన జీ-20 శిఖరాగ్ర సదస్సులో మోదీ పాల్గొని ప్రసంగించారు.

ఆగస్టు

24: నేపాల్ ప్రధాని షేర్ బహదూర్ దేవుబా భారత పర్యటనలో భాగంగా ప్రధాని మోదీతో దిల్లీలో సమావేశమయ్యారు. ఎనిమిది ఒప్పందాలు కుదిరాయి.

31: స్విట్జర్లాండ్ అధ్యక్షురాలు డోరిస్ లూథర్డ్ భారత పర్యటనలో భాగంగా ప్రధాని మోదీతో దిల్లీలో సమావేశమయ్యారు.

సెప్టెంబరు

4: చైనాలోని షామన్‌లో జరిగిన బ్రిక్స్ కూటమి శిఖరాగ్ర సదస్సులో ప్రధాని మోదీ పాల్గొన్నారు.

12: బెలారస్ అధ్యక్షుడు అలెగ్జాండర్ లుకషెంకో భారత పర్యటనలో భాగంగా ప్రధాని మోదీతో సమావేశమయ్యారు.

14: రెండు రోజుల భారత పర్యటనలో భాగంగా జపాన్ ప్రధాని షింజో అబే ప్రధాని మోదీతో గాంధీనగర్‌లో ద్వైపాక్షిక చర్చలు జరిపారు.

అక్టోబరు

4: రాష్ట్రపతి రామ్‌నాథ్ కోవింద్ నాలుగు రోజుల తొలి విదేశీ పర్యటనలో భాగంగా అధ్యక్షుడు ఒమర్‌గులేహ్‌తో జిబూతీలో సమావేశమయ్యారు.

24: అఫ్గనిస్థాన్ అధ్యక్షుడు అష్రాఫ్ ఘనీ భారత పర్యటనలో భాగంగా ప్రధాని మోదీ, రాష్ట్రపతి రామ్‌నాథ్ కోవింద్‌లతో విడివిడిగా సమావేశమయ్యారు.

30: ఇటలీ ప్రధానమంత్రి పవోలో జెంటిలోని భారత పర్యటనలో భాగంగా ప్రధాని మోదీతో దిల్లీలో సమావేశమయ్యారు.

నవంబరు

1: భారత పర్యటనలో భాగంగా భూటాన్ రాజు జిగ్మేఖేసర్ నాంగ్యల్ వాంగ్‌చుక్ రాష్ట్రపతి రామ్‌నాథ్ కోవింద్‌తో దిల్లీలో సమావేశమయ్యారు.

13: మనీలాలో 'ఆసియాన్' వాణిజ్యవేదిక సమావేశాన్ని ఉద్దేశించి ప్రధాని మోదీ ప్రసంగించారు.

14: మనీలాలో నిర్వహించిన 15 వ ఆసియాన్-భారత్ సదస్సులో ప్రధాని మోదీ ప్రసంగించారు.

డిసెంబరు

13: కామన్‌వెల్త్ సెక్రటరీ జనరల్ పెట్రీషియా స్కాట్‌ల్యాండ్ నాలుగు రోజులపాటు భారత్‌లో పర్యటించారు.

23: రష్యా ఉపప్రధాని దిమిత్రీ రొగోజిన్ భారత పర్యటనలో భాగంగా ప్రధాని మోదీతో దిల్లీలో సమావేశమయ్యారు.

రచయిత – సీహెచ్ కృష్ణప్రసాద్

1 ఏప్రిల్



భారత్‌లో ఆరు రోజుల పర్యటనకు వచ్చిన మలేసియా ప్రధానమంత్రి నజీబ్ అబ్దుల్ రజాక్ ప్రధాని మోదీతో దిల్లీలో సమావేశమయ్యారు.

30 మే



ప్రధాని మోదీ నాలుగు దేశాల పర్యటనలో భాగంగా జర్మనీ ఛాన్సలర్ ఏంజెలా మెర్కెల్‌తో బెర్లిన్‌లో సమావేశమయ్యారు. 12 ద్వైపాక్షిక ఒప్పందాలపై సంతకాలు చేశారు.

6 సెప్టెంబరు



ప్రధాని నరేంద్ర మోదీ ద్వైపాక్షిక పర్యటన నిమిత్తం మొదటిసారిగా మయన్మార్ చేరుకున్నారు. ప్రభుత్వ సలహాదారు ఆంగ్‌సాన్ సూచీతో ద్వైపాక్షిక చర్చలు జరిపారు.

5 అక్టోబరు



రాష్ట్రపతి రామ్‌నాథ్ కోవింద్ ఇథియోపియా పర్యటన సందర్భంగా అధ్యక్షుడు మాలాతు తెషోమేతో రాజధాని అడీస్ అబాబాలో చర్చలు జరిపారు.

Beesula Rajaiah, Mahadevpur

Q: Respected sir, please explain the meanings of the following words in Telugu with examples.

1. Perception 2. Perpetuate 3. Crave for
4. Take leave of 5. Supervision 6. Astonishment
7. Case of

A: 1) దేన్నైనా మనం అర్థం చేసుకునే తీరు. Eg: My perception of his nature is different from the others' perception of his nature.

2. Do something bad. Eg: He perpetuated the murder.

3. పరితపించి పోవడం. Eg: Having lost his mother in his early age, he is craving for a mother's love.

4. వీడ్కోలు పలకడం. Eg: He took leave of his father before going to America.

5. పర్యవేక్షణ. Eg: Under his supervision the work was done well.

6. విపరీతమైన ఆశ్చర్యం. Eg: I was filled with astonishment when I heard that I won a lakh rupees in the lottery.

7. The correct expression is 'in case of' = ఆ పరిస్థితిలో


Eg: In case of serious illness go to a doctor.

ప్రతిభ

స్పోకెన్ ఇంగ్లిష్ పాత సంచికల కోసం చూడండి.. www.eenadupratibha.net

Wish strongly for something...

VOCABULARY



1. Expedite = Speed up. (వేగవంతం చేయడం)

Eg: The manager wanted the setting up of another branch of the company expedited.

✪ Expedite X Slow down (తాత్సారం చేయడం).

Eg: The progress of the work on the bridge has slowed down.

2. Interrupt = To cause a break (అంతరాయం కలిగించడం).

Eg: To announce something, he interrupted the programme.

✪ Interrupt X Continue (కొనసాగించడం).

Eg: They continued the programme without any interruption.

3. Sedentary = Not moving / seated at a place / stationary (ఒకేచోట కూర్చుని చేసే పని)

Eg: A clerk's job is a sedentary job (because they are seated most of the time and do not move).

✪ Sedentary X mobile (moving) (కదిలే).

Eg: A police constable's job is mobile.

4. Transparent = a) Allowing light to pass through so that objects on the other side can be seen (పారదర్శకమైన).

Eg: Glass is transparent X opaque (కాంతిని అడ్డుకునే)

b) Easy to understand (సులభంగా అర్థం చేసుకునే).

Eg: His ideas are very transparent

✪ Transparent X dark / difficult to understand (అర్థం కాని).

5. Adequate = Enough (చాలినంత)

Eg: He has adequate money to buy a house.

✪ Adequate X Inadequate / meagre (తక్కువైన).

Eg: His earnings are so meagre that he cannot buy a house.



Writer

- M. Suresan

మీ ప్రశ్నలు పంపాల్సిన చిరునామా...

స్పోకెన్ ఇంగ్లిష్, ప్రతిభ విభాగం,
ఈనాడు కార్యాలయం, రామోజీ ఫిల్మ్ సిటీ,
అనాజ్‌పూర్, రంగారెడ్డి జిల్లా.

Email your questions to:
pratibhadesk@eenadu.net

Chinna Gowd

Q: Sir, please define the following words in Telugu with some examples.

1. Conjugation of tenses
2. Voice (active& passive)
3. Transcoding information
4. Vowel 5.Consonant 6. Dipthongs
7. Semi-vowels 8. Spotting errors
9. Paranyms 10. Aspect.

A: 1) Conjugation of tenses means forming the present tense, the past tense and the future tense of a verb, along with the subdivisions - the simple, continuous, the perfect and the perfect continuous tenses of a verb. (ఒక verb కు Tenses ఏర్పరచడాన్ని conjugation అంటారు. ప్రస్తుతం, ఎప్పుడూ, అలవాటు ప్రకారం చేసేది present tense. గతంలో ఉండటం, జరిగిన వాటిని past tense అంటాం. భవిష్యత్‌లో జరిగేదాన్ని future tense అంటాం.

2. In the active voice, we say, somebody does something, and in the passive voice, we say something is done by somebody (Active voice అంటే ఒకరు ఒక పని చేశారు అని చెప్పడం. Passive voice అంటే ఒకరి చేత ఒక పని చేయబడింది అని చెప్పడం).

Eg: Active Voice: Ramana says something. Passive voice: Something is said by Ramana.

Only verbs with objects have passive voice, except in the case of imperative sentences like, orders, requests, etc. (ఆజ్ఞలు, విన్నపాలు లాంటి వాక్యాలకు తప్ప, object లేని verbs కు passive voice ఉండదు.)

3. Transcoding information is adapting information to the digital version. This is technical, and however much it may be explained here, it is difficult to understand. (డిజిటల్ పద్ధతిలో సమాచారాన్ని మార్చడాన్ని Transcoding అంటారు. ఇది పూర్తిగా సాంకేతికం.)

4. Vowel sounds are sounds which we utter with our mouths open, vowel sounds అంటే తెలుగులో అచ్చులు. and the tongue or the lips not touching the other parts of the mouth. Vowels are not letters but the sounds of speech made by the organs of the mouth. (అచ్చులు అంటే అక్షరాలు కావు. నోటితో ఉచ్ఛరించే శబ్దాలు. In English the sounds represented by a, e, i, o, and u are vowel sounds. ఆంగ్లంలో a, e, i, o, u లు తెలిపే శబ్దాలను vowels అంటారు).

5. Consonant sounds are those which are made by the contact of one organ of the mouth with another organ of the mouth. Except the sounds represented by a, e, i, o and u are consonants. Consonants అంటే హల్లులు. ఆంగ్లంలో a, e, i, o, u లతో లేని శబ్దాలను consonants అంటాం.

6. Diphthongs are sounds formed by a combination of two vowels in a single syllable, in which the sound begins as one vowel, and moves towards another. Eg: Coin, loud, side. In coin, the sound begins with o and moves towards i. So here, the combination of the sounds of 'o' and 'i' is a diphthong.

7. A semivowel is a sound that is between a vowel and a consonant. Eg: H and Y.

8. Spotting errors means finding out the mistakes in a sentence.

9. Paranyms are euphemisms, that is, expressing an unpleasant matter in a pleasant manner. Eg: He is not such a fool as to be cheated by anybody.

10. Aspect is the positioning of something - it has other meanings too.

SPOKEN ENGLISH
ఆంగ్లభాషణ 972



Kaja Syamala

Q: Please let me know the following in English

ఈ రోజుల్లో వచ్చే సినిమా హీరో, హీరోయిన్స్‌ను చూడలేకపోతున్నాం. చూడటానికి ఎవరూ బాగుండటం లేదు - ఈ వాక్యాన్ని ఇంగ్లిష్‌లో ఏమనాలి?

A: We find it difficult to see / we cannot see the heroes and heroines of today, as none of them is good looking.

Raju Surla

Q: Dear sir, please explain the following words in Telugu with examples.

1. Convulsed with 2. Convicted of
3. Convinced of 4. Distinguish from
5. Die for

A: 1. బాగా వణికిపోవడం, మన అదుపు లేకుండా

Eg: Because of a high fever, he was convulsing.

2. Punished (శిక్షపడటం). **Eg:** The judge convicted him to six months in jail.

3. This is the same as No 2.


4. Make a difference (వ్యత్యాసం చూపడం).

Eg: The teacher distinguished him from the others in the class because he was very clever.

5. Wish strongly for something.

Eg: Having lost his parents he is dying for parental love.

Grammar & Usage



In the last lesson we have seen the uses of was/were, the past doing word (Eg: saw, went, took, loved, linked, etc.) Now we are going to see the past perfect forms and the past perfect continuous forms.

Examples of the past perfect continuous tense: a) Had been, b) had + PP (past participle / V3).

'Had been' talks of an earlier of two past states of being (గతంలో రెండు ఉండటాలు ఉన్నప్పుడు, ముందర ఉన్నదానికి had been వాడతాం.)

He had been an MLA, before he was a minister. (అతడు మంత్రిగా ఉండే ముందు MLA గా ఉన్నాడు. అంటే ఇప్పుడు మంత్రిగా కూడా లేడు).

He had been in Vijayawada and then he was in Mumbai (మొదట విజయవాడలో ఉన్నాడు. తర్వాత ముంబయిలో ఉన్నాడు - ఇప్పుడు ముంబయిలో కూడా లేడు)

'Had been' అనేది 'be' form కదా, అంటే అది ఉండటాన్ని తెలుపుతుంది. ఇప్పుడు had + PP (V3) గురించి తెలుసుకుందాం. ఉదా: had seen, had gone, had done, etc. This verb talks about an action earlier than another past action. అంటే గతంలో రెండు చర్యల్లో ముందు జరిగిన చర్యకు had + PP (V3) వాడతాం.

Eg: a) He told me yesterday that he had seen the movie. (నిన్న నాతో చెప్పాడు తాను ఆ సినిమా (అంతకు ముందే) చూశానని - గమనించండి: ఇక్కడ గతంలో జరిగిన రెండు చర్యల్లో ముందు జరిగిన చర్యకు had + PP (V3) వాడతాం.

b) The train had left before I entered the station (నేను స్టేషన్లోకి ప్రవేశించకముందే రైలు వెళ్లిపోయింది) - ఇక్కడ కూడా, రెండు గతంలో జరిగిన పనులు ఉన్నాయి. ముందు జరిగింది రైలు వెళ్లిపోవడం, తర్వాత నేను ప్రవేశించడం. ఇదీ had + PP (V3) ఉపయోగం. తర్వాతి verb, had been + ing: ఇది గతంలో ముందు ప్రారంభమై, రెండో పని జరిగేవరకు కొనసాగిన పనిని తెలుపుతుంది.

Eg: She had been working here until she got transferred (ఆమె బదిలీ అయ్యేవరకు ఇక్కడే పని చేస్తూ ఉండేది). ఇక్కడ ఆమె పని చేయడం, ఆమె బదిలీ అయ్యేవరకు కొనసాగింది. అందుకని ఒక పని ముందర ప్రారంభమై, రెండో పని జరిగే వరకు కొనసాగిన పనిని had been + ing form లో తెలుపుతాం. ఇవన్నీ కూడా past tense forms. మరి కొన్ని వివరాలు వచ్చేవారం.

జన్మభూమి మనందరి బాధ్యత

3న పులివెందులకు ముఖ్యమంత్రి
నిర్లక్ష్యం ఖరీదు భారీ మూల్యమే
ప్రణాళిక సదస్సులో కలెక్టర్ బాబూరావు



ప్రసంగిస్తున్న కలెక్టర్ బాబూరావు

జిల్లా సచివాలయం, న్యూస్‌టుడే: జన్మభూమి- మాఊరు కార్యక్రమాన్ని అధికారులంతా ఒక బాధ్యతగా చేపట్టాలని అప్పుడే అనుకున్న లక్ష్యం నెరవేరుతుంది. ఎక్కడైనా జన్మభూమి కార్యక్రమంపై నిర్లక్ష్యంగా ఉన్నా సక్రమంగా విధులు నిర్వహించకపోయినా ఇంటలిజెన్స్ నుంచి ప్రత్యేక నివేదిక వస్తుంది.. తర్వాత భారీ మూల్యమే చెల్లించుకోవాల్సి వస్తుందని జిల్లా కలెక్టర్ బాబూరావు హెచ్చరించారు. కలెక్టరు కార్యాలయంలోని సభాభవనంలో శనివారం జన్మభూమి- మాఊరు కార్యక్రమంపై ఆర్డీవోలు, ప్రత్యేక అధికారులు, తహసీల్దార్లు, ఎంపీడీవోలకు కార్యశాల నిర్వహించారు. కలెక్టర్ మాట్లాడుతూ.. ఒక తపన, ఆలోచన, స్ఫూర్తితో ప్రజలకు ప్రేమతో సేవలందిస్తే తప్పకుండా మంచి ఫలితాలు వస్తాయన్నారు. గ్రామసభలు ఏర్పాటు చేసేముందు మనం ప్రజలకు ఏం చేయాలనే ఆలోచనతో వెళ్లాలని, ముగిసిన తర్వాత ఏం చేశామో గుర్తు చేసుకోవాలన్నారు. గ్రామసభలకు వచ్చే వారితో మర్యాదగా మాట్లాడాలని, ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో ఏం చేయనున్నామో వివరించాలని సూచించారు.

* 3న ముఖ్యమంత్రి పులివెందుల రాక: రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు ఈ నెల మూడో తేదీన పులివెందుల పట్టణానికి వస్తున్నారని కలెక్టర్ స్పష్టం చేశారు. అక్కడ జరిగే జన్మభూమి కార్యక్రమంలో సీఎం పాల్గొంటున్న నేపథ్యంలో అందుకు సంబంధించిన ఏర్పాట్లను పక్కాగా పూర్తి చేయాలని ఆదేశించారు.

* ఈ నెల 21వ తేదీ నుంచి మూడు రోజుల పాటు జరిగే గండికోట ఉత్సవాలపై పర్యాటక శాఖ ప్రాంతీయ సంచాలకులు గోపాల్, పర్యాటకాధికారి విజయకుమార్ పవర్‌పాయింట్ ప్రజెంటేషన్‌లో కమిటీలు, కార్యక్రమాల వివరాలను వెల్లడించారు. సమావేశంలో జేసీ నాగేశ్వర్రావు, జేసీ-2 శివారెడ్డి, సీపీవో తిప్పేస్వామి, డీఆర్‌డీఏ, డ్వామా పీడీలు రామచంద్రారెడ్డి, హరినాథ్ తదితరులు పాల్గొన్నారు.

* ప్రభుత్వం చేపట్టిన అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలను ప్రజలకు అందించేలా అధికారులు రాష్ట్ర ప్రభుత్వ ముఖ్య కార్యదర్శి దినేష్‌కుమార్ ఆదేశించారు. అమరావతి నుంచి ఆయన దృశ్య మాధ్యమంలో జిల్లా కలెక్టరుతో సమీక్ష చేపట్టారు.

జన్మభూమిలో రేషన్‌కార్డులు, పింఛన్లు : ఐదో విడత జన్మభూమిలో రేషన్‌కార్డులు, పింఛన్లు అందిస్తున్నామని అందుకు సంబంధించి అర్హుల జాబితాను ఆన్‌లైన్‌లో ఉంచినందున జాబితాను గ్రామసభల్లో వివరించాలని జిల్లా బాధ్య మంత్రి సోమిరెడ్డి చంద్రమోహన్‌రెడ్డి వివరించారు. ఆయన దృశ్య మాధ్యమ సమీక్షలో జిల్లా అధికారులకు జన్మభూమికార్యక్రమంపై పలు అంశాలను వివరించారు.

జన్మభూమిలో అందరూ పాల్గొనాలి

జిల్లా సచివాలయం, న్యూస్‌టుడే: రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన జన్మభూమి మాఊరు కార్యక్రమంలో సర్పంచులు, పంచాయతీ కార్యదర్శులు, విస్తరణాధికారులు విధిగా పాల్గొనాలని జిల్లా పంచాయతీ అధికారి ఖాదర్‌బాషా పేర్కొన్నారు. ఏడు నక్షత్రాల అభివృద్ధి కార్యక్రమాల్లో భాగంగా గ్రామసభల్లో ప్రజలకు అర్థమయ్యే రీతిలో వివరించాలన్నారు. జన్మభూమి కార్యక్రమం ముగిసిన వెంటనే గ్రామసభల్లో తీసుకున్న చర్యలు, నివేదికలు, ఫోటోలను జిల్లా పంచాయతీ అధికారి కార్యాలయానికి అందివ్వాలని ఆదేశించారు.

కచ్చితమైన సమాచారాన్ని అందజేయాలి

కడప విద్య, న్యూస్‌టుడే: సర్వశిక్షా అభియాన్ పరిధిలో తయారు చేసే వార్షిక ప్రణాళికా ప్రతిపాదనలకు సంబంధిత క్షేత్రస్థాయిలో ప్రణాళికలు పక్కాగా ఉండాలని జిల్లా విద్యాశాఖాధికారి శైలజ పేర్కొన్నారు. అందుకు మండల స్థాయిలోని సిబ్బంది ఖచ్చితమైన సమాచారాన్ని అందజేయాలన్నారు. శనివారం స్థానిక సర్వశిక్షా అభియాన్ (ఎస్ఎస్ఏ) జిల్లా కార్యాలయంలో 2018-19 సంవత్సరానికి జిల్లాస్థాయిలో మండలస్థాయి స్కూల్ కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులకు ఎంఐఎస్ కోఆర్డినేటర్లు, కంప్యూటర్ ఆపరేటర్లు, సీఆర్పీ లకు ఒక్కరోజు శిక్షణ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా డీఈవో, ఎస్ఎస్ఏ పీవో శైలజ మాట్లాడుతూ. . జిల్లా అధికారుల ఆదేశాలను పాటిస్తూ జిల్లాకు కావాల్సిన ఖచ్చితమైన సమాచారాన్ని సేకరించి సకాలంలో అందించాలన్నారు. యూ డైస్ డేటా ఎంట్రీని ఈ నెల 31వ తేదీ నాటికి పూర్తిచేయాలన్నారు. కార్యక్రమంలో డైట్ ఇన్‌ఛార్జి ప్రిన్సిపల్ రాజేంద్రప్రసాద్, జిల్లా ప్లానింగ్ కోఆర్డినేటర్ లక్ష్మినరసింహరాజు, ఏఎంవో సునీత, ఎఎల్ఎస్ కోఆర్డినేటర్ వెంకటరామిరెడ్డి, సీఎంవో రవిశంకర్, ఐఈ కోఆర్డినేటర్ నాగస్వర్ణలత, జీసీడీవో మేరి తదితరులు పాల్గొన్నారు.

సీఎం సమక్షంలో తెదేపాలోకి కో-ఆప్షన్ సభ్యుడు

ఎర్రముక్కపల్లె (కడప), న్యూస్‌టుడే : కడప నగరపాలక సంస్థ కో-ఆప్షన్ సభ్యుడిగా ఉన్న వైకాపా నాయకుడు ఎంపీ.సురేష్ శనివారం సీఎం చంద్రబాబు సమక్షంలో తెదేపాలో చేరారు. విజయవాడలో జరిగిన ఓ కార్యక్రమంలో సీఎం పార్టీ కండువా వేసిన సురేష్‌ను ఆహ్వానించారు. కార్యక్రమంలో తెదేపా జిల్లా అధ్యక్షుడు శ్రీనివాసులరెడ్డి, రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి రెడ్యం వెంకటసుబ్బారెడ్డి, నగర ప్రధాన కార్యదర్శి వికాస్‌హరికృష్ణ, మన్మోహన్‌రెడ్డి పాల్గొన్నారు.

క్రీడలతో ఒత్తిడి బలాదూర్

జిల్లా కలెక్టర్ బాబూరావునాయుడు ■ ముగిసిన జాతీయ బాల్‌బ్యాడ్మింటన్ పోటీలు

యోవేవి (కడప), న్యూస్‌టుడే: క్రీడలతో విద్యార్థులకు క్రమశిక్షణ, ఒత్తిడిని ఎదుర్కొనే శక్తి, మంచి నడవడిక, వక్తిత్వం లభిస్తాయని కడప జిల్లా కలెక్టర్ టి.బాబూరావు నాయుడు అన్నారు. శనివారం యోగి వేమన విశ్వవిద్యాలయ క్రీడా ప్రాంగణంలో నిర్వహిస్తున్న అఖిల భారత అంతర విశ్వవిద్యాలయ బాల్ బ్యాడ్మింటన్ పోటీల విజేతలకు పతకాలు అందించడానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన ఆయన క్రీడాకారులను ఉద్దేశించి మాట్లాడారు. ఆల్ ఇండియా బాల్ బ్యాడ్మింటన్ టోర్నమెంటును నిర్వహించినందుకు యోవేవి యంత్రాగాన్ని అభినందించారు. విద్యార్థులు సామాజిక మాధ్యమాల వల్ల అనారోగ్యానికి గురై ఒత్తిడిని తట్టుకోలేక, ఇతర కారణాలచేత ఆత్మహత్యలు చేసుకుంటున్నారన్నారు. ఇది చాలా బాధాకరమైన విషయమన్నారు. విద్యార్థులు క్రీడల పట్ల ఆసక్తి చూపితే ఎలాంటి సమస్యనైనా తేలికగా ఎదుర్కొనే శక్తి లభిస్తుందని తెలిపారు. విజేతలకు అభినందనలు తెలిపారు. తాను చదువుకున్న ఆంధ్ర విశ్వవిద్యాలయం జట్టు వెండి పతకం సాధించినందుకు ఎంతో గర్వంగా ఉందన్నారు. గౌరవ అతిథిగా విచ్చేసిన జిల్లా జడ్జి జి.శ్రీనివాస్ మాట్లాడుతూ.. గెలిచిన వారికి, ఓడిన వారికి, పాల్గొన్న వారికి అభినందనలు తెలిపారు. జీవితంలో ఉన్నత లక్ష్యాలను చేరుకోవడానికి క్రీడలు ఎంతో ఉపయోగపడతాయన్నారు. లోక్ అదాలత్ ఛైర్మన్ యు.విష్ణుప్రసాద్ మాట్లాడుతూ.. ఓడిన క్రీడాకారులు విజయం సాధించాలని సూచించారు. మనిషిని మంచి మార్గంలో నడిపించడానికి క్రీడలు ఎంతో తోడ్పడతాయన్నారు. యోవేవి ఉపకులపతి ఆచార్య ఎ.రామచంద్రారెడ్డి మాట్లాడుతూ.. పోటీలలో పాల్గొన్న క్రీడాకారులు మరిన్ని పతకాలు సాధించాలని సూచించారు. యోవేవి కులసచివులు ఆచార్య కె.చంద్రయ్య మాట్లాడుతూ.. క్రీడాకారులు పోటీతత్వాన్ని పెంచుకోవాలన్నారు. క్రీడలు ఆడే వారు ముఖ్యంగా ఒత్తిడికి లోనవ్వకూడదని తెలిపారు. ఒత్తిడితో ఓటమిపాలవుతారన్నారు. కార్యక్రమంలో ఏఐయూ పరిశీలకుడు ఆచార్య పి.చిన్నప్పరెడ్డి, టోర్నమెంట్ ఆర్గనైజర్, యోవేవి క్రీడాబోర్డు కార్యదర్శి డాక్టర్ కె.రామసుబ్బారెడ్డి, వ్యాయామ విద్యా విభాగాధిపతి చాంద్ బాషా తదితరులు పాల్గొన్నారు.



బంగారు పతకం సాధించిన శ్రీ రామ స్వామి మెమోరియల్ విశ్వవిద్యాలయం జట్టు



వెండి పతకం సాధించిన ఆంధ్ర విశ్వవిద్యాలయం జట్టు

పతకాలు సాధించిన జట్లు

* శ్రీ రామస్వామి మెమోరియల్ విశ్వవిద్యాలయం చెన్నై జట్టు 59 పాయింట్లతో బంగారు పతకం సాధించింది.
* ఆంధ్ర విశ్వవిద్యాలయం వైజాగ్ జట్టు 49 పాయింట్లతో వెండి పతకం సాధించింది.
* ఆదికవి నన్నయ్య విశ్వవిద్యాలయం రాజమండ్రి జట్టు కాంస్య పతకం
* మద్రాస్ విశ్వవిద్యాలయం చెన్నై జట్టు యోవేవి పతకాన్ని కైవశం చేసుకుంది.

నాలుగో రోజు ఫలితాలివి

* శ్రీరామస్వామి మెమోరియల్ విశ్వవిద్యాలయం మద్రాస్ విశ్వవిద్యాలయంపై 2-1, ఆంధ్ర విశ్వవిద్యాలయంపై 2-0 విజయం సాధించింది.
* ఆంధ్ర విశ్వవిద్యాలయం జట్టు ఆదికవి విశ్వవిద్యాలయంపై 2-0, మద్రాస్ విశ్వవిద్యాలయంపై 2-0 తేడాతో విజయం సాధించింది.
* ఆదికవి నన్నయ్య విశ్వవిద్యాలయం శ్రీ రామ స్వామి మెమోరియల్ విశ్వవిద్యాలయంపై 2-1, మద్రాస్ విశ్వవిద్యాలయంపై 2-0 తేడాతో విజయం సాధించింది.

సంతోషంగా కొత్త ఏడాది ఉత్సవాలు

ప్రత్యేక పోలీసు బృందాలతో నిఘా



ఎస్పీ బాబూజీ

కడప నేరవార్తలు, న్యూస్‌టుడే: జిల్లాలోని ప్రజలందరు సంతోషంగా కొత్త ఏడాది ఉత్సవాలను నిర్వహించుకోవాలని జిల్లా పోలీసు అధికారి బాబూజీ అన్నారు. 31వ తేది రాత్రి జిల్లా వ్యాప్తంగా పోలీసు నిఘా ఉంటుందన్నారు. ఎలాంటి అవాంఛనీయ ఘటనలకు తావ్వికుండా సంతోషంగా ఉత్సవాలు జరుపుకోవలని శనివారం విడుదల చేసిన ఒక ప్రకటనలో తెలిపారు. రోడ్డు ప్రమాదాలకు గురై అమూల్యమైన జీవితాన్ని నాశనం చేసుకోవద్దని కోరారు. ఎట్టి పరిస్థితుల్లో మద్యం తాగి వాహనం నడపరాదని సూచించారు. జిల్లా వ్యాప్తంగా పటిష్టమైన బందోబస్తును ఏర్పాటు చేశామన్నారు. ముఖ్యమైన కూడళ్లలో పికెట్లు, స్పెషల్ పార్టీ పోలీసుల బందోబస్తు ఉంటుందని చెప్పారు. సీసీ.కెమెరాలు, బాడీవోర్న్ కెమెరాల ద్వారా నిఘా ఏర్పాటు చేశామన్నారు. బహిరంగ ప్రదేశాల్లో మద్యం తాగడం చట్టరీత్యా నేరమన్నారు. బైక్ రేసింగ్, వాహనాలకు సైలెన్సర్లు తీసేసి విపరీతమైన శబ్దాలతో వాహనాలు నడిపితే చర్యలు తీసుకుంటామని చెప్పారు. డిసెంబరు 31వ తేది రాత్రి 10 గంటల నుంచి ప్రతి ఠాణా పరిధిలో శ్వాస విశ్లేషణ పరికరం, స్పీడ్‌గన్‌లతో వాహనాలను తనిఖీ చేస్తామన్నారు. ఇంజనీరింగ్ కళాశాల విద్యార్థుల వసతి గృహాల వద్ద ప్రత్యేక నిఘా ఉంటుందన్నారు. సాంస్కృతిక కారక్యక్రమాల పేరిట అసభ్య నృత్యాలు నిర్వహించరాదని తెలిపారు. కొత్త సంవత్సర వేడుకలు ఇతరులకు ఇబ్బంది లేకుండ చేసుకోవాలన్నారు. కొత్త సంవత్సరం కావడంతో మహిళలు నివాసాల వద్ద ముగ్గులు వేస్తుంటారు, ఆలయాలకు వెళ్తుంటారు, కావున గొలుసు చోరీలు జరిగే ఆస్కారం ఉంది. కావున మహిళలు జాగ్రత్తగా ఉండాలని సూచించారు.

బద్వేలు

వంకమర్రిలో ఉచిత పశువైద్యశిబిరం

కాశినాయన న్యూస్‌టుడే: సఫలం పథకంలో భాగంగా మండలంలోని వంకమర్రి గ్రామంలో ఇటుకులపాడు పశువైద్యాధికారి శివ శ్రీనివాసరెడ్డి ఉచిత పశువైద్య శిబిరాన్ని నిర్వహించారు. కార్యక్రమంలో 24 పశువులకు గర్భకోశ, 18 పశువులకు సాధారణ, 55 దూడలకు నట్టల నివారణ మందును అందించారు. కార్యక్రమంలో గోపాల మిత్రులు వెంకటరామయ్య, మద్దిలేటి, వెంకటరెడ్డి రైతులు పాల్గొన్నారు.

కమలకూరు నుంచి జన్మభూమి

అట్లూరు: మండలంలోని కమలకూరు నుంచి వచ్చే నెల 2వతేదీ జన్మభూమి కార్యక్రమం ప్రారంభం అవుతుందని తహసీల్దారు తెలిపారు. 3న ముత్యాంవారిపల్లె, 4న మాడపూరు, 5న కామసముద్రం, 6న ముత్తుకూరు, 7న తంబళ్లగొంది, 8న కుంభగిరి, 9న కొండూరు, రెడ్డిపల్లె, 10న వేములూరు, వరికుంట, 11న అట్లూరులో జన్మభూమి గ్రామసభలు జరుగుతాయని ఎంపీడీవో వివరించారు.

హామీలను విస్మరించారు : ఎమ్మెల్సీ


జెండాను ఆవిష్కరిస్తున్న ఎమ్మెల్సీ గోవిందరెడ్డి

శంఖవరం (కలసపాడు), న్యూస్‌టుడే : ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ప్రజలకు ఇచ్చిన హామీలను విస్మరించారని ఎమ్మెల్సీ డి.సి. గోవిందరెడ్డి తెలిపారు. శనివారం రాత్రి ఆయన మండలంలోని శంఖవరంలో రచ్చబండ, పల్లెనిద్ర కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా వైకాపా జెండాను ఆవిష్కరించారు. వైకాపా నేత జగన్‌మోహన్‌రెడ్డిని ప్రజలు ఆదరిస్తున్నారన్నారు. వైకాపా అధికారంలోకి వస్తే జగన్ ఇచ్చిన హామీలన్నీ అమలు చేస్తారన్నారు. ప్రజల నుంచి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. అక్కిసిద్దుపల్లె చెరువుకు తెలుగుగంగ నీరు సక్రమంగా వచ్చేట్లు చూడాలని ప్రజలు కోరారు. అదేవిధంగా ఆయకట్టు రహదారి తదితర సమస్యలను ఎమ్మెల్సీ దృష్టికి తెచ్చారు. డ్వాక్రా మహిళలకు ప్రభుత్వం పసుపు కుంకుమ కింద రూ. 10 వేలు ఇవ్వాల్సి ఉండగా కొంతమందికి రూ. 6 వేలు మాత్రమే ఇచ్చారన్నారు. పార్టీ నియోజకవర్గ సమన్వయకర్త డాక్టరు వెంకటసుబ్బయ్య ప్రజలకు పరీక్షలుచేసి మందులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో జడ్పీటీసీ ఎస్. సుదర్శన్, వైకాపా నాయకులు ఎస్.రామకృష్ణారెడ్డి, పి.పురుషోత్తమరెడ్డి, చిత్తా రాజశేఖర్‌రెడ్డి, ఎం.రామసుబ్బారెడ్డి, మస్తాన్ తదితరులు పాల్గొన్నారు.

మద్యం తాగి వాహనాలు నడిపితే కేసులు


ఎస్సై మహమ్మద్‌రఫీ

అట్లూరు, న్యూస్‌టుడే : నూతన సంవత్సర వేడుకల్లో ఆదివారం రాత్రి నుంచి తెల్లవారుజాము వరకు ప్రత్యేక డ్రంక్ అండ్ డ్రైవ్ కార్యక్రమాన్ని చేపడుతున్నామని ఆధార్ సంఖ్యతో సహా కేసులు నమోదు చేస్తామని ఎస్సై మహమ్మద్‌రఫీ తెలిపారు. ఈ ప్రత్యేక డ్రంక్ అండ్ డ్రైవ్ కార్యక్రమంలో పట్టుబడితే ఇతర దేశాలు, ఉద్యోగాలు, పాస్‌పోర్టు కాలపరిమితి పునరుద్ధరణ తదితర పనులు చేసుకోలేరని తెలిపారు. వాహనాల పొగగొట్టాలు విప్పి వీధుల్లో ర్యాలీలు చేసినా, అల్లర్లు సృష్టించినా కేసులు నమోదు చేస్తామన్నారు. ఇతరులను ఇబ్బందులు పెట్టే కార్యక్రమాలు చేయకూడదన్నారు. మండలంలో ప్రత్యేకంగా పోలీసు నిఘాతోపాటు వాహన తనిఖీ ఉంటుందన్నారు.

బద్వేలు: బద్వేలు పోలీసు సర్కిల్ పరిధిలో మద్యం తాగి వాహనాలను నడపొద్దని పట్టణ సీఐ రెడ్డెప్ప తెలిపారు. స్థానిక పోలీసు సర్కిల్ కార్యాలయంలో శనివారం ఆయన విలేకరులతో మాట్లాడారు. జనవరి ఒకటో తేదీ అని మద్యం తాగి తిరగడం, వాహనాలను అటూఇటూ తిప్పి ఇతరులకు అసౌకర్యం కల్పించవద్దన్నారు. పోలీసు నిఘా పట్టణంలో ఉంటుందని చెప్పారు. శాంతి భద్రతలకు విఘాతం కలిగించకుండా పోలీసులకు సహకరించాలన్నారు. సమావేశంలో బద్వేలు పట్టణ గ్రామీణ ఎస్సైలు చలపతి, హేమాద్రి పాల్గొన్నారు.

పేదలకు పక్కా గృహాలను నిర్మిస్తాం


సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే జయరాములు

బద్వేలు, న్యూస్‌టుడే: బద్వేలు నియోజకవర్గంలో అర్హులైన పేదలందరికీ 5500 పక్కాగృహాలను నిర్మించి ఇవ్వాలని లక్ష్యంగా పెట్టుకున్నట్లు ఎమ్మెల్యే తిరువీధి జయరాములు తెలిపారు. స్థానిక రహదారుల భవనాల శాఖ అతిథిగృహంలో శనివారం ఆయన విలేకరులతో మాట్లాడారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు 2018లో ఫైబర్‌గ్రిడ్ ద్వారా కోటి కనెక్షన్లను ఇవ్వాలని లక్ష్యంగా పెట్టుకున్నారన్నారు. ఒకటిన్నర సంవత్సరంలో తన కోటా కింద మూడు వేలు పక్కాగృహాలు, మాజీ ఎమ్మెల్యే విజయమ్మ కోటా కింద రెండువేలు పక్కాగృహాలు మంజూరైనట్లు తెలిపారు. పోరుమామిళ్ల -బద్వేలు రహదారి అభివృద్ధికి రూ 48 కోట్లతో పనులు జరుగుతున్నాయన్నారు. 8500 పింఛన్లు మంజూరు చేయించామన్నారు. సోమశిల వెనుక జలాలలను లిఫ్ట్ ఇరిగేషన్ ద్వారా అట్లూరు గోపవరం, బద్వేలు మండలాల్లో తాగుసాగు నీటి రంగాలను అభివృద్ధి చేస్తామన్నారు. దళితసంఘం నాయకులు, వేణుగోపాల్, కౌన్సిలర్ వెంకటసుబ్బయ్య, వెంకటకొండయ్య, పిచ్చయ్య, పుష్పరాజు, క్రిష్ణ, సీపీఐ నాయకులు చంద్రశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

టింబర్ డిపోలో అగ్నిప్రమాదం


కాలిపోయిన కోత మిషన్

పోరుమామిళ్ల, న్యూస్‌టుడే: స్థానిక రంపాడు రహదారిలోని వెంకట ధనలక్ష్మిటింబర్ డిపోలో శనివారం విద్యుత్తు ప్రమాదం జరిగిందని తాత్కాలిక అగ్నిమాపక అధికారి నారాయణ తెలిపారు. విద్యుదాఘాతం వలన ఈ ప్రమాదం చోటుచేసుకుందని చెప్పారు. రూ. 3 లక్షల మేర నష్టం జరిగిందని ఆయన తెలిపారు. వంట చెరకు, వేప చెక్కలు కాలిపోయాయని చెప్పారు. తమ సిబ్బందితో వచ్చి చెలరేగిన మంటలను అదుపు చేశామని చెప్పారు.

కరాటే పోటీల్లో పతకాలు


విద్యార్థులను అభినందిస్తున్న ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపల్ రమణరాజు, పీడీ, శిక్షకుడు

రాజంపేట, న్యూస్‌టుడే : అంతర్జాతీయ కరాటే పోటీల్లో రాజంపేట ప్రభుత్వ జూనియర్ కళాశాలలో చదువుతున్న ఆరుగురు విద్యార్థులు పతకాలను అందుకున్నారు. కోల్‌కతాలోని ఈస్ట్రన్ రైల్వే స్పోర్ట్స్ కాంప్లెక్స్‌లో ఈనెల 22 నుంచి 24 వరకు అంతర్జాతీయ కరాటే పోటీలను నిర్వహించారు. ఈ పోటీల్లో పాల్గొన్న విద్యార్థుల్లో ముగ్గురు బంగారు, ఒకరు వెండి, ఇరువురు కాంస్య పతకాలను సాధించారు. 45 కిలోల కటాస్ విభాగంలో కె.వి. జగదీష్‌కుమార్, 55 కిలోల కటాస్ విభాగంలో బి. మహేష్‌బాబు, 50 కిలోల కటాస్ విభాగంలో వై. నవీన్ స్వర్ణ పతకాలను సాధించారు. 65 కిలోల కటాస్ విభాగంలో జి. పెంచల్‌రాజు వెండి పతకాన్ని, 50 కిలోల కుమితే విభాగంలో కె. శ్రీనివాసులు, 60 కిలోల ఫైన కటాస్ విభాగంలో మస్తాన్‌షరీఫ్ కాంస్య పతకాలు అందుకున్నారు. వారిని శనివారం కళాశాలలో ప్రిన్సిపల్ ఎస్.వి. రమణరాజు, పీడీ సుబ్బరాజు, కరాటే మాస్టరు ఆనంద్ అభినందించారు.

కోదండరాముడికి అభిషేకం

ఒంటిమిట్ట: ఏకశిలానగరిలో కొలువైన కోదండ రామాలయంలో శనివారం శాస్త్రోక్తంగా ఏకాంత అభిషేకాలు జరిగాయి. గర్భాలయంలో సీతారామలక్ష్మణుల మూర్తులకు పాలు, పెరుగు, నారికేళ జలాలు, తేనె, గంధంతో అభిషేకం చారు. పట్టువస్త్రాలు, ఆభరణాలతో అలంకరించారు. పలు ప్రాంతాల నుంచి భక్తులు అధిక సంఖ్యలో రావడంతో రామయ్య సన్నిధిలో సందడి కనిపించింది.

పథకాల సద్వినియోగం అవసరం


సమావేశంలో మాట్లాడుతున్న తెదేపా నాయకులు పుష్పరాజు

బద్వేలు గ్రామీణ, న్యూస్‌టుడే: ఎస్సీ, ఎస్టీలు ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను సద్వినియోగం చేసుకోవాలని తెదేపా నాయకులు పుష్పరాజు పేర్కొన్నారు. శనివారం మండల పరిధిలోని గాంధీనగర్‌లో ప్రభుత్వ పథకాలపై పార్టీ నాయకులు కొలవలి వేణుగోపాల్ ఆధ్వర్యంలో అవగాహన సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. నాయకులు కృష్ణ, మురళి, శ్రీనివాసులు, తిరుమలకొండయ్య తదితరులు పాల్గొన్నారు.

బద్వేలులో మార్కెట్ ధరలు (నిన్నటివి)



రకాలు	కిలో (రూ॥)
టమోటాలు	10
పచ్చిమిరప	30
బెండకాయలు	24
కాకరకాయలు	36
మటిక్కాయలు	36
క్యాబేజీ	30
క్యారెట్	50
దొండకాయలు	30
చిక్కుడు	40
ఉర్లగడ్డ	30
బీరకాయలు	32
ఉల్లిపాయలు	50
వంకాయలు	24
బీట్‌రూట్	80
బంగాళదుంప	20
క్యాలీఫ్లవర్	50
అల్లం	50
కాకరకాయలు	32

మాంసం ధరలు



	కిలో (రూ)
మటన్	400
చికెన్	120
100 గుడ్లు	450
డజను గుడ్లు	60
చేపలు	120

తెరపై ఈనాడు

శేఖర్ : 10
కేజీఎఫ్ :హాలో
నౌషాద్ : ఎంసీఏ(మిడిల్ క్లాస్అబ్బాయి)
పోరుమామిళ్ళ : శ్రీదేవీయా : ఎంసీఏ,
వెంకటేశ్వరా : హాలో

యానిమేటర్లకు ట్యాబ్‌ల పంపిణీ


యానిమేటరుకు ట్యాబ్‌ను అందిస్తున్న అధికారులు

గోపవరం, న్యూస్‌టుడే: మండల పరిధిలోని ఏడు పంచాయతీల పరిధిలోని 11 మంది యానిమేటర్లకు శనివారం స్థానిక వెలుగు కార్యాలయంలో ఏరియా కోఆర్డినేటర్ సుబ్బారెడ్డి, ఏపీఎం వెంకటనారాయణ పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సకాలంలో పొదుపు నిర్వహణ ఎప్పటికప్పుడు ప్రభుత్వం నిర్దేశించిన లక్ష్యాలను అంతర్జాలంలో ఉంచేందుకు యానిమేటర్లు ట్యాబ్‌లను ఉపయోగించాలన్నారు. ముఖ్యంగా సమావేశాల్లోని నిర్ణయాలు, ప్రజల సమస్యలపై వాటిని అంతర్జాలంలో నమోదు చేయాలన్నారు. కార్యక్రమంలో డీఎంజీ శ్రీనివాసులు, ఎంఎస్ అధ్యక్షురాలు కృష్ణమ్మ, సీసీలు, అర్జున్, సుదర్శన్, జయచంద్ర, ఏడు మండలాల యానిమేటర్లు, పొదుపు మహిళలు పాల్గొన్నారు.

కాలమానిని ఆవిష్కరణ

బద్వేలు గ్రామీణ, న్యూస్‌టుడే: ఎమ్మార్సీ కార్యాలయంలో పీఆర్టీయూ నూతన సంవత్సర కాలమానిని ఆసంఘం రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షుడు ఎం రవిశంకర్, ఎంఈవో చెన్నయ్య ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పీఆర్టీయూ ఉపాధ్యాయులకు ఉపయోగపడే విధంగా 2018 కాలమానిని తయారు చేసి ఆవిష్కరించినట్లు చెప్పారు. కార్యక్రమంలో నాయకులు రాజారాం వర్ధన్, శ్రీకాంత్, తదితరులు పాల్గొన్నారు.


కాలమానిని ఆవిష్కరిస్తున్న ఎంఈవో చెన్నయ్య, రవిశంకర్

నూతన సంవత్సర వేడుకలు


2018 ఆకారంలో కూర్చున్న విద్యార్థులు

పోరుమామిళ్ల, న్యూస్‌టుడే: ముందస్తు నూతన సంవత్సరం వేడుకలను శ్రీవైష్ణవి పాఠశాలలో కరస్పాండెంట్ రామకృష్ణ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా 2018 ఆకారంలో విద్యార్థులు కూర్చొని స్వాగత ప్రదర్శన నిర్వహించారు. అనంతరం కేకును కట్ చేశారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు. శ్రీవేంకటేశ్వర పాఠశాలలో కరస్పాండెంట్ పాండురంగారెడ్డి ఆధ్వర్యంలో కాలమానిని ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

బద్వేలు

వాయిద్య కళాకారుల సమస్యలు పరిష్కరించాలి

బద్వేలు గ్రామీణ, న్యూస్‌టుడే: రాష్ట్రంలో దేవాలయాల్లో పనిచేస్తున్న వాయిద్య కళాకారుల సమస్యలను ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని బద్వేలు నాయీబ్రాహ్మణ సేవాసంఘం కార్యదర్శి శివశంకర్ డిమాండు చేశారు. రాష్ట్రవ్యాప్తంగా దేవాదాయ ధర్మదాయ శాఖ పరిధిలో 1500 వాయిద్య కళాకారుల స్థానాలు ఖాళీగా ఉన్నాయన్నారు. ప్రభుత్వం ఎన్నికల్లో ఇచ్చిన హామలను అమలు చేయాలని ఆయన కోరారు.

అన్ని రంగాల్లో అభివృద్ధి చేస్తా

శ్రీనివాసపురం దత్తత



నాటిన మొక్కకు కంచెను ఏర్పాటు చేస్తున్న ఎస్సై, తెదేపా నాయకుడు ప్రభాకర్‌రెడ్డి

గోపవరం, న్యూస్‌టుడే: కలెక్టర్ బాబురావునాయుడు గత నెలలో మండలంలో పర్యటించిన సందర్భంగా ఒక గ్రామాన్ని దత్తత తీసుకోవాలంటూ చేసిన సూచనకు రూరల్ ఎస్సై హేమాద్రి స్పందించారు. ఎస్సై హేమాద్రి మండలంలోని గోపవరం పంచాయతీ, శ్రీనివాసపురం గ్రామాన్ని రెండురోజుల క్రితం దత్తత తీసుకున్నారు. ఇందులో భాగంగా శనివారం గ్రామంలో దాదాపు 70 మొక్కలను తహసీల్దారు నరసింహులు, తెదేపా జిల్లా ఉపాధ్యక్షుడు రామానాయుడు, నాయకులు ప్రభాకర్‌రెడ్డి, రవీంద్ర నాయుడు, డిష్ వేంకటేశ్వర్లుతో కలిసి నాటారు. ఈ సందర్భంగా ఎస్సై హేమాద్రి మాట్లాడుతూ దత్తత గ్రామమైన శ్రీనివాసపురాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చెందేలా చర్యలు తీసుకుంటామన్నారు. ముఖ్యంగా వీధివీధినా చెత్తను ప్రజలు రోడ్లపై వేయకుండా చెత్తకుండీలను ఏర్పాటు చేస్తామని తెలిపారు. అంతేకాకుండా విద్యార్థులకు క్రీడల్లో రాణించే విధంగా విద్యార్థులతో చర్చించి వారికి అవసరమైన క్రీడా పరికరాలను అందిస్తానని చెప్పారు. కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి విజయ్‌కుమార్, మాజీ ఎంపీటీసీ వేంకటేశ్వర్లు, గ్రామప్రజలు, పోలీసుసిబ్బంది పాల్గొన్నారు.

ఘనంగా ఆవిర్భావ దినోత్సవం



జెండాను ఆవిష్కరిస్తున్న ఎస్ రాజేంద్రప్రసాద్

బద్వేలు గ్రామీణ, న్యూస్‌టుడే: మండలంలోని బీసీ వసతి గృహం వద్ద ఎస్ఎఫ్ఐ 48వ ఆవిర్భావ దినోత్సవాన్ని శనివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆ సంఘం జిల్లా అధ్యక్షుడు సగిలి రాజేంద్రప్రసాద్ మాట్లాడుతూ సంస్థ ఆవిర్భవించినప్పటి నుంచి విద్యారంగ సమస్యల పరిష్కారం కోసం అలుపెరగని పోరాటం చేస్తున్నట్లు తెలిపారు. పేద బడుగు బలహీన వర్గాల విద్యార్థుల పక్షాన నిలబడి ప్రభుత్వ వ్యతిరేక విధానాలను ఎదిరిస్తూ పోరాటాలు కొనసాగిస్తూ అనేక విజయాలు సాధించినట్లు చెప్పారు. కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షులు ఎం చిన్ని, నాయకులు గోపి, తరుణ్, మహేంద్ర, వంశీకృష్ణ, హరి, తదితరులు పాల్గొన్నారు.

యువతతోనే దేశాభివృద్ధి

పోరుమామిళ్ల, న్యూస్‌టుడే: దేశాభివృద్ధి యువతతోనే సాధ్యమని ప్రభుత్వ డిగ్రీకళాశాల ప్రిన్సిపల్ ఆదినారాయణరెడ్డి తెలిపారు. స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో శనివారం వివేకానంద చైతన్య సమితి అధ్యక్షుడు రామకృష్ణారెడ్డి, కడప రామకృష్ణమఠం ప్రతినిధి శ్రీఅచింతానందస్వామి సంయుక్తగా అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ...దేశ భవిష్యత్తు విద్యార్థులపైనే ఆధారపడిందని చెప్పారు. ఆత్మవిశ్వాసంతో చదివితే విజయం మీ సొంతం అవుతుందని చెప్పారు. వివేకానంద జీవిత విశేషాలను ప్రతి ఒక్కరూ చదవాలని తెలిపారు. విజేతల జీవిత విశేషాల పుస్తకాలను చదవాలని సూచించారు. అధ్యాపకులు జమాల్‌బాషా, సిద్ధేశ్వరరెడ్డి, మహబూబ్‌బాషా, విద్యార్థులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న ప్రిన్సిపల్ ఆదినారాయణరెడ్డి

మత గురువు హత్యపై నిరసన



నిరసన తెలుపుతున్న ముస్లిం సోదరులు

బద్వేలు, న్యూస్‌టడే: మతగురువు మౌజన్ మహమ్మద్ ఫరూక్‌ను హత్య చేసిన దుండగులను గుర్తించి కఠినంగా శిక్షించాలని రాష్ట్ర మైనార్టీ ఆర్థిక సంస్థ డైరెక్టర్ మహబుబ్ బాషా, అవాజ్ జిల్లా అధ్యక్షుడు చాంద్‌బాషా ప్రభుత్వాన్ని డిమాండు చేశారు. శనివారం పట్టణంలోని ఫాతిమా మజీద్ ఆవరణలో మతపెద్దలతో కలిసి నిరసన తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాజమహేంద్రవరం నురాని మసీదులో కొంత మంది దుండగులు రెండురోజుల క్రితం రాత్రి సమయంలో నిద్రిస్తున్న మతగురువు మౌజన్ మహమ్మద్ ఫరూక్‌ను అతి దారుణంగా హత్య చేశారని తెలిపారు. ఆపై ముస్లిం మతగ్రంథమైన ఖురాన్‌ను కాల్చడం నీతిమాలిన చర్యఅని అన్నారు. ప్రభుత్వం సంఘ విద్రోహ శక్తులను గుర్తించి కఠినంగా శిక్షించాలన్నారు. ఇలాంటి ఘటనలు పునరావృతం కాకండా గట్టి చర్యలు తీసుకోవాలన్నారు జహంగీర్, నూరుల్లా, షరీఫ్, అవాజ్ అధ్యక్ష కార్యదర్శులు సత్తార్ అన్వర్‌బాషా, మస్తాన్ తదితర ముస్లిం సోదరులు పాల్గొన్నారు.

కాలమానిని, దైనందిని ఆవిష్కరణ

గోపవరం, న్యూస్‌టుడే: యుటీఎఫ్ గోపవరం మండలశాఖ ఆధ్వర్యంలో మండల పరిధిలోని సెయింట్ పాల్స్ యూపీ పాఠశాలలో ఎంపీపీ గోపవరం శిరీష, తెదేపా నాయకులు ప్రభాకర్‌రెడ్డి కాలమానిని, దైనందినిని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా యూటీఎఫ్ రాష్ట్ర కౌన్సిల్ సభ్యుడు ఓబుల్‌రెడ్డి, ఎంపీపీ గోపవరం శిరీష మాట్లాడారు. కార్యక్రమంలో వీరదాసరి క్రిష్టఫర్, సుధారాణి, అనురాధ, గురుమూర్తి, కంచిరెడ్డి, మేరీ ఫ్లారెన్స్, మెర్సీ, వినోద్, భాస్కర్, వసంత, కృష్ణమూర్తి తదితరులు పాల్గొన్నారు.

కాశినాయన : ఏపీటీఎఫ్ ఉపాధ్యాయ సంఘం దైనందిని, కాలమానిని మండల విద్యాశాఖ అధికారి బాల ఓబయ్య, ఆ సంస్థ జిల్లా ఉపాధ్యక్షుడు భాస్కరరెడ్డి, మండల అధ్యక్షుడు శివశంకరరెడ్డి, సంఘ సభ్యులు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మండల అధ్యక్షుడు శివశంకరరెడ్డి మాట్లాడుతూ వేతన బకాయిలు, ప్రత్యేక ఉపాధ్యాయులు నోషనల్ ఇంక్రిమెంట్లు మంజూరు చేయాలని డిమాండు చేశారు.



కాలమానిని, దైనందినిని ఆవిష్కరిస్తున్న ఎంపీపీ గోపవరం శిరీష, నాయకులు



ఆటో డ్రైవర్లకు అవగాహన కల్పిస్తున్న ఎస్సై వెంకటరమణ

నిబంధనలు అతిక్రమిస్తే కఠిన చర్యలు

కలసపాడు, న్యూస్‌టుడే : కలసపాడు, కాశినాయన మండలాల్లో ఆటో డ్రైవర్లు నిబంధనలు అతిక్రమిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని ఎస్సై వెంకటరమణ తెలిపారు. శనివారం కలసపాడు పోలీసుస్టేషన్‌లో ఆటో డ్రైవర్లకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్సై మాట్లాడుతూ ఆటోల్లో సామర్థ్యానికి మించి ప్రయాణికులను తరలించరాదన్నారు. తప్పని సరిగా డ్రైవింగ్ లైసెన్స్ ఉండాలన్నారు. గ్రామాల్లో దెబ్బతిన్న రహదారులపై జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. నిబంధనల స్టిక్కర్లు ఏర్పాటు చేసుకోవాలన్నారు. అదేవిధంగా ఈనెల 31వతేదీన రాత్రి మద్యం తాగి వాహనాలు నడిపే వారిపై కేసులు నమోదు చేస్తామన్నారు. ఈ మేరకు జిల్లా ఎస్పీ బాపూజీ అట్టాడ ఆదేశాలు జారీ చేశారని చెప్పారు.

2వతేదీ నుంచి 'జన్మభూమి మావూరు'

ఎగువరామాపురం (కలసపాడు), న్యూస్‌టుడే : మండలంలో జనవరి 2వ తేదీ నుంచి జన్మభూమి మావూరు గ్రామసభలు నిర్వహిస్తారని ఎంపీడీవో బి.మైథిలి తెలిపారు. 2న ఎగువరామాపురం, తంబళ్లపల్లె, 3న తెల్లపాడు, పుల్లారెడ్డిపల్లె, 4న చెన్నుపల్లె, రాజుపాళెం గ్రామాల్లో గ్రామసభలు నిర్వహిస్తారన్నారు. ఈ సందర్భంగా వివిధ శాఖల అధికారులు తమశాఖల పనితీరును వివరిస్తారన్నారు. రేషన్‌కార్డులు, పింఛన్లు పంపిణీ చేస్తారన్నారు. సమస్యలపై అధికారులు వినతులు స్వీకరిస్తారని చెప్పారు.

గోపవరం : మండల పరిధిలోని ఏడు పంచాయతీల్లో 5వ విడత జన్మభూమి - మా ఊరు కార్యక్రమాల వివరాలను ఎంపీడీవో ప్రభాకర్‌రెడ్డి పేర్కొన్నారు. 2న గోపవరం, 3న బేతాయపల్లె, 4న రాచాయపేట, 5న టి.సండ్రపల్లె, 6న బ్రాహ్మణపల్లె, 7న ఎస్.రామాపురం, 8న కాలువపల్లెలో ఉదయం 10 నుంచి సాయంత్రం 5:20 గంటలకు వరకు నిర్వహిస్తామని తెలిపారు. మండల స్థాయి అధికారులు ఈ కార్యక్రమాలకు తప్పక హాజరుకావాలని ఆయన పేర్కొన్నారు.

బాలల హక్కులను కాపాడుదాం

కలసపాడు, న్యూస్‌టుడే : బాలల హక్కులు కాపాడటంతోపాటు బాల్య వివాహాలను అరికట్టేందుకు ప్రతి ఒక్కరూ సహకరించాలని ఏపీ మహిళ సమతా సమాఖ్య జిల్లా ప్రోగ్రాం సమన్వయకర్త విద్యావతి తెలిపారు. శనివారం కలసపాడులోని వెలుగు కార్యాలయంలో సమతా సొసైటీ ఆధ్వర్యంలో అడాల్‌సెంట్ చిల్డ్రన్ ఫోరం కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా రీసోర్సుపర్సన్ ఇందిర మాట్లాడుతూ విద్యార్థుల సమస్యలను పరిష్కరించేందుకు ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు చొరవ చూపాలన్నారు. పిల్లలను బాలకార్మికులుగా వినియోగిస్తే చట్టరీత్యా నేరమన్నారు. పిల్లలకు బాల్య దశలో ఎదురయ్యే సమస్యలు, రుగ్మతల నుంచి కాపాడేందుకు పాఠశాల స్థాయిలో పిల్లలను ఫోరంగా ఏర్పాటు చేస్తున్నట్లు ఆమె తెలిపారు. విద్యార్థులు, ఎన్‌జీవోలు, ఉపాధ్యాయులు, ఎంఎస్ఎస్ బృందం, ఎంఈవో తదితరులు 30 మంది ఫోరంలో సభ్యులుగా ఉంటారన్నారు. ఈ కార్యక్రమంలో ఈవోపీఆర్‌డీ జాన్‌వెస్లీ, హెడ్‌కానిస్టేబుల్ రాజశేఖర్‌రెడ్డి, వెలుగు ఏపీఎం గంగార్జున, ఏఎన్ఎం మరియమ్మ, ప్రాథమికోన్నత, ఉన్నత, ఉర్దూ పాఠశాలల విద్యార్థులు, డ్వాక్రా మహిళలు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న విద్యావతి

పాలకవర్గం రాజీనామాకు డిమాండు

బద్వేలు గ్రామీణ, న్యూస్‌టుడే: పురపాలికలో తెదేపా పాలకవర్గం ఏర్పాటై నాలుగేళ్లు పూర్తయినా పట్టణం ఏమాత్రం అభివృద్ధి చేయలేదని దీనికి బాధ్యత వహించి పాలకవర్గం వెంటనే రాజీనామా చేయాలని సీపీఎం పట్టణ కార్యదర్శి పీవై రమణ, ఆవాజ్ కమిటీ జిల్లా అధ్యక్షుడు పి. చాంద్‌బాషా పేర్కొన్నారు. శనివారం సీపీఎం కార్యాలయంలో పట్టణ కమిటీ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పురపాలికలో సమస్యలు రోజురోజుకీ పెరుగుతున్నాయే తప్ప అభివృద్ధి లేదన్నారు. 7వ వార్డుకు చెందిన అధికారపార్టీ కౌన్సిలర్ సుబ్బరాయుడు తమ వార్డులో అభివృద్ధి జరగలేదని రాజీనామా చేయడం దీనికి నిదర్శనమన్నారు. తమ పాలనా కాలంలో అభివృద్ధి జరగలేదంటూ స్వయంగా తెదేపా కౌన్సిలర్లు నిరాహారదీక్షలు చేసిన విషయాన్ని గుర్తు చేశారు. ప్రభుత్వం పురపాలికకు నిధులు మంజూరు చేయకపోవడం విడ్డూరమని పేర్కొన్నారు. ఇప్పటికైనా పాలకవర్గం చిత్తశుద్ధితో వ్యవహరించి ప్రభుత్వం నుంచి నిధులు తెప్పించి అభివృద్ధి పనులు చేపట్టాలని కోరారు. లేకపోతే ప్రజలను కలుపుకుని పోరాటాలకు సిద్ధపడతామని వారు హెచ్చరించారు. ఈకార్యక్రమంలో సీపీఎం నాయకులు చిన్ని, ఎస్ రాజేంద్ర, పట్టణ కమిటీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న సీపీఎం పట్టణ కార్యదర్శి పీవై రమణ

జమ్మలమడుగు

కాలమానిని ఆవిష్కరణ

కొండాపురం, న్యూస్‌టుడే: ఆంధ్రప్రదేశ్ వాల్మీకి(బోయ) ఎంప్లాయిస్, ప్రొఫెషనల్ అసోషియేషన్ ఆధ్వర్యంలో రాష్ట్ర అధ్యక్షుడు బేరల శ్రీనివాసులు శనివారం 2018 సంవత్సర క్యాలెండర్లను ఆవిష్కరించారు. క్యాలెండర్ల ఆవిష్కరణ కార్యక్రమానికి స్థానిక ఎస్సై శివప్రసాద్‌రెడ్డి, రెవెన్యూ ఇన్‌స్పెక్టర్ రాజేశ్వరమ్మ, వాల్మీకి జిల్లా అధ్యక్షుడు ఆదినారాయణ, ఉపాధ్యక్షుడు మునీంద్ర ముఖ్యఅతిథి లుగా వచ్చారు. కార్యక్రమంలో స్థానిక వాల్మీకి సంఘం నాయకులు నాగరాజు, మునయ్య, చిన్నవీరయ్య, నాగేశ్వర్, పుల్లయ్య, గురునాథ, లక్షుమయ్య, శ్రీనివాసులు, గుర్రప్ప తదితరులు పాల్గొన్నారు.



క్యాలెండర్లను ఆవిష్కరిస్తున్న వాల్మీకి రాష్ట్ర అధ్యక్షుడు శ్రీనివాసులు

బ్యాంకులో నగదు సురక్షితం

కొండాపురం, న్యూస్‌టుడే: బ్యాంకులో నగదు సురక్షితంతోపాటు వడ్డీ వస్తుందని ఆంధ్రప్రగతి గ్రామీణబ్యాంకు సిబ్బంది పేర్కొన్నారు. శనివారం ముద్దనూరు మండలంలోని గంగాపురం గ్రామంలో కొండాపురం ఆర్‌జీబీ సిబ్బంది ఆధ్వర్యంలో ఆర్థిక అక్షరాస్యత సదస్సు నిర్వహించారు. మేనేజర్ శైలేంధర్ మాట్లాడుతూ... ప్రజలు డబ్బులను బ్యాంకులో భద్రపర్చుకోవడం వల్ల వారి నగదుకు భద్రత ఉంటుందన్నారు. అలాగే ఆ డబ్బుకు వడ్డీ వస్తుందని చెప్పారు. బ్యాంకు సిబ్బంది కరుణాకర్‌రెడ్డి, గురివిరెడ్డి, రమణయ్య, తదితరులు పాల్గొన్నారు.



బ్యాంకు సేవలు వివరిస్తున్న సిబ్బంది

గండికోట జలాశయానికి తగ్గిన నీటిప్రవాహం

కొండాపురం, న్యూస్‌టుడే: అవుకు జలాశయం నుంచి గండికోట ప్రాజెక్టుకు వస్తున్న నీటి ప్రవాహం రోజురోజుకు తగ్గుతుంది. దీంతో శనివారం కేవలం 500 క్యూసెక్కుల చొప్పున నీరు వస్తున్నట్లు జలవనరులశాఖ ఎస్సీ మధుసూధన్‌రెడ్డి తెలిపారు. 'న్యూస్‌టుడే' తో ఆయన చరవాణి ద్వారా మాట్లాడుతూ.. గండికోట జలాశయంలో ప్రస్తుతం 8.1 టీఎంసీల నీరునిల్వ ఉందన్నారు. గండికోట జలాశయం నుంచి జీఎన్ఎస్ఎస్ ప్రధాన కాలువ ద్వారా సర్వరాయసాగర్‌కు 150 క్యూసెక్కులు చొప్పున పంపుతున్నామని చెప్పారు. అలాగే గండికోట ఎల్-1 ద్వారా మూడు పంపుల ద్వారా 1500 క్యూసెక్కులను సీబీఆర్‌కు పంపింగ్ చేస్తున్నట్లు వివరించారు.



సీబీఆర్‌కు నీటిని తరలించేందుకు ఏర్పాటు చేసిన భారీ యంత్రాలు

జమ్మలమడుగులో మార్కెట్ ధరలు (నిన్నటివి)



రకాలు	కిలో (రూ॥)
టమోటాలు	10
పచ్చిమిరప	25
బెండకాయలు	30
మటిక్కాయలు	40
వంకాయలు	20
బీట్‌రూట్	40
బంగాళదుంప	20
కాకర	30
దొండకాయలు	40
అల్లం	50
చిక్కుడు	40
క్యారెట్	60
ఎర్రగడ్డలు	50
క్యాబేజీ	30
బీరకాయలు	50
బీన్స్	60
ముల్లంగి	30



మాంసం ధరలు

	కిలో (రూ)
మటన్	400
చికెన్	200
100 గుడ్లు	380
డజను గుడ్లు	50
చేపలు	100

తెరపై ఈనాడు

సాయిరాం : హలో
టి.పి.ఆర్ : 2 కంట్రీస్
టి.ఎన్.ఆర్ : ఎంసీఏ (మిడిల్ క్లాస్ అబ్బాయ్)
ఎర్రగుంట్ల : హేమ: ఎం.సి.ఎ.
వెంకటేశ్వర: 2 కంట్రీస్

ఎస్టీయూ కాలమానిని ఆవిష్కరణ

ఎర్రగుంట్ల : స్థానిక ఎమ్మార్సీ కేంద్రంలో శనివారం ఎస్టీయూ కాలమానిని ఎంఈవో బాలశౌరమ్మ ఆవిష్కరించారు. ఎస్టీయూ రాష్ట్ర నాయకుడు మల్లు రఘునాథరెడ్డి, జిల్లా బాధ్యులు సుకుమార్, మస్తాన్, మండల అధ్యక్షుడు ప్రభాకర్‌రెడ్డి, ప్రధాన కార్యదర్శి షేక్‌షావల్లీ, ఆర్థిక కార్యదర్శి కృష్ణయ్య పాల్గొన్నారు.

పార్కింగ్ వసతులు కరవు.. సమస్యల నెలవు



ఈ చిత్రం చూడండి... పురపాలికలోని నాలుగు రోడ్ల కూడలి నుంచి ఎర్రగుడిపాడు గ్రామానికి వెళ్లే రోడ్డు. ఇదే రోడ్డులో మహేశ్వరనగర్, సాయినగర్ ప్రాంతాలకు వెళ్లేవారు ద్విచక్రవాహనాలు, నడుచుకుంటూ వెళతారు. కడపరోడ్డులోని మద్యం దుకాణాల తలుపులు ఇదే రోడ్డులోకి ఉన్నాయి. మద్యం ప్రియులు ద్విచక్రవాహనాలను రోడ్డుకు అడ్డంగా పెట్టి మద్యం సేవించడానికి వెళతారు. కొందరు మందుబాబులు ద్విచక్రవాహనాలపైన్నే కూర్చొని మద్యం సేవించిన ఘటనలు ఉన్నాయి. ఈ రోడ్డులోనే కూరగాయల దుకాణాలు ఉన్నాయి. ప్రొద్దుటూరు, వేంపల్లె, పులివెందుల ప్రాంతాలకు వెళ్లడానికి మహిళలు నడచుకుంటూ ఇదే రోడ్డులో నాలుగురోడ్ల కూడలికి వస్తారు. ద్విచక్రవాహనాలు రోడ్డు పక్కనే పార్కింగ్ చేయడంతో వారు ఇబ్బందులు పడుతున్నారు. ట్రాఫిక్ సమస్య తలెత్తుతోంది. కార్లు, ట్రాక్టర్లు వెళ్లడానికి అవస్థలు పడాల్సి వస్తోంది.

కౌన్సిల్‌లో ప్రస్తావించని పార్కింగ్ స్థలం ● చూసీ చూడనట్లుగా పోలీసులు

ఎర్రగుంట్ల, న్యూస్‌టుడే: పట్టణంలో బ్యాంకులు, హోటళ్లు వివిధ ప్రైవేటు సంస్థలు పార్కింగ్ నిబంధనలకు పాతర వేస్తున్నారు. ఫలితంగా పట్టణంలో నిత్యం ట్రాఫిక్ చిక్కులు ఎదురవుతున్నాయి. నిబంధనల ప్రకారం పురపాలక సంఘం వారు వాణిజ్య అవసరాలకు ఉపయోగించేందుకు వచ్చే అనుమతుల్లో కచ్చితంగా పార్కింగ్ ఉంటేనే అనుమతులు ఇవ్వాలి. కానీ ఇవేవీ చూడకుండా గుడ్డిగా అనుమతులు ఇస్తున్నారు. కొన్నింటికి కిందిభాగంలో సెల్లార్ ఉన్నా అక్కడ పార్కింగ్ చేయకుండా రోడ్డుపైన్నే చేస్తున్నారు. పార్కింగ్‌కు స్థలం లేక ద్విచక్రవాహనాలు, ఆటోలు, ఇతర వాహనాలు రోడ్ల పక్కనే నిలుపుతున్నందున ట్రాఫిక్‌కు ఇబ్బందులు ఎదురవుతున్నాయి.

● పురపాలికలోని ముద్దనూరు, ప్రొద్దుటూరురోడ్లలోని బ్యాంకులకు పార్కింగ్ సౌకర్యం లేదు. బ్యాంకులకు వచ్చిన ఖాతాదారులు ద్విచక్ర, ఇతర వాహనాలను రోడ్డుపైన్నే నిలుపుతున్నారు. ప్రస్తుత పరిస్థితుల్లో ప్రతి లావాదేవీలు బ్యాంకులతోనే ముడిపడడంతో బ్యాంకులకు నిత్యం వందలాది మంది ఖాతాదారులు వస్తూపోతుంటారు. అధికంగా ద్విచక్ర వాహనాలు, కార్లలో వస్తుండటంతో వీటిని బ్యాంకుల ముందు ఉంచేందుకు అవకాశంలేక రోడ్లపైన్నే నిలుపుతున్నారు. చిల్లర, బట్టల దుకాణాలు, హోటళ్లు, మద్యం దుకాణాల పరిస్థితి కూడా ఇలాగే ఉంది. ఇరుకుగా ఉన్న ముద్దనూరురోడ్డులో పరిస్థితి చాలా అధ్వానంగా ఉంది. ఇటీవల ఆక్రమణలు తొలగించినా దుకాణాల యజమానులు రోడ్డు చివరి వరకు వస్తువులను అమ్మకానికి పెడుతున్నారు. కొనుగోలు చేయడానికి వచ్చిన వాహనదారులు రోడ్డుపై వాటిని నిలుపుతున్నందున ట్రాఫిక్‌సమస్య తలెత్తుతోంది. రైల్వేవంతెనకు రెండువైపుల ఉన్న రోడ్లకు అనుసంధానంగా ఉన్న వీధుల్లో నివాసం ఉండేవారు ద్విచక్రవాహనాల పార్కింగ్‌తో అగచాట్లు పడుతున్నారు. వీధులకు ముందుభాగంలో వాహనాలు నిలుపుతున్నారని వారు ఆరోపిస్తున్నారు. కడప, వేంపల్లెరోడ్లలో ఇదే పరిస్థితి ఉంది. నాలుగు సంవత్సరాల నుంచి జరిగిన కౌన్సిల్ సమావేశాల్లో ఎప్పుడూ కౌన్సిలర్లు పార్కింగ్ స్థలాలపై నోరు విప్పలేదు. పురపాలిక అధికారులు పార్కింగ్ స్థలంపై మిన్నకుండిపోయారు. ప్రస్తుతం ఆటోలు, ద్విచక్రవాహనదారులు ఆర్టీసీ ప్రాంగణం, కుంటలో చదునుచేసిన స్థలాన్ని వినియోగించుకుంటున్నారు. అధికారులు పార్కింగ్ నిబంధనలు అమలుచేస్తే పురపాలిక సంఘానికి ఆదాయంతో పాటు, ట్రాఫిక్ సమస్యలు తప్పుతాయి. పురపాలిక అధికారులు, పోలీసులు సమన్వయంతో వ్యవహరించి పురజనులకు ట్రాఫిక్ సమస్యను పరిష్కరించడానికి చర్యలు తీసుకోవాలని వారు కోరుతున్నారు.



రైల్వేవంతెన పక్క వీధుల్లోకి వెళ్లేదారిలో రోడ్డుకు ఇరువైపుల ద్విచక్రవాహనాలు

పార్కింగ్ సమస్య పరిష్కరిస్తాం

పురపాలికలో వాహనాలు నిలుపుకోడానికి ఇబ్బందుల్లేకుండా పార్కింగ్ సమస్యను పరిష్కరిస్తాం. ప్రస్తుతం బస్టాండు ఆవరణలోని కుంటలో ద్విచక్రవాహనాలు, ఆటోలు పార్కింగ్ చేసుకుంటున్నారు. పార్కింగ్ సమస్యను శాశ్వితంగా పరిష్కరించడానికి చర్యలు తీసుకుంటాం.

- విజయసింహారెడ్డి, పురపాలిక కమిషనరు.

విద్యార్థులు అమరవీరులను స్ఫూర్తిగా తీసుకోవాలి

జమ్మలమడుగు, న్యూస్‌టుడే: విద్యార్థులు అమరవీరులను స్ఫూర్తిగా తీసుకుని పోరాటాలకు సిద్ధంగా ఉండాలని ఎస్ఎఫ్ఐ జిల్లా మాజీ కార్యదర్శి వీరనాల శివకుమార్ పిలుపునిచ్చారు. ఎస్ఎఫ్ఐ 48వ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా శనివారం స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాల ఆవరణలో జెండాను ఎగురవేసి నినాదాలు చేశారు. ఆయన మాట్లాడుతూ.. 1970 డిసెంబరు 30న కేరళ రాష్ట్రంలోని త్రివేంద్రంలో ఎస్ఎఫ్ఐ ఆవిర్భవించిందన్నారు. చదువు-పోరాడు అనే నినాదంతో స్వాతంత్ర్యం, ప్రజాస్వామ్యం, సోషలిజం లక్ష్యాలతో విద్యార్థుల సమస్యలు పరిష్కరిస్తూ ముందుకు సాగుతున్నామన్నారు. ప్రస్తుత కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు విద్యార్థుల సమస్యలు పరిష్కరించడంలో విఫలమయ్యాయని విమర్శించారు. పెండింగ్‌లో ఉన్న ఉపకార వేతనాలు, ఫీజు రీయింబర్స్‌మెంట్ విడుదల చేయకుండా విద్యార్థుల జీవితాలతో చెలగాటమాడుతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా విద్యార్థుల గురించి పట్టించుకోకుంటే రాబోయే ఎన్నికల్లో తగిన బుద్ధిచెబుతామని హెచ్చరించారు. కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ నాయకులు రాజేష్, సుమంత్, డీవైఎఫ్ఐ నాయకుడు ఎల్లయ్య, తదితరులు పాల్గొన్నారు.



జెండా ఆవిష్కరించి నినాదాలు చేస్తున్న ఎస్ఎఫ్ఐ నాయకులు

స్వయం ఉపాధి శిక్షణతో ఆర్థిక తోడ్పాటు

జమ్మలమడుగు, న్యూస్‌టుడే: స్వయం ఉపాధి శిక్షణతో మహిళలకు ఆర్థికంగా తోడ్పాటు అందించేందుకు ముఖ్యమంత్రి చంద్రబాబు అనేక సంక్షేమ పథకాలు అమలుచేస్తున్నట్లు మున్సిపల్ ఛైర్‌పర్సన్ తాతిరెడ్డి తులసమ్మ అన్నారు. మెప్మా ఆధ్వర్యంలో రిపబ్లిక్ క్లబ్ సొసైటీ తరపున 80 మంది మహిళలకు ఉచితంగా కుట్టుమిషన్‌లో శిక్షణ, 40 మంది యువకులకు డ్రైవింగ్‌లో శిక్షణ ఇచ్చారు. శనివారం స్థానిక శ్రీనివాస డిగ్రీ కళాశాల ఆవరణలో నిర్వహించిన ముగింపు కార్యక్రమంలో వారికి సర్టిఫికెట్లు ప్రదానం చేశారు. రిపబ్లిక్ క్లబ్ సొసైటీ అధ్యక్షుడు తాతిరెడ్డి సూర్యనారాయణరెడ్డి, మెప్మా సీఓ రమణారెడ్డి తదితరులు పాల్గొన్నారు.



కుట్టుమిషన్, డ్రైవింగ్‌లో శిక్షణ పొందిన వారికి సర్టిఫికెట్ల ప్రదానం

డిమాండ్లు పరిష్కరించే వరకు సమ్మెబాట

ఆర్టీపీపీ(ఎర్రగుంట్ల), న్యూస్‌టుడే: ఏపి జెన్‌కో, ట్రాన్స్‌కో, డిస్కంలల్లో పనిచేస్తున్న విద్యుత్తు ఒప్పంద కార్మికుల డిమాండ్లు పరిష్కరించే వరకు సమ్మె చేస్తామని కార్మిక నాయకులు తెలిపారు. శనివారం ఆర్టీపీపీ రెండోగేటు ఎదుట ఐక్యవేదిక ఆధ్వర్యంలో కార్మికులు నల్లబ్యాడ్జీలు ధరించి నిరసన వ్యక్తం చేశారు. 14 రోజుల నుంచి వివిధ పద్ధతుల్లో ఆందోళనలు చేస్తున్నట్లు వారు తెలిపారు. విద్యుత్తు కార్మికుల న్యాయమైన సమస్యలు పరిష్కరించడానికి ప్రభుత్వం ప్రత్యేక చొరవ తీసుకోవాలని వారు స్పష్టం చేశారు. ఏళ్ల నుంచి పనిచేస్తున్న కార్మికులను దశలవారీగా క్రమబద్ధీకరించాలని వారు డిమాండు చేశారు. కార్మిక నాయకులు పుల్లారెడ్డి, దేవగిరిరెడ్డి, నారాయణరెడ్డి, విజయకుమార్ పాల్గొన్నారు.



నిరసన వ్యక్తం చేస్తున్న కార్మికులు

పాఠశాలకు దాతలు వస్తువుల వితరణ

ముద్దనూరు(ఎర్రగుంట్ల), న్యూస్‌టడే: స్థానిక జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాలకు దాతలు వస్తువులు వితరణగా అందజేసినట్ల ప్రధానోపాధ్యాయురాలు కె.సుధారాణి పేర్కొన్నారు. ఎర్రగుంట్లకు చెందిన సూర్యట్రాన్స్‌పోర్టు యజమాని ఎస్వీ ప్రసాదురెడ్డి శనివారం సుమారు రూ.20 వేలు విలువచేసే 5 బల్లలు, 5 కుర్చీలు వితరణగా అందజేసినట్టు ఆమె తెలిపారు. ఇటీవల ప్రొద్దుటూరుకు చెందిన జి.జ్ఞానదీప్ రెడ్డి, జె.హర్షవర్ధన్‌రెడ్డి సుమారు రూ.6 వేల విలువ చేసే 4 బల్లలు, 2 కుర్చీలు, ప్రొద్దుటూరులోని లింగాపురానికి చెందిన జె.సాంబశివారెడ్డి రూ.3600 విలువగల నీటిట్యాంకు వితరణగా అందించినట్లు ఆమె చెప్పారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.



దాతలు అందించిన కుర్చీలు, బల్లలతో ప్రధానోపాధ్యాయురాలు సుధారాణి

జమ్మలమడుగు

ఆత్మ రామునికి గ్రామోత్సవం

మైదుకూరు రోడ్డు (ప్రొద్దుటూరు) న్యూస్‌టుడే: పట్టణంలోని అమ్మవారి శాల రోడ్డులోని బంగారు అంగళ్ల వీధిలో వెలసిన ఆత్మారామునికి గ్రామోత్సవం నిర్వహించారు. శనివారం ద్వాదశిని పురస్కరించుకుని పట్టణ పురవీధుల్లో శ్రీ రాముడు, సీతాదేవి, లక్ష్మణ విగ్రహాలకు గ్రామోత్సవం నిర్వహించారు.

మాకూ వైద్యం చేయండి...

మరమ్మతులు కోరుతున్న ఆరోగ్య కేంద్ర భవనాలు


వర్షం వస్తే కారుతుండడంతో సిమెంటు పూత వేసిన సిబ్బంది

వైద్యశాలలు పరిశుభ్రంగా ఉంటే తప్ప ప్రజలు వాటివైపు వెళ్లేందుకు సాహసించడం లేదు. ప్రజల ఆరోగ్యం కోసం కోట్లాది రూపాయలు వ్యయం చేస్తున్న వైద్యఆరోగ్య శాఖ ఈ విషయాన్ని విస్మరిస్తోంది. ఫలితంగా జమ్మలమడుగు నియోజకవర్గంలోని పలు ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు కళ తప్పుతున్నాయి. జమ్మలమడుగు డిప్యూటీ డీఎంహెచ్‌వో పరిధిలో 24 ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు ఉండగా చాలా వరకు శిథిలావస్థలో ఉన్నాయి. ముఖ్యంగా మోరగుడి, వద్దిరాల ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల పరిస్థితి ఆందోళనకరంగా మారింది.


ఆయుర్వేద ఆస్పత్రి పై భాగంలో బయటపడిన కడ్డీలు

జమ్మలమడుగు, న్యూస్‌టుడే: జమ్మలమడుగు మండలం మోరగుడిలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి సంబంధించిన నూతన భవనాన్ని 2013 జులై 3న ప్రస్తుత మంత్రి ఆదినారాయణరెడ్డి ప్రారంభించారు. ఈ కేంద్రం పరిధిలో ఆరు ఉప కేంద్రాలు ఉన్నాయి. మోరగుడి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం సమీపంలో పెద్ద పెద్ద గ్రామాలు ఉండడం వల్ల రోగుల తాకిడి ఎక్కువగా ఉంటుంది. ప్రతి రోజూ 70 నుంచి 80 మందిదాకా వైద్యం కోసం ప్రజలు వస్తుంటారు. జమ్మలమడుగు, మోరగుడి, దొమ్మరనంద్యాల, వేపరాల, కరమలవారిపల్లె తదితర గ్రామాల నుంచి వైద్య సేవల కోసం ప్రజలు ఎక్కువగా రావడంతో ఆస్పత్రి ఎక్కువ రోజులు రద్దీగా ఉంటుంది. ప్రాథమిక ఆరోగ్య కేంద్రం కోసం నూతన భవనాలు నిర్మించిన నాలుగేళ్లకే కొన్ని గదుల్లో పగుళ్లు వచ్చాయి. రోగులకు ప్రాథమిక చికిత్స చేసేచోట పై భాగాన నెర్రెలు చీలాయి. వర్షం వస్తే బకెట్ల ద్వారా వాన నీటిని బయటకు తోడేస్తున్నట్లు సిబ్బంది చెబుతున్నారు. మరొక వార్డులో ఒక వైపు గోడ చీలిపోయింది. కొన్ని గోడలు పై నుంచి కిందికి చీలిపోయాయి. వాకిళ్లన్నింటికీ చెదలు పట్టి పుచ్చిపోయాయి. ప్రధాన ద్వారానికి సైతం చెదలు పట్టడంతో తప్పని పరిస్థితుల్లో వైద్యాధికారులే ఇనుప గేటును తయారు చేసుకున్నారు. లక్షలు వెచ్చించి నిర్మించిన భవనం నాలుగేళ్లకే శిథిలావస్థకు చేరుకుంది. మైలవరం మండలం వద్దిరాలలో నూతనంగా నిర్మించిన పీహెచ్‌సీ భవనం పరిస్థితి అలాగే మారింది.

పడిపోయే స్థితిలో ఆయుర్వేద ఆసుపత్రి : జమ్మలమడుగులో ఎంపీడీవో కార్యాలయం రోడ్డులో సుమారు ఎనిమిదేళ్లుగా ఆయుర్వేద ఆసుపత్రి కొనసాగుతోంది. పట్టణంతో పాటు మైలవరం, పెద్దముడియం మండలాలకు చెందిన ప్రజలు ఆయుర్వేద మందుల కోసం వస్తుంటారు. భవనం చూస్తే పడిపోయే స్థితిలో ఉంది. గతంలో జమ్మలమడుగు అభివృద్ధి కమిటీ కట్టించిన భవనంలో ఆయుర్వేద ఆసుపత్రిని ఏర్పాటు చేశారు. ఈ ఆస్పత్రికి ప్రత్యేక భవనాన్ని కేటాయించక పోవడంతో పాతభవనంలోనే ఎనిమిదేళ్లుగా కొనసాగుతోంది. భవనం పైభాగమంతా కడ్డీలు తేలాయి. ముందువైపు నెర్రెలు చీలి కూలేందుకు సిద్ధంగా ఉన్నట్లు కనబడుతుంది. వర్షాకాలంలో ఉన్న రెండు గదుల్లో నీళ్లు చేరడంతో వైద్యసేవలకు ఇబ్బందిగా మారుతోంది. వారంరోజుల క్రితం ఎమ్మెల్సీ రామసుబ్బారెడ్డి ఆయుర్వేద ఆసుపత్రిని పరిశీలించి భవనం మరమ్మతుల కోసం కృషి చేస్తామని హామీ ఇచ్చారు.

త్వరలోనే మరమ్మతులు చేపడతాం

ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల మరమ్మతుల కోసం సొంత నిధులతోనే మరమ్మతులు చేసుకోవాల్సి ఉంటుంది. మోరగుడి, వద్దిరాల ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో భవనాల మరమ్మతుల కోసం గతంలో ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లాం. వారి నుంచి అనుమతి రాగానే పనులు మొదలు పెడతాం.

- డా.సత్యరంగయ్య, డిప్యూటీ డీఎంహెచ్‌వో, జమ్మలమడుగు

ప్రజల సహకారంతో సమస్యలు అధిగమిస్తాం


చైర్‌పర్సన్ తులసమ్మ

జమ్మలమడుగు, న్యూస్‌టుడే: పట్టణంలో రహదారి విస్తరణ పనులు జరుగుతున్నాయి. పనుల్లో భాగంగా స్తంభాల మార్పులు, చేర్పులు జరుగుతుండడం వల్ల విద్యుత్తు, నీరు సకాలంలో ఇవ్వలేకపోతున్నామని మున్సిపల్ ఛైర్‌పర్సన్ తులసమ్మ అన్నారు. అసౌకర్యాన్ని ప్రజలు గుర్తించి అధికారులకు సహకరించాలని కోరారు. శనివారం మధ్యాహ్నం స్థానిక నగర పంచాయతీ కౌన్సిల్ హాల్‌లో ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఆమె మాట్లాడుతూ.. రోడ్డు విస్తరణ పనుల్లో భాగంగా మూడు రోజులుగా పాతబస్టాండ్ ప్రాంతంలో విద్యుత్తు సౌకర్యం సరిగాలేదని కొన్ని వీధులకు ట్యాంకర్ల ద్వారా నీటిని సరఫరా చేస్తున్నట్లు పేర్కొన్నారు. కొత్తగా 265 పింఛన్లు మంజూరుకాగా వాటిని ఆన్‌లైన్ చేసి సిద్ధంగా ఉంచామని చెప్పారు. జనవరి 2 నుంచి మున్సిపాలిటీ పరిధిలో జన్మభూమి కార్యక్రమం మొదలవుతుందని ప్రజలు, అధికారులు కలసి పండుగా చేసుకుని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. పట్టణంలో పందుల సమస్య, పార్కింగ్ సమస్య ఉందని కొంతమంది కౌన్సిలర్లు ఛైర్‌పర్సన్ దృష్టికి తీసుకురాగా త్వరలోనే ఈ సమస్యలను పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. బుడగజంగం కాలనీ వాసులు సొంత ఇళ్ల స్థలాలులేక ఇబ్బంది పడుతున్నారని దాతలు ముందుకు వచ్చి వారిని ఆదుకోవాలని కోరారు. కార్యక్రమంలో వైస్ ఛైర్మన్ ముల్లా జానీ, తాతిరెడ్డి సూర్యనారాయణరెడ్డి, కౌన్సిలర్లు పాల్గొన్నారు.

పొంచి ఉన్న ప్రమాదం


ప్రమాదకరంగా ఉన్న విద్యుత్తు స్తంభం

జమ్మలమడుగు గ్రామీణ, న్యూస్‌టుడే: మండల పరిధిలోని నర్సోజికొట్టాల నుంచి మారెమ్మ ఆలయానికి వెళ్లే రహదారి పక్కన పొలాల్లో విద్యుత్తు స్తంభాలు ప్రమాదకరంగా మారాయి. స్తంభాలు కిందికి ఒరిగిపోవడంతో ఎప్పుడు ఏ ప్రమాదం ముంచుకొస్తుందోనని వాహనదారులు, రైతులు భయపడుతున్నారు. కొన్ని నెలల నుంచి విద్యుత్తు స్తంభాలు ప్రమాదకరంగా ఉన్నాయని అధికారుల దృష్టికి తీసుకెళ్లినా మరమ్మతుల గురించి పట్టించుకోవడం లేదని గ్రామస్థులు ఆరోపిస్తున్నారు. స్తంభాలు ఒరిగి తీగలు కిందికి వేలాడడంతో పొలాల్లో పనులు చేసుకోవాలంటే భయంగా ఉందని రైతులు వాపోతున్నారు. ప్రమాదాలు, నష్టం జరగకముందే సంబంధిత అధికారులు చర్యలు చేపట్టాలని గ్రామస్థులు కోరుతున్నారు.

మండలాన్ని ఓడీఎఫ్‌గా ప్రకటిద్దాం

పెద్దముడియం, న్యూస్‌టుడే: అన్ని శాఖల అధికారులు, ప్రజాప్రతినిధులు మరుగుదొడ్ల నిర్మాణ పనుల్లో తమ పాత్రను చూపించి మండలాన్ని ఓడీఎఫ్‌గా ప్రకటిద్దామని ఎంపీడీవో కొండన్న పేర్కొన్నారు. శనివారం స్థానిక మండల పరిషత్ సభాభవనంలో మండల అధ్యక్షురాలు సుబ్బలక్షుమ్మ ఆధ్వర్యంలో సర్వసభ్య సమావేశం నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ.. గ్రామాల్లో ప్రజాప్రతినిధుల సహకారం లేనిదే అధికారులు ప్రభుత్వ లక్ష్యాలను సాధించలేమన్నారు. గ్రామం అభివృద్ధి చెందితే పాలకులైన మీకే గొప్పపేరు వస్తుందన్నారు. ప్రభుత్వ పథకాల లక్ష్యం విషయంలో అందరి సహకారాలు అవసరమని చెప్పారు. గ్రామాల్లో బహిరంగ మలవిసర్జన చేసే వారిపై కేసులు నమోదు చేస్తామని తెలిపారు. మరుగుదొడ్డి లేనివారికి ప్రభుత్వ రాయితీలు, పలు పథక ప్రయోజనాలు ఇక రావన్నారు. జన్మభూమి సమావేశాల్లోపు గ్రామాల్లో వందశాతం మరుగుదొడ్ల నిర్మాణ పనులు జరిగి ఉండాలని సూచించారు. గ్రామాలను ఓడీఎఫ్‌గా ప్రకటిద్దామన్నారు. కార్యక్రమంలో గ్రామీణ నీటి సరఫరా అధికారి విశ్వనాథ్, వెలుగు అధికారి గురుకుమార్, ఏవో శ్రీకాంత్‌రెడ్డి, పశువైద్యుడు సుధాకర్, విద్యుత్తు ఏఈ వీరారెడ్డి, పంచాయతీరాజ్ ఏఈ కమాల్‌సాహెబ్ తదితర శాఖాధికారులు తమ ప్రగతి నివేదికలు, పథకాల గురించి వివరించారు.

ప్రమాద విద్యుత్తు నియంత్రిక సమస్యపై నిలదీత : మండల పరిధి గ్రామమైన పెద్దపసుపుల 1వవార్డు ప్రాథమిక పాఠశాల వద్ద సెల్ టవరు విద్యుత్తు నియంత్రిక తగులుకోని ఈనెల 20న స్థానిక ఎస్సీ కాలనీకి చెందిన బాలుడు దినేష్ తీవ్రంగా గాయపడ్డాడు. ప్రమాదం జరిగి 10 రోజులు దాటినా అధికారులు నియంత్రిక వద్ద ఎటువంటి రక్షణ చర్యలు తీసుకోలేదు. సమస్యపై గ్రామ సర్పంచి నాగేశ్వరమ్మ, ఎంపీటీసీ సభ్యుడు సంజీవరాయుడు సమావేశంలో ఏఈ వీరారెడ్డిని నిలదీశారు. ప్రమాదం జరిగి పదిరోజులు అవుతున్నా ఎందుకు చర్యలు తీసుకోవడం లేదని ప్రశ్నించారు. నిర్లక్ష్య వైఖరి ఇక మానుకోని వెంటనే నియంత్రికకు రక్షణ చర్యలు చేపట్టాలని చెప్పారు.

హాజరైన 6 మంది సర్పంచులు - పలువురు అధికారులు గైరాజ్జరు : మండలంలో 22 పంచాయతీలు ఉండగా... 22 మంది సర్పంచులు ఉన్నారు. 6 మంది మాత్రమే సభకు హాజరయ్యారు. సర్వసభ్య సమావేశానికి సర్పంచులు రాకపోవటంతో సభ సజావుగా జరగగా.. సొంత గ్రామ, ప్రజల సమస్యలు వారికి పట్టవా అని పలువురు ప్రజాప్రతినిధులు వ్యాఖ్యానించారు. ప్రధాన శాఖలైన అంగన్వాడీ, రోడ్డు రవాణా, రెవెన్యూ, నీరు-చెట్టు పథక అధికారులు, పలుశాఖల ఉన్నతాధికారులు సభలకు గైర్హాజరయ్యారు. ఆ శాఖల అధికారులు హాజరుకాకపోవటంతో సమస్యలు ఉన్నా ప్రజాప్రతినిధులకు జవాబు చెప్పేవారు లేరు. వచ్చే సమావేశంలోనైనా అధికారులు అందరూ ఖచ్చితంగా పాల్గొనాలని పాలకులు కోరారు.

ఈ మలుపు ప్రమాదకరం

మైలవరం, న్యూస్‌టుడే: మండల పరిధిలో పర్యటక కేంద్రమైన మైలవరం జలాశయంకు వెళ్లేదారిలో పలుచోట్ల మలుపులు ప్రమాదకరంగా మారాయి. ముఖ్యంగా దొమ్మరనంద్యాల, వేపరాల గ్రామాల్లో చాలాచోట్ల మలుపులు ఉన్నాయి. నిత్యం ఈ రహదారిలో ప్రజలు ఆటోల్లో, ద్విచక్రవాహనాలలో ప్రయాణిస్తుంటారు. మలుపుల వద్ద ఎలాంటి నియంత్రికలు కానీ, సూచికలు కానీ లేకపోవడంతో ప్రమాదాలు చోటుచేసుకునే అవకాశం ఉంది. గతంలో చాలా సార్లు ద్విచక్రవాహనదారులు మలుపులు వద్ద వాహనాన్ని అదుపుచేయలేక ప్రమాదాలబారిన పడ్డారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి ప్రమాదాలు జరగకుండా మలుపుల వద్ద వేగనియంత్రికలు ఏర్పాటు చేయాలని వాహనదారులు, ప్రజలు కోరుతున్నారు.


ప్రమాదకరంగా ఉన్న మలుపు

నూతన రహదారి

పెద్దముడియం, న్యూస్‌టుడే: మండల కేంద్రంలోని బస్టాపు నుంచి గ్రామంలోకి వెళ్లే ప్రధాన రహదారి ఎప్పుడూ బురదమయంగానే ఉంటుంది. గతంలో రహదారి ఇరువైపులా కాలువలు లేకుండా వేశారు. దీంతో దారిపై వాడుకనీరు పారుతుండగా పాదాచారులు, వాహనదారులకు అవస్థలు తప్పకపోగా ద్విచక్ర వాహనదారులు ఇబ్బందులు పడేవారు. ఈ సమస్యపై ఈనాడు పత్రికలో ఈనెల 18వ తేదీన 'కాలమైదేనా. ..బురదేనా...?' అనే శీర్షికతో కథనం ప్రచురితమైంది. స్పందించిన సర్పంచి శివరామిరెడ్డి, అధికారులు నూతన దారి వేపించారు. దారి విషయమై ఏఈ కమాల్‌సాహెబ్ మాట్లాడుతూ... 14వ ఆర్థిక సంఘ నిధులతో గ్రామంలో పలుచోట్ల నూతన సిమెంట్ దారులు వేస్తున్నాం. డీఎఫ్ సంఘం కింద నిధులు మంజూరైన తర్వాత వేసిన దారులకు మురుగునీరు పోవటానికి ఇరువైపులా కాలువలు ఏర్పాటు చేయిస్తాం.


బురదమయంగా ఉన్న రహదారి (నాడు)


వేసిన నూతన సిమెంట్ దారి (నేడు)

కడప

తెరపై ఈనాడు

రవి - హలో, **ప్రతాప్** - 2 కంట్రీస్
రాజా (రహత్) - ప్రాజెక్ట్ **మురళి** - ఒక్క క్షణం,
సుధ -10, **తాహర్** - సప్తగిరి ఎల్ఎల్బి, **అమీర్** -
టైగర్ జిందాహై, **రమేష్ :** ఎంసీఏ , **అప్సర** - రాజుగారి
గది-2 **ఎస్ఆర్ సాయిబాబా** - ఎంసీఏ

హెచ్ఐవీ పై అవగాహన సదస్సు

కడప రిమ్స్, న్యూస్‌టుడే: హెచ్ఐవీ వ్యాధి పట్ల ఆశ కార్యకర్తలకు అవగాహన సదస్సు నిర్వహించినట్లు కౌన్సిలర్ చంద్రయ్య తెలిపారు. ఎయిడ్స్ వ్యాధి పట్ల తీసుకోవాల్సిన జాగ్రత్తలు, టీబీ వ్యాధి పట్ల అవగాహన, తీసుకోవాల్సిన జాగ్రత్తలు వారికి తెలియజేశారు. అనంతరం సురక్షిత రక్తం, వ్యక్తిగత పరిశుభ్రతపై అవగాహన కల్పించడం జరిగిందన్నారు. అనంతరం బాలుర వసతి గృహంలో విద్యార్థులకు అవగాహన నిర్వహించినట్లు ఆయన తెలిపారు.

శిల్పారామంలో వేడుకలు

కడప సాంస్కృతికం: గత సంవత్సరానికి వీడుకోలు, నూతన సంవత్సరానికి స్వాగతం పలుకుతూ కడప శిల్పారామంలో ప్రత్యేక కార్యక్రమాలను ఏర్పాటు చేస్తున్నట్లు శిల్పారామం ఏవో ఖాదర్ బాషా తెలిపారు. ఆదివారం సాయంత్రం 6 గంటల నుంచి 8 గంటల వరకు వల్లూరు ఆదర్శ పాఠశాల విద్యార్థులతో సాంస్కృతిక సంబరాలు, నూతన సంవత్సర సందర్భంగా సోమవారం సాయంత్రం 6 గంటల నుంచి 8.30 వరకు బద్వేలు అనూష్ అకాడమీ నృత్యబృందంతో జానపద నృత్యాలు ఉంటాయని ఆయన పేర్కొన్నారు.

నూతన సంవత్సర వేళ రక్తదానం

కడప సంక్షేమం: నూతన సంవత్సర వేడుకలను పురస్కరించుకుని కడప నగరం రాజారెడ్డి వీధికి చెందిన యువకులు దాదాపు 60 మంది శనివారం రక్తదానం చేశారు. రాజారెడ్డి వీధి క్రిస్టియన్ యువజన సంఘం నాయకులు ఫ్రాంక్లిన్, వైకాపా నగర యువత అధ్యక్షుడు దేవిరెడ్డి ఆదిత్యల ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం జరిగింది. రక్తదానం వల్ల ఆపదలో ఉన్న ప్రాణాలను కాపాడినట్లవుతుందని వారు చెప్పారు. ప్రతి ఒక్కరూ రక్తదానంతో మానవత్వాన్ని చాటుకోవాలని కోరారు.

ముందస్తు వేడుకలు

కడప విద్య: కడప నగరం హౌసింగ్‌బోర్డు కాలనీలోని లిటిల్ ఫ్లవర్ ఇంగ్లీష్ మీడియం హైస్కూల్‌లో శనివారం ముందస్తు నూతన సంవత్సర వేడుకలు నిర్వహించారు. అతిథిగా విచ్చేసిన ఛైర్మన్ చంద్రమౌళిరెడ్డి మాట్లాడుతూ... పదో తరగతి విద్యార్థులందరూ మంచి మార్కులతో పాస్ కావాలని ఆకాంక్షించారు. అనంతరం కేక్ కట్ చేసి అందరికీ పంచారు. కార్యక్రమంలో పాఠశాల డైరెక్టర్ రాజారెడ్డి, ప్రిన్సిపల్ భాస్కర్ రెడ్డి, హెడ్‌మిసెస్ వసంత తదితరులు పాల్గొన్నారు.

కడప విద్య: కడప నగరం శంకరాపురంలోని శ్రీశాంతినికేతన్ హైస్కూల్‌లో శనివారం ముందస్తు నూతన సంవత్సర వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాల కరస్పాండెంట్ ఎలియాస్‌రెడ్డి కేక్ కట్ చేసి కొత్త సంవత్సరానికి స్వాగతం పలికారు. సమాజంలో గౌరవభావంతో మెలగాలన్నారు. సేవా, క్రీడా రంగాలలో రాణించేందుకు తగిన విధంగా ప్రయత్నించాలన్నారు. కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు సావిత్రి తదితరులు పాల్గొన్నారు.



వేడుకలలో లిటిల్ ఫ్లవర్ పాఠశాల యాజమాన్యం

మార్కెట్ ధరలు



కడప రైతు బజారులో కూరగాయల ధరలు (నిన్నటివి).. చికెన్, గుడ్లు, మటన్, చేప ధరలు బయట మార్కెట్‌లో పలికిన ధరలు కూడా అదే రోజువి.
- న్యూస్‌టుడే, కడప వ్యవసాయం

కూర గాయలు	కిలోకు ధర రూపాయల్లో...
టమోటా	06
పచ్చిమిరప	16
వంకాయ	14
బెండ	20
బీర	20
కాకర	20
మటిక	20
చిక్కుడు	24
అలసంద	24
అనపకాయలు	24
ఉల్లిపాయలు	35-40
బంగాళదుంపలు	18
క్యాబేజి	18
క్యారెట్	68
బీన్సు	28
బీట్రూట్	30
కీర	18
దోస	20
దొండ	26
ముల్లంగి	16
అల్లం	48
కాలీఫ్లవర్	32

మాంసం ధరలు..

చికెన్ మామూలు	160
చికెన్ స్కిన్‌లెస్	180
గుడ్లు డజను	43
మటన్	480
చేప	80 నుంచి 140

న్యాయ నిర్ణేత.. స్ఫూర్తిప్రదాత

✦ అంపైరింగ్‌లో రాణిస్తున్న యువత ✦ ఈసీసీ క్రికెట్ కప్‌లో ప్రత్యేక ఆకర్షణ

'150 గజాల క్రికెట్ మైదానంలో క్రీడాకారులు ఆడేది ఒక్క బ్యాటింగ్.. బౌలింగ్.. ఫీల్డింగే కాదు జట్టు తలరాతను నిర్ణయించే కీలక నిర్ణయాలను, జయాపజయాలను వెల్లడించేది న్యాయ నిర్ణేతలు. ఒక్కసారి మైదానంలో అడుగుపెట్టాక న్యాయ నిర్ణేతల (అంపైర్ల) నిర్ణయమే కీలకం. ఆట మొదలైనప్పటి నుంచి పూర్తయ్యే వరకు 13 మంది ఆటగాళ్లు మైదానంలో ఆడతారు కానీ నిర్ణయాలు వెల్లడించేది మాత్రం అంపైర్లే. మైదానంలో క్రీడాకారుల ప్రవర్తన, క్రికెటర్ల బౌలింగ్, బ్యాటింగ్‌లో లోపాలను ఎత్తి చూపేది వారే. రాష్ట్రవ్యాప్తంగా జరుగుతున్న ఈనాడు క్రికెట్ టోర్నీలో అటు జూనియర్, ఇటు సీనియర్ జట్లలో ఎలాంటి పొరపాటు నిర్ణయాలు తలెత్తకుండా చక్కటి నిర్ణయాలతో ఉత్తమ ప్రదర్శన కనబరిచి ప్రత్యేక ఆకర్షణగా నిలిచారు మన జిల్లా యువత. 13 రోజుల పాటు ఈనాడు ప్రతిష్ఠాత్మకంగా నిర్వహించిన క్రికెట్ టోర్నీకి చక్కటి నిర్ణయాలతో ప్రశంసలు అందుకుని మరోసారి తెరపైకి వచ్చారు. ఈ సందర్భంగా జిల్లాలో అంపైరింగ్‌లో రాణిస్తున్న న్యాయ నిర్ణేతల ఉదంతం ఇది.

- న్యూస్‌టుడే, కడప క్రీడలు

కడప నగరంలోని శివారు ప్రాంతంలో స్థానిక కేఎస్ఆర్ఎం, కేఓఆర్ఎం ఇంజినీరింగ్ కళాశాల క్రికెట్ మైదానాలలో నారాయణ విద్యాసంస్థలు - ఈనాడు సహకారంతో జరుగుతున్న స్ప్రైట్ ఈసీసీ కప్-2017 క్రికెట్ పోటీలు చాలా ఉత్సాహంగా.. ఉత్కంఠభరితంగా.. హోరాహోరీగా జరిగాయని అంపైర్లు తెలిపారు. జిల్లాలోని గ్రామస్థాయి క్రీడాకారులకు ఇలాంటి క్రీడా పోటీలు మంచి అవకాశమని.. వేల మంది క్రీడాకారులు ఒకే చోటికి చేరి క్రీడల పట్ల అవగాహన పెంచుకోవడమే గాక, విద్యార్థులలో క్రీడా స్ఫూర్తిని నింపుతాయని అంపైర్లు తెలిపారు.



మైదానంలో అంపైరింగ్ చేస్తున్న న్యాయనిర్ణేతలు

ప్రతిభావంతులకు చక్కని అవకాశం

- ఎస్.అన్సర్, అంపైరు



ఈనాడు సంస్థ నిర్వహిస్తున్న క్రికెట్ టోర్నీతో ప్రతిభగల ఆటగాళ్లకు చక్కటి అవకాశమన్నారు. ఈ మెగా టోర్నీ వల్ల ఆటగాళ్లే కాకుండా అంపైర్లు, స్కోరర్లు ఒక సువర్ణ అవకాశమనే చెప్పాలి. క్రీడాకారులకు ఈనాడు అందిస్తున్న ఈ సహకారం ఎనలేనిది. 20 సంవత్సరం నుంచి అంపైరుగా చేస్తున్నాను. విశ్వవిద్యాలయ స్థాయిలో జరిగే క్రికెట్ పోటీలకు అంపైరుగా వ్యవహరించాను. క్రికెట్ పోటీల్లో ఖచ్చితమైన నిర్ణయం వెల్లడించడం వల్ల ఇరు జట్ల క్రీడాకారులకు న్యాయం చేసినట్లు అవుతుంది. చేసే చిన్న తప్పిదం కూడా క్రీడాకారుడిపైనే గాకుండా ఆ జట్టుపై పెద్ద ప్రభావం చూపుతుంది. ఇలాంటి తప్పిదాలకు అవకాశం లేకుండా అంపైరింగ్ చేయడమే మా లక్ష్యం. ఈనాడుతో యువ క్రీడాకారులకే కాదు క్రికెట్‌పై ఆధారపడిన అన్ని విభాగాలకు ఉపాధి లభిస్తుంది.

అందరికీ ఉపాధి

- ఫయాజ్, అంపైరు



ఈనాడు క్రికెట్ ఛాంపియన్‌తో ప్రతి సంవత్సరం క్రీడాకారులకు క్రికెట్‌లో పండుగ వాతావరణం నెలకొంటోంది. ఇలాంటి టోర్నీలు నిర్వహించడం ద్వారా క్రీడాకారులు ఆటలో నైపుణ్యం సంపాదించడం ద్వారానే గాకుండా.. అంపైర్లకు, స్కోరర్లకు, గ్రౌండ్‌మెన్లకు అందరికీ ఉపాధి లభిస్తోంది. ఇలా ఈనాడు అందిస్తున్న సహకారం మరువలేనిది. గ్రామీణ స్థాయి క్రికెట్ ఆడే వారికి ఈ పోటీలు మంచి అవకాశంగా తీసుకోవచ్చు. ప్రతిభగల క్రీడాకారులు తమ ప్రతిభను చాటడానికి ఈ టోర్నీ వేదికగా మారింది. 13 రోజులుగా వివిధ జట్ల మధ్య పోటీలు ఎంతో రసవత్తవరంగా సాగాయి. నేను మూడేళ్లుగా అంపైరుగా వ్యహరిస్తున్నాను. ఈనాడు పోటీల కోసం యువత ఎదురు చూస్తున్నారు.

చిన్నప్పటి నుంచి ఆసక్తి

- రిజ్వాన్, అంపైర్



నాకు క్రికెట్ అంటే చిన్నప్పటి నుంచి ఆసక్తి.. అందుకే క్రికెట్ ఆడుతూ మంచి క్రీడాకారుడిగా గుర్తింపు పొందడంతో పాటు అంపైరుగా రాణించాలనుకొన్నాను. అందుకే నాలుగు సంవత్సరాల నుంచి అంపైరుగా బాధ్యతలు నిర్వహిస్తున్నాను. జిల్లా అంపైరు రెఫరీ టెస్ట్‌లో పాసయ్యాను. రాష్ట్ర అంపైరు టెస్టు కోసం సన్నద్ధం అవుతున్నాను. ఈనాడు టోర్నమెంటుకు రెండోసారి నిర్ణేత బాధ్యతలు తీసుకున్నాను. క్రికెట్‌ను ఆస్వాధిస్తూ మంచి అంపైరింగ్ చేస్తూ సరైన నిర్ణయం తీసుకుంటున్నాను. ఈనాడు ఆధ్వర్యంలో జరిగిన ఈ క్రికెట్ పోటీలు ఎంతో సంతృప్తిని ఇవ్వడంతో పాటు ఈ టోర్నీలో పాల్గొన్న క్రీడాకారులకు ఎన్నో మెలకువలు తెలుసుకునేందుకు ఉపయోగపడింది. ఇలాంటి మ్యాచుల్లో అంపైర్లుగా విధులు నిర్వహించడం వల్ల ప్రతిభకు సానబెట్టుకున్నట్లు ఉంటుంది.

విద్యార్థులకు ఆటలతోనే ఆరోగ్యం

- ఎస్.అన్వర్‌బాషా, అంపైర్



విద్యార్థులకు చదువుతో పాటు ఆటలు ఎంతో ముఖ్యం. ఎందుకంటే ఆటలతోనే ఆరోగ్యంగా ఉంటారు. ఈనాడు ఛాంపియన్ క్రికెట్ పోటీలు గ్రామీణ, పట్టణ విద్యార్థులకు చాలా మంచి అవకాశం. ఈ టోర్నీలో సత్తా చాటిన వారికి జిల్లా స్థాయి టోర్నీలో పాల్గొనే అవకాశం ఉంటుంది. 11 సంవత్సరాల నుంచి ఈనాడు నిర్వహిస్తున్న క్రికెట్ పోటీలకు నేను అంపైరుగా వ్యవహరిస్తున్నా. ఈ టోర్నీ నుంచి ఎంతో మంది యువ క్రీడాకారులు కేడీసీఏ నిర్వహించే క్రికెట్ పోటీలకు ఎంపికయ్యారు. క్రికెట్‌లోనే కాకుండా ఇతర క్రీడల్లో రాణించే వారికి అవకాశాలు పుష్కలంగా ఉంటాయన్నారు. ఏదో ఒక క్రీడల్లో పాల్గొనడం వల్ల ఎంతో ఆరోగ్యంగా ఉంటాడు. క్రీడల్లో ప్రతి ఒక్కరూ పాల్గొనాలి.

మాసాపేటలో మురుగు కాలువ నిర్మించాలి

కడప ఏడురోడ్లు, న్యూస్‌టుడే: కడప నగరంలోని మాసాపేట సర్కిల్ నుంచి నక్కల గండి వరకు డ్రైనేజీ కాలువను వెంటనే నిర్మించాలని డిప్యూటీ మేయర్ ఆరిఫుల్లా కోరారు. నగరపాలక ఇన్‌ఛార్జి కమిషనరు శివారెడ్డి, నగరపాలక సిబ్బందితో కలిసి 28వ డివిజన్‌లో శనివారం పర్యటించారు. ఈ సందర్భంగా డిప్యూటీ మేయర్ ఆరీపుల్లా కడప నగరంలోని పలు సమస్యల గురించి ఇన్‌ఛార్జి కమిషనరు శివారెడ్డి దృష్టికి తీసుకువచ్చారు. 2003లో అప్పటి ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు దృష్టికి సమస్యను తీసుకుపోయి ఎఫ్‌డీఆర్ నిధులు రూ.42 లక్షలు మహిళా జన్మభూమిలో 70:30 నిధులతో రూ.10 లక్షలతో మొత్తం రూ.52 లక్షలు వెచ్చించి మురుగు నిర్మాణం చేపట్టినప్పటికీ ఆ కాలువ పని సగంలో ఆగిపోయిందన్నారు. ఈ పని పూర్తయితే నగరంలోని దాదాపు 10 డివిజన్లలో డ్రైనేజీ సమస్యకు పరిష్కారం లభించినట్లేనని వివరించారు. చఅనంతరం జేసీ-2 శివారెడ్డి స్పందిస్తూ సాధ్యమైనంత త్వరలో ఈ సమస్యను పరిష్కరిస్తామని హామీ ఇచ్చినట్లు ఆరీపుల్లా తెలిపారు.



కాలువ పరిస్థితిని చూపుతున్న ఆరీఫుల్లా

పేద విద్యార్థులకు అ'పూర్వ' సాయం

కడప ఏడురోడ్లు, న్యూస్‌టుడే: సెయింట్ జోసఫ్ జూనియర్ కళాశాలకు ఆ కళాశాల పూర్వ విద్యార్థులు రూ.26,400 ఆర్థికసాయాన్ని ప్రిన్సిపాల్ రజనికాంత్‌రెడ్డికి శనివారం అందించారు. ఈ సందర్భంగా 'ఏ అడాప్ట్ ఎ స్టూడెంట్ వాలెంటరీ ఆర్గనైజేషన్' అధ్యక్షుడు ఓబుల్‌రెడ్డి మాట్లాడుతూ... తాము పేద విద్యార్థులకు ఆర్థిక సాయం అందించేందుకు వాలంటరీ ఆర్గనైజేషన్‌ను ఏర్పాటు చేశామన్నారు. ఏడాది సెయింట్ జోసఫ్ జూనియర్ కళాశాలకు రూ. 25,000 మొత్తాన్ని పేద విద్యార్థుల చదువు కోసం అందించామన్నారు. అలాగే ఈ ఏడాది నీట్, ఎంసెట్ తదితర పోటీ పరీక్షలకు సన్నద్ధమయ్యే సెయింట్ జోసఫ్ జూనియర్ కళాశాల పేద విద్యార్థులకు అందించాలని రూ. 26,400 మొత్తంను ప్రిన్సిపాల్‌కు అందజేశారు. దీంతో పాటు రూ.10,000 విలువ చేసే నీట్, ఎంసెట్ పోటీపరీక్షలకు సంబంధించిన పుస్తకాలను ప్రిన్సిపాల్‌కు పూర్వపు విద్యార్థులు అందించారు. పూర్వ విద్యార్థులు రమేష్‌బాబు, రాఘవరెడ్డి, ఇస్మాయిల్, భానుప్రకాష్, ప్రకాశన్న తదితరులు పాల్గొన్నారు.



చెక్కును అందజేస్తున్న పూర్వ విద్యార్థులు

కడప

ప్రాంగణ ఎంపికలలో విద్యార్థుల ప్రతిభ

కడప విద్య: కడప నగరంలోని శ్రీహరి డిగ్రీ కళాశాలలో చివరి సంవత్సరం చదువుతున్న 9 మంది విద్యార్థులు ప్రాంగణ ఎంపికలలో ఎంపికయ్యారని ఆ కళాశాల ప్లేస్‌మెంట్ అండ్ ట్రైనింగ్ అధికారి భాస్కర్ తెలిపారు. మల్టీనేషనల్ కంపెనీ మైట్యాక్స్‌ఫైలర్ (యూఎస్ బేస్డ్) కంపెనీ ఆధ్వర్యంలో ఉద్యోగాలకు శనివారం ప్రాంగణ ఎంపికలు జరిగాయి. ఎంపికైన విద్యార్థులను కళాశాల అధిపతి సుబ్బారెడ్డి, ప్రధానాచార్యులు కరుణాకర్ అభినందించారు.

నూతన కాలమానిని ఆవిష్కరణ: ప్రైవేట్ పాఠశాలల యాజమాన్య సంఘం (క్రుష్మా) 2018 నూతన సంవత్సర క్యాలెండర్‌ను శనివారం పాఠశాల విద్య కడప ప్రాంతీయ సంయుక్త సంచాలకులు (ఆర్జేడీ) బండ్లపల్లె ప్రతాప్‌రెడ్డి తన చాంబరులో ఆవిష్కరించారు.

- న్యూస్‌టుడే, కడప విద్య

డ్రైవర్లపై దయ రాదా?

కాళ్లరిగేలా తిరిగినా కరుణేదీ? ☛ ప్రత్యామ్నాయం చూపని పెద్దలు




కడప ఆర్టీసీ డిపో

చిన్నచౌకు (కడప), న్యూస్‌టుడే: ఆర్టీసీలో పని చేస్తున్న వారిలో డ్రైవర్లు కీలకమైన ఉద్యోగులు.. వారు రాత్రింబవళ్లు కష్టపడి బస్సు నడిపితే డబ్బులు వస్తాయి. వారిపైనే ఆర్టీసీ ఆధారపడి ఉందనే మాట నగ్నసత్యం. డ్రైవర్లు సంపూర్ణ ఆరోగ్యంగా ఉండాలి. ముఖ్యంగా వారి కళ్లు బాగుండాలి, ఏ చిన్న లోపమున్నా వెంటనే విధుల నుంచి తొలగించి పక్కన పెడతారు. లేదా వేరే విభాగానికి పంపిస్తారు. అదే తరహాలో 2015 ఆగస్టు 19న పులివెందుల డిపోకు చెందిన ఇద్దరు డ్రైవర్లు, కడప, ప్రొద్దుటూరు డిపోలకు చెందిన డ్రైవర్లు, రాజంపేట డిపోకు చెందిన ఓ కండక్టరుకు కంటి చూపు సరిగా లేదని నిర్ధారించిన ఆర్టీసీ అధికారులు వారిని విధుల నుంచి తప్పించారు. వారందరికీ ఇంకా సర్వీసు ఉంది. ఆర్టీసీలో పనికి రాకుంటే వారిని తొలగించి వారి బిడ్డలకు ఉద్యోగాలు ఇస్తారు. బిడ్డలకు ఉద్యోగాలు వద్దంటే డబ్బులిస్తారు. కానీ ఈ ఐదు మంది తమకు డబ్బులు వద్దు, తమ బిడ్డలకు ఉద్యోగాలు కావాలని అధికారులకు మొరపెట్టుకున్నారు. నిబంధనల ప్రకారం విధుల నుంచి తప్పించిన ఆరు నెలలలోపు వారి పిల్లలకు ఉద్యోగం ఇవ్వాలని ఉంది. కానీ 28 నెలలు గడిచినప్పటికీ వారి పిల్లలకు ఉద్యోగాలు ఇవ్వలేదు. వీరికి జీతాల్లేవు, చివరకు పింఛను కూడా లేదు. దీంతో ఐదుగురు దుర్భర జీవితాలను గడుపుతున్నారు. తినేందుకు కూడా గగనంగా మారింది. కొన్ని సమయాల్లో పస్తులుండాల్సి వస్తోంది. అధికారులు విధుల నుంచి తొలగించి చేతులు దులుపుకున్నారు. ప్రత్యామ్నాయం చూపించాల్సిన బాధ్యత కూడా వీరిపైనే ఉంది. 28 నెలల నుంచి ఆర్టీసీ అధికారుల చుట్టూ తిరుగుతున్నప్పటికీ ఏ ఒక్కరు కనికరం చూపలేదు. చివరకు యూనియన్లు కూడా పట్టించుకోలేదు. తమ పరిస్థితి దారుణంగా ఉందంటూ ఆవేదన వ్యక్తం చేస్తున్నారు బాధితులు. అధికారులు స్పందించి న్యాయబద్ధంగా తమ పిల్లలకు రావాల్సిన ఉద్యోగాల్వికుంటే ఆత్మహత్యలే శరణ్యమంటున్నారు. ఈ విషయంపై 'న్యూస్‌టుడే' ఆర్టీసీ డిప్యూటీ సీటీఎం కిశోర్‌ను వివరణ కోరగా కారుణ్య నియామకాలకు సంబంధించిన ప్రక్రియ పూర్తి కాగానే వీరి పిల్లలకు ఉద్యోగాలిస్తామంటూ రాష్ట్రస్థాయి అధికారులు చెప్పారని తెలిపారు.

పాపం.. ఆర్టీసీ కార్మికులు

'ఈయన పేరు జయరామిరెడ్డి కడప డిపోలో ఆర్టీసీ డ్రైవరుగా విధులు నిర్వహిస్తుండే వారు. అతని కంటి చూపు సరిగా లేకపోవడంతో 2015 ఆగస్టు 19న యాజమాన్యం అతన్ని విధుల నుంచి తప్పించి పక్కన పెట్టారు. ఇక నీవు ఆర్టీసీకి పనికి రావని చెప్పారు. అంత వరకు బాగుంది. కానీ ఇప్పటి వరకు ప్రత్యామ్నాయం చూపలేదు. మూడేళ్ల నుంచి దుర్భర జీవితాన్ని గడుపుతున్నాడు. ఇల్లు గడవకపోవడంతో భార్య దినసరి కూలీగా వెళ్తోంది. మూడేళ్ల నుంచి అధికారుల చుట్టూ కాళ్లరిగేలా తిరుగుతున్నాడు. కానీ పట్టించుకున్న పాపానపోలేదు. కనీసం నాలుగు యూనియన్లలో ఏ ఒక్క యూనియన్ నాయకుడూ ఇతని బాధ పట్టించుకోలేదు'



విద్యార్థుల ప్రతిభ

కడప విద్య, న్యూస్‌టుడే: కడప నగరం కో-ఆపరేటివ్ కాలనీలోని శ్రీచైతన్య పాఠశాల విద్యార్థులు భారత ప్రభుత్వం జాతీయ స్థాయిలో నిర్వహించిన క్యాట్ ఒలింపియాడ్ పరీక్ష రెండో స్థాయికి పది మంది ఎంపికయ్యారని ఆ విద్యా సంస్థల ఏజీఎం రమణయ్య తెలిపారు. జనవరి 18వ తేదీన తదుపరి పరీక్షను రాయనున్నారనీ అందులోనూ ప్రతిభ కనబరుస్తారని ఆశాభావం వ్యక్తంచేశారు. కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు షర్మిల, సీ ఇన్‌చార్జ్ శ్రావణ్‌కుమార్, డీన్ మల్లికార్జున తదితరులు పాల్గొన్నారు.



ప్రతిభ చూపిన విద్యార్థులు, ఉపాధ్యాయబృందం

జీవో ప్రకారం పెరిగిన వేతనాలు చెల్లించాలి

మారుతీనగర్ (కడప), న్యూస్‌టుడే: రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన 151 జీవో ప్రకారం మున్సిపల్ కార్మికులకు పెరిగిన వేతనాలు రావాల్సిన అరియర్స్‌ను వెంటనే చెల్లించాలని ఆర్‌టీయూ ఆధ్వర్యంలో కార్మికులు శనివారం నగరపాలక కార్యాలయంలో అదనపు కమిషనర్ నిరంజన్‌రెడ్డికి వినతిపత్రం సమర్పించారు. ఆగస్టు 8, 2016లో రాష్ట్ర ప్రభుత్వం 151 జీవోను జారీ చేసి వేతనాలు పెంచింది. అప్పటి నుంచి రావాల్సిన 16 నెలల బకాయిలు పెంచిన రూ.12 వేలు వేతనాన్ని కార్మికులకు అందేలా చూడాలని కోరారు. కార్యక్రమంలో ఆర్‌టీయూ నాయకులు రవి తదితరులు పాల్గొన్నారు.

వేతనాలు ఇవ్వాలి

బిల్టప్, (కడప) న్యూస్‌టుడే: కడప అర్బన్ పరిధిలో పనిచేస్తున్న అంగన్‌వాడీ కార్యకర్తలకు, హెల్పర్లకు ఏడు నెలల నుంచి వేతనాలు ఇవ్వలేదని, తక్షణమే వేతనాలు అందించాలని సీఐటీయూ నగర అధ్యక్షులు లక్ష్మిదేవి డిమాండ్ చేశారు. శనివారం కడపలోని స్థానిక కార్యాలయంలో విలేకర్ల సమావేశం నిర్వహించారు. పనిచేయించుకుని 7నెలలు అవుతున్నా.. వేతనాలు ఇవ్వకపోవడం దారుణమని అన్నారు. అధికారులు కుంటిసాకులు చెప్పడం మాని, వారి కుటుంబాలు వీధిన పడకముందే వేతనాలు ఇవ్వాలని, లేకపోతే ఆందోళనలు చేస్తామని హెచ్చరించారు. సమావేశంలో నగర ప్రధాన కార్యదర్శి వెంకటసుబ్బయ్య పాల్గొన్నారు.

కమలాపురం

సంక్రాంతి కానుకలు రేపటి నుంచి పంపిణీ

కమలాపురం, న్యూస్‌టుడే : చంద్రన్న సంక్రాంతి కానుకలు సోమవారం నుంచి పంపిణీ చేయనున్నట్లు ఆర్ఐ కేశవనారాయణ తెలిపారు. మండలంలో 12,569 బియ్యంకార్డులు ఉన్నాయని, కార్డుదారులకు ఆరురకాల సరకులు ఉన్న సంచిని అందజేస్తారని చెప్పారు. శనగలు, బెల్లం, కందిపప్పు, అరకిలో నూనె, కిలో గోధుమపిండి, 100 గ్రాములు నెయ్యి పంపిణీ చేస్తారన్నారు.

వీరపునాయునిపల్లె : మండలంలోని 9,607 కుటుంబాలకు ప్రభుత్వం సంక్రాంతి కానుకలు మంజూరు చేసిందని తహసీల్దారు కృష్ణానాయక్ తెలిపారు. వీరికి జనవరి 1వ తేదీ నుంచి పంపిణీ చేయనున్నట్లు చెప్పారు. బియ్యం కార్డుదారులకు ఆరు సరకులు ఉన్న సంచిని అందజేయాలన్నారు.

‘రక్షణ’ లేక ప్రమాదం



సీకేదిన్నె గ్రామంలో పాఠశాల సమీపంలో కంచలేని విద్యుత్తు నియంత్రిక

చింతకొమ్మదిన్నె, న్యూస్‌టుడే : మండల పరిధిలోని పలు గ్రామాల్లో ఏర్పాటు చేసిన విద్యుత్తు నియంత్రికలు ప్రమాదకరంగా ఉన్నాయి. రక్షణ కంచె లేకపోవడంతో ఎప్పుడు ఎలాంటి ప్రమాదం ముంచుకొస్తుందోనని స్థానికులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. కనీసం పాఠశాలలు ఉన్నచోట్ల కూడా రక్షణ కంచె ఏర్పాటు చేయలేదు. పిల్లలు ఆటల్లోపడి అటుగా వెళితే ప్రమాదం ముంచుకొచ్చినట్లే! నియంత్రికలను చేతికి అందే ఎత్తులో ఏర్పాటు చేశారు. కాంపల్లె గ్రామంలోని మసీదు వద్ద దిమ్మె నిర్మించకుండ నియంత్రికను కింద అమర్చారు. సాయినగర్‌లో రోడ్డు పక్కనే నియంత్రిక ప్రమాదకరంగా ఉంది. కిరణ్‌నగర్ వద్ద ఏర్పాటు చేసిన నియంత్రిక ఎప్పుడు కూలి ఎవరి ప్రాణాలు తీస్తుందోనని స్థానికులు ఆందోళన చెందుతున్నారు. ఊటుకూరు వద్ద రైల్వే వంతెన పనులు జరుగుతుండడంతో వాహనాలను విశ్వనాథపురం రైల్వేగేటు మీదుగా మళ్లించారు. వాహనాల రాకపోకల సమయంలో నియంత్రిక కూలితే ప్రమాదం ముంచుకొచ్చినట్లే. ఈ విషయమై ట్రాన్స్‌కో ఏఈ కిరణ్‌కుమార్‌ను వివరణ కోరగా ప్రమాదకరంగా ఉన్న నియంత్రికలను గుర్తించి రక్షణ కంచెలు ఏర్పాటు చేయడానికి చర్యలు తీసుకుంటామని చెప్పారు.




సాయినగర్‌లో ప్రమాదకరంగా ఉన్న నియంత్రిక

కమలాపురంలో మార్కెట్ ధరలు (నిన్నటివి)



రకాలు	కిలో (రూ॥)
మటిక	26
టమోటా	10
బీన్స్	40
దొండకాయలు	28
క్యారెట్	50
కాలీఫ్లవర్(ఒకటి)	12
కాకరకాయలు	30
పచ్చిమిర్చి	26
వంకాయలు	28
బెండకాయలు	26
ఉర్లగడ్డలు	26
చిక్కుడు	28
బీట్రూట్	40
అల్లం(పాతది)	60
అల్లం(కొత్తది)	50
ముల్లంగి	28
బీరకాయలు	32
అలసంద	28
ఎర్రగడ్డలు	50
మునగకాయలు (నాలుగు)	12
నిమ్మకాయలు (డజను)	10
అనప	30
కరివేపాకు(కట్ట)	10
కొత్తిమీర(కట్ట)	10



మాంసం ధరలు

	కిలో (రూ)
మటన్	440
చికెన్	170
చికెన్ స్కిన్‌లెస్	180
నాటుకోడి స్కిన్	350
గుడ్లు(డజను)	60
చేపలు	150

తెరపై ఈనాడు

కమలాపురం : ప్రదీప్ : ఎంసీఏ
చెన్నూరు : కృష్ణ : అదిరింది
కడపలో.. రవి - హలో, **ప్రతాప్ -** 2 కంట్రీస్, **రాజా (రహత్) -** ప్రాజెక్ట్, **మురళి -** ఒక్క క్షణం, **సుధ -** ఆక్సిజన్, **తాహార్ -** సప్తగిరి ఎల్ఎల్‌బి, **అమీర్ -** టైగర్ జిందా హై, **రమేష్ :** ఎంసీఏ, **అప్సర -** రాజుగారి గది-2, **ఎస్ఆర్ సాయిబాబా -** ఎంసీఏ

పెరిగిన వేతనాలు చెల్లించాలి

మారుతీనగర్ (కడప), న్యూస్‌టుడే: రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన 151 జీవో ప్రకారం మున్సిపల్ కార్మికులకు పెరిగిన వేతనాలు రావాల్సిన అరియర్స్‌ను వెంటనే చెల్లించాలని కార్మికులు శనివారం నగరపాలక కార్యాలయంలో అదనపు కమిషనర్ నిరంజన్‌రెడ్డికి వినతిపత్రం సమర్పించారు. 16 నెలల బకాయిలు పెంచిన రూ.12 వేలు వేతనాన్ని కార్మికులకు అందేలా చూడాలని కోరారు.

అరచేతిలో ‘రైతు సేవ’

‖ అన్నదాతలకు సాంకేతిక ఊతం ‖



కమలాపురం, న్యూస్‌టుడే : సాంకేతిక పరిజ్ఞానంతో అన్నదాతలకు మెరుగైన సేవలు అందించడానికి సర్కారు దృష్టి సారించింది. చరవాణి ద్వారా వ్యవసాయానికి సంబంధించిన సమస్త సమాచారం క్షణాల్లో పొందడానికి వ్యవసాయశాఖ ఆధ్వర్యంలో ‘రైతు సేవ’ యాప్‌ను అందుబాటులోకి తీసుకొచ్చారు. ఇందులో 20 రకాల సేవలు అందుబాటులో ఉంటాయి. వ్యవసాయ పనులకు యంత్రం అవసరమైతే ఇతర గ్రామాల్లో పర్యటించి ఆరా తీయాల్సి వచ్చేది. ఇలాంటి ఇక్కట్లకు నూతన యాప్ ద్వారా స్వస్తి పలకవచ్చు. అద్దె యంత్రాల వివరాలు యాప్‌లో అందుబాటులో ఉంచారు. ఏ ప్రాంతంలో ఏరకం పంటలు పండుతున్నాయి, సాగు వివరాలు, రైతుల సమాచారం, ప్రభుత్వ రాయితీపై సరఫరా చేసే యంత్రాలు తదితర వివరాలను తెలుసుకునే అవకాశం ఉంది.

ప్రయోజనాలు ఇలా..: చరవాణిలో ఒకసారి రైతు సేవ యాప్‌ను డౌన్‌లోడ్ చేసుకుంటే బహుళ ప్రయోజనాలు పొందవచ్చు. ఎరువులు, పురుగు మందులు, విత్తనాలు ఇలా అన్ని రకాల వివరాలు తెలుసుకోవచ్చు. మార్కెటింగ్, వాతావరణం, వర్షాభావ పరిస్థితుల సమాచారాన్ని సైతం అందుబాటులోకి తెచ్చారు. కాలువల్లో నీటి మట్టం తెలుసుకుని, సాగు నీటి సమస్యను అధిగమించవచ్చు. యాప్ వినియోగంపై వ్యవసాయ, ఉద్యానశాఖల అధికారుల ఆధ్వర్యంలో రైతులకు అవగాహన కల్పిస్తున్నారు.

◆ నియోజకవర్గంలో ఆరువేల మంది రైతులు ఉన్నారు. పదివేల ఎకరాల విస్తీర్ణంలో వరి, వెయ్యి ఎకరాల్లో ఉద్యాన పంటలు సాగు చేస్తున్నారు. వీరందరికీ రైతు సేవ యాప్ అందుబాటులో ఉంచాలని ప్రభుత్వం నిర్ణయించింది. యాప్‌ను చరవాణిలో నిక్షిప్తం చేయాలంటే రైతులకు తప్పనిసరిగా స్మార్ట్‌ఫోన్ ఉండాలి. కుటుంబ సభ్యుల్లో ఎవరికైనా ఒకరికి ఉంటే చాలు. అందులో రైతు ఆధార్‌సంఖ్య పేరుతో రిజిస్ట్రేషన్ చేసుకోవచ్చు. రైతు సేవ యాప్‌ను నిక్షిప్తం చేసే సమయంలో వ్యవసాయ విస్తరణాధికారులు, ఎంపీడీవోలు స్థానిక రైతుల వద్ద ఉన్న వ్యవసాయ యంత్ర పరికరాలు వివరాలను నమోదు చేస్తారు. మిగిలిన రైతులు అవసరమైన సమయంలో యాప్‌ను వినియోగించి యంత్రపరికరాలను అద్దెకు పొందే సౌకర్యం ఉంది.



రైతులకు ఉపయోగం



రైతు సేవ యాప్‌ను అన్నదాతలంతా వినియోగించుకోవాలి. దీనివల్ల వారికి సమయం ఆదా అవుతుంది. పంటలకు చీడపీడలు సోకితే ఫొటో తీసి యాప్‌లో డౌన్‌లోడ్ చేస్తే నివారణకు సంబంధించిన సమాచారం నేరుగా రైతులకు అందుతుంది. పొలం దుక్కులు, మందుల పిచికారి, నూర్పిళ్లకు అవసరమైన యంత్రాలు సమీపంలో ఎక్కడ, ఏధరకు లభిస్తాయో తెలుసుకోవచ్చు.

- సోమసుందర్‌రెడ్డి, ఏడీఏ, కమలాపురం

20 రకాల సేవలు..



ప్రభుత్వం నూతనంగా అందుబాటులోకి తీసుకొచ్చిన యాప్ రైతు నేస్తంగా ఉంది. వ్యవసాయ అధికారులు గ్రామీణ ప్రాంతాల్లో పర్యటించి యాప్‌ను రైతుల చరవాణిలో పొందుపరుస్తున్నారు. ఇందులో ఉన్న 20 రకాల సేవల వినియోగంపై అవగాహన కల్పిస్తున్నారు. భవిష్యత్తులో ఈ యాప్‌కు ఎంతో ప్రాధాన్యం లభిస్తుంది.

- జయప్రతాప్‌రెడ్డి, రైతు, కమలాపురం

అవగాహనతో సత్ఫలితాలు



నూతనంగా ఆవిష్కరించిన యాప్‌లో వ్యవసాయానికి సంబంధించి అనేక విషయాలు ఉన్నాయి. వాటిపై ప్రతి రైతు అవగాహన పెంచుకోవాలి. అందుబాటులో ఉన్న సాంకేతిక పరిజ్ఞానాన్ని సద్వినియోగం చేసుకుంటే బహుళ ప్రయోజనాలు పొందవచ్చు. వ్యవసాయ ఖర్చులు తగ్గించుకోవచ్చు.

- వెంకటనారాయణ, రైతు, పి.వెంకటాపురం

పేదరిక నిర్మూలనకే సాధికార మిత్రలు



మాట్లాడుతున్న శిక్షకురాలు హైమావతి, సీసీ శ్రీనివాసులరెడ్డి

కమలాపురం, న్యూస్‌టుడే : ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు సమాజంలో అర్హులైన వారందరికీ అందేలా చూసి పేదరికాన్ని నిర్మూలించడానికి సాధికార మిత్రలు కృషి చేయాలని శిక్షకురాలు హైమావతి, వెలుగు సీసీ శ్రీనివాసులరెడ్డి అన్నారు. శనివారం స్థానిక వెలుగు కార్యాలయంలో ఏపీఎం జగదీశ్వరి ఆధ్వర్యంలో సాధికార మిత్రలకు శిక్షణ ఇచ్చారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సామాజిక ఆర్థిక పరిస్థితులను మెరుగుపరుస్తూ, ప్రతి కుటుంబానికి ప్రభుత్వ సాయం అందించేందుకు సాధికార మిత్ర వ్యవస్థ ఉపయోగపడుతుందన్నారు. 30 నుంచి 35 కుటుంబాల బాధ్యతను ఒకరికి అప్పగించడం ద్వారా ప్రభుత్వ పథకాలు అర్హులైన లబ్ధిదారులకు అందుతాయన్నారు. సాధికార మిత్రలు పూర్తిస్థాయి బాధ్యత తీసుకుని ప్రభుత్వ పథకాలపై అవగాహన కల్పించాలన్నారు.

వీరపునాయునిపల్లె: ప్రభుత్వ పథకాలను ప్రజలకు చేరవేయడంలో సాధికార మిత్రలు తమ వంతు కృషి చేయాలని ఏపీఎం సునీల్‌బాబు అన్నారు. శనివారం స్త్రీశక్తి భవనంలోని సమావేశ మందిరంలో సాధికార మిత్రలకు శిక్షణ ఇచ్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండలంలో 313 మందిని సాధికార మిత్రలుగా ఎంపిక చేసినట్లు చెప్పారు. వీరు ప్రభుత్వానికి ప్రజలకు మధ్య వారధిగా ఉండి ప్రభుత్వ పథకాలు అందరికి అందేలా చూడాలన్నారు.

ఇంటిస్థలాలు ఇవ్వాలని 3న నిరసన దీక్ష

పెండ్లిమర్రి, న్యూస్‌టుడే : నందిమండలం గ్రామంలో అర్హులైన పేదలకు ఇంటిస్థలాలు ఇవ్వనందుకు నిరసనగా జనవరి 3న పెండ్లిమర్రి తహసీల్దారు కార్యాలయం ఎదుట నిరసన దీక్ష చేపడుతున్నట్లు సీపీఐ కమలాపురం ఏరియా కార్యదర్శి చంద్రశేఖర్, నందిమండలం గ్రామ ఇంటి స్థలాల సాధన కమిటీ అధ్యక్షుడు సీపీ కొండారెడ్డి తెలిపారు. శనివారం పెండ్లిమర్రిలో వారు విలేకరులతో మాట్లాడుతూ నందిమండలం గ్రామంలో అర్హులైన నిరుపేదలకు ఇంటిస్థలాలు ఇవ్వాలని రెండేళ్లుగా కోరుతున్నా స్పందన లేదన్నారు. ఇందుకు నిరసనగా జనవరి 3న 24 గంటల నిరసన దీక్ష చేపడుతున్నట్లు చెప్పారు.

శిల్పారామంలో వేడుకలు

కడప సాంస్కృతికం: గత సంవత్సరానికి వీడుకోలు, నూతన సంవత్సరానికి స్వాగతం పలుకుతూ కడప శిల్పారామంలో ప్రత్యేక కార్యక్రమాలను ఏర్పాటు చేస్తున్నట్లు శిల్పారామం ఏవో ఖాదర్ బాషా తెలిపారు. ఆదివారం సాయంత్రం 6 గంటల నుంచి 8 గంటల వరకు వల్లూరు ఆదర్శ పాఠశాల విద్యార్థులతో సాంస్కృతిక సంబరాలు, నూతన సంవత్సర సందర్భంగా సోమవారం సాయంత్రం 6 గంటల నుంచి 8.30 వరకు బద్వేలు అనూష్ అకాడమీ నృత్యబృందంతో జానపద నృత్యాలు ఉంటాయని ఆయన పేర్కొన్నారు.

కాలమానిని ఆవిష్కరణ



ఎస్టీయూ నూతన సంవత్సర కాలమానిని ఆవిష్కరిస్తున్న హెచ్ఎం కళావతి, ఆ సంఘ నాయకులు

నందిమండలం(పెండ్లిమర్రి), న్యూస్‌టుడే : రాష్ట్రోపాధ్యాయ సంఘం(ఎస్టీయూ) నూతన కాలమానిని శనివారం నందిమండలం ఉన్నత పాఠశాలలో ప్రధానోపాధ్యాయురాలు కళావతి చేతుల మీదుగా ఆవిష్కరించారు. కార్యక్రమంలో రాష్ట్రోపాధ్యాయ సంఘం మండలశాఖ ప్రధాన కార్యదర్శి ధర్మారెడ్డి, జిల్లా కౌన్సిలర్లు సాంబశివారెడ్డి, సుబ్బరాయుడు పాల్గొన్నారు.

కమలాపురం: ఉపాధ్యాయుల సమస్యలను పరిష్కరించడంలో వైఎస్సార్‌టీఎఫ్ కృషి అభినందనీయమని ఎంఈవో సయ్యద్ ఇబ్రహీం అన్నారు. శనివారం ఎమ్మార్సీలో వైఎస్సార్‌టీఎఫ్ కాలమానిని ఆవిష్కరించారు. కార్యక్రమంలో సంఘ జిల్లా కోశాధికారి ఆసిఫ్‌బాషా, మండలశాఖ గౌరవాధ్యక్షుడు మన్నాజీ ఖలీల్‌అహ్మద్, కార్యదర్శి వై.నారాయణ, జనరల్ కార్యదర్శి వై.మనోహర్, గౌరవ సలహాదారు బాలశౌరిరెడ్డి పాల్గొన్నారు.



కాలమానిని ఆవిష్కరిస్తున్న వైఎస్సార్ టీఎఫ్ నాయకులు

2వ తేదీ నుంచి జన్మభూమి-మా ఊరు

కమలాపురం, న్యూస్‌టుడే : జన్మభూమి- మా ఊరు కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఇన్‌ఛార్జి ఎంపీడీవో విజయభాస్కర్ కోరారు. శనివారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ జనవరి 2 నుంచి ప్రారంభమయ్యే జన్మభూమి కార్యక్రమాల్లో సంబంధిత శాఖల అధికారులు, ప్రజాప్రతినిధులు పాల్గొనాలన్నారు. 2న సంబటూరు, కోగటం, 3న చిన్నచెప్పలి, ఎల్లారెడ్డిపల్లె, 4న లేటపల్లె, పొడదుర్తి, 5న దేవరాజుపల్లె, పెద్దచెప్పలి, 6న సి.గోప్లాపురం, పాచికలపాడు, 7న నల్లింగాయపల్లె, సి.రాజుపాళెం, 8న ఎర్రగుడిపాడు, పందిళ్లపల్లె, 9న జంభాపురం, కొండాయపల్లె, 10న గంగవరం, చదిపిరాళ్ల, 11న కమలాపురం గ్రామాల్లో గ్రామసభలు జరుగుతాయని చెప్పారు. ప్రజలు గ్రామసభకు హాజరై సమస్యలను సభ దృష్టికి తీసుకొచ్చి పరిష్కరించుకోవాలని సూచించారు.

చింతకొమ్మదిన్నె : మండలంలో జనవరి 2వ తేదీ నుంచి జరిగే జన్మభూమి- మా ఊరు కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఎంపీడీవో రామచంద్రారెడ్డి తెలిపారు. 2న ఇప్పపెంట, 3న బుగ్గలపల్లె, 4న కొలుములపల్లె, 5న కమ్మవారిపల్లె, 7న పబ్బాపురం, 8న పాపాసాహేబ్‌పేట, 9న కొప్పర్తి, 19న తాడిగొట్ల, 11న రసూల్‌పల్లె, 12 సీకేదిన్నె పంచాయతీల్లో జన్మభూమి గ్రామసభలు నిర్వహిస్తున్నట్లు చెప్పారు. స్థానికంగా ఉన్న సమస్యలను అధికారుల దృష్టికి తీసుకొచ్చి పరిష్కరించుకోవాలని ప్రజలకు సూచించారు.

మైదుకూరు

హెచ్ఐవీ, ఎయిడ్స్‌పై అవగాహన

మైదుకూరు, న్యూస్‌టుడే : హెచ్ఐవీ, ఎయిడ్స్‌పై మైదుకూరు సామాజిక ఆసుపత్రి ఆధ్వర్యంలో శనివారం మార్కెట్ కమిటీ నిర్వహిస్తున్న పశువుల సంతలో సిబ్బంది ప్రచారం చేశారు. ఐసీటీసీ, సీఈఆర్డీఎస్, లింక్ వర్కర్స్ స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు ప్రచారంలో పాల్గొన్నారు. సామాజిక ఆసుపత్రి డిప్యూటీ సివిల్ సర్జన్ కె.వెంకటేశ్వర్లు పాల్గొన్నారు. అరక్షిత లైంగిక కార్యకలాపాల వల్లే హెచ్ఐవీ వ్యాప్తిస్తుందనే విషయాన్ని గ్రహించాలని సూచించారు. ఐసీటీసీ కౌన్సిలర్ ప్రసాద్, సీఈఆర్డీఎస్ పోగ్రాం మేనేజర్ అంజినాయక్ పాల్గొన్నారు.

పల్లె కబుర్లు



బీచువారిపల్లె సమీపంలో ములవంకపై దెబ్బతిన్న రక్షణగోడ

కొమ్మలూరు : కొమ్మలూరు-ఖాజీపేట మార్గంలో బీచువారిపల్లె వద్ద మూలవంకపై ఏర్పాటు చేసిన కల్వర్టుకు ఓవైపు రక్షణగోడ పూర్తిగా దెబ్బతిని ప్రమాదకరంగా మారింది. వాహనదారులు ఏమాత్రం అజాగ్రత్తగా ఉన్న ప్రమాదం ముంచుకొచ్చినట్లే. అధికారులు స్పందించి కల్వర్టుకు రక్షణగోడ ఏర్పాటు చేసి ప్రమాదాలు జరగకుండా చూడాలని వాహనదారులు కోరుతున్నారు.

బీసీకాలనీ : బీచువారిపల్లె రోడ్డులోని ముస్లింకాలనీకి వెళ్లే మార్గం పూర్తిగా దెబ్బతింది. ప్రస్తుతం ఉన్న మట్టిరోడ్డంతా పాడైపోయింది. కొద్దిపాటి వర్షం వచ్చినా బురదమయంగా మారుతోంది. ఉన్నతాధికారులు స్పందించి సిమెంటు రోడ్డు ఏర్పాటుకు చర్యలు తీసుకోవాలి.

చెర్లోపల్లె : చెర్లోపల్లెలో విద్యుత్తు నియంత్రికను చేతికి అందే అంత ఎత్తులో ఏర్పాటు చేశారు. పిల్లలు అటుగా వెళ్లినప్పుడు ప్రమాదాలు జరిగే అవకాశం ఉందని గ్రామస్థులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. స్తంభానికి అమర్చిన నియంత్రికను మరో ప్రాంతానికి మార్పు చేసి సమస్య లేకుండా చూడాలని ప్రజలు కోరుతున్నారు.

- ఖాజీపేట, న్యూస్‌టుడే

ఉత్సాహంగా జోనల్‌స్థాయి ఆటల పోటీలు


వల్లూరు, న్యూస్‌టుడే : తోల్లగంగన్నపల్లె సమీపంలోని వేదాస్ పాఠశాలలో శనివారం జోనల్ స్థాయి ఫుట్‌బాల్, హ్యాండ్‌బాల్ పోటీలు నిర్వహించారు. హ్యాండ్‌బాల్ పోటీల్లో కడప నగరానికి చెందిన విద్యామందిరం పాఠశాల విద్యార్థులు బాల, బాలికల విభాగాల్లో ప్రతిభ చూపి ప్రథమ స్థానంలో నిలిచారు. నందిమండలం ఉన్నతపాఠశాల విద్యార్థులు బాలుర విభాగంలో, బాలికల విభాగంలో టక్కోలి ఉన్నత పాఠశాల విద్యార్థులు ద్వితీయ స్థానంలో నిలిచి బహుమతులు అందుకున్నారు. ఫుట్‌బాల్ పోటీల్లో బాలుర విభాగంలో కడప ఉన్నతపాఠశాల విద్యార్థులు ప్రథమ, విజ్ఞాన్ పాఠశాల విద్యార్థులు ద్వితీయ, బాలికల విభాగంలో వల్లూరు ఉన్నత పాఠశాల విద్యార్థులు ప్రథమ, ఖాజీపేట ఉన్నతపాఠశాల విద్యార్థులు ద్వితీయ స్థానాల్లో నిలిచి బహుమతులు అందుకున్నారు. విజేతలకు పాఠశాల కరస్పాండెంటు దిలిప్‌కుమార్‌రెడ్డి బహుమతులు అందించారు. వ్యాయామ ఉపాధ్యాయులు తిరుపాల్‌రెడ్డి, సుబ్బన్న, విజయలక్ష్మి, రాజశేఖర్ పాల్గొన్నారు.

మైదుకూరులో మార్కెట్ ధరలు (నిన్నటివి)



రకాలు	కిలో (రూ॥)
టమోటాలు	10
పచ్చిమిరప	20
బెండకాయలు	50
మటిక్కాయలు	50
వంకాయలు	40
బీట్‌రూట్	25
బంగాళదుంప	30
కాకర	50
క్యాలీఫ్లవర్	40
అల్లం	70
చిక్కుడు	60
క్యారెట్	100
ఎర్రగడ్డలు	60
క్యాబేజీ	50
మునక్కాయలు	120
బీన్స్	30
దొండ	30
ముల్లంగి	40

మాంసం ధరలు



	కిలో (రూ)
మటన్	440
చికెన్	140
100 గుడ్లు	410
డజను	55
చేపలు	100

తెరపై ఈనాడు

విజయ్ : ఎంసీఏ,
భారత్ : హలో
ఖాజీపేట :
రాజ్: ఆక్సిజన్

ఇంటిస్థలాలు ఇవ్వాలని 3న నిరసన దీక్ష

పెండ్లిమర్రి, న్యూస్‌టుడే : నందిమండలం గ్రామంలో అర్హులైన పేదలకు ఇంటిస్థలాలు ఇవ్వనందుకు నిరసనగా జనవరి 3న పెండ్లిమర్రి తహసీల్దారు కార్యాలయం ఎదుట నిరసన దీక్ష చేపడుతున్నట్లు సీపీఐ కమలాపురం ఏరియా కార్యదర్శి చంద్రశేఖర్, నందిమండలం గ్రామం ఇంటి స్థలాల సాధన కమిటీ అధ్యక్షుడు సీపీ కొండారెడ్డి తెలిపారు.

పుర అధికారులపై ఎమ్మెల్యే ఆగ్రహం

గ్రామసభలకు వెళ్లడం దేనికని ప్రశ్న



పాల్గొన్న సభ్యులు



కమిషనర్ కృష్ణారెడ్డిని ప్రశ్నిస్తున్న ఎమ్మెల్యే రఘురామిరెడ్డి

మైదుకూరు, న్యూస్‌టుడే : పురపాలిక అధికారులపై ఎమ్మెల్యే ఎస్.రఘురామిరెడ్డి ఆగ్రహించారు. సస్పెండ్ చేయించే ఆధారాలు తనవద్ద ఉన్నాయని, అయితే తనకు కక్షసాధింపు లేదని హెచ్చరించారు. నిర్లక్ష్యం చేస్తే ఫలితం చూడాల్సి వస్తుందన్నారు. అధికారాలు లేనప్పుడు జన్మభూమి గ్రామసభలకు వెళ్లడం దేనికని ప్రశ్నించారు. శనివారం పురపాలిక కార్యాలయ ఆవరణలోని స్త్రీశక్తి భవన్‌లో బడ్జెట్ సమావేశాన్ని నిర్వహించారు. ఛైర్మన్ సి.ఎన్.రంగసింహ అధ్యక్షతన ప్రారంభమైన సమావేశంలో కమిషనర్ బడ్జెట్‌పై సభ్యులకు వివరించారు. దీనికి సభ్యులు ఆమోదం తెలిపారు. సమావేశంలో 3వ వార్డు సభ్యుడు బ్రహ్మానందరెడ్డి మాట్లాడుతూ పింఛను కోసం నాలుగేళ్ల నుంచి దరఖాస్తు చేస్తున్నా అర్హులకు అందడం లేదని, వార్డు సభ్యుడిగా తనకు సమాచారం లేకుండానే ఎవరెవరికో మంజూరు చేస్తున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. జోక్యం చేసుకున్న ఎమ్మెల్యే రఘురామిరెడ్డి పింఛన్ల జారీకి నియమ నిబంధనలు ఏమిటని, వయసు ప్రకారమా, దరఖాస్తు చేసుకున్న సీనియారిటి ప్రకారం మంజూరు చేస్తున్నారా అని కమిషనర్‌ను ప్రశ్నించారు. గత జన్మభూమి తర్వాతే తాను కమిషనర్‌గా వచ్చానని, వచ్చే జన్మభూమిలో సీనియారిటి ప్రకారం అర్హులకు న్యాయం జరిగేలా చూస్తామని కమిషనర్ స్పష్టం చేశారు. ఎవరు ఎంపిక చేస్తారని ఎమ్మెల్యే ప్రశ్నించగా జన్మభూమి కమిటీ అని కమిషనర్ సమాధానం ఇచ్చారు. పింఛన్లు, రుణాల మంజూరుకు జన్మభూమి కమిటీనే అన్నప్పుడు జన్మభూమి గ్రామసభకు అధికారులు వెళ్లడం దేనికని ప్రశ్నించారు. ఎస్సీ ఉప ప్రణాళిక కింద రూ.5.2 కోట్లు మంజూరు కాగా రూ.2కోట్లు మాత్రమే ఖర్చు చేశామని, 14వ ఆర్థిక సంఘం కింద రూ.2.49 కోట్లు మంజూరు కాగా టెండరు దశలో ఉన్నాయని కమిషనర్ మరో ప్రశ్నకు సమాధానం ఇచ్చారు. నిధులున్నా ఖర్చు చేయలేకున్నారని, పురపాలికలో సమస్యలే లేవా అని నిలదీశారు. రాష్ట్ర ఆర్థిక సంఘం ప్రతిపాదించన పనుల్లో ఆరో వార్డులో అభివృద్ధి పనులు లేక పోవడాన్ని సభ్యురాలు కందనూరు జిగిని ప్రశ్నించింది. ప్రజలు ఇంటిపన్ను, నీటి పన్ను కడుతున్నారు కదా అభివృద్ధి చేయాల్సిన అవసరం లేదా అని ఆగ్రహం వ్యక్తం చేశారు. తాగునీటి పైపులైను పనుల్లో ఏడాదిలో రూ. కోటి దుర్వినియోగం జరిగిందని, అందుకు సంబంధించిన ఆధారాలు తనవద్ద ఉన్నాయని ఎమ్మెల్యే చెప్పారు. మరుగుదొడ్ల నిర్మాణంలో అవినీతి జరుగుతోందని తెలిసినా పట్టించుకోలేదని విమర్శించారు. చేసిన పనులకే బిల్లులు ఇవ్వాలని, చేయని పనులకు ఇవ్వొదని సూచించారు. కార్యాలయంలో పనిచేసే సిబ్బందికి వ్యత్యాసాలు లేకుండా ఒకే రకంగా వేతనాలు ఇచ్చేలా చూడాలని 12వ వార్డు సభ్యురాలు కవితాబచ్చన్ స్పష్టం చేయగా అమలు చేస్తామని ఛైర్మన్ హామీ ఇచ్చారు. ఉప ప్రణాళిక కింద 11వ వార్డుకు రూ.60లక్షలు నిధులు కేటాయించగా రూ..20లక్షలు విలువ చేసే పనులు మాత్రమే జరిగాయని వార్డు సభ్యురాలు సిద్ధేశ్వరి సమావేశంలో ప్రస్తావించారు.

తాగునీటి సమస్యను పరిష్కరించండి: తాగునీటి సమస్యను పరిష్కరిస్తేనే తమ వార్డుల్లో జన్మభూమి గ్రామసభలు నిర్వహించాలని అధికార పార్టీకి చెందిన వార్డు సభ్యులు సొద్దల రమాదేవి, చెంచురామయ్య అధికారులకు సూచించారు. తాగునీటి సమస్య ఉన్నా పట్టించుకోలేదని గ్రామసభల్లో నిలదీస్తే ఏమి సమాధానం చెప్పాలని సభ్యులు ప్రశ్నించారు. రెండురోజుల్లో సమస్యను పరిష్కరించేలా చర్యలు తీసుకుంటామని కమిషనర్ వివరణ ఇచ్చారు. పదో వార్డు సభ్యురాలు తవ్వా వనజ సమావేశాన్ని బహిష్కరించారు. సమావేశ ప్రారంభ సమయంలో ఛైర్మన్ వద్దకు వెళ్లి ఎస్ఎఫ్‌సీ నిధులు పదో వార్డుకు కేటాయించలేదని ఆందోళన వ్యక్తం చేస్తూ సమావేశం బహిష్కరిస్తున్నట్లు చెప్పి వెళ్లిపోయారు.

అధిక ధరలకు విక్రయిస్తే చర్యలు



పురుగు మందులను తనిఖీ చేస్తున్న ఏవో నరసింహారెడ్డి

ఖాజీపేట, న్యూస్‌టుడే : రసాయన మందులు అధిక ధరలకు విక్రయిస్తే చర్యలు తప్పవని మండల వ్యవసాయ అధికారి టి. నరసింహారెడ్డి దుకాణదారులను హెచ్చరించారు. బస్టాండు కూడలిలోని పురుగు మందుల దుకాణాలను శనివారం ఆయన తనిఖీ చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రభుత్వం నుంచి అనుమతి పొందిన రసాయన, పురుగు మందులను మాత్రమే రైతులకు విక్రయించాలని, అనుమతి లేని మందులను విక్రయిస్తే కేసులు నమోదు చేస్తామన్నారు. విక్రయాలకు సంబంధించిన దస్త్రాల నిర్వహణ సక్రమంగా ఉండాలన్నారు. ధరల పట్టిక, స్టాకు వివరాలు తెలిసేలా బోర్డులు ఏర్పాటు చేసుకోవాలని సూచించారు. ప్రభుత్వం బయో ఉత్పత్తులను నిలుపుదల చేసిందని, అక్రమంగా అమ్ముతున్నట్లు తెలిస్తే దుకాణాలను సీజ్ చేస్తానన్నారు. రైతులు తాము కొనగోలు చేసిన ఉత్పత్తులకు తప్పనిసరిగా బిల్లులు అడిగి తీసుకోవాలని సూచించారు. భూసార పరీక్షలు తప్పక చేయించుకోవాలన్నారు. ఎంపీఈవోలు పాల్గొన్నారు..

కాలమానిని ఆవిష్కరణ



కాలమానిని ఆవిష్కరిస్తున్న వైద్యాధికారి మల్లేష్‌తో రాష్ట్రోపాధ్యాయ సంఘ నాయకులు

మైదుకూరు, న్యూస్‌టుడే : మైదుకూరులోని విద్యావనరుల కేంద్రంలో శనివారం రాష్ట్రోపాధ్యాయ సంఘ నాయకులు వైద్యాధికారి మల్లేష్ చేతుల మీదుగా కాలమానిని, దైనందిని ఆవిష్కరించారు. దైనందినితో పాటు అనుబంధంగా వచ్చిన పుస్తకంలో 2017లో జారీ చేసిన ప్రభుత్వ ఉత్తర్వులు, ఆర్సీ నంబరుల్లో ఇందులో ఉన్నాయని సంఘ మండలశాఖ అధ్యక్షుడు బీకే సురేష్ తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం వెంటనే పీఆర్సీ బకాయిలు, రెండు విడతల కరవుభత్యం విడుదల చేయాలని ఎస్టీయూ మండల శాఖ అధ్యక్షుడు సురేష్ కోరారు. ఉన్నత పాఠశాలల్లో విద్యార్థుల సంఖ్య ఆధారంగా స్కూల్ అసిస్టెంట్ పోస్టులను అప్‌గ్రేడు చేస్తే సెకండరీగ్రేడు పోస్టుల సంఖ్య పెరిగే అవకాశం ఉందన్నారు. సంఘ నాయకులు ఏపీ శ్రీనివాసులు, వెంకటసుబ్బయ్య, సయ్యద్‌మీర్ సాబ్, రవీంద్రారెడ్డి, మల్లేశ్వరరెడ్డి, అబిదాలీ, కిరణ్ తదితరులు పాల్గొన్నారు.

ట్రాఫిక్ నిబంధనలు పాటిస్తే ప్రమాదాలు దూరం



ట్రాఫిక్ నిబంధనల గురించి వివరిస్తున్న మైదుకూరు గ్రామీణ సీఐ హనుమంత్‌నాయక్

ఖాజీపేట, న్యూస్‌టుడే : చోదకులు ట్రాఫిక్ నిబంధనలు తెలుసుకుని వాహనాలను నడిపితే ప్రమాదాలు జరగవని మైదుకూరు గ్రామీణ సీఐ హనుమంత్‌నాయక్ అన్నారు. వాహనాల్లో ప్రయాణించేవారు సీటుబెల్టు ధరిస్తే ప్రాణాపాయం నుంచి రక్షణ పొందవచ్చన్నారు. కొత్తనెల్లూరు సమీపంలోని బీరం శ్రీధర్‌రెడ్డి పాఠశాలలో శనివారం ట్రాఫిక్ నిబంధనల గురించి విద్యార్థులకు అవగాహన కల్పించారు. ముఖ్య అతిథిగా సీఐ హనుమంత్‌నాయక్, ఎస్సై హాజివలి హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మితిమీరిన వేగంతో ప్రయాణిస్తుండటం వల్లనే ఎక్కువ మంది ప్రమాదాలకు గురవుతున్నారన్నారు. వాహనాలు వస్తున్నాయా లేదా అని చూసి రహదారిని దాటుకోవాలని సూచించారు. ద్విచక్ర వాహనదారులు తప్పక శిరస్త్రాణం ధరించాలని సూచించారు. ట్రాఫిక్ నియమ నిబంధనల గురించి వివరించారు. కార్యక్రమంలో కరస్పాండెంటు బీరం సుబ్బారెడ్డి, డైరెక్టరు శ్రీకాంత్‌రెడ్డి పాల్గొన్నారు.

పేదలకు భూములు పంపిణీ చేయాలి



ప్రసంగిస్తున్న సీపీఎం నాయకుడు నారాయణ

బ్రహ్మంగారిమఠం (మైదుకూరు), న్యూస్‌టుడే : బ్రహ్మంగారిమఠం మండలంలోని ప్రభుత్వ బంజరు భూములను పేదలకు పంపిణీ చేయాలని సీపీఎం రాష్ట్ర కమిటీ సభ్యుడు నారాయణ డిమాండు చేశారు. ప్రభుత్వం స్పందించకపోతే ఉద్యమాలతో సాధించుకుంటామని హెచ్చరించారు. శనివారం జరిగిన పార్టీ మండల మహాసభ డివిజన్ కార్యదర్శి శివకుమార్ అధ్యక్షతన నిర్వహించారు. ముఖ్యఅతిథిగా హాజరైన నారాయణ మాట్లాడుతూ అధికార పార్టీకి చెందిన కార్యకర్తలు, నాయకులకు అక్రమంగా దోచుకునేందుకు ప్రభుత్వం సహకరిస్తోందని, పేదలకు భూముల పంపిణీ చేయడానికి చేతులు రావడం లేదని విమర్శించారు. రాబోయే రోజుల్లో ప్రభుత్వ భూములు ఉన్న ప్రాంతాల్లో పర్యటిస్తామని పేదల కోసం భూపోరాటం చేస్తామని స్పష్టం చేశారు. ప్రజలకు అండగా ఉండాల్సిన ప్రభుత్వ యంత్రాంగం రాజకీయ నాయకులకు తలొగ్గి పనిచేస్తున్నారని విమర్శించారు. ఎన్నికలు దగ్గర పడుతున్న సమయంలో నిరుద్యోగభృతి అంశం బయటకు తెచ్చారన్నారు. సమావేశంలో పార్టీ నాయకులు గురివిరెడ్డి, బోలా శ్రీరాములు, రవణమ్మ, రమణ, గుర్రయ్య, గోవిందు, దస్తగిరి తదితరులు పాల్గొన్నారు.

మైదుకూరు

తాగి వాహనం నడిపితే కేసులు

దువ్వూరు, న్యూస్‌టుడే : పోలీసు ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు ఆదివారం రాత్రి 10 నుంచి సోమవారం ఉదయం 5 గంటల వరకు ప్రత్యేకంగా వాహనాల తనిఖీ నిర్వహించనున్నట్లు ఎస్సై ఎ.విద్యాసాగర్ తెలిపారు. మద్యం తాగి వాహనాలు నడిపినా, అతివేగంగా వెళ్లినా, ద్విచక్ర వాహనాల్లో ముగ్గురు, నలుగురు ప్రయాణించినా కేసులు నమోదు చేస్తామని హెచ్చరించారు. నూతన సంవత్సర వేడుకలను శాంతియుతంగా నిర్వహించుకోవాలని సూచించారు.

అనుమతులిచ్చారు.. అక్రమాలకు గేట్లు తెరిచారు!

ఇసుక తరలింపులో అవినీతి దండి

చాపాడు, న్యూస్‌టుడే : ప్రభుత్వం మంజూరు చేసిన పక్కాగృహాలు, మరుగుదొడ్ల నిర్మాణాలకు ఇసుక కొరతగా ఉందని గుర్తించి ఉన్నతాధికారులు తీసుకున్న నిర్ణయం స్థానిక నాయకుల జేబులు నింపుతోందన్న విమర్శలు వ్యక్తమవుతున్నాయి. మండలంలో నెల రోజులుగా ఇసుక అక్రమంగా తరలించే ట్రాక్టర్ల సంఖ్య పెరుగుతోంది. ప్రారంభంలో రెండు ట్రాక్టర్లను ఎంపికచేసి వాటికి జీపీఎస్ అమర్చారు. ఇసుక బయటి ప్రాంతాలకు తరలించకుండా అడ్డుకునేందుకు ఈ నిర్ణయం తీసుకున్నారు. పెన్నానది పరివాహక ప్రాంతమైన తిప్పిరెడ్డిపల్లె, వి.రాజుపాళెం గ్రామాల్లో ఎలాంటి క్వారీ లేకపోయినా పక్కాగృహాల లబ్ధిదారుల ప్రయోజనం కోసం అధికారులు అనుమతి ఇచ్చారు. ఇదే అవకాశాన్ని స్థానిక నాయకులు ఆదాయవనరుగా మార్చుకున్నారు. ప్రారంభంలో అధికారులు రెండు ట్రాక్టర్లకు అనుమతి ఇచ్చి ఇసుక తోలమన్నారు. లబ్ధిదారులకు సంబంధించి ఆధార్ నకలు తీసుకోవాలని ఆదేశాలుండేవి. అప్పట్లో తమకు గిట్టుబాటు కాదని ట్రాక్టరు యజమానులు వెనకడుగు వేశారు. ఇప్పుడు ఆధార్ పత్రాలు తీసుకోకుండానే పని ముగిస్తున్నారు. ప్రస్తుతం ఇరువర్గాల నాయకులు ఇసుక తోలేందుకు పోటీపడుతున్నారు. తహసీల్దారు అధికారికరంగా ఒప్పుకోకపోతే రాజకీయ సిఫారసులు తీసుకొస్తున్నారు. ఇది రెవెన్యూ అధికారులకు తలనొప్పిగా మారింది. లబ్ధిదారుల అవసరాన్ని దృష్టిలో ఉంచుకుని అధిక మొత్తం వసూలు చేస్తున్నారని, మరికొందరు ఇతర ప్రాంతాలకు తరలించి సొమ్ము చేసుకుంటున్నారన్న ఆరోపణలు వస్తున్నాయి. ప్రస్తుతం వి.రాజుపాళెంలో ఆరు, తిప్పిరెడ్డిపల్లెలో నాలుగు ట్రాక్టర్లకు అనుమతులు ఇచ్చారు. ఈ ప్రాంతంలో ఇసుక రవాణా నిలిపివేయాలని గ్రామస్థులు జిల్లా కలెక్టరు, ఆర్డీవోకు వినతిపత్రాలు ఇచ్చారు. తిప్పిరెడ్డిపల్లెలో పగలు, రాత్రి నిద్రలేకుండా చేస్తున్నారని స్థానికులు నిరసన వ్యక్తం చేసిన విషయం తెలిసిందే. ఇటీవల కొందరు గ్రామస్థులు జిల్లా జడ్జికి రాతపూర్వకంగా సమస్యను తెలిపారు. స్పందించిన వారంతా ఇసుక తరలిపోకుండా భద్రతా చర్యలు తీసుకున్నారు. సమస్య మళ్లీ మొదటికి వచ్చింది. ఇసుక తరలింపుతో ఏడాదికి రెండు పంటలు పండే గ్రామాల్లో భూమిలో నీటిమట్టం తగ్గుతోందని రైతులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఇసుక అక్రమ రవాణాను కట్టడి చేయాలని కోరుతున్నారు. సమస్యపై తహసీల్దారు పుల్లారెడ్డిని వివరణ కోరగా వి.రాజుపాళెంలో నాలుగు, తిప్పిరెడ్డిపల్లెలో మూడు ట్రాక్టర్లకు జీపీఎస్ పరికరాలు అమర్చామన్నారు. గురువారం నుంచి మరో నాలుగు ట్రాక్టర్లు జీపీఎస్ లేకుండా తోలేందుకు అనుమతి ఇచ్చామన్నారు. ఆదివారం నుంచి అనుమతులు రద్దు చేస్తామన్నారు. మరుగుదొడ్ల నిర్మాణాల కార్యక్రమం ముగుస్తున్నందున జీపీఎస్ కల్గిన ట్రాక్టర్లను కూడా త్వరలో ఆపేయనున్నట్లు చెప్పారు.



వి.రాజుపాళెం నుంచి తరలుతున్న ఈ ట్రాక్టర్లలో ఒకదానికి మాత్రమే జీపీఎస్ అమర్చారు

సాధికార మిత్రలు వారధిగా పనిచేయాలి



సమావేశంలో మాట్లాడుతున్న ఏపీఎం జయరాజ్

దువ్వూరు, న్యూస్‌టుడే : సాధికార మిత్రలు ప్రభుత్వం, ప్రజలకు మధ్య వారధిలా పనిచేయాలని ఏపీఎం జయరాజ్ అన్నారు. స్థానిక స్త్రీశక్తి కార్యాలయంలో శనివారం సాధికార మిత్రలకు శిక్షణ ఇచ్చారు. ఈ సందర్భంగా ఏపీఎం మాట్లాడుతూ ప్రతి కుటుంబంలో జీవనప్రమాణాలు పెంచి, ఆర్థికాభివృద్ధి సాధించేలా, ప్రభుత్వ పథకాలు ప్రజలకు అందేలా సాధికారి మిత్రలు కృషి చేయాలన్నారు. మండలంలో 35 కుటుంబాలకు ఒకరు చొప్పున 495 మంది సాధికార మిత్రలను ఏర్పాటు చేసినట్లు చెప్పారు.

చియ్యపాడులో పశువైద్యశిబిరం

చాపాడు, న్యూస్‌టుడే : మండలంలోని చియ్యపాడులో గోపాలమిత్ర కడపవారి ఆధ్వర్యంలో కృత్రిమ గర్భదారణ వ్యాధుల చికిత్సా శిబిరం నిర్వహించారు. మైదుకూరు ఏడీ ఖదీర్‌బాషా, ఎర్రగుంట్ల ఏడీ రవణారెడ్డి, మండల పశువైద్యాధికారిణి గీతాప్రియ పశువులకు చికిత్సలు చేశారు. 78 పశువులకు సాధారణ చికిత్సలు, గర్భకోశవ్యాధికి సంబంధించి 16 పశువులకు చికిత్సచేసి రైతులకు మందులు అందించారు. గోపాలమిత్ర సూపర్‌వైజరు మురళీమోహన్, గోపాలమిత్రలు పాల్గొన్నారు.

రాష్ట్రాభివృద్ధి జగన్‌తోనే సాధ్యం

ఖాజీపేట, న్యూస్‌టుడే : తెదేపా ప్రభుత్వం అవినీతిమయంగా మారిందని, ప్రజాసంక్షేమాన్ని ఏమాత్రం పట్టించుకోవడంలేదని ఎమ్మెల్యే ఎస్.రఘురామిరెడ్డి ఆరోపించారు. తెదేపా అధికారంలోకి వచ్చి నాలుగేళ్లు అవుతున్నా పూర్తిస్థాయిలో రైతు, డ్వాక్రా రుణాలు మాఫీ చేయలేదని విమర్శించారు. మండలంలోని తుడమలదిన్నె, తిమ్మారెడ్డిపల్లె గ్రామాల్లో శనివారం వైకాపా పల్లెనిద్ర- రచ్చబండ కార్యక్రమాన్ని నిర్వహించారు. వైకాపా నాయకుడు కృష్ణారెడ్డి ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఎమ్మెల్యే హాజరయ్యారు. ప్రజల వద్దకు వెళ్లి సమస్యలు అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రభుత్వం మూడో విడత రుణమాఫీ సొమ్మును ఖాతాల్లోకి జమచేస్తామని చెప్పి రెండు నెలలవుతున్నా ఇంత వరకు జమకాలేదన్నారు. వైకాపా అధ్యక్షుడు జగన్‌మోహన్‌రెడ్డి చేపట్టిన ప్రజా సంకల్పయాత్రకు ప్రజల నుంచి మంచి స్పందన వస్తుంటే అధికార పార్టీనాయకులు చూసి ఓర్వలేక విమర్శలు చేస్తున్నారన్నారు. అనంతరం నీటిశుద్ధి కేంద్రానికి భూమిపూజ చేశారు. తుడమలదిన్నె దళితవాడలో పల్లెనిద్ర చేశారు. కార్యక్రమంలో మండల మాజీ అధ్యక్షుడు డి.శ్రీనివాసులరెడ్డి, నాయకులు డి. గంగాధర్‌రెడ్డి, దస్తగిరిబాబు, జనార్దన్‌రెడ్డి, నాగేశ్వర్‌రెడ్డి, కృష్ణారెడ్డి, నాగిరెడ్డి, అంకయ్యనాయుడు, వెంకటయ్య, అంబటి శివారెడ్డి, రాజగోపాల్‌రెడ్డి పాల్గొన్నారు.



గాయపడిన సుధీర్‌ను పరామర్శిస్తున్న ఎమ్మెల్యే రఘురామిరెడ్డి

ఎస్సైపై చర్యలకు డిమాండ్

మైదుకూరు : శిరస్త్రాణం ధరించలేదనే కారణంతో మైదుకూరుకు చెందిన మాచనూరు సుధీర్‌పై దాడి చేసిన చాపాడు ఎస్సై శివశంకర్‌ను సస్పెండ్ చేయాలని ఎమ్మెల్యే రఘురామిరెడ్డి డిమాండ్ చేశారు. ఈనెల 27న ఎస్సై చేతిలో గాయపడి ప్రొద్దుటూరు ప్రభుత్వ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న సుధీర్‌ను శనివారం ఎమ్మెల్యే పరామర్శించారు. ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ చాపాడు పోలీసులు సామాన్యులపై దౌర్జన్యం చేస్తూ ఒక వర్గానికి కొమ్ము కాస్తున్నారని ఆరోపించారు. దౌర్జన్యం చేసే హక్కు పోలీసులకు లేదన్నారు. కులం పేరుతో దూషించడం ఎంతవరకు సమంజసమని పేర్కొన్నారు. వెంట వైకాపా నాయకులు జ్వాలా నరసింహశర్మ, శంకర్‌రెడ్డి ఉన్నారు.

నూతన సంవత్సర వేడుకలు నిషేధిస్తూ ఉత్తర్వులు

చాపాడు, న్యూస్‌టుడే : ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం దేవాదాయధర్మాదాయ హిందూ ధర్మపరిరక్షణ ట్రస్టు కింద ఉన్న దేవాలయాల్లో నూతన సంవత్సర వేడుకలు నిషేధిస్తూ ఉత్తర్వులు వచ్చాయని అల్లాడుపల్లె వీరభద్రస్వామి ఆలయ ఈవో రమణారెడ్డి తెలిపారు. తెలుగు వారి కొత్త సంవత్సరం ఉగాది పండుగ వేడుకలు ఆలయాల్లో జరుగుతాయని చెప్పారు. జనవరి 1న ఆలయాలకు వచ్చే వీఐపీలు సాధారణ భక్తుల్లా దర్శనం చేసుకోవాల్సి ఉంటుందని, వారికి పూర్ణకుంభ స్వాగతాలు ఉండవని చెప్పారు.

మైదుకూరు : సంస్కృతి, వారసత్వం లేని దేశాలు నిర్వహించుకునే నూతన సంవత్సర వేడుకల విషయంలో ప్రతిఒక్కరూ ఆలోచించాలని హిందూ ఐక్య వేదిక అధ్యక్షుడు కామనూరు శ్రీనివాసులు కోరారు. భారతీయులారా ఒకసారి ఆలోచించండి అంటూ ముద్రించిన కరపత్రాలను సమరసత సేవా ఫౌండేషన్ ప్రతినిధులతో కలసి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా శ్రీనివాసులు మాట్లాడుతూ విద్యావ్యవస్థను నాశనం చేసి, మన గ్రంథాలను తగులబెట్టి చరిత్రను వక్రీకరించి పాశ్చాత్య విద్యా వ్యవస్థను ప్రవేశపెట్టి మనల్ని మానసికంగా ఆంగ్లేయులుగా తయారు చేసే ప్రయత్నం చేస్తున్నారని విమర్శించారు. కిరణ్, గోపాల్‌రెడ్డి, సుబ్బరాయుడు, సుబ్బరాజు పాల్గొన్నారు.

2వ తేదీ నుంచి జన్మభూమి- మాఊరు

దువ్వూరు, న్యూస్‌టుడే : ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన జన్మభూమి- మాఊరు గ్రామసభలు జనవరి 2వ తేదీ నుంచి మండలంలో నిర్వహిస్తున్నట్లు ఎంపీడీవో ఎ.వి.రమణారెడ్డి తెలిపారు. 2న నారాయణపల్లె, ఇడమడక, కానగూడూరు, 3న ఐ.బయనపల్లె, కృష్ణంపల్లె, 4న వెంకుపల్లె, పెద్దజొన్నవరం, జిల్లెళ్ల, 5న మదిరేపల్లె, మూడిండ్లపల్లె, నీలాపురం, 6న టి.చల్లబసాయపల్లె, చిన్నశింగనపల్లె, 7న భీమునిపాడు, గుడిపాడు, 8న చింతకుంట, బుక్కాయపల్లె, 9న మాచనపల్లె, అన్నపుశాస్త్రులపల్లె, 10న యర్రబల్లె, నేలటూరు, 11న దువ్వూరు, సంజీవరెడ్డిపల్లె గ్రామాల్లో జన్మభూమి గ్రామసభలు నిర్వహించనున్నట్లు చెప్పారు.

శ్వాసకోశ వ్యాధులపై అప్రమత్తంగా ఉండండి



మాట్లాడుతున్న వైద్యాధికారి బి.కిరణ్‌కుమార్

దువ్వూరు, న్యూస్‌టుడే : శ్వాసకోశ వ్యాధులపై అవగాహన కల్పించి, వ్యాధులు ప్రబలకుండా అప్రమత్తంగా ఉండాలని వైద్యాధికారి బి.కిరణ్‌కుమార్ సిబ్బందికి ఆదేశించారు. స్థానిక ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో శనివారం ఆరోగ్య, ఆశా కార్యకర్తలతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వైద్యాధికారి మాట్లాడుతూ అంటువ్యాధులు ప్రబలకుండా చూడాలని, వ్యాధినిరోధక టీకాలు వేయించాలని, ప్రభుత్వాసుపత్రుల్లో ప్రసవాలు, క్షయవ్యాధిపై ప్రజలను చైతన్యవంతులను చేయాలని కోరారు. ఆరోగ్యవిస్తరణాధికారులు శివరామయ్య, వెంకటేశ్వర్లు, పీహెచ్‌ఎన్ మోహనమ్మ, సూపర్‌వైజర్ మునిస్వామి పాల్గొన్నారు.





పౌరసరఫరాల సంస్థ ఛైర్మన్ లింగారెడ్డి, ఎమ్మెల్సీ కత్తినరసింహారెడ్డి చేతుల మీదుగా ప్రశంసలు అందుకుంటున్న విద్యార్థినులు నాగహర్షిత, అనూష.. ప్రశంసాపత్రం, జ్ఞాపిక అందుకుంటున్న ఉపాధ్యాయుడు శ్రీనివాసులు

రాష్ట్రస్థాయి ప్రదర్శనకు ఎంపిక

ఖాజీపేట, న్యూస్‌టుడే : కడప నగరంలోని మున్సిపల్ ఉన్నత పాఠశాలలో జరిగిన 45వ జవహర్‌లాల్ నెహ్రూ విద్య, వైజ్ఞానిక ప్రదర్శనలో ఖాజీపేట టీచర్సు కాలనీలోని రెయిన్‌బో పాఠశాలలో 9వ తరగతి చదువుతున్న విద్యార్థినులు నాగహర్షిత, అనూష ప్రతిభ చూపి రాష్ట్రస్థాయి ప్రదర్శన పోటీలకు అర్హత సాధించినట్లు పాఠశాల యాజమాన్యం తెలిపింది. గణిత నమూనాలలో తార్కాన్ ఆలోచన అనే నమూనా రాష్ట్రస్థాయికి ఎంపికైంది. ఈ నమూనాకు గైడ్ టీచర్‌గా తవ్వా సుధాకర్‌రెడ్డి వ్యవహరించారు. రాష్ట్ర పౌరసరఫరాల సంస్థ ఛైర్మన్ మల్లేల లింగారెడ్డి, ఎమ్మెల్సీ కత్తినరసింహారెడ్డి చేతుల మీదుగా విద్యార్థినులకు ప్రశంసాపత్రాలు అందించారు. రాష్ట్రస్థాయి ప్రదర్శనకు ఎంపికైన విద్యార్థినులను పాఠశాల డైరెక్టరు టి.లీలావతి, ఉపాధ్యాయులు అభినందించారు.

చాపాడు : జవహర్‌లాల్ నెహ్రూ 45వ విజ్ఞాన, గణితశాస్త్ర, పరిసరాల ప్రదర్శన జిల్లాస్థాయిలో లక్ష్మిపేట జడ్పీ ఉన్నత పాఠశాల గణితశాస్త్ర ఉపాధ్యాయుడు దరిశ శ్రీనివాసులు రాష్ట్రస్థాయికి ఎంపికయ్యారు. ఈనెల 29, 30న కడపలో జరిగిన ప్రదర్శనలో గణిత విభాగం నుంచి 'వాస్తవ జీవితంలో సమితుల పాత్ర' అనే నమూనా ప్రాజెక్టు ప్రదర్శించారు. రాష్ట్ర పౌరసరఫరాల సంస్థ ఛైర్మన్ మల్లేల లింగారెడ్డి, ఎమ్మెల్సీ కత్తినరసింహారెడ్డి చేతుల మీదుగా అవార్డును అందుకున్నారు. జనవరి 3నుంచి నెల్లూరులో జరిగే రాష్ట్రస్థాయి విజ్ఞాన ప్రదర్శనలో శ్రీనివాసులు పాల్గొంటారని ప్రధానోపాధ్యాయుడు నరహరిశర్మ తెలిపారు.

చేనేత పింఛన్లు ఇవ్వకపోతే ధర్నా

గాంధీరోడ్డు (ప్రొద్దుటూరు గ్రామీణ), న్యూస్‌టుడే: ప్రొద్దుటూరు పురపాలక పరిధిలో మంజూరైన 77 చేనేత పింఛన్లను 2018 జనవరి 2వతేదీలోగా లబ్ధిదారులకు ఇవ్వకపోతే కలెక్టరేట్‌ను ముట్టడిచేస్తామని కాంగ్రెస్ నియోజకవర్గ బాధ్యుడు గొర్రె శ్రీనివాసులు హెచ్చరించారు. దీనిపై అఖిలపక్షం రాజకీయపార్టీల మద్దతుతో ధర్నా చేస్తామన్నారు. శనివారం స్థానిక కాంగ్రెస్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. మాజీ ఎమ్మెల్యే వరదరాజులురెడ్డి, ఎమ్మెల్యే రాచమల్లు ప్రసాదర్‌రెడ్డి మధ్య ఆధిపత్య పోరు వలన పింఛనుదారులకు అనవసరంగా రాజకీయ రంగు పూశారని విమర్శించారు. అధికారపార్టీకి వెన్నుదన్నుగా ఉన్న బీసీ వర్గాలకు పింఛన్లు ఇవ్వకుండా అడ్డుకోవడం సమంజసంకాదన్నారు. సమావేశంలో డీసీసీ కార్యదర్శి గోసంగి వెంకటసుబ్బారెడ్డి, పట్టణ పార్టీ అధ్యక్షుడు పీఎండీ నజీర్, ఓబయ్య, తదితరులు పాల్గొన్నారు.

ఉత్సాహంగా జోనల్‌స్థాయి ఆటల పోటీలు

వల్లూరు, న్యూస్‌టుడే : తోల్లగంగన్నపల్లె సమీపంలోని వేదాస్ పాఠశాలలో శనివారం జోనల్ స్థాయి ఫుట్‌బాల్, హ్యాండ్‌బాల్ పోటీలు నిర్వహించారు. హ్యాండ్‌బాల్ పోటీల్లో కడప నగరానికి చెందిన విద్యామందిరం పాఠశాల విద్యార్థులు బాల, బాలికల విభాగాల్లో ప్రతిభ చూపి ప్రథమ స్థానంలో నిలిచారు. నందిమండలం ఉన్నతపాఠశాల విద్యార్థులు బాలుర విభాగంలో, బాలికల విభాగంలో టక్కోలి ఉన్నత పాఠశాల విద్యార్థులు ద్వితీయ స్థానంలో నిలిచి బహుమతులు అందుకున్నారు. ఫుట్‌బాల్ పోటీల్లో బాలుర విభాగంలో కడప ప్రథమ, విజ్ఞాన్ పాఠశాల విద్యార్థులు ద్వితీయ, బాలికల విభాగంలో వల్లూరు ఉన్నత పాఠశాల విద్యార్థులు ప్రథమ, ఖాజీపేట ఉన్నతపాఠశాల విద్యార్థులు ద్వితీయ స్థానాల్లో నిలిచి బహుమతులు అందుకున్నారు.

నందిని క్లాత్ భవన నిర్మాణాలపై ఫిర్యాదు

ప్రొద్దుటూరు పురపాలిక న్యూస్‌టుడే: ప్రొద్దుటూరు శివాలయం సమీపంలో నిర్మిస్తున్న నందిని క్లాత్ మర్చంట్ వ్యాపార సముదాయ భవన నిర్మాణాలపై వైకాపా కౌన్సిల్ విపక్షనేత వంగనూరు మురళీధర్‌రెడ్డి శనివారం పురపాలిక మేనేజరు చండీ దేవసేనకు ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నిర్మిస్తున్న భవనాల స్థలం మిట్టపాపయ్య సత్రం ఎండోమెంటుకు సంబంధించిందన్నారు. నందిని క్లాత్ మర్చంట్ అసోసియేషన్‌కు లీజుకిచ్చారన్నారు. ఈ సంఘానికి ఛైర్మన్‌గా వ్యవహరిస్తున్న శివశంకర్‌రెడ్డి పేరుపై నిర్మాణాలకు అనుమతులెలా ఇస్తారని ఆయన ప్రశ్నించారు. ఏపీ ప్రభుత్వాన్ని, మున్సిపల్ శాఖ, దేవాదాయ, ధర్మాదాయ శాఖను మభ్యపెట్టి అనుమతులు తెచ్చుకున్నారు. దీనికి సహకరించిన అధికారులు, సదరు నిర్మాణాలపై వెంటనే చర్యలు తీసుకోవాలని ఆయన డిమాండు చేశారు.

ఆత్మ రామునికి గ్రామోత్సవం

మైదుకూరు రోడ్డు (ప్రొద్దుటూరు) న్యూస్‌టుడే: పట్టణంలోని అమ్మవారిశాల రోడ్డులోని బంగారు అంగళ్ల వీధిలో వెలసిన ఆత్మారామునికి గ్రామోత్సవం నిర్వహించారు. శనివారం ద్వాదశిని పురస్కరించుకుని పట్టణ పురవీధుల్లో శ్రీ రాముడు, సీతాదేవి, లక్ష్మణ విగ్రహాలకు గ్రామోత్సవం నిర్వహించారు.

చేనేత పింఛన్లపై వాగ్వాదం

◆ 2018-19 అంచనా బడ్జెట్ రూ.99 కోట్లు

ప్రొద్దుటూరు పురపాలిక న్యూస్‌టుడే: పట్టణంలో చేనేత పింఛనుదారుల ఎంపిక.. ఆపై వారికి పింఛన్లు పంపిణీ చేయని నేపథ్యంలో కొనసాగుతున్న ఆందోళనలపై శనివారం పురపాలిక సంఘం పాలకవర్గం సమావేశంలో కౌన్సిలర్ల మధ్య వాగ్వాదం చోటుచేసుకుంది. తెదేపా కౌన్సిలర్లు 77 చేనేత పింఛన్‌దారులను దొంగలు, మోసగాళ్లనడంతో వివాదం తలెత్తింది. దీనికి వైకాపా కౌన్సిలర్లు నిరసన వ్యక్తం చేస్తూ వారిని నిలదీశారు. దీంతో కమిషనరు, కౌన్సిలర్ల మధ్య మాటల యుద్ధం నడిచింది. ఛైర్మన్ రాజీనామా చేయాలంటూ వైకాపా సభ్యులు పట్టుబట్టారు. ఛైర్మన్ ఆసం రఘురామిరెడ్డి ఆధ్వర్యంలో ప్రొద్దుటూరు పురపాలక సంఘం కౌన్సిల్ సమావేశం ప్రారంభమైన వెంటనే కౌన్సిలరు రాచమల్లు రమాదేవి ప్రభుత్వం మంజూరు చేసిన 77 చేనేత పింఛన్లను ఎందుకు పంపిణీ చేయలేదని ప్రశ్నించారు. దీనిపై తెదేపా కౌన్సిలరు మార్కాపురం గణేష్‌బాబు జోక్యం చేసుకుంటూ ఆ 77 మంది చేనేత పింఛన్‌దారులు దొంగలు, మోసగాళ్లని బదులిచ్చారు. దీంతో పేదలైన చేనేత కార్మికులను నీచంగా మాట్లాడతారా అని వైకాపా కౌన్సిలర్లు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. తెదేపా ప్రభుత్వమే చేనేతలు అర్హులని పింఛన్లను మంజూరు చేసిన విషయాన్ని ఉప ఛైర్మన్ జబివుల్లా అన్నారు. తెదేపా నియోజకవర్గ నేత వరదరాజులురెడ్డి పింఛన్లను రద్దు చేయిస్తున్నారని కౌన్సిలరు రమాదేవి తెలిపారు. తన సంతకం లేకుండా పింఛన్లను మంజూరు చేయించడంతో క్లర్క్‌ను సస్పెండు చేయించామని ఛైర్మన్ ఆసం తెలిపారు. క్లర్క్‌ను సస్పెండు చేయడం సబబుకాదని, తొలుత ఛైర్మన్ రాజీనామా చేయాలని కౌన్సిలరు రమాదేవి డిమాండు చేశారు. ఆ తరువాత కమిషనరు బండి శేషన్న మాట్లాడుతూ 77 చేనేత పింఛన్లను పంపిణీ చేయడానికి ఉన్నతాధికారుల నుంచి నోటిమాటగా సమాచారం అందిందన్నారు. నవంబరు నెలలోనే పింఛన్లు ఎందుకివ్వలేదని కౌన్సిలరు రమాదేవి మళ్లీ కమిషనరును ప్రశ్నించారు. సాంకేతిక లోపాల వలన పింఛన్లను ఇవ్వలేక పోయామని కమిషనరు ఆమెకు బదులిచ్చారు. ఆ తరువాత మరో కౌన్సిలరు యామినీ మాట్లాడుతూ తన వార్డులో గత జన్మభూమి కార్యక్రమంలో అధికారులపై తెదేపా నేతలు దుర్భాషాలాడారని చెప్పారు. ఇదే పునరావృతమైతే ఊరుకునేదే లేదన్నారు. బియ్యం కార్డులకు అనేక మంది అర్హులున్నా ఇంత వరకు ఇవ్వలేదని ఆమె ప్రశ్నించారు.



చేనేత పింఛన్లపై ప్రశ్నిస్తున్న వైకాపా కౌన్సిలరు రాచమల్లు రమాదేవి



కౌన్సిలర్ సీతారామిరెడ్డి, కమిషనరు బండి శేషన్న మధ్య వాగ్వాదం

ఊరును కమిషనరు నాశనం చేశారు..

ప్రొద్దుటూరును కమిషనరు బండి శేషన్న నాశనం చేశారని కౌన్సిలరు సీతారామిరెడ్డి సభలో ధ్వజమెత్తారు. పురపాలక కార్యాలయం ఎదురుగా సీసీ దారిని రూ.18 లక్షలతో నిర్మించుకున్నా బిల్లులు ఇవ్వలేదన్నారు. ఎన్టీఆర్ సుజల వాటర్ ప్లాంట్ మంజూరైతే ఏర్పాటు చేయటానికి వీలుగా ఆక్రమించిన స్థలాన్ని ఖాళీ చేయించాలని ఎన్నిసార్లు కోరినా పట్టించుకోలేదన్నారు. కమిషనరుగా పనికి రారన్నారు. మీరు మాకొద్దు వెళ్లిపోండని కౌన్సిలరు గట్టిగా కోరారు. దీనికి కమిషనర్ స్పందిస్తూ 'ఇష్టమొచ్చినట్లు మాట్లాడితే సరిపోదు. నేను కూడా మాట్లాడగలను, మీరు లేఖ ఇస్తే ఈ ఊరు నుంచి వెళ్లిపోతా'నని ఆయన బదులిచ్చారు. నీ బెదిరింపులకు బెదిరిపోను వెళ్లిపో.. అని కమిషనరును కౌన్సిలరు డిమాండు చేశారు.

◆ 2018–19 అంచనా బడ్జెట్ రూ.99 కోట్లు

ప్రొద్దుటూరు పురపాలక సంఘం 2017-18 ప్రారంభ నిల్వ రూ. 3,85,31,859. సవరించిన బడ్జెట్ రూ. 3,85,31,859. 2018-19 బడ్జెట్ అంచనా రూ. 9,21,64,155. ప్రారంభ నిల్వ 2017-18 వసూలు చేసినది రూ. 95,33,92,179. సవరించిన బడ్జెటు రూ. 83,46,80,000. 2018-19 అంచనాల బడ్జెట్ రూ. 99,03,56,200 అని అధికారులు వెల్లడించారు.

బాధితుడికి పరామర్శ

ప్రొద్దుటూరు నేరవార్తలు: శిరస్త్రాణం ధరించకుండా ద్విచక్ర వాహనాన్ని నడుపుతున్నారనే కారణంతో చాపాడు ఎస్సై శివశంకర్ చేసిన దాడిలో గాయపడి స్థానిక జిల్లా ప్రభుత్వాసుపత్రిలో చికిత్స పొందుతున్న మాచనూరు సుధీర్‌ను శనివారం మైదుకూరు ఎమ్మెల్యే రఘురామిరెడ్డి పరామర్శించారు. జరిగిన ఘటనపై ఆయన బాధితుడి నుంచి వివరాలు అడిగి తెలుసుకున్నారు. బాధ్యులపై ఉన్నతాధికారులు చర్యలు తీసుకోవాలని ఆయన కోరారు.



పరామర్శిస్తున్న ఎమ్మెల్యే రఘురామిరెడ్డి

పుస్తకాల బహూకరణ

వైఎంఆర్ కాలనీ (ప్రొద్దుటూరు), న్యూస్‌టుడే: స్థానిక శ్రీ గీతాశ్రమంలోని వేంకటేశ్వర డిగ్రీ కళాశాలకు శనివారం ఇస్కాన్ సంస్థ వారు 60 భాగవతం, భగవద్గీత పుస్తకాలను అందించారు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపల్ హరినారాయణ మాట్లాడారు. విద్యార్థుల కోసం ఇస్కాన్ వారు కళాశాలకు పుస్తకాలు అందించటం సంతోషంగా ఉందన్నారు. విద్యార్థుల్లో ఆధ్యాత్మిక చింతన, మానవీయ విలువలు, ఏకాగ్రత, పనిమీద అంకిత భావం పెంపొందించటానికి అవి ఎంతగానో ఉపయోగపడతాయని పేర్కొన్నారు. దీంతోపాటు ఉన్నత విలువలు పెరుగుతాయని చెప్పారు. ఈ సందర్భంగా ఆయన ఇస్కాన్ సంస్థకు కృతజ్ఞతలు తెలిపారు.



పుస్తకాలు అందుకుంటున్న ప్రిన్సిపల్ హరినారాయణ

చేనేత పింఛన్‌దారులను మోసగాళ్లంటారా..?

ప్రొద్దుటూరు పురపాలిక న్యూస్‌టుడే: 'ప్రభుత్వం మంజూరు చేసిన 77 మంది చేనేత పింఛన్‌దారులు దొంగలని, మోసగాళ్లని మాజీ ఎమ్మెల్యే వరదరాజులురెడ్డి వర్గానికి చెందిన తెదేపా కౌన్సిలర్లు అనడం సబబుగా లేదు. 2019 ఎన్నికల్లో తెదేపా, వరద, కౌన్సిలర్లకు రాజకీయ ఘోరీ కడ్తా'రని ఎమ్మెల్యే రాచమల్లు శివప్రసాద్‌రెడ్డి ధ్వజమెత్తారు. మూడు నెలలుగా పంపిణీ చేయని చేనేత పింఛన్లకు సంబంధించిన డబ్బును లబ్ధిదారులకు ఇవ్వాలని కోరుతూ ఎమ్మెల్యే శివప్రసాద్‌రెడ్డి పురపాలిక సంఘం కార్యాలయం ఎదుట చేపట్టిన దీక్ష శనివారంతో మూడో రోజుకు చేరింది. ఆడిటరు సాధు గోపాలకృష్ణ ఎమ్మెల్యేకు సంఘీభావం తెలిపారు. అనంతరం సాయంత్రం ఆయన ఎమ్మెల్యేకు నిమ్మరసం ఇచ్చి దీక్షను విరమింపజేశారు.

- చేనేతలంటే అంతా అలుసా..?

మాజీ ఎమ్మెల్యే వరదరాజులురెడ్డి, ఈయన సోదరుడు మాజీ ఎంపీపీ రాఘవరెడ్డికి చేనేతలంటే చిన్నచూపని ఎమ్మెల్యే శివప్రసాద్‌రెడ్డి ఆరోపించారు. వీరు గతంలో చేనేతలను చాలా నిర్లక్ష్యంగా మాట్లాడరన్నారు. శనివారం కౌన్సిల్ సమావేశంలో చేనేతలను మోసగాళ్లని, దొంగలని వరదరాజులురెడ్డే తెదేపా కౌన్సిలర్లతో మాట్లాడించారన్నారు. గతంలో ఎంపీపీగా ఉన్నప్పుడు రాఘవరెడ్డిని చేనేతలు వెళ్లి రుణాలు అడిగితే, మగ్గం నేసే మీకెందుకు రుణాలని, రంగు నీళ్లు (సారా), రంగుబువ్వ (బిర్యానీ) ఉంటే చాలు కదా అని వ్యంగ్యంగా కించపరచారన్నారు. సోదరుడి కంటే అన్న వరద రెండాకులు ఎక్కువే ఉన్నారని పేర్కొన్నారు. ఉప్పర కులస్తులను కించపరిచి ఆపై వరద వారికి క్షమాపణ చెప్పిన విషయాన్ని గుర్తు చేశారు. 2019 ఎన్నికల తరువాత వరద ప్రభుత్వంలో ఉంటే తాను రాజకీయం చేయనని ఎమ్మెల్యే పేర్కొన్నారు. 77 మంది చేనేత పింఛన్లల్లో ఏ ఒకరికీ పంపిణీ చేసినా ఆ మరుక్షణమే తాను దీక్ష విరమిస్తానన్నారు. జనవరి ఒకటిన కూడా దీక్ష చేస్తానని ఆయన వెల్లడించారు.

పోలీసు సేవల కొరకు 100



మాంసం ధరలు

	కిలో (రూ)
మటన్	420
చికెన్	150
చికెన్ స్కిన్‌లెస్	160
నాటుకోడి మాంసం	320
100 గుడ్లు	500
చేపలు	130

తెరపై ఈనాడు

బీవీఎస్ : ఆక్సిజన్, **వెంకటేశ్వర :** ఎంసీఏ **సుధ :**హలో **అర్చన :** జై లవకుశ, **ఆరవేటి :** ప్రాజెక్ట్ **శ్రీసాయిరాజేశ్వరి సినీహబ్ :** ఒక్క క్షణం, జుమన్‌జి, 2 కంట్రీస్

ప్రొద్దుటూరు

అత్యుత్సాహం చూపితే కేసులే

ప్రొద్దుటూరు నేరవార్తలు, న్యూస్‌టుడే : నూతన సంవత్సర వేడుకలను ప్రశాంత వాతావరణంలో జరుపుకోవాలని పట్టణ సి.ఐ.లు సదాశివయ్య, ఓబులేసు, వెంకటశివారెడ్డిలు కోరారు. ఆదివారం డిసెంబరు 31వతేదీ రాత్రి ఎవరైనా మద్యం తాగి రోడ్లపై అల్లర్లకు పాల్పడితే కేసులు నమోదు చేస్తామని హెచ్చరించారు. పట్టణ పరిసర ప్రాంతాల్లో 20 పోలీసు ప్రత్యేక బృందాలు తిరుగుతుంటాయని నిరంతరం తనిఖీలు నిర్వహిస్తుంటామన్నారు. మద్యం తాగి అల్లర్లకు పాల్పడినా, ద్విచక్రవాహనాలపై కేకలు వేస్తూ తిరిగినా చర్యలు తప్పవని వారు హెచ్చరించారు.

కాలమానిని విడుదల

ప్రొద్దుటూరు పురపాలిక న్యూస్‌టుడే: సగర సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షుడు మాదాసు మురళి నూతన సంవత్సర 2018 కాలమానిని శనివారం విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బీసీ-ఏలో ఉప్పర్లను చేర్చాలని ప్రభుత్వాన్ని డిమాండు చేశారు. పంజగల పెద్ద చంద్రాయుడు, పేట రమణ, రామలింగయ్య, పార్థసారధి, వేంకటేష్, శ్రీను, వీరభద్ర, నాగేశ్వర్రావు, విశ్వనాథ్, నరసింహ, చంద్రాయుడు పాల్గొన్నారు.

✧ బీసీ ప్రజా చైతన్య సమాఖ్య ఆధ్వర్యంలో ఆ సమాఖ్య అధ్యక్ష, కార్యదర్శులు సందు శివనారాయణ, బొర్ర రామాంజనేయులు 2018 కాలమానిని శనివారం విడుదల చేశారు. అనంతరం వారు మాట్లాడుతూ రాబోవు సంవత్సరంలో బీసీలందరూ అభివృద్ధి పథంలో నడవాలని వారు ఆకాంక్షించారు. సుబ్బరామయ్య, చెంద్రాయుడు, భాస్కర్రావు, జయప్రకాష్, వేంకటకృష్ణయ్య, పుల్లయ్య, సంటెయ్య, శంకర్, లక్ష్మీనారాయణ, దేవానంద్, జయరాం పాల్గొన్నారు.

రక్షిత నీటి పథకాలు.. నిరుపయోగం

స్వచ్ఛమైన నీరు ఎక్కడ

రాజుపాలెం, న్యూస్‌టుడే: ప్రభుత్వం ప్రజల దాహార్తిని తీర్చటానికి లక్షలు నిధులు వెచ్చించి రక్షిత నీటి ట్యాంకులు, గొట్టపుమార్గాలు ఏర్పాటు చేసింది. వీటి ఉద్దేశం మంచిదే అయినా ప్రజలకు స్వచ్ఛమైన తాగునీరు అందించలేని పరిస్థితి. గొట్టపుబావుల నుంచి నేరుగా ట్యాంకులకు నీటిని నింపకుండా చాలా గ్రామాల్లో సరఫరా చేస్తున్నారు. ప్రభుత్వ నిబంధనల ప్రకారం ట్యాంకుకు నీటిని నింపిన తరువాత అందులో బ్లీచింగు, కోర్లినేషన్ అనంతరం గొట్టాల ద్వారా ప్రజలకు అందించాల్సి ఉంది. అలాగే 15 రోజులకు ఒకసారి నీటి ట్యాంకును పరిశుభ్రంగా చేయాలి.

ఇలా బ్లీచింగు, పరిశుభ్రం చేసిన అనంతరం అక్కడ నీటి ట్యాంకు వద్ద స్తంభానికి తేదీలు రాయాలి. అయినా ఎవరూ తేదీలను రాయటం లేదు. తేదీలు నమోదు చేస్తే ప్రజలు ప్రశ్నించే అవకాశం ఉండటంతో నెల, రెండు నెలలు, ఏకంగా ఏడాదికి కూడా నీటి ట్యాంకులు శుభ్రం చేయలేని పరిస్థితి. దీంతో చాలా గ్రామాల్లో గొట్టాలు కూడా మురుగునీటిలో లాగారు. దీంతో గొట్టాలకు చిల్లులు పడినా ఎవరూ పట్టించుకోవటంలేదు. మండలంలోని 15 గ్రామాల పంచాయతీల్లో 24 రక్షిత నీటి ట్యాంకులున్నాయి. వాటిలో టంగుటూరు, తొండలదిన్నె, కొప్రపాడు గ్రామాల్లో ట్యాంకులు నిరుపయోగంగా ఉన్నాయి. ఆగ్రామాల్లో నీటిని నేరుగా ఇళ్లకు సరఫరా చేస్తున్నారు. ఇతర గ్రామాల్లో కూడా మొక్కుబడిగా బ్లీచింగు, కోర్లినేషన్ చేస్తున్నారు. నీటిలో కలిపిన తరువాత గంట తరువాత సరఫరా చేయాల్సి ఉంది. అయినా ఆ పని చేయడం లేదని అనేకులు విమర్శిస్తున్నారు. మండలంలో 87 చేతి పంపులున్నాయి. రాష్ట్ర పంచాయతీ శాఖ మంత్రి నారా లోకేష్ తప్పనిసరిగా ట్యాంకుల శుభ్రత, నీటిని కోర్లినేషన్ చేయాలని ఆదేశాలు ఇచ్చినా అధికారులు పట్టించుకోవటంలేదు. ఈ విషయంపై ఆర్‌డబ్ల్యూఎస్ ఏఈ భరత్‌రెడ్డి దృష్టికి తీసుకెళ్లగా తాము పంచాయతీ కార్యదర్శులకు సూచించామని వారు వాటిని అమలు చేయాల్సి ఉందన్నారు. రక్షిత నీటిట్యాంకులను అనుసంధానించి ప్రైవేటు కంపెనీల ద్వారా నీటిని సరఫరా చేసేందుకు జీవో త్వరలో వచ్చే అవకాశం ఉందన్నారు. దీంతో ప్రజలకు మంచి స్వచ్ఛమైన నీరు అందే అవకాశం ఉందన్నారు.



టంగుటూరులో నిరుపయోగంగా నీటిట్యాంకు



కోర్లినేషన్ చేసిన నీటిట్యాంకు వద్ద తేదీ ఏదీ



సుబ్బారెడ్డిని సన్మానిస్తున్న స్టెప్ సీఈవో

సేవా కార్యక్రమాలతో గుర్తింపు

ప్రొద్దుటూరు నేరవార్తలు, న్యూస్‌టుడే : స్వామి వివేకానందను ఆదర్శంగా తీసుకుని ప్రతిఒక్కరూ సేవా గుణాన్ని అలవరుచుకోవాలని స్టెప్ సీఈవో మమత తెలిపారు. శనివారం కడపలోని రాయచోటి రోడ్డులోని భారత్ ఇంజినీరింగు కళాశాలలో ఏర్పాటుచేసిన యువ మహోత్సవ్ కార్యక్రమంలో ఆమె మాట్లాడినట్లు సిర్డ్ సొసైటీ అధ్యక్షుడు సుబ్బారెడ్డి తెలిపారు. సమాజ సేవా కార్యక్రమాల్లో చురుగ్గా పాల్గొని సమాజంలో సేవలందిస్తున్న తనను సీఈవో మమత సన్మానించారని తెలిపారు. ఆయనకు శాలువా కప్పి జ్ఞాపికతో సత్కరించారు.

పాఠశాలల్లో నూతన సంవత్సర వేడుకలు

వైఎంఆర్ కాలనీ (ప్రొద్దుటూరు), న్యూస్‌టుడే: స్థానిక నెహ్రూరోడ్డులోని గీతాంజలి పాఠశాలలో నూతన సంవత్సర వేడుకలు శనివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కేక్ కోసి విద్యార్థులకు పంచి సంబరాలు చేసుకున్నారు. అనంతరం పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు సూర్యకుమారి మాట్లాడారు. నూతన సంవత్సరంలోకి అడుగు పెడుతున్న సందర్భంగా విద్యార్థులు చక్కగా చదివి ఉత్తమ ఫలితాలు సాధించేందుకు కృషి చేయాలని తెలిపారు. నూతన ఏడాదిలో ప్రతి ఒక్కరూ ఆరోగ్యంగా, సంతోషంగా ఉండాలని కోరారు. శివరామిరెడ్డి, ఉపాధ్యాయునులు, విద్యార్థులు పాల్గొన్నారు.

★ వైఎంఆర్ కాలనీలోని రవీంద్ర భారతి పాఠశాలలో నూతన సంవత్సర వేడుకలను నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రిన్సిపల్ రాజశేఖర్ మాట్లాడారు.

ఉద్యోగ అన్వేషణ మార్గాలపై అవగాహన

వైఎంఆర్ కాలనీ (ప్రొద్దుటూరు), న్యూస్‌టుడే: స్థానిక వాగ్దేవి ఇంజినీరింగు కళాశాలలో శనివారం ఉద్యోగ అన్వేషణ మార్గాలు అనే అంశంపై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా సాఫ్ట్‌వేర్ ఇంజినీరు శ్రావణి హాజరై మాట్లాడారు. మారుతున్న ప్రాధమ్యాలు, అవసరాల నేపథ్యంలో కంపెనీలు అభ్యర్థుల నుంచి అకడమిక్‌తోపాటు ఇతర నైపుణ్యాలను కూడా కోరుకుంటున్నాయని పేర్కొన్నారు. కమ్యూనికేషన్, పీపుల్ స్కిల్స్, ఇంటర్ పర్సనల్ స్కిల్స్ పెంచుకునేందుకు కృషి చేయాలని తెలిపారు. కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ జగదీశ్వర్‌రెడ్డి, ఈసీఈ హెచ్‌వోడీ సిద్ధేశ్వర రెడ్డి, సుకుమార్‌రెడ్డి, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

పులివెందుల

జనవరి 1న సాంస్కృతిక కార్యక్రమాలు

పులివెందుల గ్రామీణ, న్యూస్‌టుడే: పులివెందుల శిల్పారామంలో జనవరి 1వ తేదీన సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు బాధ్య పరిపాలనాధికారి సుధాకర్ శనివారం తెలిపారు. నూతన సంవత్సర వేడుకల సందర్భంగా సాయంత్రం స్థానిక నాగార్జున ఉన్నత పాఠశాలకు చెందిన విద్యార్థుల సౌజన్యంతో నృత్య ప్రదర్శనలు ఉంటాయని చెప్పారు.

బ్యాంకు రుణాలపై అవగాహన



మాట్లాడుతున్న మేనేజర్ నాగముని

బాలతిమ్మయ్యగారిపల్లె(చక్రాయపేట), న్యూస్‌టుడే: మండల పరిధిలోని బాలతిమ్మయ్యగారిపల్లెలో బ్యాంకు రుణాలపై అవగాహన సదస్సు నిర్వహించారు. శనివారం ఈ కార్యక్రమం ఆంధ్రప్రగతి గ్రామీణబ్యాంక్ మేనేజర్ నాగముణి ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా మేనేజర్ మాట్లాడుతూ ఆర్థిక అక్షరాస్యత గురించి వివరించారు. రుణాలు తీసుకున్న వారు సకాలంలో చెల్లించాలన్నారు. కార్యక్రమంలో ఏపీఎం వీరాంజనేయులు పాల్గొన్నారు.

సీఎం పర్యటనను విజయవంతం చేయాలి

రాష్ట్ర శాసనమండలి మాజీ ఉపాధ్యక్షుడు సతీష్‌రెడ్డి



తెదేపా శ్రేణులతో చర్చిస్తున్న రాష్ట్ర శాసనమండలి మాజీ ఉపాధ్యక్షుడు సతీష్‌రెడ్డి



పీబీఆర్‌లోకి విడుదలవుతున్న కృష్ణాజలాలను పరిశీలిస్తున్న చీఫ్ ఇంజనీరు


పులివెందుల, న్యూస్‌టుడే: వచ్చే ఏడాది జనవరి 3న పులివెందులలో తలపెట్టిన ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడి పర్యటనను విజయవంతం చేయాలని రాష్ట్ర శాసనమండలి మాజీ ఉపాధ్యక్షుడు సతీష్‌రెడ్డి పిలుపునిచ్చారు. గండికోట-పీబీఆర్ ఎత్తిపోతల పథకాల నుంచి కృష్ణాజలాలు విడుదలయ్యే ప్రాంతంలో పైలాన్‌ను ప్రారంభించి నేరుగా హెలీకాప్టర్ ద్వారా స్థానిక ధ్యాన్‌చంద్ క్రీడామైదానంలో నిర్వహించబోయే జన్మభూమి-మాఊరు కార్యక్రమానికి ముఖ్యమంత్రి హాజరవుతారని ఆయన పేర్కొన్నారు. ఈ నేపథ్యంలో ఇక్కడ నిర్వహించబోయే ముఖ్యమంత్రి బహిరంగసభ ఏర్పాట్లను శనివారం ఆయన పరిశీలించారు. కార్యక్రమంలో రాయలసీమ తెదేపా నాయకత్వ శిక్షణ శిబిరం డైరెక్టర్ రాంగోపాల్‌రెడ్డి, మార్కెట్‌యార్డు ఛైర్మన్ తూగుట్ల. రాఘవరెడ్డి, ప్రభుత్వ ప్రాంతీయ ఆసుపత్రి అభివృద్ధి మండలి కమిటీ ఛైర్మన్ నంద్యాలహేమాద్రిరెడ్డి, తెదేపా పట్టణ అధ్యక్షుడు మహబూబ్‌బాషా, తెలుగు యువత జిల్లా ఉపాధ్యక్షుడు భాస్కర్‌రెడ్డి, కౌన్సిలర్ నాగరాజు, తెదేపా పట్టణ మాజీ అధ్యక్షుడు వెంకట్రామిరెడ్డి, మార్కెట్‌యార్డు మాజీ ఛైర్మన్ తూగుట్ల. మధుసూదన్‌రెడ్డి, నాయకుడు పుచ్చాప్రసాద్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

◆ ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు పర్యటన ఏర్పాట్లు పకడ్బందీగా చేయాలని కలెక్టర్ బాబూరావు అధికారులకు సూచించారు. జనవరి 3న పులివెందులలోని ద్యాన్‌చంద్ క్రీడామైదానంలో నిర్వహించబోయే జన్మభూమి-మా ఊరు కార్యక్రమానికి ముఖ్యమంత్రి విచ్చేయుచున్న నేపథ్యంలో శనివారం ఏర్పాట్లను ఎస్పీ బాబుజీతో కలసి ఆయన పరిశీలించారు. కార్యక్రమంలో ఏఎస్పీ కృష్ణారావు, తహసీల్దార్లు తదితరులు పాల్గొన్నారు.

లింగాల : రూ. 1350 కోట్ల వ్యయంతో చేపట్టిన గండికోట-పీబీఆర్ ఎత్తిపోతల పథకాన్ని జాతికి అంకితం చేసేందుకు ముఖ్యమంత్రి నారాచంద్రబాబునాయుడు జనవరి 3వ తేదీన పార్నపల్లె వస్తున్నారని పర్యటనను విజయవంతం చేయడానికి అన్నిశాఖల సమన్వయంతో ముందుకు వెళతామని జలవనరులశాఖ చీఫ్ ఇంజినీరు వరదరాజులు పేర్కొన్నారు. శనివారం ఆయన గండికోట నుంచి పీబీఆర్‌లోకి చేరుతున్న కృష్ణాజలాలను పరిశీలించిన అనంతరం విలేకర్లతో మాట్లాడారు. సింహాద్రిపురం జడ్పీటీసీ సభ్యుడు పోరెడ్డి ప్రభాకరరెడ్డి, మైనర్ ఇరిగేషన్ ఈఈ వెంకట్రామయ్య, ఏఈ వరప్రసాదరెడ్డి పాల్గొన్నారు.

◆ ముఖ్యమంత్రి చంద్రబాబు పర్యటన సందర్భంగా తీసుకోవాల్సిన భద్రతా ఏర్పాట్లను శనివారం ఎస్పీ అట్టాడా బాపూజీ పరిశీలించారు. పులివెందుల ఏఎస్పీ కృష్ణారావుతో కలిసి సమీప కొండలో హెలిప్యాడ్‌ను పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు. ఇన్‌ఛార్జ్ డీఎస్పీ కోలారుకృష్ణ, పులివెందుల గ్రామీణ సీఐ రామకృష్ణుడు, ఎస్సై మల్లికార్జునరెడ్డి, తెదేపా నాయకులు పుల్లానాయుడు, బాబు, వెంకటనాయుడు పాల్గొన్నారు.

వినియోగంలోకి మరుగుదొడ్లు



మరమ్మతులు చేయించడంతో వినియోగంలోకి వచ్చిన మరుగుదొడ్లు

నల్లపురెడ్డిపల్లె(పులివెందుల గ్రామీణ), న్యూస్‌టుడే: నల్లపురెడ్డిపల్లె జడ్పీ ఉన్నత పాఠశాలలో 400 మంది వరకు విద్యార్థులు చదువుతున్నారు. విద్యార్థినులు ఉపయోగించే మరుగుదొడ్లు మరమ్మతులకు గురవడంతో వినియోగించేందుకు వీలు లేక ఇబ్బందులు పడేవారు. ఈ విషయంలో తెలుసుకున్న ఎంపీ వైఎస్ అవినాష్‌రెడ్డి రూ. లక్ష విరాళం అందజేసిన విషయం విధితమే. ఈ మొత్తంతో ప్రధానోపాధ్యాయుడు మహేశ్వరరెడ్డి మరుగుదొడ్లకు మరమ్మతులు చేయించడంతోపాటు టైల్స్ అతికించి నూతనంగా ఉండేలా చర్యలు తీసుకున్నారు. అలాగే విద్యార్థినులు చేతులు శుభ్రం చేసుకునేందుకు రసాయనాలను కూడా ఏర్పాటు చేయించారు. అలాగే బాలురు ఉపయోగించే మరుగుదొడ్లను కూడా మరమ్మతులు చేయించారు.

బాధ్య పరిపాలనాధికారిగా సుధాకర్

పులివెందుల గ్రామీణ, న్యూస్‌టుడే: పులివెందుల శిల్పారామం బాధ్య పరిపాలనాధికారిగా సుధాకర్ బాధ్యతలు చేపట్టారు. ఇక్కడ పరిపాలనాధికారిగా పని చేస్తున్న గణేష్ రాజీనామా చేశారు. ఇక్కడే పర్యవేక్షకుడిగా విధులు నిర్వహిస్తున్న సుధాకర్‌కు పరిపాలనాధికారి బాధ్యతలు అప్పగించారు. శిల్పారామం ఆదాయాన్ని పెంచేందుకు మార్గాలను అన్వేషించడంతోపాటు సందర్శకులకు ఎటువంటి ఇబ్బందులు కూడా చూస్తామని ఆయన 'న్యూస్‌టుడే'కి చెప్పారు.

అంజన్న సేవలో తెరాస నాయకులు

చక్రాయపేట : మండలంలోని గండి క్షేత్రంలో వెలసిన అంజన్న ఆలయంలో శనివారం తెలంగాణ రాష్ట్రం సికింద్రాబాద్ జిల్లా బోయిన్‌పల్లెకు చెందిన తెరాస నాయకులు సదా. నరసింహారెడ్డి, అనంతరెడ్డి, వాకిటి బుచ్చిరెడ్డిల కుటుంబసభ్యులు శనివారం ఆంజనేయస్వామిని దర్శించుకున్నారు. అనంతరం ఆలయ సిబ్బంది వారికి ఆలయ చరిత్ర, గండిక్షేత్రం విశేషాలను వివరించారు. ఆలయ ఈవో వారికి తీర్థప్రసాదాలను అందజేశారు.

శాకాహారంతో సంపూర్ణ ఆరోగ్యం



వేంపల్లెలో ర్యాలీ నిర్వహిస్తున్న ధ్యాన బృందం ప్రతినిధులు

వేంపల్లె, న్యూస్‌టుడే: శాకాహారంతో సంపూర్ణ ఆరోగ్యం సిద్ధిస్తుందని వేదవ్యాస ఫిరమిడ్ ధ్యాన కేంద్రాల జిల్లా ఇన్‌ఛార్జి ఓబయ్య అన్నారు. వేంపల్లెలో శనివారం అహింసా, శాంతి సద్భావనా ర్యాలీ నిర్వహించారు. ఇక్కడి అమ్మవారిశాల నుంచి ప్రారంభమైన ఈ ర్యాలీ గాంధీ రోడ్డు, కడప రోడ్డు, ఆర్టీసీ బస్టాండు, కాపువీధి మీదుగా సాగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ ఒత్తిడిని అధిగమించేందుకు రోజూ కనీసం గంట అయినా ధ్యానం చేయాలన్నారు. శాకాహారంతో మంచి జీవన ప్రమాణాలు మెరుగవుతాయని తెలిపారు. కార్యక్రమంలో వేంపల్లె వేదవ్యాస ఫిరమిడ్ ధ్యాన కేంద్రం నిర్వాహకుడు వడ్లకుంట సూర్యప్రకాశరావు, ప్రతినిధులు మేడా శ్రీనివాసులు, వడ్లకుంట సతీష్, ప్రభాకర్‌నాయుడు తదితరులు పాల్గొన్నారు.

తెదేపాలో పలువురి చేరిక

వేముల, న్యూస్‌టుడే: వేములకు చెందిన పలువురు శనివారం రాత్రి శాసనమండలి మాజీ ఉపాధ్యక్షుడు సతీష్‌రెడ్డి సమక్షంలో తెదేపాలో చేరారు. గ్రామానికి చెందిన గంగాధర, రవి, సుధాకర్‌లకు తెదేపా కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా సతీష్‌రెడ్డి మాట్లాడుతూ పార్టీ కోసం కృషి చేసే వారికి సముచితస్థానం ఉంటుందని తెలిపారు. ప్రతి కార్యకర్తకు న్యాయం చేసేందుకు చర్యలు తీసుకుంటామన్నారు. ప్రభుత్వ ఆసుపత్రి అభివృద్ధి కమిటీ ఛైర్మన్ సత్యమారెడ్డి మాట్లాడుతూ లింగాల కుడికాలువ ద్వారా వేముల నాయుని, కొత్తచెరువులకు నీటిని నింపాలని కోరారు. ఇందుకు స్పందించిన సతీష్‌రెడ్డి మార్చినెలలో చెరువులకు నీటిని నింపేందుకు చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో మార్కెట్‌యార్డు ఛైర్మన్ రాఘవరెడ్డి, జిల్లా తెదేపా కార్యదర్శి ఓబుల్‌రెడ్డియాదవ్ ఉన్నారు.

కష్టపడే వారికే గుర్తింపు

వేంపల్లె : తెదేపాలో కష్టపడ్డ వారికే మంచి గుర్తింపు ఉంటుందని శాసనమండలి మాజీ ఉపాధ్యక్షుడు ఎస్. వి. సతీష్‌కుమార్‌రెడ్డి అన్నారు. శనివారం రాత్రి పులివెందుల మార్కెట్ కమిటీ ఛైర్మన్ తూగుట్ల రాఘవరెడ్డి, వైస్ ఛైర్మన్ దొంతు సుబ్బారావులు సతీష్‌ను కలిసి శాలువతో సత్కరించి అభినందనలు తెలిపారు. తమపై నమ్మకంతో రెండోసారి మార్కెట్ కమిటీ ఛైర్మన్, వైస్ ఛైర్మన్‌గా నియమించినందుకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా సతీష్‌రెడ్డి మాట్లాడుతూ తెదేపాకు కార్యకర్తలే మూలస్తంబాలన్నారు. కార్యక్రమంలో రాష్ట్ర తెదేపా మైనార్టీ సెల్ మాజీ కార్యదర్శి ఎస్ఎండీ షబ్బీర్, నీటి సంఘం అధ్యక్షుడు రామచంద్రారెడ్డి, గండిదేవస్థాన పాలకమండలి అధ్యక్షుడు రాజారావు తదితరులు పాల్గొన్నారు.

పులివెందులలో మార్కెట్ ధరలు (నిన్నటివి)



రకాలు	కిలో (రూ॥)
టమోట	5
ఉల్లిగడ్డలు	40
బంగాళదుంపలు	20
బెండకాయలు	30
వంకాయలు	20
క్యారెట్	60
ముల్లంగి	30
మిరపకాయలు	30
కాకర	40
చిక్కుడు	40
బీన్స్	30
మటిక్కాయలు	40
బీట్రూట్	40

మాంసం ధరలు



	కిలో (రూ)
మటన్	420
స్కిన్‌లెస్ (చికెన్)	180
100 గుడ్లు	380
డజను	54
చేపలు	100

తెరపై ఈనాడు

సుజాత : హలో
శ్రీనివాస: 2 కంట్రీస్ ,
లక్ష్మి : ఒక్కక్షణం
మారుతీ :ఎంసీఏ (మిడిల్ క్లాస్ అబ్బాయ్)
వేంపల్లె :
వేంకటేశ్వర- ఎంసిఎ,
తిరుమల - 2 కంట్రీస్,
నూర్జహాన్ - హలో

ఉత్తమ పనితీరుతోనే గుర్తింపు



స్వర్ణలతను సన్మానిస్తున్న వైద్య సిబ్బంది

సింహాద్రిపురం, న్యూస్‌టుడే: ఉత్తమ పనితీరుతోనే గుర్తింపు లభిస్తుందని కోవరంగుట్టపల్లె ఆరోగ్య కేంద్రం వైద్యురాలు ప్రియాంక అన్నారు. శనివారం ఆరోగ్య కేంద్రం సూపర్‌వైజరు స్వర్ణలత పదవీవిరమణ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఆమె మాట్లాడారు. అనంతరం స్వర్ణలతను సన్మానించారు. కార్యక్రమంలో ఆరోగ్య కేంద్రం వైద్య సిబ్బందితోపాటు గ్రామస్థులు పాల్గొన్నారు.

నల్లపురెడ్డిపల్లె(పులివెందుల గ్రామీణ), న్యూస్‌టుడే: పాఠశాల సహాయకురాలిగా రామశివమ్మ సేవలు మరువలేనివని ప్రధానోపాధ్యాయుడు మహేశ్వరరెడ్డి కొనియాడారు. శనివారం నల్లపురెడ్డిపల్లె జడ్పీ ఉన్నత పాఠశాలలో పదవీవిరమణ పొందిన సందర్భంగా ఆమెకు సన్మాన కార్యక్రమం నిర్వహించారు.

విద్యుత్తు చౌర్యాన్ని అరికట్టాలి

లింగాల, న్యూస్‌టుడే: గృహాసరాల పరిధిలో విద్యుత్తు చౌర్యాన్ని అరికట్టాలని... వంద శాతం బిల్లుల చెల్లింపులు జరగాలని కడప ఏపీఎస్పీడీసీఎల్ ఏస్ఈ శివప్రసాదరెడ్డి పేర్కొన్నారు. శనివారం ఆయన ముఖ్యమంత్రి పర్యటన నేపథ్యంలో పార్నపల్లె వచ్చిన విద్యుత్తు ఉపకేంద్రాలను తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యుత్తు చౌర్యం చేస్తూ పట్టుబడితే కేసులు నమోదు చేయడం జరుగుతుందన్నారు. పార్నపల్లె, వెలిదండ్ల, లింగాల విద్యుత్తు ఉపకేంద్రాలతోపాటు లింగాల 132 విద్యుత్తు ఉపకేంద్రాన్ని ఏస్ఈ తనిఖీ చేశారు.



లింగాలలో 132 విద్యుత్తు ఉపకేంద్రాన్ని తనిఖీ చేస్తున్న ట్రాన్స్‌కో ఏస్ఈ గోపాల్‌రెడ్డి

పులివెందుల

అంకితభావంతోనే గుర్తింపు

కోమన్నూతల (లింగాల), న్యూస్‌టుడే: ప్రభుత్వ ఉపాధ్యాయులు ఎక్కడ పని చేసినా అంకిత భావంతో పని చేసినప్పుడే ప్రజల్లో మంచి గుర్తింపు ఉంటుందని ఎంపీపీ పీవీసుబ్బారెడ్డి అన్నారు. కోమన్నూతల ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయుడు సాంబశివారెడ్డి పదవీవిరమణ పురస్కరించుకొని ఏర్పాటు చేసిన సభలో ఆయన మాట్లాడారు. జడ్పీటీసీ సభ్యురాలు అనసూయమ్మ మట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలకు ఆదరణ పొందాలంటే ఉపాధ్యాయుల పాత్ర కీలకమన్నారు. ఉపాధ్యాయుడు జగదీశ్‌రెడ్డి, గ్రామస్థులు పాల్గొన్నారు.

హిమకుంట్ల విద్యార్థినికి బహుమతి

సింహాద్రిపురం, న్యూస్‌టుడే: ప్రొద్దుటూరులో రామాయణం ప్రాముఖ్యత, విలువలపై నిర్వహించిన పోటీ పరీక్షలో హిమకుంట్ల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు చెందిన చంద్రిక ద్వితీయస్థానంలో నిలిచిందని ఆ పాఠశాల ప్రధానోపాధ్యాయుడు కృష్ణయ్య హర్షం వ్యక్తం చేశారు. చిన్నతనంలోనే రామాయణంలోని అన్ని ముఖ్యమైన విషయాలను తెలుసుకోవడం, నేటి సమాజంలో ఎలా రాణించాలన్న విషయమై ప్రొద్దుటూరులో నిర్వహించిన పోటీ పరీక్షల్లో ప్రతిభను కనపరిచి ఆర్జేడీ ప్రతాప్‌రెడ్డి చేతుల మీదుగా బహుమతిని అందుకున్నారు. ఈ సందర్భంగా పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థిని తల్లిదండ్రులు హర్షం వ్యక్తం చేశారు.



బహుమతి అందుకుంటున్న విద్యార్థిని

విద్యార్థుల చేయూత

వేంపల్లె, న్యూస్‌టుడే: వేంపల్లె రాజీవ్‌నగర్ కాలనీలోని మధర్ థెరిస్సా అనాథ వృద్ధాశ్రమంలోని వృద్ధులకు శనివారం విజయభారతి ఉన్నత పాఠశాల విద్యార్థులు చేయూతనందించారు. వృద్ధాశ్రమంలో నూతన సంవత్సర ముందస్తు వేడుకలను ఘనంగా నిర్వహించారు. పాఠశాల నిర్వాహకులు, విద్యార్థుల సొంత నగదుతో వస్తు సామగ్రిని ఆశ్రమానికి వితరణగా అందించారు. కార్యక్రమంలో పాఠశాల కరస్పాండెంట్ రాధామాధవశర్మ, ప్రధానోపాధ్యాయుడు శ్రీనివాసులు, ఖలీల్‌బాషా, మహమ్మద్, మున్నా, ఆశ్రమ నిర్వాహకుడు వెంకటసుబ్బయ్య పాల్గొన్నారు.



వృద్ధాశ్రమంలో కేకు కోస్తున్న పాఠశాల నిర్వాహకులు

విద్యార్థులకు బ్యాగుల పంపిణీ

చక్రాయపేట, న్యూస్‌టుడే: స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఏకలవ్య ఫౌండేషన్ వారి ఆధ్వర్యంలో పదో తరగతి విద్యార్థులకు పాఠ్యపుస్తకాలు, బ్యాగులను పంపిణీ చేసినట్లు మండల విద్యాశాఖాధికారి ఎం.రవీంద్రనాయక్ పేర్కొన్నారు. కార్యక్రమంలో ఇన్‌ఛార్జి ప్రధానోపాధ్యాయుడు రవికుమార్, ఏకలవ్య ఫౌండేషన్ సభ్యుడు చంద్రబాను, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.



విద్యార్థులకు బ్యాగులను పంపిణీ చేస్తున్న ఏకలవ్య ఫౌండేషన్ సభ్యులు

ప్రత్యామ్నాయ సాగుపై రైతన్నల దృష్టి



సాగులో ఉన్న మెంతాకు..



కయ్యలకు నీటిని పారిస్తున్న మహిళా రైతు

పులివెందుల గ్రామీణ, న్యూస్‌టుడే: వాణిజ్య, అరటి, చీనీ పంటలను సాగు చేసి ప్రతి ఏడాది కరవు, గిట్టుబాటు ధరలు లేక నష్టాలను చవిచూస్తున్న రైతన్నలు... ఈసారి ఇతర పంటలపై దృష్టి సారిస్తున్నారు. వ్యవసాయ భూమిలో కొంతభాగంలో పూలు, ఆకుకూరలు వంటి వాటిని సాగు చేస్తున్నారు. శిల్పారామం, ఉలిమెళ్ల తదితర ప్రాంతాల్లో మల్లె, చెండుమల్లె పూలను పలువురు రైతులు సాగు చేస్తున్నారు. అలాగే తొండూరు మండలంలోని చెన్నంపల్లెకే ఇది వరకు పరిమితమైన ఆకుకూరల సాగు పులివెందుల మండలంలోనూ సాగుతోంది. ఎర్రిపల్లె వద్ద గంగిరెడ్డి అనే రైతు కొంతభూమిని కౌలుకు తీసుకుని గోంగూర, కొయిటాకు, చుక్కాకు, పలు రకాల ఆకుకూరలను పండిస్తున్నారు. అలాగే నల్లపురెడ్డిపల్లెకు వెళ్లే మార్గంలో హుసేన్‌బీ అనే మహిళా రైతు మెంతాకు సాగు చేస్తోంది. కయ్యలుగా విభజించి విత్తనాలు చల్లి నీరుపారగట్టడంతోపాటు ఆమె నేరుగా పులివెందులకు వెళ్లి విపణిలో అమ్ముకుంటోంది. పంటల సాగులో నష్టాల నివారణకు ప్రత్యామ్నాయ పంటలపై దృష్టి సారించినట్లు రైతులు చెబుతున్నారు.

పార్కింగ్ స్థలంగా కూరగాయల మార్కెట్





కూరగాయల మార్కెట్ షెడ్డులో కారుల పార్కింగ్ ఇలా..కూరగాయల వ్యాపారం చేస్తున్న మహిళలు ఇలా

పులివెందుల, న్యూస్‌టుడే: ఈ చిత్రం పులివెందులలోని శ్రీరామరోడ్డు సమీపంలోనిది. ఈ పరిసరాల్లో నివసించే పురప్రజల కోసం సుమారు రూ.3.50 లక్షల వ్యయంతో కూరగాయల మార్కెట్‌ను నిర్మించారు. ఇక్కడ సుమారు 16 మంది వ్యాపారులు కూరగాయలను విక్రయించే రీతిలో పైభాగంలో రేకులను ఏర్పాటు చేసి మార్కెట్‌ను రూపుదిద్దారు. కానీ, ఈ మార్కెట్‌లో కేవలం ఇద్దరు వ్యాపారులు మాత్రమే వ్యాపారం కొనసాగిస్తున్నారు. మిగతా స్థలాన్ని కొంతమంది ఆక్రమించి వాహనాల పార్కింగ్ స్థలంగా ఉపయోగిస్తున్నారు. ప్రజాధనంతో నిర్మించిన మార్కెట్ నేడు పరులపాలయిందన్న విమర్శలు వస్తున్నాయి. గత ప్రభుత్వ పాలనలో నిర్మించిన కట్టడాలు ఈ విధంగా అక్రమార్కుల చేతుల్లోకి క్రమంగా జారిపోతున్నా అధికార యంత్రాంగం ఏ మాత్రం పట్టించుకోవడం లేదని స్థానికులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.

సీఎం సహాయనిధి చెక్కు అందజేత



బాధితునికి చెక్కును అందిస్తున్న శాసనమండలి మాజీ ఉపాధ్యక్షుడు సతీష్‌రెడ్డి

పులివెందుల,న్యూస్‌టుడే: మెరుగైన వైద్యసేవలు పొందేందుకు పేద రోగపీడితులకు ముఖ్యమంత్రి సహాయనిధి భరోసాగా నిలుస్తోందని రాష్ట్ర శాసనమండలి మాజీ ఉపాధ్యక్షుడు సతీష్‌రెడ్డి అన్నారు. స్థానిక బేతేల్‌చర్చి వీధిలో నివసిస్తున్న ఖాదర్‌బాషా అనారోగ్యంతో బాధపడుతున్నారు. దీంతో వైద్య సేవల కోసం రూ.40 వేల చెక్కును ముఖ్యమంత్రి సహాయ నిధి కింద ప్రభుత్వం మంజూరు చేసింది. ఈ నేపథ్యంలో స్థానిక ద్యాన్‌చంద్ క్రీడామైదానంలో శనివారం బాధితుడికి రాష్ట్ర శాసనమండలి మాజీ ఉపాధ్యక్షుడు ఆ చెక్కను అందజేశారు. కార్యక్రమంలో రాయలసీమ తెదేపా నాయకత్వ శిక్షణ శిబిరం డైరెక్టర్ రాంగోపాల్‌రెడ్డి, మార్కెట్‌యార్డు ఛైర్మన్ తూగుట్ల.రాఘవరెడ్డి, ప్రభుత్వ ప్రాంతీయ ఆసుపత్రి అభివృద్ధి మండలి కమిటీ ఛైర్మన్ నంద్యాలహేమాద్రిరెడ్డి, తెదేపా పట్టణ అధ్యక్షుడు మహబూబ్‌బాషా తదితరులు పాల్గొన్నారు.

వేముల, న్యూస్‌టుడే: ముఖ్యమంత్రి సహాయనిధిని నుంచి వచ్చే మొత్తాన్ని బాధితులు సద్వినియోగం చేసుకోవాలని శాసనమండలి మాజీ ఉపాధ్యక్షుడు సతీష్‌రెడ్డి సూచించారు. వేములకు చెందిన కమతం సురేంద్రనాథ్ కుమారుడు మనోజ్‌కుమార్‌కు విద్యుత్తు తీగలు తగిలి గాయపడ్డారు. దీంతో చికిత్స కోసం చాలా వ్యయమయింది. దీంతో సమస్యను సతీష్‌రెడ్డి దృష్టకి తీసుకెళ్లగా ఆయన స్పందించి ముఖ్యమంత్రి సహాయనిధి నుంచి రూ.20 వేలు మంజూరు చేయించారు. ఇందుకు సంబంధించిన చెక్కును శనివారం సురేంద్రనాథ్‌కు అందించారు. జిల్లా తెదేపా కార్యదర్శి ఓబుళరెడ్డియాదవ్ తదితరులు ఉన్నారు.

కాలమానిని ఆవిష్కరణ

చక్రాయపేట, న్యూస్‌టుడే: ఉపాధ్యాయులకు మెరుగైన సేవలు అందించడంతోపాటు ప్రభుత్వ పాఠశాలను బలోపేతం చేయాల్సిన అవసరం ఉందని మండల విద్యాశాఖాధికారి ఎం.రవీంద్రనాయక్ పేర్కొన్నారు. శనివారం స్థానిక మండల వనరుల కేంద్రంలో రాష్ట్రోపాధ్యాయ సంఘం -2018 దైనందిని, కాలమానినిని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఎస్టీయూ రాష్ట్ర కౌన్సిలర్ బి.రంగారెడ్డి మాట్లాడుతూ సంవత్సరాలుగా పెండింగ్‌లో ఉన్న పీఆర్సీ బకాయిలను వెంటనే చెల్లించాలని డిమాండ్ చేశారు. ఉపాధ్యాయ సమస్యల పరిష్కారానికి ఉద్యమాలే శరణ్యమని తెలిపారు. కార్యక్రమంలో ఎస్టీయూ జిల్లా నాయకులు పవన్‌కుమార్‌రెడ్డి మండల అధ్యక్షుడు పి.సుబ్రమణ్యం ప్రధాన కార్యదర్శి ఓబుల్‌రెడ్డి ఆర్థిక కార్యదర్శి శ్రీనివాసరెడ్డి, నాయుడు, రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.



కాలమానినిని ఆవిష్కరిస్తున్న ఎంఈవో ఎం.రవీంద్రనాయక్

అమ్మవారిశాలలో ద్వాదశి పూజలు

చిన్నమండెం, న్యూస్‌టుడే: చిన్నమండెం కన్యకాపరమేశ్వరీ ఆలయంలో (అమ్మవారిశాలలో) శనివారం రాత్రి 8 గంటలకు ద్వాదశి పూజలు నిర్వహించారు. స్థానిక ఆర్య వైశ్య సంఘం, వాసవీ మహిళా మండలి సభ్యులతో కలిసి పూజలు ప్రారంభమయ్యాయి. ఈ సందర్భంగా ప్రధాన అర్చకులు కేశవయ్య ఆధ్వర్యంలో తులసిచెట్టుకు ప్రత్యేక పూజలు నిర్వహించారు.

అగ్నిప్రమాదాలపై అవగాహన

లక్కిరెడ్డిపల్లె, న్యూస్‌టుడే: అనుకోకుండా జరిగే అగ్నిప్రమాదాలపై ప్రజలు అప్రమత్తంగా ఉండాలని లక్కిరెడ్డిపల్లె అగ్నిమాపక కేంద్ర అధికారి గాబ్రియల్ పేర్కొన్నారు. శనివారం మండల కేంద్రంలోని వెలుగు కార్యాలయంలో వెలుగు, డ్వాక్రా మహిళలకు అవగాహన సదస్సును ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామాల్లోని మహిళలు వంట చేసుకునేటప్పుడు వాయుబండ సంబంధించిన అగ్రిప్రమాదాలు సంభవించినప్పుడు తీసుకోవాల్సిన జాగ్రత్తలు గురించి ఆయన అవగాహన కల్పించారు. అలాగే అగ్ని ప్రమాదం జరిగినప్పుడు ఏవిధంగా ఆ ప్రమాదాల నుంచి బయటపడాలో అవగాహన కల్పించారు. కార్యక్రమంలో అగ్నిమాపక కేంద్ర సిబ్బంది ఎం.రామన్న, పురుషోత్తం, ఎం.రమేష్‌నాయక్ పాల్గొన్నారు.

రాజంపేట

సీపీఎస్ విధానాన్ని రద్దు చేయాలి

ఒంటిమిట్ట, న్యూస్‌టుడే : సీపీఎస్ విధానాన్ని రద్దు చేయాలని ప్రగతిశీల రాష్ట్రోపాధ్యాయ సంఘం జిల్లా అధ్యక్షుడు లెక్కల జమాల్‌రెడ్డి కోరారు. ఒంటిమిట్ట జిల్లా పరిషత్తు ఉన్నత పాఠశాలలో శనివారం 2018 కాలమానిని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పాత పింఛను విధానాన్ని పునరుద్ధరించాలని ప్రభుత్వాన్ని డిమాండు చేశారు. వేతన సవరణ బకాయిలను వెంటనే చెల్లించాలని కోరారు. కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయుడు విల్సన్‌బాబు, జిల్లా ఉపాధ్యక్షుడు జి.నారాయణరెడ్డి, ఉపాధ్యాయుడు ఎం.చంద్రశేఖర్ పాల్గొన్నారు.

కోదండరాముడికి అభిషేకం

ఒంటిమిట్ట: ఏకశిలానగరిలో కొలువైన కోదండ రామాలయంలో శనివారం శాస్త్రోక్తంగా ఏకాంత అభిషేకాలు జరిగాయి. గర్భాలయంలో సీతారామలక్ష్మణుల మూర్తులకు పాలు, పెరుగు, నారికేళ జలాలు, తేనె, గంధంతో అభిషేకించారు. పట్టువస్త్రాలు, ఆభరణాలతో అలంకరించారు. పలు ప్రాంతాల నుంచి భక్తులు అధిక సంఖ్యలో రావడంతో రామయ్య సన్నిధిలో సందడి కనిపించింది.

పేకాట శిబిరంపై పోలీసుల దాడులు

రాజంపేట నేరవార్తలు, న్యూస్‌టుడే : మండలంలోని బ్రాహ్మణపల్లె శివార్లలో గుట్టుచప్పుడు కాకుండా నిర్వహిస్తున్న పేకాట శిబిరంపై మన్నూరు పోలీసులు శుక్రవారం అర్ధరాత్రి మెరుపుదాడులు చేశారు. గ్రామీణ సీఐ కార్యాలయంలో శనివారం ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో సీఐ మురళి ఇందుకు సంబంధించిన వివరాలు వెల్లడించారు. గత కొంత కాలం నుంచి పేకాట జోరుగా సాగుతున్న విషయం పోలీసులకు తెలియడంతో నిఘాను కట్టుదిట్టం చేశారు. బ్రాహ్మణపల్లె వద్ద శుక్రవారం ఉదయం నుంచి నిరంతరాయంగా పేకాట నిర్వహిస్తున్న సమాచారం అందడంతో అర్ధరాత్రి సమయంలో డీఎస్పీ లక్ష్మీనారాయణ ఆధ్వర్యంలో మన్నూరు ఎస్సై మహేష్ సిబ్బందితో కలిసి దాడి చేశారు. ఆ సమయంలో పేకాటరాయుళ్లు కొవ్వొత్తుల వెలుగులో జూదమాడుతున్నట్లు సమాచారం. ఈసందర్భంగా పోలీసులు ఎనిమిది మంది జూదరులను అరెస్టు చేసి వారి నుంచి రూ.2,20,460 స్వాధీనం చేసుకొన్నారు. పట్టుబడిన వారిలో శ్రీనివాసులురెడ్డి, రాజేంద్రనాయుడులు గతంలో పలుమార్లు పేకాట నిర్వహిస్తూ పట్టుపడ్డారని సీఐ తెలిపారు. వారిపై రౌడీషీట్ తెరవనున్నట్లు వెల్లడించారు. ఈమేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేయనున్నట్లు సీఐ వివరించారు.

అందని నువ్వులు.. ఎన్నాళ్లీ ఎదురుచూపులు!

- 63 క్వింటాళ్లు మంజూరు
- రైతులకు ఒక గింజ ఇస్తే ఒట్టు
- సేకరణ, సరఫరాపై నిర్లక్ష్యం



విత్తన నువ్వులు అందేనా..

ఒంటిమిట్ట, న్యూస్‌టుడే : రబీ సీజన్ ఆరంభమై ఇప్పటికే మూడు నెలలవుతోంది. నూనె గింజల పంటల్లో నువ్వు ఒకటి. ఈ రకం పైరు సాగు చేయాలనే వారికి రాయితీలో విత్తనాలు ఇస్తామని ప్రభుత్వం ప్రకటించింది. జిల్లాలో ఇంతవరకు సేకరించలేదు. మండలాలకు సరఫరా చేయలేదు. సాగుదారులకు పంపిణీ చేయలేదు. వ్యవసాయ శాఖ ద్వారా ఇస్తారని ఆశించిన రైతులకు నిరాశే మిగిలింది. మునుపటి గుణపాఠాలను నేర్వలేదు. రెండేళ్లుగా చూస్తే నాసి రకాలు తెప్పించి అంటగట్టే యత్నం జరిగింది. కర్షకులు అప్రమత్తమై విత్తులో దాగిన డొల్లతనాన్ని గుర్తించారు. అప్పటికే జరగాల్సిన నష్టం జరిగిపోయింది. ఈసారైనా సకాలంలో నాణ్యమైన విత్తనం తెప్పించి అదనులో అందజేయాలన్న దూరదృష్టి అధికారులకు లేకపోవడం తమ పాలిట శాపంగా మారిందని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

◆ రబీ సీజన్‌లో జిల్లా వ్యాప్తంగా నువ్వు పంట సాధారణ విస్తీర్ణం 7,745 హెక్టార్లు. సాగునీటి వనరులు ఆధారంగా ఈ పైరును విస్తారంగా సాగు చేస్తారని అంచనా. కడప డివిజన్‌లో 1,385 హెక్టార్లు, కమలాపురం 721, రాయచోటి 127, లక్కిరెడ్డిపల్లె 663, ప్రొద్దుటూరు 296, ముద్దనూరు 68, పులివెందుల 320, రాజంపేట 674, మైదుకూరు 1,813, రైల్వేకోడూరు 331, బద్వేలు 823, పోరుమామిళ్ల డివిజన్‌లో 524 హెక్టార్లలో సాగవుతుందని అధికారులు తెలిపారు. ప్రభుత్వం నుంచి రాయితీలో విత్తనం ఇస్తారని ఎదురు చూసినా అన్నదాతల ఆశ ఆవిరైంది. చేసేదేమిలేక హలధారి సొంత డబ్బులతో ప్రైవేటు వ్యాపారుల వద్ద కొనుగోలు చేసి ఇప్పటికే 400 హెక్టార్లలో వేశారు.

జిల్లాలో రబీలో నువ్వుల విత్తనాల కేటాయింపులు, పంపిణీ ఇలా (క్వింటాళ్లలో)

సంవత్సరం	కేటాయింపు	పంపిణీ
2011-12	680	46.8
2012-13	500	44.46
2013-14	70	44.5
2014-15	450	131.76
2015-16	2,700	5.62
2016-17	380	24.04

కాగితాల్లోనే అనుమతులు: రబీ సీజన్‌కు మునుపే విత్తనాలపై అధికారులు కసరత్తు చేస్తున్నారు. ఏ మండలానికి ఎన్ని క్వింటాళ్లు అవసరమో క్షేత్రస్థాయి నుంచి ప్రతిపాదనల సమాచారాన్ని తెప్పిస్తున్నారు. అనుమతులు చూస్తే కాగితాల్లో బ్రహ్మాండంగా ఉంటున్నాయి. వాస్తవంగా పంపిణీ తీరు చూస్తే ఇందుకు భిన్నంగా ఉంటుంది. 2011-12 నుంచి 2016-17 వరకు ఆరేళ్ల కాలంలో 4,780 క్వింటాళ్లు పంపిణీ చేయాలని ఉత్తర్వులిచ్చారు. రైతులకు మాత్రం 297.18 క్వింటాళ్లే ఇచ్చారు. నిర్దేశిత కేటాయింపుల్లో ఇది కేవలం 6.21 శాతమే. రైతు అడిగిన రకాలు ఇవ్వట్లేదు. పైగా అదను దాటిన తర్వాత తెప్పిస్తున్నారు. అవీ నాసిరకమే. గింజలు అధ్వానంగా ఉంటున్నాయి. మగ్గిపోయి, గూళ్లు కట్టి, పురుగులు ఉండటంతో రైతులు కూడా కొనుగోలు చేసేందుకు ముందుకు రావట్లేదు. నూతన వంగడాలు, మేలు రకాలు తెప్పించాల్సిన యంత్రాంగం ఆ పని చేయకపోవడం రైతులను ముంచుతోంది.

ఈసారి గింజ ఇవ్వకపాయె: రాజంపేట, నందలూరు, ఒంటిమిట్ట, పెనగలూరు, పుల్లంపేట, చిట్వేలి, ఓబులవారిపల్లి, రైల్వేకోడూరు మండలాల నుంచి విత్తన ప్రతిపాదనలు అందాయి. యలమంచిలి-17 రకం 63 క్వింటాళ్లు ఆయా మండలాలకు సరఫరా చేయాలని ఇప్పటికే నిర్ణయించారు. కాకపోతే ఏ మండలానికి ఎన్ని క్వింటాళ్లు ఇవ్వాలనేది ఇంకా ఏపీ విత్తనాభివృద్ధి సంస్థకు ఉత్తర్వులివ్వలేదు. జిల్లాలో విత్తన గింజలు అందుబాటులో లేవు. తణుకు, గుంటూరు ప్రాంతాల నుంచి సేకరించి తెప్పించాల్సి ఉంది. ఈ సీజనొచ్చి ఇప్పటికే మూన్నెల్లు అవుతోంది. ఇంతవరకు విత్తనాలు ఇవ్వకపోవడమేంటి అని రైతులు ప్రశ్నిస్తున్నారు. నిరుడు ఈ పాటికే తెప్పించారు. కాకపోతే నాణ్యత లేదని రైతులు కొనుగోలు చేయలేదు. దీంతో వెనక్కి పంపించారు. 2015లోనూ మొలక శాతం రాలేదని కర్షకుల నుంచి ఫిర్యాదులు అందాయి. ఈ ఉదంతాలను పరిగణనలోకి తీసుకొని ముందడుగు వేయాల్సిన యంత్రాంగం ఆ దిశగా కదల్లేదు. అదే శనగ 60,591, వేరుసెనగ విత్తనకాయలు 676.5, మినుములు 65.96 క్వింటాళ్లు రైతులకు ఇచ్చారు. నువ్వుల విషయంలో మాత్రం తీవ్ర జాప్యం చేస్తున్నారు. పైగా ప్రభుత్వ ధర ఎంత, అందులో రాయితీ, రైతు వాటా ఎంతనేది ఇంకా తేల్చలేదు.

ఉత్తర్వులు రాగానే తెప్పిస్తాం

ఈ సీజన్‌లో నువ్వు పంట సాగు చేసే రైతుల కోసం ఏ మండలానికి ఎన్ని క్వింటాళ్లు సరఫరా చేయాలనే ఉత్తర్వులు మాకు ఇంకా రాలేదు. వ్యవసాయశాఖ నుంచి అనుమతి రాగానే తెప్పిస్తాం. పశ్చిమగోదావరి, గుంటూరు జిల్లాల్లో సేకరించి ఇక్కడికి తీసుకురావాల్సి ఉంటుంది. ధరలు ఖరారు కాలేదు. కొన్నాళ్లు ఆగితే తెప్పిస్తాం.

- అన్నపూర్ణ, జిల్లా మేనేజరు, ఏపీ విత్తనాభివృద్ధి సంస్థ, కడప

అందరి ఆశలూ జన్మభూమిపైనే



పింఛను కోసం నిరీక్షిస్తున్న వృద్ధురాలు

సుండుపల్లి, న్యూస్‌టుడే : పింఛన్లు, రేషన్ కార్డుల కోసం ఎదురు చూస్తున్న అర్హులు జనవరి నుంచి ప్రారంభం కానున్న జన్మభూమి-మాఊరు గ్రామసభలపై ఆశలు పెట్టుకున్నారు. గత జన్మభూమి అనంతరం ఇప్పటి వరకు కొత్త పింఛన్లు, రేషన్‌కార్డులు మంజూరు కాలేదు. మండలంలో రేషన్‌కార్డుల కోసం 471 దరఖాస్తులు అంతర్జాలంలో నమోదయ్యాయి. గత బుధవారం నాటికి అంతర్జాల నమోదు అవకాశం అయిపోయింది. ఇక పింఛన్ల కోసం రెండు మూడేళ్లుగా ఎదురు చూస్తున్నవారు ఉన్నారు. వికలాంగులు, వృద్ధాప్య, వితంతు పింఛన్ల కోసం సుమారు 800 మంది అంతర్జాలంలో దరఖాస్తు చేసుకున్నారు. ఎన్నికల ముందు జరుగుతున్న జన్మభూమి కావడంతో అర్హులందరికీ మంజూరు చేస్తారన్న ఆశావహ దృక్పథంతో ఎదురు చూస్తున్నారు. గత జన్మభూమి సమయంలో కొన్నే మంజూరు చేయడం లబ్ధిదారుల ఎంపిక పూర్తి రాజకీయ నిర్ణయంగా మారడంతో అర్హత ఉన్నా పలువురికి అందని పరిస్థితి ఏర్పడిందన్న విమర్శలు ఉన్నాయి.

అంతర్జాతీయ కరాటేలో పతకాలు



విద్యార్థులను అభినందిస్తున్న ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపల్ రమణరాజు, పీడీ, శిక్షకుడు

రాజంపేట, న్యూస్‌టుడే : అంతర్జాతీయ కరాటే పోటీల్లో రాజంపేట ప్రభుత్వ జూనియర్ కళాశాలలో చదువుతున్న ఆరుగురు విద్యార్థులు పతకాలను అందుకున్నారు. కోల్‌కతాలోని ఈస్ట్రన్ రైల్వే స్పోర్ట్స్ కాంప్లెక్స్‌లో ఈనెల 22 నుంచి 24 వరకు అంతర్జాతీయ కరాటే పోటీలను నిర్వహించారు. ఈ పోటీల్లో పాల్గొన్న విద్యార్థుల్లో ముగ్గురు బంగారు, ఒకరు వెండి, ఇరువురు కాంస్య పతకాలను సాధించారు. 45 కిలోల కటాస్ విభాగంలో కె.వి.జగదీష్‌కుమార్, 55 కిలోల కటాస్ విభాగంలో బి.మహేష్‌బాబు, 50 కిలోల కటాస్ విభాగంలో వై.నవీన్ స్వర్ణ పతకాలను సాధించారు. 65 కిలోల కటాస్ విభాగంలో జి.పెంచల్‌రాజు వెండి పతకాన్ని, 50 కిలోల కుమితే విభాగంలో కె.శ్రీనివాసులు, 60 కిలోల పైన కటాస్ విభాగంలో మస్తాన్‌షరీఫ్ కాంస్య పతకాలు అందుకున్నారు. వారిని శనివారం కళాశాలలో ప్రిన్సిపల్ ఎస్.వి.రమణరాజు, పీడీ సుబ్బరాజు, కరాటే మాస్టరు ఆనంద్ అభినందించారు.

ఉపాధ్యాయ సమస్యలపై నిరంతర పోరాటం



ఎస్టీయూ కాలెండరును ఆవిష్కరిస్తున్న ఎమ్మెల్సీ కత్తి నరసింహారెడ్డి, ఎంఈవో చెంగల్‌రెడ్డి,

రాజంపేట, న్యూస్‌టుడే : అధ్యాపకులు, ఉపాధ్యాయులు ఎదుర్కొంటున్న సమస్యలపై నిరంతర పోరాటం చేస్తున్నామని ఎమ్మెల్సీ కత్తి నరసింహారెడ్డి తెలిపారు. స్థానిక విద్యాశాఖ కార్యాలయ ఆవరణలో శనివారం ఎస్టీయూ కాలమానిని, దైనందినిలను ఆయన ఆవిష్కరించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉపాధ్యాయులు ఎదుర్కొంటున్న అనేక సమస్యలపై ఎప్పటికప్పుడు ప్రభుత్వంతో చర్చిస్తున్నానని, ఇటీవల జరిగిన శాసనసభ సమయంలో కూడా చాలా సమస్యలపై మాట్లాడినట్లు తెలిపారు. ఉపాధ్యాయులకు అధ్యాపకులుగా, అధ్యాపకులకు ప్రిన్సిపాల్స్‌గా పదోన్నతులు సాధించేందుకు రాజీలేని పోరాటం చేస్తానని చెప్పారు. 11వ పీఆర్సీ కమిటీ కోసం ప్రభుత్వానికి విన్నవించినట్లు తెలిపారు. రాష్ట్రంలోని 8 లక్షల మంది ఉపాధ్యాయ, ఉద్యోగ, పింఛనర్లకు ఉపయోగపడే 11వ వేతన సరవరణ సంఘాన్ని వెంటనే ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. పదో పీఆర్సీలో పది నెలల బకాయిలు చెల్లిస్తామని చెప్పిన ప్రభుత్వం వెంటనే హామీని అమలు చేయాలన్నారు. సీపీఎస్ విధానాన్ని రద్దు చేసి పాతపింఛను విధానాన్ని పునరిద్ధరించాలని కోరుతూ సీఎంకు నివేదికను సమర్పించినట్లు తెలిపారు. కార్యక్రమంలో ఎంఈవో చెంగల్‌రెడ్డి, ఎస్టీయూ జిల్లా అధ్యక్షుడు వై.సుబ్రహ్మణ్యంరాజు, రాష్ట్ర ఉపాధ్యక్షుడు టి.వి.రమణయ్య, రాష్ట్ర ఉద్యమ కన్వీనర్ ఆదిశేషారెడ్డి, సంఘం నాయకులు సుధాకర్, కె.చంద్రశేఖర్, నాగరాజు, మోహన్‌రావు, అశోక్‌కుమార్, రమణ, మురళీమనోహర్ తదితరులు పాల్గొన్నారు.

హైందవ సంస్కృతిని కాపాడాలి


ప్రతిఒక్కరూ ధర్మ మార్గంలో నడవాలి



కాలమానిని ఆవిష్కరిస్తున్న డిప్యూటీ ఈవో లక్ష్మణ్‌నాయక్, పీఠాధిపతి విరజానందస్వామి, అయ్యప్పస్వామి సేవా సమితి ప్రతినిధులు

ఒంటిమిట్ట, న్యూస్‌టుడే : సనాతన భారత హైందవ సంస్కృతిని కాపాడేందుకు నేటితరం నడుంబిగించాలని బ్రహ్మంగారిమఠం మండలం తోట్లపల్లి వద్ద ఉన్న అచలానంద ఆశ్రమ పీఠాధిపతి విరజానందస్వామి పేర్కొన్నారు. ఒంటిమిట్ట కోదండ రామాలయంలో శనివారం అయ్యప్ప సేవా సమితి జిల్లా కార్యవర్గ సమావేశం జరిగింది. ఈ సందర్భంగా ఈ సంస్థ ముద్రించిన 2018 సంవత్సరం కాలమానిని ఆవిష్కరించారు. అనంతరం విరజానంద మాట్లాడుతూ.. పుణ్యక్షేత్రాలు, ఆలయాలు మన చరిత్రను, సంప్రదాయాలు, భక్తిభావాన్ని చాటుతున్నాయని తెలిపారు. ప్రతిఒక్కరూ ధర్మ మార్గంలో పయనించాలి. సత్యం, న్యాయం, నీతి సూత్రాలను అనుసరించాలన్నారు. మనం ఎంత సంపాదించినా, ఏ స్థాయిలో స్థిరపడినా సామాజిక సేవా కార్యక్రమాలను నిర్వహణను మరువరాదని తెలిపారు. శ్రీరామచంద్రమూర్తి పాలన అప్పటికీ, ఎప్పటికీ ఆదర్శం అని పేర్కొన్నారు. నేటితరం సమాజ హితం కాంక్షించాలని చెప్పారు. తితిదే ఉప కార్యనిర్వాహణాధికారి ఎం.లక్ష్మణ్‌నాయక్ మాట్లాడుతూ ధార్మిక సేవతో మానసిక ప్రశాంతత పొందవచ్చునని వివరించారు. ఆధ్మాత్మిక ఆరాధన వైపు అడుగులు వేస్తే మనిషి నడక, నడతలో ఎంతో మార్పు వస్తుందన్నారు. కార్యక్రమంలో అయ్యప్ప సేవా సమితి జిల్లా అధ్యక్షుడు బీవీ రత్నం, ఉపాధ్యక్షుడు రాజాచారి, కార్యదర్శులు రమణయ్య, వైసీ సుబ్బరాయుడు, కోశాధికారి రాఘవరెడ్డి, సుబ్రమణ్యం, శివ గంగిరెడ్డి, వెంకటరెడ్డి, కేటీ వర్మ పాల్గొన్నారు.

రాజంపేటలో మార్కెట్ ధరలు (నిన్నటివి)



రకాలు	కిలో (రూ॥)
టమోటాలు	10
పచ్చిమిర్చి	20
వంకాయలు	20
బీట్రూట్	30
ఉర్లగడ్డ	20
క్యారెట్	60
బీన్స్	40
చిక్కుడు	40
క్యాబేజీ	30
ఎర్రగడ్డలు	40-50
అల్లం	60
బెండకాయలు	32
మటిక్కాయలు	30
కాకర	30
బీరకాయలు	32

మాంసం ధరలు



	కిలో (రూ)
పొట్టేలు మాంసం	400-440
చికెన్ బాయిలర్(లైవ్)	100
బాయిలర్ స్కిన్	160
బాయిలర్ స్కిన్‌లెస్	180
నాటుకోడి లైవ్	300
నాటుకోడి స్కిన్	350-380

తెరపై ఈనాడు

సుదర్శన్ : హలో, **ఎన్‌ఎస్‌ఆర్ :** ఎంసీఏ **పీవై :** 2కంట్రీస్, **బీఎస్ :** ఒక్క క్షణం, **సమద్ :** పైసా వసూల్ **నందలూరులో : విజయ్‌భాస్కర్ :** అదిరింది

రాజంపేట

సమష్టి కృషితో విజయం

సిద్దవటం : క్రికెట్ పోటీల్లో గెలుపే లక్ష్యంగా క్రీడాకారులు సమష్టికృషి చేయాలని తెదేపా మహిళా విభాగం జిల్లా ఉపాధ్యక్షురాలు రాజేశ్వరీ రెడ్డి, ప్రవాసాంధ్ర తెదేపా సంక్షేమ సమన్వయకర్త చలపాటి చంద్ర, తెదేపా నేత చెంచయ్య పేర్కొన్నారు. భాకరాపేట ఎన్టీఆర్ మైదానంలో శనివారం భాకరాపేట యూత్ ఆధ్వర్యంలో జిల్లాస్థాయి క్రికెట్ పోటీలు ప్రారంభమయ్యాయి. ముఖ్యఅతిథులుగా వచ్చిన వారు పోటీలను ప్రారంభించారు. నిర్వాహకులు సుబ్బయ్య, రెడ్డయ్య పాల్గొన్నారు.

ఘనంగా ఎస్ఎఫ్ఐ ఆవిర్భావ దినోత్సవం

రాజంపేట, న్యూస్‌టుడే : రాజంపేట పట్టణం వత్తలూరు మార్గంలోని బీసీ వసతిగృహంలో శనివారం ఎస్ఎఫ్ఐ ఆవిర్భావ దినోత్సవాన్ని నిర్వహించారు. ఈసందర్భంగా ఆ సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు మలిశెట్టి మహేష్ ఎస్ఎఫ్ఐ జెండాను ఎగురవేశారు.

నందలూరు కోర్టు తనిఖీ

నందలూరు: నందలూరు కోర్టును శనివారం రాజంపేట కోర్టు జిల్లా మూడో అదనపు న్యాయమూర్తి సత్యవాణి తనిఖీ చేశారు. ఈ సందర్భంగా న్యాయమూర్తి కోర్టు రికార్డులను పరిశీలించారు. పెండింగ్ కేసులపై ఆరా తీశారు. ఈ తనిఖీలో ఆమెతో పాటు రాజంపేట జూనియర్ సివిల్ కోర్టు, నందలూరు కోర్టు బాధ్య న్యాయమూర్తి ఫైజున్నీసా బేగం పాల్గొన్నారు.

సమస్యల వినతి : వార్షిక తనిఖీల్లో భాగంగా నందలూరు కోర్టును శనివారం తనిఖీ చేసిన న్యాయమూర్తి సత్యవాణిని నందలూరు కోర్టు న్యాయవాదుల సంఘం అధ్యక్షుడు గజ్జెల రాంప్రసాద్ ఆధ్వర్యంలో న్యాయవాదులు కలిసి సమస్యలను విన్నవించారు.

ఆనందం విషాదాంతం కాకూడదు



హాజరైన విద్యార్థులు


రాజంపేట, న్యూస్‌టుడే : నూతన సంవత్సర వేడుకల్లో ఆనందంగా ఉండాలనే భావనతో చేసే పనుల ద్వారా ఎదుటివారికి నష్టం జరగరాదు. ఆనందం విషాదంగా మారకూడదని డీఎస్పీ లక్ష్మీనారాయణ హితవుపలికారు. స్థానిక రీజెన్సీ నలందా పాఠశాలలో శనివారం సాయంత్రం విద్యార్థులు నూతన సంవత్సర వేడుకలపై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. రాజంపేటలో కనీసం 18 ఏళ్ల నిండని పిల్లలు సైతం ద్విచక్రవాహనాలు నడుపుతున్నారని, ఇది చట్టరీత్యా నేరమన్నారు. ఎక్కడ రహదారి ప్రమాదాలు జరిగినా ఎక్కువమంది యువకులే ప్రాణాలను కోల్పోతున్నారని చెప్పారు. ఇందుకు అతివేగం, ట్రాఫిక్ నిబంధనల్ని పాటించకపోవడమే కారణమన్నారు. ఇటీవల కొందరు విద్యార్థులు చెటు అలవాట్లకు లోనవుతున్నారని, మద్యం, మత్తుమందులకు బానిసలవుతున్నారని వివరించారు. ఇటీవల డ్రగ్స్ కేసులో పట్టుపడిన వారిలో కొందరు విద్యార్థులు కూడా ఉన్నారని చెప్పారు. దీని వల్ల వారి భవిష్యత్తు నాశనమైనట్లేనని, అలాంటి పరిస్థితి ఎవరూ తెచ్చుకోవద్దని సూచించారు. రాజంపేట పట్టణంలో చాలాచోట్ల సీసీ కెమెరాలను ఏర్పాటు చేశామని, అతివేగం, అల్లరిచేష్టలతో వాహనాలను నడిపితే చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. చట్టాలు మారాయని, ఇప్పుడు తాగి వాహనాన్ని నడిపినా, అతివేగంతో వెళ్లినా జైలుకేనని, మైనర్ పిల్లలైతే వారి తల్లిదండ్రులు శిక్ష అనుభవించాల్సి ఉంటుందన్నారు. తల్లిదండ్రులు కూడా ఆలోచించాలని సూచించారు. ఈఏడాదికి ప్రశాంతంగా వీడ్కోలు పలుకుదామన్నారు. ఈ కార్యక్రమంలో మన్నూరు గ్రామీణ సీఐ మురళీనాయక్, పట్టణ ఎస్సై రాజగోపాల్, రీజెన్సీ నలందా సీఏవో ప్రవీణ్‌కుమార్‌చౌదరి, ప్రిన్సిపల్ సుధీర్‌బాబు, నరసయ్య, ప్రభుత్వ ఉపాధ్యాయుడు సాయిప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న డీఎస్పీ లక్ష్మీనారాయణ

ఘనంగా నూతన సంవత్సర ముందస్తు వేడుకలు

రాజంపేట, న్యూస్‌టుడే : నూతన సంవత్సరానికి స్వాగతం పలుకుతూ పలు ప్రైవేటు కళాశాలలు, పాఠశాలల్లో శనివారం ముందస్తు వేడుకల్ని నిర్వహించారు. స్థానిక రైల్వేస్టేషన్ మార్గంలోని భాష్యం పాఠశాలలో కొత్త సంవత్సరానికి ఘనస్వాగతం పలుకుతూ విద్యార్థులు 2018 ఆకారంలో కూర్చుని ఆకట్టుకున్నారు. నూనెవారిపల్లె మార్గంలోని రవీంద్రభారతి పాఠశాలలో పిల్లలు ఆటపాటలతో అలరించారు. ఈ సందర్భంగా రైల్వేస్టేషన్ మార్గంలోని అనాథ ఆశ్రమానికి విద్యార్థులు, ఉపాధ్యాయులు తమవంతుగా సేకరించిన దుస్తులు, పుస్తకాలు, బ్యాగులు, వంట సామగ్రిని శనివారం ప్రిన్సిపల్ స్రవంతి, డీన్ శ్రీనివాసులు, విద్యార్థులు కలిసి అందజేశారు. వత్తలూరు మార్గంలోని నారాయనాద్రి ఇంజినీరింగ్ కళాశాలలో నూతన సంవత్సర ముందుస్తు వేడుకల్ని విద్యార్థులు ఘనంగా నిర్వహించారు. ఆటపాటలతో విద్యార్థులు చిందులేశారు.



భాష్యం పాఠశాలలో కొత్త సంవత్సరానికి స్వాగతం పలుకుతూ 2018 ఆకారంలో విద్యార్థులు

❖ 2017లోని తీపిగుర్తులను నెమరు వేసుకుంటూ కొత్త సంవత్సరంలోకి అడుగు పెడుతున్న విద్యార్థులు విజయంవైపు అడుగులు వేయాలని ఏఐటీఎస్ ఫార్మసీ కళాశాల ప్రిన్సిపల్ సి.గోపీనాథ్ పిలుపునిచ్చారు. స్థానిక ఫార్మసీ కళాశాలలో శనివారం ముందస్తు నూతన సంవత్సర సంబరాలను నిర్వహించారు.

క్రమశిక్షణతో మెలిగితే ఉజ్వల భవిత: మాధవరం-1 (సిద్దవటం) : విద్యార్థులు క్రమశిక్షణతో మెలిగితే ఉజ్వల భవిష్యత్తు ఉంటుందని ఒంటిమిట్ట సీఐ రవికుమార్, కడపకు చెందిన పారిశ్రామికవేత్త తాజుద్దీన్ విద్యార్థులకు సూచించారు. సిద్దవటం మండలం మాధవరం-1లోని హ్యాపీకిడ్స్ ఉన్నత పాఠశాలలో శనివారం ముందస్తు కొత్త సంవత్సరం వేడుకలు ఘనంగా నిర్వహించారు.

క్రీడలతో ఉల్లాసం.. దేహ దారుఢ్యం

ఏపీఎస్పీ కాలనీ (సిద్దవటం), న్యూస్‌టుడే : మానసిక ఉల్లాసానికి, దేహ దారుఢ్యానికి క్రీడలు ఎంతో ఉపయోగపడతాయని పదకొండో పటాలం కమాండెంటు రాజాకిషోర్‌బాబు చెప్పారు. క్రీడల్లో రాణించి భవిష్యత్తులో ఉన్నతశిఖరాలు చేరాలని పిలుపునిచ్చారు. సిద్దవటం శివారులోని ఏపీఎస్పీ పదకొండో పటాలంలో శిక్షణ పొందుతున్న విశాఖపట్నం పట్టణం, ప్రకాశం, గుంటూరు పట్టణం, గ్రామీణ, కర్నూలు జిల్లాలకు చెందిన ఏఆర్ ట్రైనీ కానిస్టేబుళ్లకు రెండురోజుల పాటు నిర్వహించిన క్రీడా పోటీలు శనివారం ముగిశాయి. 100, 200, 400 మీటర్ల పరుగు, వాలీబాల్, క్రికెట్, డిస్కస్‌త్రో, షాట్‌పుట్, మరికొన్నిరకాల పోటీలు ఆసక్తికరంగా సాగాయి. శనివారం స్థానిక పటాలం పెరేడ్ మైదానంలో ముగింపు వేడుకలు నిర్వహించారు. ఈసందర్భంగా పటాలం కంపెనీ సిబ్బంది కవాతు ప్రదర్శించారు. అనంతరం క్రీడల్లో విజయం సాధించిన వారికి కమాండెంటు బహుమతులు అందజేశారు. అదనపు కమాండెంటు శామ్యూల్‌జాన్, సహాయ కమాండెంటు సురేష్‌బాబు, ఆర్ఐలు ప్రభాకరరావు, డీవీ రమణ, పీవీరమణ, లోకేశ్వర్‌నాయుడు, ఆర్ఎస్సై, ఏఆర్ఎస్సైలు, సిబ్బంది పాల్గొన్నారు.



ఛాంపియన్ షిప్ కప్‌ను అందజేస్తున్న కమాండెంటు రాజాకిషోర్ బాబు

ప్రజాప్రతినిధులు చెప్పినా చేయరా

రాజంపేట, న్యూస్‌టుడే : ప్రతి మూడు నెలలకు ఒకసారి జరిగే సర్వసభ్య సమావేశంలో ప్రజాప్రతినిధులు విన్నవించే సమస్యలను అధికారులు పరిష్కరించకపోతే ఎలా.. సమావేశాలకు ఇలావచ్చి అలా వెళ్లిపోతే ఎలాగని ఎంపీపీ ఆకేపాటి రంగారెడ్డి ప్రశ్నించారు. స్థానిక ఎంపీడీవో సభాభవనంలో శనివారం మండల సర్వసభ్య సమావేశం జరిగింది. ఈసందర్భంగా హెచ్.చెర్లోపల్లి ఎంపీటీసీ నరసింహరాజు, హత్యరాల ఉపసర్పంచి సుబ్రహ్మణ్యంనాయుడు మాట్లాడుతూ మండలంలో పలుచోట్ల విద్యుత్తు తీగలు కిందనే వేలాడుతున్నాయని, ఇళ్ల ముందు చేతులుఎత్తితే అందేంత కింద ఉన్నాయని తెలిపారు. పండ్ల తోటల్లో కూడా 11 కేవీ తీగలు కిందనే ఉన్నాయని, వీటివల్ల రైతులకు ప్రాణాపాయం పొంచి ఉందని ఆందోళన వ్యక్తం చేశారు. ఇంటింటికి తెదేపా కార్యక్రమంలో ఈ సమస్యలు తమదృష్టికి వచ్చాయని, అప్పుడే అధికారులకు విన్నవించినా పట్టించుకోలేదని సుబ్రహ్మణ్యంనాయుడు తెలిపారు. దీనిపై ఎంపీపీ ఆకేపాటి రంగారెడ్డి స్పందిస్తూ తాను కూడా చాలాసార్లు చెప్పినా వినలేదని, ప్రజా ప్రతినిధులు చెప్పినా సమస్యలు తీరకపోతే ఎలాగని విద్యుత్తుశాఖ అధికారిని ప్రశ్నించారు.



మాట్లాడుతున్న ఎంపీపీ ఆకేపాటి రంగారెడ్డి

రాయచోటి

వాహనాలవేలం పాటతో రూ.1.51లక్షల ఆదాయం

రాయచోటి గ్రామీణ, న్యూస్‌టుడే: సారా కేసుల్లో సీజ్ చేసిన వాహనాలు వేలం పాట ద్వారా రూ.1.51 లక్షల ఆదాయం వచ్చినట్లు సీఐ రామ్మోహన్ పేర్కొన్నారు. శనివారం స్థానిక పోలీసుస్టేషన్‌లో వేలం నిర్వహించామన్నారు. మోటారు వాహనాల తనిఖీ అధికారి వాహన విలువ రూ.54వేలుగా ధర నిర్ణయించారన్నారు. రూ1.25లకు పాటపాడారన్నారు. వీటికి అదనంగా రూ.26లు జీఎస్టీ కలిసిందన్నారు. కడప ఏఈఎస్ స్వాతి ఆధ్వర్యంలో వేలంపాట చేపట్టామన్నారు. 8 ద్విచక్ర, మూడు ఆటోలు, రెండు నాలుగుచక్రాల వాహనాలను వేలం వేశామన్నారు. కార్యక్రమంలో ఎస్సైలు కల్యాణ్‌కుమార్, ఇస్మాయిల్‌లు హాజరయ్యారని ఆయన చెప్పారు.

అమ్మవారిశాలలో ద్వాదశి పూజలు

చిన్నమండెం, న్యూస్‌టుడే: చిన్నమండెం కన్యకాపరమేశ్వరీ ఆలయంలో (అమ్మవారిశాలలో) శనివారం రాత్రి 8 గంటలకు ద్వాదశి పూజలు నిర్వహించారు. స్థానిక ఆర్యవైశ్య సంఘం, వాసవీ మహిళా మండలి సభ్యులతో కలిసి పూజలు ప్రారంభమయ్యాయి. ఈ సందర్భంగా ప్రధాన అర్చకులు కేశవయ్య ఆధ్వర్యంలో తులసిచెట్టుకు ప్రత్యేక పూజలు నిర్వహించారు.

ఆదర్శ విద్యాలయం.. పచ్చదన నిలయం


పాఠశాల లోపల పెరుగుతున్న చెట్లు


చెట్లకు నీరు పెడుతున్న విద్యార్థులు


ఆదర్శ పాఠశాల ముందు పెరుగుతున్న పచ్చని చెట్లు

'ఈనాడు' స్ఫూర్తే పరిశుభ్రతకు పునాది

చిన్నమండెం, న్యూస్‌టుడే: బడి.. గుడితో సమానమంటారు పెద్దలు. అలాంటి బడిని పరిశుభ్రంగా ఉంచుకోవడంతో పాటు చుట్టూ పచ్చని మొక్కలు నాటి వాటిని పెంచుతూ పచ్చదనం పెంపునకు పాటుపడుతున్న చిన్నమండెం ఆదర్శ పాఠశాల విద్యార్థులు, ఉపాధ్యాయులు అభినందనీయులు.. నాడు 'ఈనాడు' ఇచ్చిన స్వచ్ఛభారత్ పిలుపే తమను మేలుకొల్పిందని స్వయంగా ప్రిన్సిపల్ పేర్కొనడం విశేషం.

చిన్నమండెం ఆదర్శ పాఠశాల 2013-14 విద్యా సంవత్సరంలో ప్రారంభమైంది. అప్పుడే కొత్త భవనాలు ప్రారంభమయ్యాయి. పాఠశాల ప్రారంభం నుంచి ప్రిన్సిపల్‌గా ఉన్న రమేష్ అభివృద్ధికి కృషి చేస్తున్నారు. ఈ తరుణంలో మూడేళ్ల కిందట 'ఈనాడు' ఇచ్చిన స్వచ్ఛభారత్ పిలుపుతో పరిశుభ్రతకు నాంది పడింది. నాటి నుంచి పాఠశాల పరిశుభ్రత, పచ్చదనం వైపు దూసుకెళ్తోంది. నేడు పాఠశాల ఆవరణలో ఎక్కడా చిన్న కాగితం ముక్క కనపడదంటే ఎంత ప్రాధాన్యమిస్తున్నారో తెలుస్తోంది. అంతే స్థాయిలో మొక్కల పెంపకం పట్ల ఆసక్తి చూపుతున్నారు. పాఠశాల ముందు, లోపల వంద మొక్కలు పెద్దవి అవుతుండగా మరో వంద మొక్కలు పది రోజుల కిందట నాటారు.

ఆకర్షణీయంగా: మొక్కలను ఆకర్షణీయంగా పెంచుతున్నారు. నాలుగు వైపులున్న గదుల లోపల, బయట నాటిన మొక్కలు ఇప్పటికే నీడనిస్తున్నాయి. దీంతో విద్యార్థులు చదువుకునేందుకు అనువుగా ఉంటుంది. దీనికి తోడు పాఠశాలలోనికి వెళ్లే దారికి రెండు వైపులా మొక్కలు నాటారు. నాటిన మొక్కలో కువైట్ మొక్కలు, కానుగ, ఫెన్సింగ్, బాదం, టేకు తదితర మొక్కలు ఉన్నాయి. ఈ దారి వెంబడే విద్యార్థులు, ఉపాధ్యాయులు లోనికి వెళ్లాలి. ఇలా చూసేందుకు ఆకర్షణీయంగా ఉంది.

పీడీ ఆధ్వర్యంలో: పాఠశాలలో ఆరు నుంచి ఇంటర్ వరకు 560 మంది విద్యార్థులు చదువుతున్నారు. వీరంతా పీడీ, ఉపాధ్యాయుల ఆధ్వర్యంలో పచ్చదనం, పరిశుభ్రత చేయిస్తున్నారు. పీఈటీ పీరియడ్ ఉన్న సమయంలో కొంత మంది విద్యార్థులతో మొక్కలకు నీరు పెట్టించడం, పాదులు చేయడం, గడ్డి తొలగించడం, ఆవరణంలో ఉన్న చెత్త, చెదారాన్ని తొలగించడం జరుగుతోంది. నిత్యం ఈ రెండు కార్యక్రమాలకు ప్రాధాన్యత కల్పిస్తుండడంతో చూసే వారికి ఆహ్లాదంగా కనపడుతోంది.

ప్రహరీ లేక ఇబ్బంది



పాఠశాలకు ప్రహరీ లేకపోవడంతో ఇబ్బందిగా ఉంది. ఇప్పటికే రెండు వందలకు పైగా మొక్కలు పెంచుతున్నాం. నిత్యం వీటిని సంరక్షించుకుంటున్నాం. అయినా ప్రహరీ లేకపోవడంతో మేకలు, గొర్రెలు లోనికి వచ్చే అవకాశాలున్నాయి. ప్రభుత్వం నిధులు ఇస్తే సమస్య తొలుగుతుంది. రాబోయే రోజుల్లో మరిన్ని మొక్కలు పెంచేందుకు ప్రయత్నిస్తున్నాం. ఫలితంగా పర్యావరణానికి పాటు పడిన వారవుతాం.

-వి.రమేష్, ప్రిన్సిపల్, చిన్నమండెం ఆదర్శ పాఠశాల

బిందు యంత్రాలు వేయాలనుకుంటున్నాం



మొక్కలకు నీరు పెట్టడానికి ఐదారు మంది విద్యార్థులు అవసరమవుతున్నారు. ఇది రోజూ చేయాలంటే కష్టమే. అందుకని దాతలు సహకరిస్తే ఈ మొక్కలకు, చెట్లకు బిందుసేద్యం పరికరాలు వేయాలనుకుంటున్నాం. ప్రిన్సిపల్ ఆధ్వర్యంలో దాతలను సంప్రదించి వేసేందుకు ప్రయత్నిస్తాం. ఇలా చేస్తే నీటి ఆదాతో పాటు విద్యార్థులకు కష్టం తప్పుతుంది.

-రామాంజనేయులు, పీడీ

అగ్నిప్రమాదాలపై అవగాహన

లక్కిరెడ్డిపల్లె, న్యూస్‌టుడే: అనుకోకుండా జరిగే అగ్నిప్రమాదాలపై ప్రజలు అప్రమత్తంగా ఉండాలని లక్కిరెడ్డిపల్లె అగ్నిమాపక కేంద్ర అధికారి గాబ్రియల్ పేర్కొన్నారు. శనివారం మండల కేంద్రంలోని వెలుగు కార్యాలయంలో వెలుగు, డ్వాక్రా మహిళలకు అవగాహన సదస్సును ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామాల్లోని మహిళలు వంట చేసుకునేటప్పుడు వాయుబండ సంబంధించిన అగ్రిప్రమాదాలు సంభవించినప్పుడు తీసుకోవాల్సిన జాగ్రత్తలు గురించి ఆయన అవగాహన కల్పించారు. అలాగే అగ్ని ప్రమాదం జరిగినప్పుడు ఏవిధంగా ఆ ప్రమాదాల నుంచి బయటపడాలో అవగాహన కల్పించారు. కార్యక్రమంలో అగ్నిమాపక కేంద్ర సిబ్బంది ఎం.రామన్న, పురుషోత్తం, ఎం.రమేష్‌నాయక్ పాల్గొన్నారు.

రవాణా భత్యం పంపిణీ


విద్యార్థి తల్లిదండ్రులకు నగదు అందిస్తున్న ఉపాధ్యాయులు, పాఠశాల యాజమాన్య సంఘ అధ్యక్షుడు

సంబేపల్లె, న్యూస్‌టుడే: ప్రత్యేక అవసరాలు గల పిల్లలకు ప్రభుత్వం అందించే సదుపాయాలను సద్వినియోగించుకోవాలని పాఠశాల యాజమాన్య సంఘం అధ్యక్షుడు రెడ్డెప్ప పేర్కొన్నారు. మండల పరిధిలోని బొగ్గులవారిపల్లె పాఠశాలలో పాఠశాల హెచ్‌ఎం రామాంజులు ఆధ్వర్యంలో శనివారం విద్యార్థుల తల్లిదండ్రులతో సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సమావేశంలో విద్యార్థుల విద్యార్థుల ప్రగతి, పాఠశాల అభివృద్ధి కార్యక్రమాలపై చర్చించారు. అనంతరం ఎస్ఎస్ఏ ద్వారా అంగవైకల్యం కలిగి ఉన్న ఇద్దరు విద్యార్థులకు రూ.1250 చొప్పున మంజూరైన భద్రత భత్యాన్ని ఆయన చేతుల మీదుగా పంపిణీ చేశారు. కార్యక్రమంలో సహోపాధ్యాయుడు రంజిత్‌నాయక్, విద్యార్థులు పాల్గొన్నారు.

రాముడి యువసేనకు పురస్కారం


మైనుద్దీన్‌కు షీల్డ్‌ను అందిస్తున్న స్వరూప

రాయచోటి గ్రామీణ, న్యూస్‌టుడే: అనంతపురం జిల్లాలో పనిచేస్తున్న ఫ్రెండ్స్ హెల్త్ ఎడ్యుకేషన్ సంస్థ తాము చేస్తున్న సేవలను గుర్తించి జ్ఞాపికతోపాటు, ప్రశంసా పత్రాన్ని అందించినట్లు రాయచోటి రాముడు యువజన సంక్షేమ సంఘ అధ్యక్షుడు మైనుద్దీన్ పేర్కొన్నారు. తమ సంఘాన్ని గుర్తించి పురస్కారాన్ని అందించినందుకు ఫ్రెండ్స్ హెల్త్ ఎడ్యుకేషన్ సంస్థ అధ్యక్షుడు చంద్ర రాయల్‌కు అభినందనలు తెలిపారు. శనివారం అనంతపురం మేయర్ స్వరూప చేతులమీదుగా బహుమతిని అందుకున్నామన్నారు.

వందపడకలకోసం పోరాటం

రాయచోటి గ్రామీణ, న్యూస్‌టుడే: వంద పడకల ఆసుపత్రి కోసం నిరంతర పోరాటం చేస్తామని భాకపా నియోజకవర్గ కార్యదర్శి ఎం.విశ్వనాథ, సహాయ కార్యదర్శి సిద్ధిగాళ్ల శ్రీనివాసులు చెప్పారు. శనివారం విలేకర్లతో మాట్లాడుతూ వందపడకల ఆసుపత్రికి కావాల్సిన అన్ని హంగులూ ఉన్నా ఇంతవరకు స్థాయిని పెంచకపోవడం అన్యాయమన్నారు. ఆసుపత్రిలో అన్నిపోస్టులు భర్తీచేయాలన్నారు. ప్రస్తుతం ఉన్న 50పడకల ఆసుపత్రిలో సౌకర్యాలు సరిపడటంలేదన్నారు. పేదలకు వైద్యం భారమైందని చెప్పారు. కార్యక్రమంలో ఏఐటీయూసీ నాయకులు జె.వెంకటేసు, మస్రూన్, బవహర్‌జాన్ పాల్గొన్నారు.

క్రమశిక్షణతో కూడిన విద్యను అభ్యసించాలి

రాయచోటి, న్యూస్‌టుడే: రాయచోటి మండలం చెన్నముక్కపల్లి ఉన్నత పాఠశాలలో శనివారం విద్యార్థులకు 'భారతీయ యువతకు పిలుపు' అనే పుస్తకాలను దాతలు ఉచితంగా అందచేశారు. విద్యార్థులు క్రమశిక్షణతో కూడిన విద్యను అభ్యసించాలని ఏపీఎన్జీవో సంఘం రాష్ట్ర మాజీ అధ్యక్షుడు చింతం వెంకటరెడ్డి పేర్కొన్నారు. విద్యార్థులలో సృజనాత్మకత, ఆధ్యాత్మిక, సామాజిక స్పృహపై అవగాహన కలిగేలా భారతీయ యువతకు పిలుపు అనే పుస్తకాలను రచించామన్నారు. రాయచోటి పట్టణంలోని బాలికల ఉన్నత పాఠశాల, మాసాపేట ఉన్నత పాఠశాలల విద్యార్థులకు ఉచితంగా పుస్తకాలను అందచేశారు. కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయురాలు సిల్లీ, సర్పంచి శ్రీనివాసులురెడ్డి, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

ఉత్తమ ఫలితాల కోసం కృషి చేయాలి


మాట్లాడుతున్న ఏడీ ఉష

లక్కిరెడ్డిపల్లె, న్యూస్‌టుడే: ప్రభుత్వ పాఠశాలలో చదివే విద్యార్థుల ఉత్తమ ఫలితాలను సాధించేందుకు ఉపాధ్యాయులు కృషి చేయాలని జిల్లా ఆదర్శ పాఠశాల ఏడీ ఉష పేర్కొన్నారు. శనివారం మండల కేంద్రంలోని ఆదర్శ పాఠశాలను ఆమె ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలో చదివే పదో తరగతి, ఇంటర్మీడియట్ విద్యార్థులు ప్రైవేటు పాఠశాలల కంటే దీటుగా ఉత్తమ ఫలితాలను సాధించాలని సూచించారు. అలా సాధించినప్పుడే పాఠశాలకు, మీ గ్రామం, మీ తల్లిదండ్రులకు గుర్తింపు తెచ్చినవారవుతారన్నారు. ప్రభుత్వ పాఠశాలలో చదివే నిరుపేద విద్యార్థులకు ఉపాధ్యాయులు నాణ్యమైన విద్యను అందించి, సర్వతోముఖాభివృద్ధికి అంకితభావంతో పనిచేసినప్పుడే విద్యలో లక్ష్యాత్మక, గుణాత్మక ఫలితాలు సాధించవచ్చన్నారు. కార్యక్రమంలో ప్రిన్సిపల్ శ్రీనువాసులు, పాఠశాలలోని ఉపాధ్యాయులు, సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

రాజకీయాల్లో వడ్డెర్లు రాణించాలి

గాలివీడు, న్యూస్‌టుడే: బీసీ తరగతుల్లోని వడ్డెర్లకు రాజకీయ చైతన్యం తీసుకువచ్చి ప్రోత్సహించాలని బీసీ(వడ్డెర) సంఘం మండల శాఖ అధ్యక్షుడు వల్లెపు నాగేష్ పేర్కొన్నారు. స్థానిక మండల పరిషత్తు కార్యాలయం ఆవరణలో శనివారం నాగేష్ మాట్లాడారు. రాయచోటి పట్టణానికి వచ్చిన వైకాపా బీసీ అధ్యయన కమిటీ సభ్యురాలు దేవళ్ల రేవతి దృష్టికి శుక్రవారం వడ్డెర్ల సమస్యలను తీసుకెళ్లారు. వడ్డెర్లను ఎస్టీలుగా పరిగణించాలని, వలసలు ఆపేందుకు ప్రత్యామ్నాయ చర్యలు తీసుకోవాలని రేవతికి విన్నవించామన్నారు. వడ్డర్లకు దక్కాల్సిన సదుపాయాలు అగ్రవర్ణాలకు అందుతుండటంతో తమ పరిస్థితి అధ్వానంగా తయారైందన్నారు. అభివృద్ధి పథంలో నడిచేందుకు చర్యలు తీసుకోవాలని చర్చించామని నాగేష్ వివరించారు.

యాదవ సంక్షేమ సంఘం కాలమానిని ఆవిష్కరణ


కాలమానిని ఆవిష్కరిస్తున్న యాదవ ఎంప్లాయిస్ సంఘం ప్రతినిధులు

రాయచోటి, న్యూస్‌టుడే: యాదవ సంక్షేమ సంఘం చేపడుతున్న సేవా కార్యక్రమాలను గ్రామీణులకు చేరువ అయ్యేలా చూడాలని ఎక్సైజ్ సీఐ రామ్మోహన్ పేర్కొన్నారు. రాయచోటిలోని శ్రీ వీరభద్రస్వామి ఆలయంలో శనివారం యాదవ్ ఎంప్లాయీస్ సొసైటీ ఆధ్వర్యంలో కాలమానిని ఆవిష్కరించారు. యాదవుల సంక్షేమానికి కృషి చేయాలన్నారు. విద్య, ఉద్యోగ, ఆర్థిక, రాజకీయ రంగాలలో ప్రభుత్వం తగిన ప్రాధాన్యత కల్పించాలని వారు కోరారు. జిల్లా గౌరవాధ్యక్షుడు నంద్యాల రాజశేఖర్, జిల్లా ప్రధాన కార్యదర్శి విశ్వనాథ, రాయచోటి డివిజన్ అధ్యక్షుడు నాగేంద్రబాబు, ప్రధాన కార్యదర్శి ఈశ్వర్, ప్రముఖ కంటి వైద్య నిపుణులు ప్రభంజన్‌కుమార్, ఏఈలు దేవరాయలు, రమణ, మహేష్, ఎన్.రామాంజులు పాల్గొన్నారు.

రైతుల సమస్యల పరిష్కారమే ధ్యేయం


నూతన కాలమానిని ఆవిష్కరిస్తున్న సహాయ వ్యవసాయ సంచాలకుడు దివాకర్

లక్కిరెడ్డిపల్లె, న్యూస్‌టుడే: మండల పరిధిలోని రైతుల సమస్యల పరిష్కరించడమే తమ ధ్యేయమని లక్కిరెడ్డిపల్లె మండల సహాయ వ్యసాయ సంచాలకుడు దివాకర్ పేర్కొన్నారు. శనివారం మండల కేంద్రంలోని సహాయ వ్యవసాయ కార్యాలయంలో ఏపీ రైతు సంఘం కడప జిల్లా కమిటీ ముద్రించిన రైతు సంఘం నూతన కాలమానిని ఆయన ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ రైతుల ప్రయోజనాలను దృష్టిలో ఉంచుకుని వారి సంక్షేమం కోసం కృషి చేస్తున్న కడప జిల్లా రైతు సంఘం కమిటీకి ఆయన అభినందనలు తెలిపారు. రైతులు ఎదుర్కొంటున్న ఎరువులు, కల్తీ విత్తనాలు, పురుగు మందులు, పెట్టుబడి రాయితీ, పంటల బీమా వంటి అంశాలను తమ దృష్టికి తీసుకుని వస్తే ఆ సమస్యలను పరిష్కరించేందుకు కృషి చేస్తానని పేర్కొన్నారు. కార్యక్రమంలో రైతుసంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి బి.దస్తగిరిరెడ్డి, జిల్లా ఉపాధ్యక్షుడు నాగబసిరెడ్డి, కార్మిక నాయకులు రామాంజులు, గాలివీడు, రామాపురం మండలాల వ్యవసాయ శాఖ అధికారులు, సహాయ వ్యవసాయశాఖ కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

రాయచోటి

కన్నుల పండువగా మహావిష్ణువు దర్శనం

రామాపురం, న్యూస్‌టుడే: మండల పరిధిలోని బండపల్లి, కుమ్మరపల్లి మధ్యలో బండపై వెలిసిన మహావిష్ణువు ఆలయంలో శనివారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. భూదేవి, శ్రీదేవి, మహావిష్ణువు కల్యాణం ఘనంగా జరిపారు. భక్తులకు తీర్థ ప్రసాదాలు పంచారు. రామాపురం, లక్కిరెడ్డిపల్లె, రాయచోటి ప్రాంతాలకు చెందిన భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

మహబూబ్‌సుబాని జెండా ఊరేగింపు

చిన్నమండెం: మండల కేంద్రమైన చిన్నమండెంలో గురువులకు గురువైన మహబుబ్‌సుబాని జెండా ఊరేగింపును శనివారం సాయంత్రం సంప్రదాయబద్ధంగా నిర్వహించారు. చావిడికుంటలోని సయ్యద్ మహబూబ్‌బాషా ఇంటి నుంచి ఈ జెండాను అన్ని వీధుల్లో ఊరేగించారు. రాత్రి ఏడు గంటల ప్రాంతంలో దర్గాలో జెండాను నిలబెట్టారు. అక్కడే చదివింపులు చేశారు. వచ్చిన భక్తులకు ప్రసాదాలు పంచారు. కార్యక్రమంలో ముస్లిం సోదరులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.



ఊరేగిస్తున్న మహబూబ్‌సుబాని జెండా

పేదల కుటుంబాల్లో ఆనందం

బండపల్లి(రామాపురం): రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు పాలనలో పేద కుటుంబాలు పండుగలను సంతోషంగా జరుపుకునేందుకు చంద్రన్న కానుకలు పంపిణీ చేస్తున్నారని తెదేపా రాయచోటి నియోజకవర్గ బాధ్యుడు ఆర్. రమేష్‌కుమార్‌రెడ్డి పేర్కొన్నారు. మండల పరిధిలోని బండపల్లి పంచాయతీ పొత్తుకూరువాండ్లపల్లిలో శనివారం చంద్రన్న కానుకలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పేదల కోసం నిత్యావసర సరకులు కానుకల రూపంలో ఉచితంగా అందిస్తున్నారన్నారు. అనంతరం సామాజిక పింఛన్ల అర్హత పత్రాలు అందించారు. కార్యక్రమంలో సర్పంచి వెంకట్రామయ్య, లక్ష్మిరెడ్డి, సుబ్బారెడ్డి, వెంకటనారాయణరెడ్డి, సుకుమార్‌రెడ్డి, నారాయణ, శ్రీనివాసులు పాల్గొన్నారు.

యువతకు పండుగ సంబరాలు

లక్కిరెడ్డిపల్లె, న్యూస్‌టుడే: మండల కేంద్రంలోని శ్రీ వెంకటేశ్వర కళాశాలలో ఎన్‌ఎస్‌ఎస్ యూనిట్ కార్యక్రమ అధికారి వి. రామ్మోహన్‌రెడ్డి ఆధ్వర్యంలో శనివారం యువత పండుగ సంబరాలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులలోని సృజనాత్మకతను వెలికితీయడానికి అనేక సాంస్కృతిక కార్యక్రమాలను నిర్వహించారు. విద్యార్థిని, విద్యార్థులకు వక్తృత్వ పోటీలు, పాటల పోటీలు, ముగ్గుల పోటీలను నిర్వహించారు. ఈ పోటీలలో గెలుపొందిన విద్యార్థినీ, విద్యార్థులకు రామ్మోహన్‌రెడ్డి బహుమతులను అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులకు విద్యతో పాటు పలు రకాల అంశాలపై అవగాహన కలిగి ఉండాలన్నారు. వైవీయూ ఎన్‌ఎస్‌ఎస్ బ్యూరో పిలుపుమేరకు ఈ యువజనోత్సవాలను నిర్వహించామన్నారు. కార్యక్రమంలో అధ్యాపకులు శాంతమ్మ, ఎస్వీ కృష్ణారెడ్డి, అధ్యాపకేతర సిబ్బంది వెంకటేశ్, బాదుల్లా పాల్గొన్నారు.

ఉపాధ్యాయ సమస్యలపై రాజీలేని పోరాటం

చిన్నమండెం, న్యూస్‌టుడే: ఉపాధ్యాయ సమస్యలపై పీఆర్టీయూ రాజీలేని పోరాటం చేస్తుందని మండల బాధ్యులు మధుసూదన్ పేర్కొన్నారు. స్థానిక మండల విద్యా కార్యాలయంలో శనివారం పీఆర్టీయూ నూతన సంవత్సర కాలమానిని ఎంఈవో శివానాయక్, సంఘ నాయకులతో కలిసి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఎంఈవో మాట్లాడుతూ ఉపాధ్యాయ సంఘాలు సమస్యల పట్ల చిత్తశుద్ధితో, అంకితభావంతో పనిచేయాలన్నారు. కార్యక్రమంలో సంఘం నాయకులు నాగరాజునాయక్, వాలినాయక్, రమేష్, బి. రెడ్డెప్ప, శ్రీరాములునాయక్, రమణయ్యనాయక్, రమణయ్య, నారాయణనాయక్, లక్ష్మీప్రసాదరాజు పాల్గొన్నారు.

భార్య అదృశ్యంపై భర్త ఫిర్యాదు

లక్కిరెడ్డిపల్లె, న్యూస్‌టుడే: మండల పరిధిలోని లక్కిరెడ్డిపల్లె పంచాయతీ నందివాండ్లపల్లెకు చెందిన విజయ్‌కుమార్ తన భార్య రెండురోజుల నుంచి కనబడటం లేదని శనివారం రాత్రి పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఈ మేరకు కేసు నమోదు చేసినట్లు ఎస్సై సురేష్‌రెడ్డి తెలిపారు.

రాయచోటికి వంద పడకల ఆసుపత్రి తీసుకొస్తాం

రాయచోటి, న్యూస్‌టుడే: రాయచోటిలోని ప్రభుత్వ వైద్య విధాన పరిషత్తుని వంద పడకల స్థాయి కలిగిన ఆసుపత్రిగా స్థాయి పెంచేందుకు ప్రభుత్వంపై ఒత్తిడి తీసుకొస్తున్నామని మాజీ ఎమ్మెల్యే ఆర్. రమేష్‌కుమార్‌రెడ్డి పేర్కొన్నారు. స్థానిక ప్రభుత్వ ఆసుపత్రి పాలక కమిటీ ప్రమాణ స్వీకారోత్సవం శనివారం జరిగింది. నియోజకవర్గానికే కాకుండా పొరుగు జిల్లాలైన చిత్తూరు, అనంతపురం జిల్లాల రోగులకు ఈ ఆసుపత్రి నుంచి సేవలు అందుతున్నాయన్నారు. ఆసుపత్రి అభివృద్ధి కమిటీకి సేవా భావం కలిగిన ఎస్. కె. హుస్సేన్‌ను ఛైర్మన్‌గా ప్రభుత్వం నియమించిందన్నారు. పాలకవర్గంలో పేదలకు సేవలు అందించేందుకు ఆసుపత్రిలో అందుబాటులో ఉండాలన్నారు. ఆసుపత్రిలో చేపట్టాల్సిన పనులను గుర్తించి వైద్యులు, సిబ్బందితో చర్చించి నిర్ణయాలు తీసుకొని అభివృద్ధికి ముందడుగు వేయాలన్నారు. వర్గాలు, రాజకీయాల అవకాశాలను ఉపయోగించుకుని సభ్యుల చేత సేవలు చేయించుకోవాలని వైద్యులకు సూచించారు. ఇప్పటికే ఆసుపత్రి గదులకు ఎల్లలు వేయించామన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు రాయచోటికి వచ్చే అవకాశం ఉండడంతో తొలి హామీ వంద పడకల ఆసుపత్రి మంజూరు చేయించాలని ప్రయత్నించామన్నారు. దురదృష్టవశాత్తు పర్యటన రద్దు అయిందన్నారు. గతంలోనే వంద పడకల ఆసుపత్రి ప్రతిపాదనలు ప్రభుత్వానికి పంపామన్నారు. నూతన కమిటీ సభ్యులపై మరింత బాధ్యత పెట్టామని ఛైర్మన్, సభ్యులకు అభినందనలు తెలిపారు. ప్రభుత్వ వైద్యసేవలను రోగులు సద్వినియోగం చేసుకోవాలని రాష్ట్ర ఉర్దూ అకాడమి ఛైర్మన్ డాక్టరు దాదేసా హెబ్ పేర్కొన్నారు. తెదేపా జిల్లా అధికార ప్రతినిధి చమర్తి జగన్‌మోహన్‌రాజు, మార్కెట్ కమిటీ ఛైర్మన్ గాజుల ఖాదర్‌బాషా మాట్లాడారు. ప్రభుత్వం తమకు అప్పగించిన బాధ్యతను చిత్తశుద్ధితో నిర్వర్తిస్తామని కమిటీ ఛైర్మన్ ఎస్. కె. హుస్సేన్, సభ్యులు నాగభూషణాచారి, రాధాకృష్ణగుప్తలు పేర్కొన్నారు. వైద్యులు నిస్సార్ అహమ్మద్, రెడ్డెన్న, తెదేపా జిల్లా మహిళ విభాగం ప్రధాన కార్యదర్శి సుజాత, తెదేపా పట్టణ ప్రధాన కార్యదర్శి ముస్తాక్ అహమ్మద్, కొప్పల గంగిరెడ్డి, గంగాధర్, ఖలీం, ప్రభుత్వ న్యాయవాది జక్రియ బాషా, మైనుద్దీన్, లక్ష్మిదేవి, నసీబ్‌జాన్, రోటరీ క్లబ్ అధ్యక్షుడు అష్రఫ్ పాల్గొన్నారు.



మాట్లాడుతున్న మాజీ ఎమ్మెల్యే ఆర్.రమేష్‌కుమార్‌రెడ్డి

సీపీఎం కార్యనిర్వాహక కన్వీనర్‌గా రామాంజులు

రాయచోటి, న్యూస్‌టుడే: సీపీఎం రాయచోటి నియోజకవర్గ నూతన కార్యవర్గం శనివారం ఏకగ్రీవంగా ఎన్నికైనట్లు జిల్లా కమిటీ సభ్యుడు అన్వేష్ పేర్కొన్నారు. నియోజకవర్గ కార్యనిర్వాహక కన్వీనర్‌గా ఎ. రామాంజులును నియమించామన్నారు. కమిటీ సభ్యులుగా ఎస్. భాస్కర్, పి. శివారం, వి. లక్ష్మీనారాయణ ఎంపికయ్యారన్నారు. పార్టీ మహాసభ తీర్మానాలు, పార్టీ పటిష్టతను పెంచడానికి శాయశక్తులా కృషి చేస్తామని వారు పేర్కొన్నారు.



ఎ.రామాంజులు

కాలమాన పట్టిక ఆవిష్కరణ

రాయచోటి, న్యూస్‌టుడే: రాయచోటి పట్టణంలోని అర్చన విద్యా సంస్థల 2018 కాలమాన పట్టికను శనివారం సంస్థల డైరెక్టరు పి. మదన్‌మోహన్ రెడ్డి ఆవిష్కరించారు. 2018లో విద్యార్థులు, విద్యా ప్రణాళిక, ప్రజల కాలమాన పట్టిక రూపంలో ఉపయోగపడేలా కాలమానితో పాటు దినచర్య పుస్తకాలు ముద్రించి పంపిణీ చేశారు. 18 ఏళ్లుగా విద్యారంగం అభివృద్ధికి అర్చన విద్యా సంస్థలు కృషి చేస్తున్నాయన్నారు. అర్చన డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ రాజారెడ్డి, ఏవో నారాయణరెడ్డి, జూనియర్ కళాశాల ప్రిన్సిపల్ చెన్నారెడ్డి, రవీంద్రారెడ్డి, పీడీ మల్లేష్, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

జాతీయ సైన్సు ఒలింపియాడ్‌లో విద్యార్థులకు పతకాలు

ఎన్జీవోకాలనీ(రాయచోటి), న్యూస్‌టుడే: రాయచోటి పట్టణంలోని ఎన్జీవో కాలనీలోని శ్రీచైతన్య పాఠశాల విద్యార్థులు జాతీయ సైన్సు ఒలింపియాడ్ పోటీ పరీక్షలలో ప్రతిభను చాటారని రీజనల్ ఇన్‌ఛార్జి మహబూబ్‌బాషా పేర్కొన్నారు. తొలివిడత ప్రతిభ పరీక్షలో తొమ్మిది బంగారు పతకాలు, 8 వెండి, ఆరు కాంస్య పతకాలు సాధించారన్నారు. జాతీయ స్థాయి పరీక్షలలో ప్రతిభ చాటిన 23 మంది విద్యార్థులకు శనివారం ప్రశంసాపత్రాలు అందచేసి పాఠశాల యాజమాన్యం అభినందన కార్యక్రమం నిర్వహించింది. కార్యక్రమంలో ప్రిన్సిపల్ ఉష, ఏజీఎం రమణ, డైరెక్టరు సీమ, చరణ్, డీన్ మల్లికార్జునరావు, అనిల్, వెంకటరాజు, నసీరున్ పాల్గొన్నారు.



సైన్సు ఒలింపియాడ్‌లో బంగారు పతకాలు సాధించిన విద్యార్థులు

తిరుమలరాయుని గుట్టపై తిరుణాల

సంబేపల్లె, చిన్నమండెం, న్యూస్‌టుడే: నూతన సంవత్సరాన్ని పురస్కరించుకుని 1వ తేదీన మండలంలోని నారాయణరెడ్డిగారిపల్లె గ్రామం కైలాసపురానికి సమీపంలో ఉన్న శ్రీ తిరుమలరాయుని గుట్టపై వైభవంగా తిరుణాల జరగనుంది. ఈ తిరుణాలకు సంబేపల్లె, చిన్నమండెం, రాయచోటి మండలంతో పాటు ఇతర మండలాల నుంచి అధిక సంఖ్యలో భక్తులు పాల్గొనే అవకాశం ఉంది. ఏటా నూతన సంవత్సరం రోజున ముద్దినేనివడ్డిపల్లె, ముద్దినేనివాండ్లపల్లె, కైలాసపురానికి చెందిన గ్రామ ప్రజలు చందాల రూపంలో పోగుచేసి వైభవంగా తిరుణాల చేస్తున్నారు. ఈ సారి వైభవంగా జరిపేందుకు ఆలయం వద్ద ఏర్పాట్లను సిద్ధం చేస్తున్నారు. ఒకటో తేదీన ఉదయం నుంచి సాయంత్రం వరకు ఆలయం వద్ద అన్నదాన కార్యక్రమంతో పాటు వివిధ రకాల సాంస్కృతిక కార్యక్రమాలు, చెక్క భజనలు ఉంటాయని ఆ గ్రామ ప్రజలు తెలియజేశారు.




తిరుమలరాయుని మూలవిరాట్

నేటి నుంచి ఆరాధనోత్సవాలు

రామాపురం: మండల పరిధిలోని కేవలానంద లక్ష్మణార్య స్వామీజీ ఆశ్రమంలో ఆది, సోమవారాలు ఆరాధనోత్సవాలు నిర్వహించనున్నారు. ఏటా ఆయన భక్తులు ప్రత్యేక ఆరాధనోత్సవాలు ఘనంగా జరుపుతున్నారు. మండల కేంద్రంలో కడప- చిత్తూరు జిల్లాల మార్గంలో నెలకొన్న స్వామీజీ ఆశ్రమానికి రామాపురం, లక్కిరెడ్డిపల్లె, రాయచోటి, గాలివీడు, అనంతపురం జిల్లా కదిరి ప్రాంతాలకు చెందిన భక్తులు ఉత్సవాలు నిర్వహించేందుకు పోటీ పడతారు. ఇప్పటికే ఆశ్రమాన్ని ముస్తాబు చేశారు. 31 రాత్రి హరికథా కాలక్షేపం, జనవరి 1న ఉపన్యాసాలు ఏర్పాటు చేశామని నిర్వాహకులు తెలిపారు.

లక్ష్మణార్య స్వామీజీ →





ముస్తాబైన ఆశ్రమం ←

ఎయిడ్స్‌రహిత సమాజమే లక్ష్యం

రాయచోటి: ఎయిడ్స్ రహిత సమాజ స్థాపనకు ప్రతి ఒక్కరు దోహదపడాలని ప్రజా చైతన్య సేవా సంఘం మేనేజరు రఘునాథ పేర్కొన్నారు. పట్టణంలోని పురపాలిక కార్యాలయంలో శనివారం ఎయిడ్స్, హెచ్ఐవీ పాజిటివ్‌పై కార్మికులకు అవగాహన కల్పించారు. వ్యక్తిగత పరిశుభ్రతతోనే అందరు ఆరోగ్యంగా ఉండగలరన్నారు. గాలి, నీరు కలుషితంతో అనేక రకాల వ్యాధులు ప్రబలే అవకాశం ఉంటుందని చెప్పారు. కార్మికులు మురుగు, చెత్తాచెదారం తొలగింపు పనులు చేయడం వల్ల క్షయ వ్యాధి, గుండె జబ్బులు ఎక్కువగా వచ్చే వస్తాయన్నారు. సమావేశంలో చక్రపాణి, కవిత, రాంబాబు, అగ్గి రాముడు పాల్గొన్నారు.



అవగాహన కల్పిస్తున్న రఘునాథ

